04-05Pg1exHMNWJQEBPR:Layout 1 5/4/23 12:40 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

4-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 93, పేజీలు : 10+6 వెల : 6.50


## రష్యా అధ్యక్షుడు పుతిన్ హత్యకు కుట్ర

## 'మహా' వ్యవసాయ కమిటీ ఎన్నికల్లో షిండేకు షాక్

13లో

# జాబ్‌హాబ్‌గా ఉత్తరాంధ్ర

## విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సిఎం జగన్ శంకుస్థాపన

### ఉత్తరాంధ్రులకోసం మరికొన్ని ప్రాజెక్టులు: సిఎం జగన్



బుధవారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి భూమిపూజచేసిన సిఎం జగన్

**భోగాపురం (విజయనగరం), మే3 (ప్రభాత వార్త) :** రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్ర జాబ్ హబ్‌గా మారనుందని దీనితో ఉత్తరాంధ్ర యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం సిఎం జగన్ పలు నిర్మాణాలకు శంకుస్థాపనచేశారు. జిల్లా భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం, తారకరామ తీర్థసాగర్, చింతపల్లి ఫిష్‌ల్యాండింగ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్, అదానీ డేటా సెంటర్, భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు సిఎం జగన్ పునాదిరాళ్లు వేశారు.

అనంతరం భోగాపురం మండలం సవరవిల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. రానున్న కాలంలో ఉత్తరాంధ్రుల కోసం తీసుకురానున్న అభివృద్ధి ప్రాజెక్టులు, పథకాల గురించి వివరించారు.అదానీ డేటా సెంటర్, చింతపల్లిలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్, భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేశామని, ఇందుకు ఎంతో చిత్తశుద్ధితో పనిచేశామన్నారు. 2026 నాటికి రెండు రన్‌వేలతో ప్రాజెక్ట్ ఎయిరోపోర్టు టేక్ ఆఫ్ అవుతుందని, రూ.23.73 కోట్లతో చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ ప్రాంతానికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కీర్తికిరీటంగా నిలవబోతోందని అభివర్ణించారు. ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్ర వైభవానికి భోగాపురంఎయిర్‌పోర్టు కేంద్ర బిందువుగా నిలవబోతోందన్నారు. భోగాపురం ≫2



పంటను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న రైతు

# అకాల వర్షంతో తీవ్ర నష్టం

## భారమవుతున్న సేద్యం

### ప్రభుత్వసాయానికై రైతన్నల ఎదురుచూపు

**మాచర్ల (పల్నాడుజిల్లా), మే 3 ప్రభాతవార్త:** తరాలు మారుతున్నాయి.. ప్రభుత్వాలుమారుతున్నాయి.. కానీ రైతుకు మాత్రం బాధలు తీరడం లేదు.. నిన్నా మొన్నటి దాకా ఎండిపోతున్న పంటను ఎలా కాపాడుకోవాలా అనే దిగులు.. ఇప్పుడు అకాల వర్షంతో నీట మునిగిన పంటను చూసి బతికేదెలా అని బెంబేలు.. చీడ, పీడల నుంచి గట్టెక్కాం.. చేతికందిన పంటతో హాయిగా ఉండొచ్చులే అనుకుంటూ ఊరట పొందిన రైతన్నకు ఆ సంతృప్తి కొద్ది కాలం కూడా నిలవలేదు.. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు నట్టేట ముంచి రోడ్డున పడేశాయి.. తడిచిన పంటను కొనే దిక్కు లేదు.. ఆదుకునే అండ లేదు.. పొలం వెళ్తే చేజారిన పంట.. ఇంటికెళ్తే అప్పుల బాధలు.. నెత్తిన బండెడు బాధతో మిగిలాడు రైతన్న.. మాచర్ల సహా పలు నియోజకవర్గాల్లో మూడు రోజులుగా వర్షాలు ≫2



నరసరావుపేట ప్రాంతంలో తాలు కాయలుగా మార్చిన మిర్చి

# సర్కారుకు 'సుప్రీం'లో ఊరట

## సిట్ ఏర్పాటు ఉత్తర్వుల కొనసాగింపునకు ఆదేశం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించేందుకు ప్రభుత్వం జారీచేసిన సిట్ ఏర్పాటు ఉత్తర్వులను కొనసాగించాలని ఆదేశించింది.దీనిపై స్టే విధిస్తూ గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశ అత్యున్నత న్యాయ స్థానం తోసిపు ≫2



# కుప్పకూలిన బాహుదా బ్రిడ్జి

## భారీ లోడ్‌తో లారీ వెళ్తుండగా దుర్ఘటన

### 94 యేళ్లు సేవలందించిన ఇచ్ఛాపురంలోని బ్రిడ్జి

**ప్రభావార్త-ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా):** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం బాహుదానదిపై ఉన్న వంతెన బుధవారం ఉదయం కుప్ప కూలింది. 94ఏళ్ల నాటి బాహుదా వంతెన రెండుగా తెగిపడింది. ఒడిశా అస్కా నుంచి బెంగుళూరునకు 80 టన్నుల గ్రానైట్ రాయి లోడుతో వెళ్తున్న ఒంగోలుకు చెందిన ట్రాలర్ ఇచ్ఛాపురం నుంచి చీకటిపేట మీదుగా కంచిలి వైపు వెళ్తుండగా ఒక్కసారిగా వంతెన కృంగిపోయి కూలిపోయింది. గ్రానైట్ రాయితో సహా లారీ వంతెన కింద ఉండిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడం విశేషం. 1929లో అప్పటి మద్రాస్ ప్రభుత్వం నిర్మించిన బాహుదా వంతెన 94 ఏళ్ల పాటు సేవలందించింది. శ్రీరామచంద్ర మరద్‌రాజా పేరుతో ఈ బ్రిడ్జిని నిర్మించారు.

అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఈ వంతెన కాలపరిమితి కేవలం 50 ఏళ్లుగానే నిర్ణయించారు. అయినప్పటికి సేవలందిస్తూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ముఖద్వారంలోకి అడుగుపెట్టిన తర్వాత దక్షిణాది రాష్ట్రాలకు వారధిలా నిలబడే వంతెన కూలిపోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగినట్టయ్యింది. ఒకప్పటి కలకత్తా, మద్రాస్ పాత 5వనెంబరు జాతీయ రహదారి గుండా ఈవంతెన నిర్మించారు. జాతీయ రహా ≫2




04-05Pg2exHMNWJQE:Layout 1 5/4/23 12:39 AM Page 1





కన్నడనాట ఎన్నికల ప్రచారం చేస్తూ ఉత్తర కన్నడ ప్రాంతంలో 'పద్మశ్రీ' అవార్డు విజేతలైన ఇద్దరు వృద్ధమహిళలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# జాబ్‌హబ్‌గా ఉత్తరాంధ్ర

≫ఎయిర్‌పోర్టు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం నగరాలకు దాదాపు సమానదూరంలో ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. మరో మూడేళ్లలో ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణం పూర్తవుతుందని.. 2026 నుంచి ఇక్కడ విమానాలు ఎగిరే పరిస్థితి వస్తున్నాయని అన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి విశాఖపట్నంలోనే తాను నివాసముంటానని జగన్ పునరుద్ఘాటించారు. విజయనగరం జిల్లాలో 49 గ్రామాలు, విజయనగరం పట్టణం, భోగాపురం ఎయిర్‌పోర్టుకు నీటిసరఫరాతో పాటు.. సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే తారకరామతీర్థ సాగర్ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు రూ.195 కోట్లను ఖర్చు చేస్తూ శంకుస్థాపన చేశామన్నారు. ఈ పనులన్నీ 2024 డిసెంబర్ నాటికి పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు అంకితమిస్తామన్నారు. చింతపల్లిలో రూ.24 కోట్లతో ఫిష్‌ల్యాండ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశామని చెప్పారు.

**ఉత్తరాంధ్రకు నాలుగు వరాలు:**

దాదాపు 2,203 ఎకరాల విస్తీర్ణంలో రూ. 4,592 కోట్ల వ్యయంతో 36 నెలల్లో జీఎంఆర్ విశాఖ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ దీన్నినిర్మిస్తోంది. తొలి దశ నిర్మాణంతో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు వీలుగా ఉంటుంది. అనంతరం ఏటా 1.8 కోట్ల మంది ప్రయాణించే విధంగా దశలవారీగా సౌకర్యాలను విస్తరిస్తారు. విశాఖ భోగాపురం మధ్య రూ. 6,300 కోట్లతో 55 కిలోమీటర్ల మేర 6లేన్ల రహదారి నిర్మాణం కానుంది. రూ. 21,844 కోట్లతో వైజాగ్ టెక్‌పార్క్ అదానీ గ్రూప్ ఆధ్వర్యంలో రూ.14,634 కోట్లతో మధురవాడలో 200 మెగావాట్ల ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ టెక్నాలజీ బిజినెస్ పార్క్‌లను అభివృద్ధి చేస్తారు. తద్వారా 39,815 మందికి ప్రత్యక్షంగా మరో 10,610 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. అదానీ డెటా సెంటర్‌తో ఐటీ బూమ్ డేటా హబ్‌తో డేటా స్పీడ్ గణనీయంగా పెరగనుంది సింగపూర్‌-విశాఖ వరకు సముద్ర సబ్‌మెరైన్ కేబుల్ ఏర్పాటు ద్వారా ఇంటర్నెట్ బ్యాండ్ విడ్త్ ఐదు రెట్లు పెరుగుతుంది. తద్వారా భవిష్యత్‌లో ఈ ప్రాంతంలో మరిన్ని ఐటీ సంస్థలు ఏర్పాటు కానున్నాయి. విశాఖలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఐటీ ఐటీ అనుబంధ భారీ స్థాయిలో హైటెక్ ఉద్యోగాల కల్పనకు సానుకూల వాతావరణం నెలకొంటుంది.

**తారకరామతీర్థ సాగరం ప్రాజెక్టు**

జలయజ్ఞంలో భాగంగా విజయనగరం జిల్లాలో 24,710 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చంపావతి నదిపై 2005 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి నాంది పలికారు. ఆయన హఠాన్మరణంతో ఈ ప్రాజెక్టు పనులు మందగించాయి. పెండింగ్ పనులను రూ. 194.90 కోట్లతో పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పించారు. పూసపాటిరేగ భోగాపురం, డెంకాడ మండలాల్లోని 49 గ్రామాల ప్రజలకు తాగునీరు 24,710 ఎకరాలకు సాగునీటితో పాటు భోగాపురం, ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన నీటిని అందించడం లక్ష్యంగా తారకరామ తీర్థ సాగరం ప్రాజెక్ట్ చేపట్టారు. 20214 డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు.

## జగన్ రివర్స్ పాలనతో రాష్ట్రంలో సంక్షోభం: చంద్రబాబు

**మంగళగిరి, మే 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రివర్స్ పాలన సాగుతోందని జగన్ పాలనలో అన్నీ వ్యవస్థలు భ్రష్టుపట్టిపోయి పతనావస్థకు చేరుకున్నాయని టిడిజి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తాడు. బుధవారం స్థానిక టిడిపి జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు సన్‌రైజ్ స్టేట్‌గా వెలుగొందిన ఆంధ్రప్రదేశ్ నేడు దివాళ తీసిందని జగన్‌రెడ్డి పాలనలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపి 14వ స్థానంలో ఉందని కేంద్ర సంస్థ తెలిపిందన్నారు. పెట్టుబడులు రాక పోతే యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయి? ఇది ఎవరు చేసిన పాపం చెప్పాలన్నారు. ప్రజావేదిక కూల్చివేత విధ్వంసంతో మొదటిగా జగన్ రాష్ట్రంలో రివర్స్ పాలనకు తెరతీశారన్నారు. ఏపిలో పెట్టుబడులు పెటా ్టలంటేనే పారిశ్రామికవేత్తలు భయపడిపోతున్నారని పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ కు వెళ్ళాలని అనుకోవడం లేదు. ఎందుకంటే అక్కడి ప్రభుత్వం విధానాలను ఎప్పుడూ మారుస్తూ ఉంటందని వేదాంత గ్రూఫ్ చైర్మన్ అనిల్ అగ్గ్వార్ అనిల్ అగర్వాల్ అన్నారని గుర్తుచేశారు. ఏపిలో పెట్టుబడి పెట్టాలనుకున్నందుకు పశ్చాత్తాప పడుతున్నామని పలు కంపెనీ ప్రతినిధులు భవిష్యత్ మళ్లీ ఏపి మొఖం కూడాచూడడం అన్నారంటే జగన్‌రెడ్డి అరాచకం ఏ స్థాయిలో ఉందో పడుతోందని అన్నారు. టిడిపి హాయాంలో తీసుకొచ్చిన అదానీ డేటాసెంటర్ స్టార్టప్ ఏరియి డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అమరావతి, ప్రకాశం జిల్లాలో కాగిత పరిశ్రమ, రిలయన్స్ ఎలక్ట్రానిక్ యూనిట్ తిరుపతి అమర్‌రాజా తదితర వంటి దిగ్గజ సంస్థలు కోట్లు పెట్టుబడులతో ఒప్పందాలు కుదుర్చుకుంటే జగన్‌రెడ్డి వాటిని కమీషన్ల కోసం వాటిని పొరుగు రాష్ట్రాలకు తరిమివేశారని విమర్శించారు. కియా కార్స్ టిడిపి హాయాంలో శంకుస్థాపన చేసి మొదటి కారును కూడా విడుదల చేశాం కానీ జగన్‌రెడ్డి మరోసారి ప్రారంభించారని ఎద్దేవ చేశారు.



మధురైలో బుధవారం మీనాక్షి అమ్మవారి చిత్తిరై వేడుకలకు అశేష సంఖ్యలో హాజరైన భక్తులు

# కుప్పకూలిన బాహుదా బ్రిడ్జి

≫ దారి విస్తరణలో భాగంగా బైపాస్ మార్గం గుండా మరో వంతెన నిర్మించినప్పటికి స్థానికంగా రవాణా రంగం ఉండడంతో లారీలన్నీ ఈ రోడ్డు గుండానే ప్రయాణాలు సాగిస్తున్నాయి. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలు జరుగుతున్న వేళ భారీ జనాభా రద్దీ, వాహనాల రద్దీ ఉంటుంది. కేవలం లారీ దిగబడిన సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో ప్రాణనష్టం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బెందాళం అశోక్ సంఘటనా స్థలానికి చేరుకుని తాత్కాలిక రవాణా సౌకర్యం కల్పించాలని అధికారులను డిమాండ్ చేశారు. శాశ్వత వంతెన నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావులు వంతెనను పరిశీలించి జిల్లా కలెక్టర్‌తో ఫోనులో మాట్లాడారు. జిల్లాకలెక్టర్ నిధుల నుంచి తక్షణం తాత్కాలిక రహదారి సౌకర్యం కల్పించేందుకు 40లక్షల నిధులుమంజూరు చేసినట్లు సాయి రాజ్ తెలిపారు. నూతనవంతెన నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన అంచనాలు తయారు చేసి, నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని ఆర్‌అండ్‌బి అధికారులను కోరారు. జనసేన నాయకులు దాసరి రాజు ఆధ్వర్యంలో వంతెన దుస్థితిపై అక్కడే ధర్నా చేపట్టారు. నూతనవంతెన నిర్మాణానికి కాల పరిమితి తెలపాలంటూ అధికారులను డిమాండ్ చేశారు. టౌన్ ఎస్సై కె.గోవిందరావు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను బెల్లుపడ రోడ్డు గుండా మళ్లించారు. లొద్దపుట్టి వీఆర్వో రుంకు భీమారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై రమేష్ ట్రాలర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలాఉండగా ఈవంతెన దుస్థితిపై 2009 లోనే ప్రభాతవార్త 'ఆయుష్షు తీరిన వంతెనతో క్షణక్షణం భయంభయం' అనే శీర్షికన హెచ్చరిస్తూ కథనం కూడా ప్రచురించింది. అప్పటి నుంచి పాత జాతీయ రహదారి అధికారులు గాని, ప్రస్తుత ఆర్‌అండ్‌బి అధికారులు గాని పట్టించుకోలేదు. తిత్లీ తుపాన్ సమయంలో బెల్లుపడ వరదగట్టు కొట్టుకుపోయి నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు గట్టు నిర్మాణం చేపట్టలేదు.

వరదగట్టు నిర్మాణంచేసి ఉంటే ప్రస్తుతం ప్రమాదం నుంచి పాదచారులకు, ద్విచక్ర వాహనాలకు దారి మళ్లించేందుకు ఉపశమనం ఉండేది. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రలో పర్యటించిన రోజు భోగాపురం ఎయిర్‌పోర్టు శంకుస్థాపనకు వచ్చిననాడే ఇటువంటి సంఘటన చోటు చేసుకోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన వంతెన నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# 'సుప్రీం'లో ఊరట

≫చ్చింది. మేరిట్ ప్రాతిపదికనే కేసు విచారణ చేపట్టాలని, దీనిపై విచారించి తుది నిర్ణయం వెలువరించాలని హైకోర్టుకు సూచించింది. ఈ మేరకు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ ఎంఎం సుందరేశ్ నేతృత్వంలో ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేస్తూ ఇచ్చిన జీవోలను సవాల్ చేస్తూ హైకోర్టులో తెలుగుదశం పార్టీ నేతలు వర్ల రామయ్య, ఆలపాటి రాజా పిటిషన్ దాఖలు చేసారు. దీనిపై అప్పట్లో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం సిట్ ఏర్పాటుపై స్టే ఇచ్చింది. హైకోర్టు నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ మేరకు స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన అనంతరం బుధవారం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏపీ ప్రభుత్వం గత ప్రభుత్వానికి సంబంధించి పలు ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని విచారణకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. జధాని ప్రకటనకు ముందస్తు సమాచారంతో భూముల కొనుగోళ్లు జరిగాయని, క్యాపిటల్ సిటీ, రీజియన్‌లో భూముల కొనుగోళ్ళును బినామీ పేర్లతో తెలుగు దేశం నాయకులు కొనుగోళ్లు చేపట్టినట్లు వచ్చిన ఆరోపణలపై పక్కా ఆధారాలను మంత్రివర్గ ఉపసంఘం నివేదికను రూపొందించింది. రాజధాని సరిహద్దుల నిర్ణయం జరిగిందని స్పష్టం చేసింది. లంక. పోరంబోకు, ప్రభుత్వ భూముల రికార్డుల్లో భారీ అక్రమాలు గుర్తించింది. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కోసం రికార్డులు తారుమారు చేసినట్లు నిర్ధారణ కావడంతో పాటు భూ కేటాయింపుల్లోను భారీ అక్రమాలకు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం పాల్పడినట్లు మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. 1977 అసైన్డ్ భూముల చట్టంతో పాటు 198 ఎస్సీ.ఎస్టీ హక్కుల చట్టాన్ని ఉర్లంఘించారని నిర్ధారణ అయింది. ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై పక్కా ఆధారాలున్నట్లు మంత్రి ఉపసంఘం తన నివేదికలో తెలిపింది. ఈ2014 జూన్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు భూముల కొనుగోళ్లు జరిగినట్లు ఉపసంఘం తన నివేదికలో వివరించింది. ఇందులో 4.70వేల ఎకరాలు భూమిని ఆన్‌సైడర్ ట్రేడింగ్‌లో వాళ్ళు కొనుగోళ్ళు చేసినట్లు వివరించారు. ఈ వ్యవహారాలన్నింటిని పరిశీలించిన మీదట ప్రభుత్వం సిట్ విచారణకు చేసింది. దీనిపై టిడిపి నేతలు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు సిట్ ఏర్పాటు ఉత్తర్వులపై స్టే విధించింది. దీనిపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టు హైకోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టింది. ఆయా అభియోగాల విచారణకు సిట్‌కు అనుమతినిచ్చింది.

## ప్రకాశంలో పలుచోట్ల కుండపోత వర్షం

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం జిల్లా పొదిలి, కొనకనమిట్ల, నాగులుప్పలపాడు మండలంలో ఉన్నట్లు ఉండి ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షంతో మిరప పంటలు, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మిరప కళ్లాల్లో రైతులు పట్టలతో కప్పుకున్నా వర్షపు నీరు కళ్ళాల్లోకి ప్రవేశించి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఎకరాకు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి పండించిన పంట గిట్టుబాటు ధర లేక ఒక వైపు అకాల వర్షాలతో మరో వైపు జిల్లా రైతాంగం అతలాకుతలమవుతున్నారు. గత రెండు రోజుల నుంచి మేఘావృతమై ఉండగా రైతులు తీసుకొని కొద్దిపాటి జాగ్రత్తలు ఏ మాత్ర ఉపయోగపడలేదు. ఒకసారి కుండపోతవర్షంతో పొలాల్లోని పంటలు పూర్తిగా పంటలు కాపాడుకునేందుకు రైతులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రభుత్వమే తమను నష్టాల భారీ నుంచి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:03/05/23

| DAY - SINGAM SERIES Dr No:185 | DAY - KUIL SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.100000/- 835197 | 1st Prize Rs.100000/- 497362 |
| 2nd Prize Rs.7000/- 72296 | 2nd Prize Rs.7000/- 90890 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02058 40588 47465 48064 51711 | 06994 14849 21937 38855 57620 |
| 58341 59865 60340 62883 77068 | 71033 73168 79236 89102 98957 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0489 1612 2327 2571 3138 3741 5979 | 1867 2166 3348 3620 3735 4599 6020 |
| 6594 6933 7309 | 7515 8232 8273 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1838 2080 2731 4149 4161 4461 4481 | 0148 0871 2462 2466 2632 5215 5765 |
| 5198 5511 8805 | 5915 8171 8864 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 1890 3619 4591 6182 7453 9314 | 0106 0970 2077 3334 5453 7157 9183 |
| 0234 2136 3756 4766 6208 7610 9364 | 0109 1062 2088 3338 5669 7403 9201 |
| 0336 2216 3821 4850 6682 7668 9383 | 0117 1260 2193 3350 5753 7653 9242 |
| 0490 2344 3895 4870 6881 7776 9425 | 0193 1391 2247 3683 5913 7699 9267 |
| 0634 2355 3910 5049 7043 7867 9436 | 0286 1442 2309 3705 5976 7751 9464 |
| 0796 2453 4006 5075 7088 7888 9492 | 0323 1525 2319 3706 6139 7829 9488 |
| 1011 2474 4104 5200 7100 8012 9607 | 0407 1587 2326 4072 6154 7945 9538 |
| 1045 2510 4109 5489 7134 8054 9926 | 0448 1610 2379 4201 6337 8049 9578 |
| 1122 2758 4296 5516 7189 8601 9946 | 0490 1672 2409 4308 6349 8376 9768 |
| 1187 2842 4297 5686 7311 8837 9988 | 0649 1714 2417 4311 6599 8567 9931 |
| 1251 2856 4348 5694 7318 9025 | 0675 1785 2658 4372 6787 8724 |
| 1332 3029 4380 5875 7405 9078 | 0770 1834 2771 4724 6873 8954 |
| 1644 3044 4503 6012 7423 9167 | 0806 1837 2959 5208 7011 9115 |
| 1747 3169 4504 6126 7438 9209 | 0859 1946 3065 5236 7053 9143 |
| 1821 3334 4567 6149 7442 9212 | 0888 2019 3177 5335 7070 9151 |

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:03/05/23

| DAY - THANGAM SERIES Dr No:185 | DAY - VAIRAM SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.100000/- 139853 | 1st Prize Rs.50000/- 361574 |
| 2nd Prize Rs.7000/- 76923 | 2nd Prize Rs.7000/- 84380 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17439 19227 25764 45636 58912 | 12653 19572 46633 53523 64534 |
| 63382 71857 84210 93967 93968 | 67335 72122 74453 83174 93197 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1850 3062 3532 5697 6181 6580 6704 | 0033 5673 5927 6245 6671 6769 7123 |
| 8176 9089 9355 | 7317 8437 9798 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0669 2567 4442 5406 5653 5668 6701 | 1334 1797 3963 4828 5047 5133 6575 |
| 7030 8469 9322 | 6626 8886 9429 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0063 1695 3380 4843 7017 7892 9319 | 0003 1120 2060 3740 5433 6951 9268 |
| 0280 1794 3414 4991 7114 8015 9369 | 0107 1129 2099 3835 5663 7040 9315 |
| 0286 1855 3495 5186 7177 8041 9418 | 0207 1170 2153 4036 5725 7268 9318 |
| 0443 1913 3594 5224 7185 8108 9590 | 0331 1214 2199 4237 5768 7348 9526 |
| 0469 1992 3636 5302 7188 8209 9594 | 0361 1229 2317 4256 5885 7447 9539 |
| 0522 2418 3731 5448 7251 8306 9649 | 0441 1359 2360 4332 5956 7600 9643 |
| 0574 2461 3940 5477 7424 8367 9753 | 0485 1432 2458 4582 5961 7819 9681 |
| 0644 2519 4105 5490 7475 8438 9759 | 0585 1509 2464 4665 6017 7861 9703 |
| 0724 2690 4211 5686 7491 8461 9820 | 0621 1661 2807 4736 6140 8045 9732 |
| 0876 2854 4219 6187 7537 8620 9913 | 0676 1796 2845 4769 6147 8089 9853 |
| 1251 3004 4350 6547 7577 8677 | 0705 1823 2972 4800 6508 8190 |
| 1253 3162 4374 6613 7636 8784 | 0865 1905 3164 4842 6542 8262 |
| 1412 3211 4477 6620 7704 8943 | 1053 1913 3286 5076 6713 8902 |
| 1420 3237 4606 6737 7711 8979 | 1103 1997 3571 5102 6803 9081 |
| 1474 3341 4755 6869 7810 9105 | 1116 2039 3739 5176 6809 9103 |

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:03/05/23

| DAY - KUMARAN SERIES Dr No:185 | DAY - VISHNU SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.50000/- 939329 | 1st Prize Rs.50000/- 736815 |
| 2nd Prize Rs.7000/- 35905 | 2nd Prize Rs.7000/- 56257 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13043 26029 27294 31424 36879 | 07134 28964 29232 51822 54560 |
| 38881 48072 58774 68187 78832 | 75352 76115 77761 94915 95559 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0651 0879 1136 3189 5709 7032 8605 | 0186 1269 1468 4050 5605 5680 5834 |
| 8637 8809 9894 | 6879 7923 8788 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0058 3374 3881 4364 7334 8305 8360 | 0790 3096 3317 3650 3977 4865 5648 |
| 8761 8790 9026 | 7168 8515 9092 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 2162 3321 4375 6338 7513 9220 | 0023 1658 3054 4611 6445 7886 9156 |
| 0045 2278 3402 4452 6349 7581 9297 | 0064 1745 3339 4687 6566 7967 9334 |
| 0065 2306 3474 4466 6359 7650 9383 | 0230 2086 3583 4699 7022 8108 9453 |
| 0228 2323 3552 4845 6653 7704 9394 | 0374 2154 3606 4771 7061 8144 9454 |
| 0371 2469 3696 4882 6911 7974 9406 | 0404 2257 3647 4804 7083 8152 9592 |
| 0629 2492 3731 5047 7008 8095 9508 | 0426 2259 3671 4855 7116 8179 9644 |
| 0765 2516 3806 5139 7162 8115 9521 | 0582 2316 3735 5283 7259 8219 9659 |
| 0835 2559 3815 5160 7196 8331 9652 | 0689 2422 3748 5367 7282 8294 9860 |
| 1091 2689 3828 5186 7312 8363 9679 | 0884 2464 3958 5509 7293 8458 9929 |
| 1110 2708 3946 5466 7327 8448 9710 | 1141 2500 4029 5511 7365 8492 9969 |
| 1219 2817 3955 5679 7407 8484 | 1195 2518 4118 5554 7415 8583 |
| 1727 3184 4009 5846 7419 8527 | 1398 2574 4151 5579 7448 8815 |
| 1764 3197 4012 5912 7431 8726 | 1411 2671 4319 5593 7556 8835 |
| 1790 3231 4148 6102 7443 8943 | 1613 2820 4406 5927 7658 8948 |
| 1964 3284 4350 6158 7471 8992 | 1652 2962 4456 6174 7866 8962 |

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:03/05/23

| DAY - ROSA SERIES Dr No:185 | DAY - DEAR SERIES Dr No:185 |
|---|---|
| 1st Prize Rs.100000/- 649625 | 1st Prize Rs.100000/- 428349 |
| 2nd Prize Rs.7000/- 42441 | 2nd Prize Rs.7000/- 39110 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01793 02671 03915 35834 52767 | 08654 11200 25683 28510 39769 |
| 58209 60789 80617 89831 95932 | 56584 79553 80244 84398 98923 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2826 2903 3290 3953 4194 6447 6908 | 0379 0390 0530 2603 3085 3165 3413 |
| 7604 8228 9208 | 4682 6008 6696 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0657 4936 5476 6353 6687 7618 8303 | 0836 1486 3483 3587 5022 6130 7593 |
| 9054 9080 9575 | 7709 8445 9465 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 1424 3094 4052 5442 7255 9205 | 0011 1499 2840 4528 6758 7586 9391 |
| 0171 1761 3171 4063 5894 7476 9240 | 0171 1554 3050 4757 6834 7741 9403 |
| 0190 1958 3351 4233 5897 7539 9306 | 0301 1605 3167 4801 6869 7791 9458 |
| 0209 2094 3373 4239 5953 7571 9376 | 0303 1675 3235 4853 6877 8316 9645 |
| 0242 2126 3546 4250 6050 7620 9451 | 0439 1701 3290 5133 6942 8388 9706 |
| 0253 2254 3613 4297 6415 7644 9470 | 0461 1811 3439 5138 7020 8411 9725 |
| 0309 2442 3619 4315 6626 7719 9527 | 0486 1883 3454 5465 7067 8427 9726 |
| 0357 2543 3670 4655 6652 7732 9535 | 0521 2072 3478 5599 7133 8472 9844 |
| 0381 2561 3761 4698 6672 7743 9805 | 0706 2145 3505 5702 7148 8664 9852 |
| 0502 2580 3803 5036 6684 7782 9984 | 0957 2171 3507 5750 7233 8895 9959 |
| 0689 2635 3877 5047 6830 7873 | 1080 2181 3540 5789 7252 9028 |
| 0873 2650 3926 5051 6878 8288 | 1103 2330 3681 6107 7292 9088 |
| 1110 2773 3934 5120 6889 8291 | 1110 2529 4130 6561 7410 9098 |
| 1214 2851 3998 5271 7064 8923 | 1176 2574 4295 6569 7492 9119 |
| 1414 2856 4019 5290 7241 9150 | 1323 2785 4441 6757 7506 9381 |

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:03/05/23

| DAY - NALLANERAM SERIES Dr No:185 | DAY - MANI SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.50000/- 255157 | 1st Prize Rs.50000/- 785379 |
| 2nd Prize Rs.7000/- 38558 | 2nd Prize Rs.7000/- 94366 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02681 20340 33925 45472 51239 | 05240 05580 32785 38874 46095 |
| 57012 71008 76925 78625 79929 | 77599 89394 89677 93984 95486 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1226 1501 1659 2429 3300 4484 7309 | 1818 2813 3073 3763 3986 5420 6239 |
| 8866 9045 9846 | 6834 8956 9738 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1215 1898 2781 3651 3737 4219 6277 | 0244 0669 0788 0915 1802 2536 4648 |
| 7286 9210 9251 | 4833 6817 9439 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 1871 3150 4524 5976 7615 9423 | 0050 1894 2533 4482 6275 7810 8973 |
| 0037 1888 3259 4554 6229 7716 9438 | 0140 1976 2585 4572 6539 7817 9000 |
| 0127 1926 3289 4613 6305 7729 9506 | 0211 1980 2637 4748 6661 7838 9076 |
| 0177 1948 3312 4778 6469 7876 9524 | 0509 2011 2711 4935 6732 7944 9161 |
| 0284 2029 3313 4935 6629 7950 9573 | 0563 2033 2757 5034 6862 8146 9309 |
| 0293 2060 3632 5008 6667 8060 9631 | 0648 2040 2840 5152 6928 8244 9322 |
| 0901 2155 3802 5051 7040 8085 9792 | 0969 2100 3041 5287 6946 8347 9703 |
| 1197 2157 3817 5090 7119 8179 9878 | 1350 2176 3319 5323 6965 8383 9809 |
| 1258 2264 3826 5148 7208 8280 9907 | 1452 2239 3547 5478 7121 8472 9870 |
| 1434 2399 3837 5416 7214 8295 9910 | 1468 2244 3884 5550 7165 8484 9938 |
| 1514 2511 3877 5550 7261 8335 | 1536 2261 3965 5680 7257 8524 |
| 1583 2876 4119 5759 7317 8388 | 1647 2350 4115 5689 7334 8621 |
| 1811 2904 4261 5862 7392 8720 | 1699 2359 4233 5794 7506 8704 |
| 1815 2933 4471 5887 7462 9085 | 1776 2420 4403 6008 7539 8769 |
| 1816 2977 4477 5915 7481 9193 | 1833 2465 4407 6167 7575 8877 |

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:03/05/23

| SWARNALAXMI SERIES Dr No:185 | DAY - LION SERIES Dr No:44 |
|---|---|
| 1st Prize Rs.50000/- 843130 | 1st Prize Rs.50000/- 742973 |
| 2nd Prize Rs.7000/- 54425 | 2nd Prize Rs.7000/- 64145 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19292 21142 32305 43621 54700 | 18128 29298 31569 42517 53486 |
| 65468 65835 76504 87144 98335 | 64889 75784 86590 86989 97811 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0999 1414 3565 4096 4811 4913 7654 | 0525 2534 3334 4289 4579 4971 6167 |
| 7740 9170 9547 | 6228 9195 9317 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0723 1986 2932 3223 3483 3850 7027 | 1295 1691 2001 2070 3450 4310 4723 |
| 8739 9647 9665 | 5127 8848 8901 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0205 1929 3582 4786 6329 7374 8719 | 0122 1666 2975 4225 6500 8227 9398 |
| 0328 2022 3583 4912 6342 7540 8737 | 0389 1886 3045 4256 6560 8305 9512 |
| 0527 2151 3632 5001 6458 7687 8790 | 0429 1954 3101 4648 6669 8382 9517 |
| 0558 2161 3647 5016 6505 7696 9242 | 0595 1981 3183 4650 6765 8573 9551 |
| 0694 2251 3826 5212 6514 7737 9291 | 0898 2093 3406 4881 6807 8602 9579 |
| 0937 2341 3885 5229 6590 7759 9479 | 0981 2139 3474 4931 6865 8731 9580 |
| 1155 2371 3984 5523 6660 7964 9506 | 1100 2199 3610 5032 6936 8852 9731 |
| 1208 2542 4189 5543 6734 8009 9621 | 1103 2352 3645 5206 6941 9054 9749 |
| 1339 2550 4213 5657 6739 8065 9720 | 1138 2390 3738 5257 7336 9059 9952 |
| 1523 2650 4276 5676 6871 8300 9902 | 1203 2433 3799 5464 7385 9115 9955 |
| 1657 2970 4326 5704 6887 8314 | 1270 2513 3858 5577 7678 9193 |
| 1774 2976 4338 5826 7002 8340 | 1461 2556 3904 5639 7771 9265 |
| 1784 3104 4488 6116 7072 8402 | 1478 2580 3913 5776 7798 9267 |
| 1868 3189 4583 6118 7335 8454 | 1578 2592 3955 6103 7969 9297 |
| 1919 3503 4668 6308 7346 8691 | 1590 2950 3964 6181 8034 9374 |

# తీవ్ర నష్టం

≫ కురుస్తున్నాయి. నియోజకవర్గంలో వరి, మిర్చి, మొక్కజొన్న అధికంగా సాగు చేశారు. మొన్నటి దాకా కుడి కాలువకు నీరు విడుదల కాకపోవడంతో పంటలను ఎలా కాపాడుకోవాలని రైతులు అయోమయంలో పడ్డారు. తీరా కాలువల ద్వారా నీరు విడుదల కావడంతో పంట చేతిదాకా వచ్చింది. మిర్చి రైతుల్లో కల్లాలో మిర్చిని ఆరబోశారు. వరి రైతులు కోతలకు సిద్ధమయ్యారు. అంతా సవ్యంగా ఉందనుకుంటుండగా ఒక్కసారిగా అకాలవర్షాలు వచ్చిపడ్డాయి. మాచర్ల మండలం జమ్మలమడక, కంభంపాడు, రెంటచింతల మండలంలోని పలు గ్రామాల్లో వరి పైరు పూర్తిగా నేలకొరిగింది. వెల్దుర్తి, దుర్గి, కారంపూడి మండలాలతో పాటు రెంటచింతలలోని పలు గ్రామాల్లోని మిర్చి కల్లాల్లోకి వర్షపు నీరు చేరింది. మిర్చిని ఆరబెట్టుకునేందుకు కూడా ప్రకృతి అవకాశం ఇవ్వడం లేదు. కారుమబ్బులు కమ్ముకొని అడపాదడపా వర్షాలు పడుతూనే ఉన్నాయి. మొక్కజొన్న పంట కూడా వర్షానికి పూర్తిగా దెబ్బతింది.

**ఆపన్న హస్తానికై అన్నదాత ఎదురుచూపు:**

అకాల వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతినడంతో ఆదుకునే వారి కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గతంలో రూ. 20 వేల దాకా ఉన్న మిర్చి ధర ఇప్పుడు రూ. 10 వేలకు పడిపోయింది. మిర్చి కాయ పూర్తిగా రంగు పోవడంతో పాటు నాణ్యత లోపించడంతో ఆ మాత్రం ధరకు కూడా కొనే వారు లేకుండా పోయారు. ఎన్నో వ్యయ ప్రయాసాలతో కాపాడుకొస్తున్న పంట అకాల వర్షంతో రోజుల వ్యవధిలోనే చేజారిపోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. వ్యవసాయం యేడాదికేడాది భారంగా మారుతోందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇప్పటికే చాలా చోట్ల రైతులు వ్యవసాయం వదిలేసి పట్టణాల వైపు మళ్లారు. కొందరు రైతులు అప్పుల బాధను తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు రైతులు ప్రభుత్వ ఆదుకుంటుందని ఎదురు చూస్తున్నారు. ఇంకొందరు రైతులు మంచి రోజులు రాకపోతాయా అని గుండెనిబ్బరంతో కాలం గడుపుతున్నారు. తమది రైతుల ప్రభుత్వమనే చెప్పుకునే ఈ రాజకీయ పార్టీలు ఏ మేర రైతన్నల వెతలు తీరుస్తాయంటూ పలువురు విమర్శిస్తున్నారు.

**భారీవర్షంతో తాలు కాయలుగా మారిన మిర్చి**

మంచి ధర పలుకుతున్న మిర్చి ఇటీవల కురిసిన వర్షాలకు తాలు కాయలుగా మారాయి. అదే విధంగా నిమ్మ తోటలు నరసరావుపేట మండలంలో అత్యధికంగా దెబ్బతిన్నాయి. దీంతో పాటు బొప్పాయి, అరటి, మొక్కజొన్న పంటలు దెబ్బతిని రైతులకు నష్టం జరిగింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు మరింత నష్టాన్ని రైతులకు మిగిల్చాయి. కాయకూరల తోటలకు సంబంధించి దిగుబడి, నాణ్యత అంశాలలో రైతులకు నిరాశ మిగిలింది. దొండ, అకుకూరల తోటలు వర్షాలకు నేలవాలాయి. రైతులు అత్యధికంగా ఆశలు పెట్టుకున్న మిర్చి కళ్ళలో ఉండటంతో తడిచి పోయాయి. నాణ్యత పూర్తిగా దెబ్బ తిన్నట్లు రైతులు చెప్పుతున్నారు. వరి పంట విషయంలో సైతం ఇదే విధంగా వర్షానికి సంబంధించి సమస్యలు ఉన్నట్లు రైతులు వివరించారు. కొన్ని గ్రామాలలో ఉన్న పూల తోటలు వర్షాలకు దెబ్బతిన్నాయి. తమను ఆదుకోవాలని, పంట నష్టం అంచనా వేసి అధికారులు తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని నష్ట పోయిన రైతులు కోరుతున్నారు.

**అన్నదాత విలవిల**

**కోనసీమ బ్యూరో, మే 3, (ప్రభాతవార్త):** మండుటెండల సమయంలో రోజుల తరబడి అకాల వర్షాలు కురుస్తూ అన్నదాతలను కుదురుకోనీయకుండా చేస్తున్నాయి. అన్ని రకాల పంటలు చేతికందే తరుణంలో వర్షం, ఈదురుగాలులు విరుచుకుపడి రైతులకు తీరని నష్టా న్ని మిగులుసు ్తండగా ధాన్యం సేకరణలో జాప్యం అన్నదాతలను మరింతగా వేధిస్తో ంది. "తొలకరి పంట పోయింది... ఈ పంటైనా చేతికి వస్తు ్తందని అనుకున్నాం.. చేతికి వచ్చే సమయంలో వానలు వచ్చాయి.. కురుసు ్తన్న అకాల వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికందిన పంట కళ్లముందే తడిసిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక ్తం చేస్తున్నారు. గత పంట కాలం ఆశించినా దిగుబడులు రాక నష్టా న్ని చవిచూశామని.. ఈ సారి పంటలైనా నష్టాల గురించి గట్టెక్కిస్తాయని అనుకుంటే వర్షాలు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతికి అందిన పంట కల్లాల్లో ఆరబెట్టి ్టన ధాన్యం భారీ వర్షాలకు తడిసిపోయంది. ఆరబెట్ట ్టటానికి వీలు లేకుండా ఆకాశంలో మబ్బులు, వానతో ధాన్యం ఆరడం లేదని రైతులు వాపోతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలో లక్షల ఎకరాల్లో వరి పంట కోత దశకు చేరుకున్నాయి. 40శాతం వరకు రైతులు పంటలను కోసి కల్లాల్లో ఆరబెట్టి ్టనట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. అకాల వర్షాలతో ధాన్యం కల్లాల్లోనే తడిసి పోయింది. కోయకుండా మిగిలిని పంటలు పొలాల్లోనే తడిసి ముద్దయ్యాయి. చేతికి అందిన పంట కళ్ల ముందే తడుసు ్తన్నా ఏమి చేయలేని పరిస్థితిలో రైతులు ఉన్నారు. నిల్వ చేయటానికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో వర్షానికి ధాన్యం తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం వర్షానికి తడవకుండా ఉండేందుకు పరదాలు దొరకటం లేదని.. ప్రభుత్వం కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయటం లేదంటున్నారు. ఈ అకాల వర్షాల వల్ల ఏం చేయాలో అర్థం కావటం లేదని ఆందోళన చెందుతున్నారు. కూలీలకు అధిక డబ్బులు చెల్లించి పంటలు పండించాం.. ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలు భూ యజమానులకే వరి ్తస్తున్నాయని కౌలు రైతులు ఆరోపిస్తున్నారు. 90శాతం వరకు కౌలు రైతులే పంటలు పండిస్తున్నారని .. ప్రభుత్వం అందించే ఒక్క రూపాయి కౌలు రైతులకు అందటం లేదని వాపోతున్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దళారులు క్వింటాలుకు 1100 రూపాయల నుంచి 1200 రూపాయల వరకు కొంటామంటున్నారని వాపోతున్నారు. కౌలు రైతు నాశనమైపోతున్నాడు. ఈ సంవత్సరం పంటలు నష్టపోయాం.. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వారం - వర్జ్యం

**4-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
చతుర్దశి రా.10-53; చిత్త రా.08-58
శే.వర్జ్యం ఉ.05-56 ల
తిరిగి వర్జ్యం రా.02-41 ల 04-19
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి ఉద్యోగస్తులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. వ్యాపారులకు లాభం.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కర్కాటకం:** స్త్రీల వల్ల సమస్యలు. అధిక ధనం ఖర్చు చేస్తారు.

**సింహం:** ఆకస్మిక ధన లాభం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**వృశ్చికం:** ఊహించని వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండండి. ఖర్చులు అధికంగా ఉంటాయి.

**కుంభం:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు.

**మీనం:** శత్రువుల వల్ల స్వల్ప నష్ట సూచనలున్నాయి. వ్యాపారులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# భక్తులకు వెదురుబొంగు నీళ్ల సీసాలు!

## త్వరలో తిరుమలలో అందుబాటులోకి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ మంచినీటి సీసాలను నిషేధించిన తిరుమల తిరుపతి దేవస్థానం వాటి స్థానంలో గాజుసీసాల నీటిని భక్తులకు అందిస్తోంది. గాజుసీసాల నీరు ధర అమాంతం 60రూపాయల వరకు విక్రయిస్తుండటంతో సామాన్యభక్తులకు భారంగా మారింది. గాజుసీసా ఖాళీది తిరిగి దుకాణాల్లో ఇస్తే 35రూపాయల వరకు భక్తులకు వెనక్కుఇస్తున్నారు. అంతేగాక గాజుసీసాలు ప్రమాదవశాత్తు క్రిందపడి పగిలిపోతున్న ఘటనలు కూడా జరుగుతున్నాయి. ప్రమాదవశాత్తు గాజుసీసా భక్తుల చేతిలోనుంచి జారిక్రిందపడితే 30రూపాయలు నష్టపోవాల్సిందే. కేవలం 10, 20 రూపాయలు ధర ఉన్న ప్లాస్టిక్ సీసాల నీరు మూడురెట్లు అధికంగా వెచ్చించి కొనాల్సి వస్తుండటంతో సామాన్యభక్తులు కొంత ఇబ్బందిపడుతున్నారు. ఇదే సమయంలో దాదాపు రెండేళ్ల తరువాత టిటిడి అధికారులు భక్తులకు అందుబాటులో ఉండేలా ఇప్పుడు వాటి స్థానంలో రాగి, స్టీల్ మంచినీటి సీసాలను భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సీసాలను భక్తులకు మరింత సులభంగా విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వాటిస్థానంలో టిటిడి అధికారులు భక్తులకు సరసమైన ధరలకు రాగి, స్టీల్ మంచినీటి సీసాలు విక్రయించేందుకు చర్యలు తీసుకుంది. వీటి ధరలుకూడా రాగినీటి సీసాలు ధర 450 రూపాయలుగా, స్టీల్ సీసాలను 200 రూపాయలకు విక్రయిస్తున్నారు. వీటిల్లో జలప్రసాదిని నీటినిపట్టుకుని సేవించేందుకు వీలుకలుగుతుంది.

తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. భక్తుల అవసరాలకు తగ్గట్లు దుకాణాలు, హోటళ్ళు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, టీ దుకాణాలు, ఇతరత్రా దుకాణాల్లో మంచినీటి గాజు సీసాల విక్రయాలు ఉన్నాయి. అయితే వీటి ధరలు అధికంగా ఉండటంతో సామాన్యభక్తులు కొంత ఇబ్బందిపడుతున్నారు.

**త్వరలో వెదురుబొంగు నీటిసీసాలు:**

సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా ఇప్పటికే తిరుపతి నుంచి తిరుమలకు వస్తున్న భక్తులు తమ వెంట ప్లాస్టిక్ నీళ్లసీసాలు తీసుకురాకుండా టిటిడి అధికారులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. తిరుమలకు ప్రధాన ప్రవేశముఖద్వారం అలిపిరి తనిఖీ కేంద్రంలో ప్లాస్టిక్ నీళ్లసీసాలు అనుమతించడంలేదు. ఇక్కడ భద్రత సిబ్బంది ఈ సీసాలను తీసి పడేస్తున్నారు.

ఇలా రోజువారీగా 30వేలవరకు ప్లాస్టిక్ సీసాలు కుప్పలుకుప్పలుగా పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ నీళ్ల సీసాలు అనుమతించక పోవడంతో భక్తులు కూడా ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తున్నారు. తమవెంట తెచ్చుకున్న స్టీల్, రాగి నీటి సీసాలను వాడుకుంటున్నారు. జలప్రసాదిని నీటిని పట్టుకుంటున్నారని టిటిడి అధికారుల సమాచారం. ఇప్పుడు ఇంకా సరసమైన ధరల్లో వెదురుతో తయారుచేసిన నీళ్లసీసాలు తీసుకువచ్చి భక్తులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వెదురుబొంగు నీళ్లసీసాలను ఒరిస్సాలో తయారుచేసి పలురకాల వాటిని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఇది సఫలీకృతమైతే భక్తులకు తాగునీటికి ఇబ్బందిపడే పరిస్థితి ఉండదు.



బుధవారం డాక్టర్ సతీష్‌రెడ్డి దంపతులకు స్వాగతం పలుకుతున్న టిటిడి అధికారులు

# భక్తిశ్రద్ధలతో పూజిస్తే గంగమ్మ ఆశీస్సులుంటాయి

## డిఆర్‌డిఒ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి

**తిరుపతి,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి చెల్లెలుగా విరాజిల్లుతున్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మతల్లిని భక్తితో పూజిస్తే అమ్మవారి ఆశీస్సులందరికీ ఉంటాయని రక్షణశాఖ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. గంగమ్మదేవతకు గత 700 సంవత్సరాలుగా జాతరలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలోనే తొలుత జాతర తిరుపతిలోనే మొదలైనట్లు ఆధారాలున్నాయన్నారు.

స్వామివారు కూడా తన చెల్లెలు గంగమ్మకు సారె ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇదే ఆనవాయితీ దేశంలో ప్రతి కుటుంబంలో అక్కచెల్లెలకు సారె ఇవ్వడం మొద లైందన్నారు. నేడు అమ్మవారి ఆలయ పునరుద్దరణ,పున:ప్రతిష్ట కార్యక్రమాలను పీఠాధిపతులు స్వరూపానందస్వామి, విజయేంద్ర సరస్వతిలు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

ఇకపై తిరుమలకు వచ్చే భక్తులు ముందుగా తిరుపతి గంగమ్మను దర్శించుకునే ఆచారం గుర్తుతెచ్చుకుని అందరూ భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. అంతకుముందు బుధవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన రక్షణశాఖ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి దంపతులకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలకమేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఇఒ ఎం.మునికృష్ణ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి మహాకుంబాభిషేక పూజల్లో పాల్గొన్నారు. గంగమ్మను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ట్రైకార్‌కు ఇద్దరు డైరెక్టర్ల నియామకం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ షేడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్) డైరెక్టర్లుగా ఇద్దరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ జారీ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలానికి చెందిన సుమర్ల సరస్వతి, సుర్లలోవరాజులను డైరెక్టర్లుగా నియమిస్తూ సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే జీవో ఆర్టీ సంఖ్య 121 ద్వారా ఆదేశాలు జారీ చేసారు. ట్రైకార్ డైరెక్టర్లుగా వీరు పదవి బాధ్యతలను చేపట్టిన నాటి నుండి రెండేళ్ళపాటు ఆ పదవిలో కొనసాగుతారని ఆ ఉత్తర్వులల్లో పొందుపర్చారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. ఆంధ్రప్రదేశ్ షేడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్) ఎస్టీల సంక్షేమానికి అండగా ఉంటుంది. వారికి సహకారరంగంలోను ఉపాధి అవకాశాల కల్పనకు అవసరమైన చేయూతను అందిస్తోంది. కీలకంగా గిరిజన ప్రాంతాల్లో వారిఉత్పత్తుల విక్రయం, ఇతర అంశాలకు సంబంధించి అండగా ఉంటుంది. ఈ సంస్థకు ఎస్టీ తెగలకు చెందిన వారినే డైరెక్టర్లుగా నియమిస్తోంది. తాజాగా సుమర్ల సరస్వతి, సుర్ల లోవరాజులను నియమించారు. తమ నియామకాల పట్ల వారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఉపముఖ్యమంత్రి దోరకు తమ ధన్యవాదాలు తెలిపారు.

# విద్యుత్ మోటార్‌సైకిల్ విరాళం

**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలకొండపై టిటిడి విద్యుత్‌తో నడిచే వాహనాలను అందూబాటులోకి తీసుకువస్తున్నారు. ఇందులో భాగంగా వాహనాలను విరాళంగా ఇచ్చే దాతలు కూడా విద్యుత్ వాహనాలను టిటిడికి అందిస్తున్నారు. బుధవారం తిరుపతి గాయత్రి ఆటోమోటివ్‌కు చెందిన రవి 1.08లక్షలు రూపాయలు విలువైన బగుస్ సి 12ఐ మాక్స్ మోటారుసైకిల్‌ను విరాళంగా అందించారు.

# రేపు పున్నమి గరుడసేవ

**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** పున్నమి సందర్భంగా శుక్రవారం సాయంత్రం తిరుమలలో వెంకన్న గరుడసేవ జరగనుంది. ప్రతినెలాపౌర్ణమి వేళ ఏడుకొండలవాడు తనకెంతో ఇష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని మాఢవీధుల్లో భక్తులకు దర్శనమిస్తాడు. సర్వాలంకార భూషితుడై మలయప్ప స్వామి గరుడవాహనంపై భక్తులను కటాక్షించనున్నాడు.

# ఉత్తరాంధ్ర ద్రోహిగా జగన్‌రెడ్డి మిగిలిపోతారు

## -అచ్చెన్నాయుడు



**మంగళగిరి, మే 3, ప్రభాతవార్త :** విశాఖలో 40వేల కోట్ల విలువైన భూములను దోచుకున్నారు. నాడు ఉచిత ఇసుక నేడు బకాసురుల్లా బొక్కేస్తున్నారు. రూ.10వేల కోట్లు దోచుకొని ఉత్తరాంధ్ర ద్రోహిగా సిఎం జగన్మోహనరెడ్డి మిగిలిపోతారని ఏపి టిడిపి అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తన అవలక్షణాలను ఎదుటివారికి అంటగట్టడం జగన్‌రెడ్డి నైజం, దోచుకో పంచుకో తీసుకో అనే దోపిడికి నిలువెత్తు రూపం జగన్‌రెడ్డి అని ఘాటుగావిమర్శించారు. నాసిరకమైన మద్యాన్ని ప్రజలపై రుద్దుతూ రూ.41వేల కోట్లు మింగేశారని, గనులు దోచేస్తున్నారు. కొండలు కొల్లగొడుతున్నారని భూములు స్వాహా చేస్తున్నారని మండిపడ్డాడు. దొరికినంతా దోచుకుంటూ రాష్ట్రాన్ని గుల్లచేస్తూ ప్రతిపక్షాలపై నిందలేయడం అలవాటై పోయిందని విమర్శించాడు. దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నారని, పోలవరం నాశం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని నీర్విర్యం చేశారని ఆరోపించారు. సిఎం జగన్ విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పరోక్షంగా సహకరిస్తున్నాడని ఆరోపించారు. విశాఖ రైల్వే జోన్ లేదు, భోగాపురం ఎయిర్ పోర్టు భూముల్లో 500 ఎకరాలు కొట్టేయడానికి రిజర్వ్ చేసుకున్నాడని ఆరోపించారు. రుషికొండను బోడి గుండు చేశాడు. పోర్టులను ధారాదత్తం చేస్తున్నారు. జీఓ నెం.3ద్వారా ఆదివాసీల ప్రయోజనలాకు గండి కొట్టాడని విమర్శించారు. విద్యుత్ ప్లాంట్ల పేరుతో 75వేల ఎకరాల ఆదివాసీలయు భూముల కబ్జాకు తెరలేపారన్నారు. ఈ రకంగా దోచుకోవడం ద్వారా సిఎం జగన్‌రెడ్డి ఉత్తరాంధ్ర ద్రోహిగా మారారన్నారు. పేదలకు రూ.10లు ఇచ్చి, రూ.100 కొట్టేస్తున్నాడు. రూ.6లక్షల కోట్లు అప్పుచేసి 4ఏళ్లల్లో రూ.2లక్షల కోట్లే డిబిటికి ఇచ్చారు. మిగిలిన రూ.4 లక్షల కోట్లు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు పన్నులు, చార్జీలు, ధరలు పెంచకండా తక్కువ బడ్జెట్‌ఉన్న మూడేళ్లలో సంక్షేమానికి రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. జగన్‌రెడ్డి పన్నులు, చార్జీలు, భారాలు వేసి నాలుగేళ్లలో రూ.2లక్షల కోట్లు ఇచ్చాడు. అమ్మఒడి రూ.13వేలు.... నాన్న బుడ్డి రూ.72వేల కొట్టేశారని ఎద్దేశాచేశారు. డ్రైవర్లకు రూ.10వేల ఇచ్చి పోలీసులు, ఆర్టివోల జరిమానాలు, మద్యం రేట్లు, డీజిల్ రేట్లు పెంచి రూ.లక్ష కొట్టేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నిస్తున్నాడని బాబాయ్ గొడ్డలి వేటును గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని అచ్చె న్నాయడు ఆరోపించారు.

# దుర్గగుడి సూపరింటెండెంట్ ఇంటిపై ఎసిబి దాడి

## పటమట సబ్‌రిజిస్ట్రార్ ఇంటిపై కుడా!



దుర్గగుడి కార్యాలయ సూపరింటెండెంట్ ఇంటిలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్న దృశ్యం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న సమాచారాన్ని అనుసరించి విజయవాడ దుర్గగుడి కార్యాలయ సూపరిండెంట్ వాసా నగేష్‌పైన అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. వాసా నగేష్‌పై గత కొద్ది కాలం నుంచి ఆర్థికంశాలకు సంబంధించి పలు అవినీతి ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఎసిబి యాప్‌కు సైతం ఈ ఆరోపణలు వెళ్లాయి.

వీటన్నింటి పరిశీలించిన తరువాత డిజిపి రాజేంద్ర నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎసిబి అధికారులు రంగంలోకి దిగారు. వారు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో వాసా నగేష్‌కు చెందిన కుమ్మరి పాలెంలోని లోటస్ లెజెండ్ అపార్ట్‌మెంట్ ప్లాట్ నెంబరు ఎఫ్-34 దాడులు ప్రారంభించారు. దుర్గగుడిలోని వాసా నగేష్ కార్యాలయంలోను ఎసిబి దాడులు నిర్వహిస్తోంది. ఆయనకు, ఆయన బంధువులకు చెందిన తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని బంధువుల ఇళ్లలోను ఎసిబి సోదాలు జరుగుతున్నాయి, ఈ సందర్భంలో మరొక విషయం వెలుగులోకి వచ్చింది. ఎవో నగేష్ ఈ రోజు ఎసిబి దాడులు జరుగుతాయనే సమాచారం ముందస్తుగానే తెలిసినట్లుగా నేటి నుంచి నాలుగు రోజు సెలవు పెట్టారు, ఈ అంశంపైన ఎసిబి అధికారులు వాకబు చేస్తున్నారు. ఇదే సందర్భంలో పటమట సబ్ రిజిస్ట్రార్ రాఘవరావు కార్యాలయంలోను ఎసిబి సోదాలు నిర్వహిస్తుంది. రాఘవరావుపై ఆదాయానికి మించిన ఆస్తులు కలిగివున్నారనే ఆరోపణలున్నాయి.

ఆయన కుడా సోదాలు సమాచారం ముందే తెలిసినట్లు సెలవుపై వెళ్లడం అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ అంశాన్ని ఎసిబి అధికారులు తీవ్రంగానే తీసుకుంటున్నారు. వారి సెలువు యాదృశ్చికమా? ఎవ్వరైనా తమ శాఖ నుంచి సమాచారాన్ని అందించారా ! అనే విషయంపైన ఎసిబి అధికారులు దృష్టి పెట్టారు.

# వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

## నేడు స్వామివారి తిరుకల్యాణోత్సవం



**జగ్గయ్యపేట, మే 3, ప్రభాతవార్త :** ఉత్తర భారతదేశంలో పాంచనరసింహ క్షేత్రాల్లో విశిష్టమైన పౌరాణిక, చారిత్ర ప్రాశ్చత్యం కలిగివున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనృశింహుని దేవస్థానంలో ఈనెల 4వ తేదీ రాత్రి గం.12లకు శ్రీభూనీళా సమేత శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం జరుగనుంది. దివ్యశక్తి స్వరూపునిగా, సకల రుగ్మతలను రూపుమాపే ఖడ్గధారిగా, విశ్వవైద్యునిగా భక్తుల సేవలను అందుకునే యోగానంద నృసింహుని దర్శనం పాపవినాశం అనేది అత్యంత ప్రాచీనమైన వేదాద్రి క్షేత్ర విశిష్టత. సుప్రసిద్ధ పంచనారసింహ క్షేత్రాల్లో విశిష్టమైన, అతిప్రాచీనమై, పావనకృష్ణ నదీ తీరాన యోగానంద లక్ష్మీనరసింహునిగా కొలువుదీరిన దివ్యమైన పుణ్యక్షేత్రం వేదాద్రి క్షేత్రం. విజయవాడ- హైదరాబాదు ప్రధాన రహదారిలో జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు కూడలికి 10 కిలోమీటర్ల దూరంలో వేదాద్రి గ్రామంలో పవిత్ర కృష్ణా నది ఒడ్డున ఈక్షేత్రం వుంది. పంచనారసింహ క్షేత్రంగా (జ్వాలా, సాలగ్రామ, వీర, యోగానంద, లక్ష్మీనరసింహమూర్తులను) పూజిస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా ఇతర రాష్ట్రాలు, నలుమూలల నుండి భక్తులను ఆకర్షిస్తూ ఈక్షేత్రం ప్రఖ్యాతి చెందింది.

ఈక్షేత్రానికి పౌరాణిక చారిత్రక ప్రసిద్ధికూడా వుంది. గాలి, పీడ, దడుపు, నైరాశ్యం, నిస్తేజమైన జీవనం, కఠికదారిద్రం, నిద్రలేమి, అశాంతి, అవివాహంతో పాటు సంతాన యోగం ఇంకా లభించని వారు ఈక్షేత్రానికి విచ్చేసి రాత్రిళ్లు నిద్రచేసిన వెంటనే రుగ్మతలు, బాధలు తొలగించుకుని నిర్మలమనస్కులై వెళతారనేది ఇక్కడ దైవిక శాసనం. దేవాదాయ శాఖ తరపున కార్యనిర్వహణాధికారి కె నాగరాజు పాలనా వ్యవహారాలు నిర్వహిస్తున్నారు. ప్రతి నిత్యం పూజాకార్యక్రమాలు ఉదయం గం.11లకు శ్రీస్వామివారి తులసీ సహస్ర నామార్చన, రాత్రి గం.7.30లకు అమ్మవారికి కుంకుమ సమస్రనామార్చన, అష్టోత్తర నామార్చన నిర్వహిస్తారు. యాత్రికులకు బసచేయుటకు దేవాలయంలో గదుల వసతి కల్పించారు.

**తిరుక్కళ్యాణ మహోత్సవానికి ముస్తాబు**

స్వామివారి తిరుక్కళ్యాణ మహోత్సవాన్ని గురువారం రాత్రి వైభవంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు పూర్తి చేనట్లు ఇఒ కె నాగరాజు తెలిపారు. ఈనెల 7వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. రాత్రి అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలను దేవస్థాన అర్చకులు వేదాంతం శేషాచార్యుల పర్యవేక్షణలో వాసుదేవా చార్యుల యాగ్నికంలో అర్చకస్వాములు శ్రీభూనీళా సహిత యోగానంద లక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్సవా లను నిర్వహిస్తున్నట్లు ఇఒ నాగరాజు తెలిపారు. భక్తులు క్షేత్రానికి కుటుంబాలతో విచ్చేసి స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

# అన్నదాత గోడు ఆలకించేదెవరు?



**కాకినాడ బ్యూరో, మే 3, (ప్రభాతవార్త):** బిక్కవోలు మండలంలో మామిడి, వరి, పంట రైతులు అకాల వర్షాలకు విపరీతంగా నష్టపోయారు. వరి పంటకు ఎకరాకు రూ.40వేలకు పైబడి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి వర్షం వచ్చి పంట పాడు అయ్యి రైతు కంట నీరు మిగిల్చింది. భూమిని నమ్ముకొని రైతుల వద్ద కౌలుకు తీసుకుని ఆరుగాలం శ్రమించిన కౌలు రైతులు ఈ రకంగా నష్ట పోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చుకోవాలో అర్థం కాక తలలు పట్టుకొంటున్నారు. చేలో ఉన్న పంట చేలో, కళ్ళంలో ధాన్యం కళ్ళంలో తడిసి ముద్ద అవుతుంటే ఏమీ చెయ్యలేని నిస్సహాయ పరిస్థితిలో రైతు ఉన్నాడు. ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలా నిబంధనలు సడలించి, ఆర్థికంగా రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం అన్ని రకాల పంటలను నష్ట పర్చింది. అసలే అంతంత మాత్రంగా ఉన్న కౌలు రైతుల జీవితాలు ఇప్పుడు రైతులకు నష్టాలు ఎలా చెల్లాంచాలని ఆందోళన చెందుతున్నారు.

# రాజీవ్‌నగర్ పట్టాల బాగోతంలో సూత్రధారులెవరు?పాత్రధారులెవరు?

## ఎంఎల్‌ఏ ఆదేశించే వరకు అధికారులకు తెలియలేదా?

## విచారణ నిష్పక్షపాతంగా జరుగుతుందా?



శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో ఉన్న రాజీవ్‌నగర్ దృశ్యం

**శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలోని రాజీవ్ నగర్‌లో పేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇంటి పట్టాలు, ఇంటి నిర్మాణాల్లో కొందరు రాజకీయ నాయకుల జోక్యంతో కోట్ల రూపాయల కుంభకోణం చోటు చేసుకుంది. ఓవైపు విచారణలు మరో వైపు నివేదికలు ఇంకో వైపు విచ్చల విడిగా అమ్మకాలు సాగుతున్నాయి. ఈ విషయాలు స్థానిక శాసనసభ్యుడు అధికారుల దృష్టికి తెచ్చేవరకు అధికారులకు తెలియదా? అనేది నేడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా విచారణ నిష్పక్షపాతంగా సజావుగా పూర్తి స్థాయిలో జరుగుతుందా? అనేది చర్చనీయాంశంగా మారింది. ఓ చిరుద్యోగి వద్ద సుమారు 2వేల పట్టాలు బయట పడ్డాయంటే ఈ ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఎంత వరకు సద్వినియోగం అయ్యాయో ఆ ముక్కంటీశునికే ఎరుక. రాజకీయ నాయకులు నాటి పాలకులు మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ అన్నపూర్ణమ్మ మొదలుకొని నేటి ఉద్యోగి అల్లూరయ్య వరకు అలాగే నాటి రెవెన్యూ అధికారి సురేంద్రబాబు నుంచి జరీనా వరకు రాజీవ్ నగర్ భూములను అడ్డుపెట్టుకొని ఇటు రెవెన్యూ అధికారులు అటు రాజకీయంగా ఏ పార్టీ అధికారంలో ఆ పార్టీ నాయకులు లబ్దిపొందుతున్నారన్నది జగమెరిగిన సత్యం.

**రాజీవ్‌నగర్‌లో ఏం జరుగుతుంది?**

శ్రీకాళహస్తిలోని నిరుపేదల కోసం 2006-2007లో కోట్లు వెచ్చించి సేకరించిన 295 ఎకరాల స్థలం నాటి పాలకుల మంచితనంతో కొందరు కౌన్సిలర్లకు వరంగా మారింది. కొందరు అధికారులకు కల్పతరువుగా మారింది. ఈ భూములను అడ్డుపెట్టుకొని కొందరు రెవెన్యూ అధికారులు కోట్లు కుమ్మరించుకుంటున్నారు. నేడు శాసనసభ్యుడు ఆదేశించారని రెవెన్యూ, మున్సిపల్, పోలీసు అదికారులు హఠాత్తుగా రంగంలో దిగి ఓ చిరుద్యోగి వద్ద సుమారు 2వేల పట్టాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. అయితే శాసనసభ్యుని పేరుతో కొందరు మీడియాకు చెందిన వ్యక్తులు విచ్చల విడిగా సాగించిన వ్యాపారంపై ఎంఎల్‌ఏ స్పందన ఏమిటనే విమర్శలు కూడా వినబడుతున్నాయి. వీటిమీద విచారణజరపరా? అని గుసగుస లాడుతున్నారు. 2007లో అప్పటి శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు హయాంలో భూసేకరణ జరిగింది. సుమారు 7వేల మందికి పట్టాలు జారి చేసారు. ఆయన ఉదాసీన వైఖరితో అప్పటి కౌన్సిలర్లు కొందరు తమ అవినీతి పంజాను విసిరారు. ఒక్కొక్కరు వందకు తక్కువ కాకుండా ప్లాట్లు తమ బంధువులు, సన్నిహితుల పేర్లతో నమోదు చేసుకొని రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని సంపాదించుకొని తరువాత ఐదేళ్ల పాటు అమ్మకాలు సాగించి కోట్లు జేబులు నింపుకున్నారు. ఎవరు అధికారంలో ఉంటే ఆ పార్టీ ముసుగులో కొందరు దళారులు తమ పబ్బం గడుపుకుంటున్నారు. సుమారు ఐదారేళ్లగా అల్లూరయ్యలాంటి ఉద్యోగులు రాజీవ్ నగర్‌లో విచ్చలవిడిగా పట్టాలను రెవెన్యూ సహకారం లేకుండా సాగిస్తున్నారా? అనేది డాలర్ల ప్రశ్న. శ్రీకాళహస్తిలో 2007 నుంచి విచ్చల విడిగా రాజీవ్ నగర్ వేదికగా సాగుతుంది. నాటి పరిస్థితి ఎలా ఉన్నా నేడు జగనన్న కాలనీల పేరుతో కొందరు అధికార పార్టీ నాయకుల పేర విచ్చల విడిగా ఎలాంటి కాగితాలు లేకుండా ప్లాట్లు అమ్ముతున్నారు. మరి ఈ విషయం శాసనసభ్యునికి తెలియకుండా సాగుతాయా? అనే చర్చ చోటు చేసుకుంది. నిత్యం రాజీవ్ నగర్, జగనన్నకాలనీల్లో ఆక్రమణలు, అమ్మకాలు సాగుతుంటే ఎందుకు పట్టించుకోలేదనే విమర్శలు లేకపోలేదు. ఈ తతంగంలో రెవెన్యూ శాఖ సహకారం లేకుండా సాగుతుందా? రెవెన్యూ సహకారం లేనిదే విద్యుత్ కనెక్షన్లు ఎలా వస్తాయి? మున్సిపల్ సహకారం లేనిదే సాగుతుందా? అయితే రెవెన్యూ అధికారులకు ఉన్న పళంగా 'రాజీవ్‌నగర్ అవినీతి కంపు కొట్టిందా? అనేది చర్చనీయాంశంగా మారింది. శాసనసభ్యుడు చెబితే దాడులు చేసామని చెబుతున్న అధికారులకు వాస్తవాలు తెలియలేదా? రెవెన్యూ అధికారులు మరి ఏం విధి నిర్వహిస్తున్నట్లు? ఇప్పటికైనా పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందా? ఒక్క అల్లూరయ్యకే విచారణ పరిమితం చేస్తారా? లేక నిజమైన అక్రమణ దారుల భాగోతాన్ని అధికారులు బయట పెడతారా? లేక మాకు సంబంధం లేదని చేతులు దులుపుకుంటారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

# తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని వేసవి రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 3 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం ప్రస్తుత వేసవి సీజన్‌లో రైల్వే శాఖ వివిధ ప్రాంతాల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**విశాఖ-సికింద్రాబాద్-విశాఖ ప్రత్యేక రైళ్లు :**

విశాఖ పట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 28 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7:00 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 04 నుంచి జూన్ 29 వరకు ప్రతి గురువారం సాయంత్రం 7:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

**భువనేశ్వర్-తిరుపతి-భువనేశ్వర్ ప్రత్యేక రైళ్లు :**

భువనేశ్వర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 02809 ప్రత్యేక వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 06నుంచి జూన్ 24వరకు ప్రతిశనివారం మధ్యాహ్నం 1:30 గంటలకు భువనేశ్వర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 10:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02810 ప్రత్యేక వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07 నుంచి జూన్ 25 వరకు ప్రతి ఆదివారం రాత్రి 8:15 గంటలకు తిరుపతినుంచి బయల్దేరి మరుసటిరోజు సాయంత్రం 5:25గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది.

మార్గ మధ్యలో ఈ రైళ్లు ఖుర్దారోడ్, బలుగాన్, బరంపురం, పలాస, శ్రీకాకుళం, విజయనగరం, దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషణ్లలో నిలుస్తాయి.

4-5Pg4 :Layout 1 5/4/23 12:37 AM Page 1



వార్త

నీటివల్ల శరీరం, సత్యం వల్ల మనస్సు, తపస్సు వల్ల జీవాత్మ, తత్వవిజ్ఞానం వల్ల బుద్ధి పరిశుభ్రమవుతాయి.

-మనువు

# కాలుష్యకాసారంలో నగరాలు!

ఊదురుగొట్టం వాడు ఊదూతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లు ఉంది కాలుష్యం విషయంలో పాలకులు, కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూటవిషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలు చేస్తున్నా,ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నట్టు చెప్తున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యంచేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండళ్లను ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసు కుంటున్నారు. అయినా ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయో త్పత్తిలో అరవైశాతం ఆరువందల పట్ట ణాలలో కేంద్రీకృ తమై ఉందంటే ఇక నగరాల ప్రాధా న్యత ఎంతగా ఉందో వేరే చెప్పక్కర్లేదు. వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఈ కారణంగానే వలసలు పెరిగిపోతున్నాయి. అందుకే గ్రామ జనాభా తగ్గిపోతుండగా పట్టణ జనాభా అందుకోలేనంతగా పెరిగిపోతున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా 28.5 కోట్లు కాగా ఇప్పుడది నలభై, యాభైకోట్లకు చేరుకున్నది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం (జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు, మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేసినా పెరుగుతున్న అవసరాలను, జనాభాను అవి అందుకోలేకపోతున్నాయి. 1951లో జనాభాలెక్కల ప్రకారం మనదేశంలో కేవలం ముప్పైఆరు కోట్లు మాత్రమే. ప్రస్తుతం మన దేశజనాభా 142కోట్ల 86లక్షలకు చేరుకొని ప్రపంచంలోనే చైనాను మించి మొదటిస్థానంలోకి చేరుకొన్నది. పెరుగుతున్న జనాభాతో పాటు సమస్యలు పెరిగిపోతున్నాయి. నగరాలపై ఒత్తిడి పెరుగుతున్నది. ఒక నిర్దిష్టమైన ప్రణాళికలంటూ ఏమీ లేకుండా ఇష్టానుసారంగా కొత్తకొత్త కాలనీలు వెలుస్తున్నాయి. దాదాపు దేశంలోని అన్ని నగరాల్లోనూ ఇదే పరిస్థితి. పాలకులు ఎంత ప్రయత్నం చేసినా వలసలను నిరోధించలేకపోతున్నారు. అమెరికాలో చదరపు మీటరుకు 34మంది ఉంటే మనదేశంలో 425మందికి పైగా ఉన్నారు. భారత్‌లో ఆరు మెట్రో నగరాల్లో హైదరాబాద్, చెన్నై,ఢిల్లీ, ముంబాయి,బెంగళూరు, కోల్‌కతాలలో ఒక ప్రైవేట్‌సంస్థ నిర్వహించిన సర్వేలో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం, గాలి, నీటి నాణ్యతలు, అటవీ విస్తీర్ణం, పచ్చదనం వాతావరణంలో మార్పులు,చెత్తనిర్వహణ ప్రాతిపదికగా ఈసర్వే నిర్వహించారు. విస్తరణ తదితర అంశాల్లో నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడంతో తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నట్లు వెల్లడయింది. ప్రధానంగా నగరాల్లో వాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తున్నదని హెచ్చరించింది.చెన్నై, కోల్‌కతా, ముంబాయిలలో వాయుకాలుష్యం తీవ్రంగా ఉంటే తర్వాత స్థానంలో పారిశ్రామిక కాలుష్యం ఉంది. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది.పరిశ్రమల కారణంగాఅక్కడ వాయుకాలుష్యం తీవ్రస్థాయిలోకి చేరినట్లు సర్వేలో బయటపడింది.వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలోఉంది. నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్ము పేర్కొనడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ మహానగరంలో ఈ వాయుకాలుష్యంతో పాటు నీటికాలుష్యం కూడా చోటు చేసుకుంటున్నది. నగర శివారులో ఉన్నపరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకపోవడం దురదృష్టకరం. మరో పక్క విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలను శుద్ధిచేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగా ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతం కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. గతంలో పాలకుల నిర్వాకం కారణంగా మూసీతో పాటు ఎన్నో చిన్ననీటి వనరులు కాలుష్య కాసారాలుగా మారిపోయాయి.మూసీకాలుష్యం విస్తరించేకొద్దీ ముందు జల చరాలు,ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారే ప్రమాదాలున్నాయి. ఇలా ఒక్క హైదరాబాదేకాదు అటు విజయవాడ, గుంటూరు, తదితర ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. భారతదేశంలో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లుఅధికంగా ఉండడంతో శ్వాస సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేక రోగాల బారినపడుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా భావితరానికి ప్రతినిధులైన బాలల బతుకులు ఈ వాయు, నీటి కాలుష్యం చిదిమేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాయుకాలుష్యం మనిషికే కాదు. దేశ సుసంపన్నమైన చరిత్ర సంస్కృతులకు ప్రతీకలుగా భాసిల్లుతున్న వారసత్వ కట్టడాలకు కూడా ముంపు ముంచుకొస్తున్నదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలుపంచుకోలేకపోతే జాతీయ మానవాభివృద్ధి పథంలో పయనం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు మనసుపెట్టి అర్థం చేసుకోవాలి.

కాలం మారినా, స్థలం మారినా మనసు మారదు. దాని స్థలంలోనే అది ఉంటుంది.



మిల్టన్

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలి!

బీహార్ రాష్ట్ర ప్రభుత్వం 1.78లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామం. మన రాష్ట్రంలోకూడా సుమారు 50వేలపోస్టులు భర్తీ కావాల్సి ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా ఒక్క ఉపాధ్యాయుని కూడా నియమించని పరిస్థితి చూస్తున్నాం. గత ప్రభుత్వంలో ఉన్న విద్యా వలంటీర్లను కూడా తొలగించారు. ఇందువలన పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు. విద్యాబోధన లోపభూయిష్టంగా ఉండడంతో మధ్యలోనే విద్యను మానివేస్తున్న వారిసంఖ్యగణనీయంగా పెరుగుతోంది. సంక్షేమం పేరుతో అన్ని శాఖల్లో సంక్షోభం నెలకొంది. ఇప్పటికైనా పాలకులు ఉపాధ్యాయ ఖాళీలను సత్వరం భర్తీ చేయాలి.

-జి.భారతీయదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### మంత్రిగారు దృష్టి పెట్టాలి!

రాష్ట్రంలో పరిశ్రమలకు ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఎన్నికల కోడ్ తొలగిపోగానే విడుదల చేస్తామని పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ గత ఫిబ్రవరి మాసంలో చెప్పారు. ఎన్నికలకోడ్ తొలగి రెండుమాసాలు అయినా ప్రోత్సాహకాలు విడుదలచేయలేదు. అప్పట్లో పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని, కోడ్ తొలగిన వెంటనే చెల్లిస్తామని మంత్రిగారు నర్మగర్భంగా చెప్పారు. పెట్టుబడులు, పరిశ్రమలు రావాలంటే విశ్వసనీయత కీలకం. పాలకులు ఆ వాస్తవాన్ని విస్మరించరాదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రభుత్వ నిర్వాకం మాటేమిటి?

రాష్ట్రంలో చిట్‌ఫండ్ సంస్థలు తమ లాభాలను వివిధ రూపాల్లో తిరిగి పెట్టుబడులు పెడుతున్నాయి. అది ఏ వ్యాపారం సంస్థకైనా వారి వ్యాపారాభివృద్ధికి కీలకం. అయితే ఎటువంటి ఫిర్యాదు లేకుండానే ప్రభుత్వం ఆయా సంస్థల కార్యాలయాలపై ఎటువంటి అర్హత, అధికారం లేని సి.ఐ.డి అధికారులచేత దాడులుచేయించడం,సిబ్బందిని, ఖాతాదారులను భయభ్రాంతులకు గురి చేయడం ఆశ్చర్యంగా ఉంది. మరి ప్రభుత్వమే ఉద్యోగులకు చెందిన జిపిఎఫ్ పొదుపు మొత్తాలను ఉద్యోగులకు తెలియకుండా మళ్లించడంతో ఉద్యోగ సంఘాల నేతలు గగ్గోలు పెడుతున్నారు. ఇందుకు బాధ్యులు ఎవరు? ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. అధికారులు తాము చేసిన తప్పులకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### ప్రజలను మభ్యపెడుతున్నారు

రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖలో త్వరలోఖాళీల భర్తీ అంటూ ముఖ్యమంత్రి మరోసారి ప్రకటన చేశారు. ఇలాంటి ప్రకటనలు ప్రతి మూడు మాసాలకు ఒకసారి వస్తున్నాయి. అయినా ఖాళీలు భర్తీ కావడం లేదు. ప్రభుత్వ టెండర్లకు గుత్తేదార్లు ముందుకు రానట్లుగా వైద్యశాఖలో పని చేయడానికి వైద్యులు ఆసక్తి చూపడంలేదన్నది స్పష్టమవుతున్నది.నిశితంగా పరిశీలిస్తే వైద్య, ఆరోగ్యశాఖలో పని చేయడానికి అనువైన పరిస్థితులు లేవు. మౌలిక వసతుల లేమి, సిబ్బంది, మందుల కొరత, వేతనాలు, ఇతర బకాయిల చెల్లింపులో అంతులేని జాప్యం,ఆ పైన రాజకీయ జోక్యంతో వైద్యులు పనిచేయడానికి ముందుకు రావడం లేదు. పాలకుల్లో కూడా ఈ సమస్య తెలిసీ, ప్రజలను మభ్యపెట్టడానికి ఖాళీల భర్తీ అని ప్రకటనలతో సరిపెడుతున్నారు. వైద్య,ఆరోగ్యశాఖలో ఇది కూడా విప్లవంగా అర్థం చేసుకోవాలి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### చేతలు శూన్యం

ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పేదరికంప్రభుత్వ తప్పిదాల గురించి చట్టసభల్లో మాట్లాడారు. సభ్యులు అడిగినా జవాబు చెప్పరు. ప్రతీనెల రేడియోలో ప్రసారమవుతున్న మన్ కీ బాత్‌లోనూ వాటి ఊసు ఎత్తరు మోడీ. ఎక్కడో ఎవరో ఏదో సాధించారని వారిని ప్రశంసిస్తుంటారు. వారి వ్యక్తిత్వం గురించి గొప్పగా చెబుతుంటారు. 99ఎపిసోడ్లను ఇలానే పూర్తి చేశారు. ఇప్పుడు మన్‌కి బాత్ 100వ ఎపిసోడ్ అంటూ నిమిష నిమిషానికి చెప్పడం, పాతవి రిపేట్ చేయడం చేస్తున్నారు. 100వ మన్ కి బాత్ ఎపిసోడ్ కోసం విపరీతంగా ప్రచారం అందిస్తున్నారు. అయితే ప్రజలకు ఉపయోగపడని ఇలాంటి కార్యక్రమాలు ఎన్ని ఎపిసోడ్‌లు ప్రసారమయినా ఏముంది? ఇలాంటివి ఎన్ని ఎపిసోడ్‌లు ప్రసారం చేసినా ఎవరికి ఏమీ లాభం ఉండదు.

-మిథునం, హైదరాబాద్

### దళితుల సమస్యలు పట్టించుకోండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తుంది. అందులో దళితులకు ఉన్న భూములకు సరిహద్దులు, సర్వే నంబర్లు, రైతుకు పాసుబుక్కులు, వారసత్వచట్టాలు,అసైన్మెంట్ భూముల యాజమాన్య హక్కుల గురించి నూతనచట్టాలు అమలుచేయాలి. దళితుల భూములను వారికే చెందేలా చట్టాలు చేయాలి. దళితుల కు సంబంధించిన అన్నిసమస్యలను పరిష్కరించేలా చూడాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# అవినీతి ఆరోపణలు,ప్రత్యారోపణల నిగ్గు తేలేదెలా?

**కోట్ల రూపాయల సంపదతో తులతూగుతున్న కుబేరులు, ఘోర నేరచరిత్ర కలిగిన వారే అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులుగా ప్రవేశిస్తున్నారు.ఘోర నేరాభియోగాలను మోస్తున్న వారి నుండి నేరరహిత ఆదర్శ సమాజ నిర్మాణం ఎలా జరుగుతుందో తెలియక బుద్ధిజీవులు విస్తుపోతున్నారు. ఈ పరిణామాల పట్ల సచ్ఛీలురెంతో మంది తమకు పాలనా నైపుణ్యాలున్నా ప్రజలకు సేవ చేయాలనే బలమైన కోరిక ఉన్నా ఎన్నికల్లో గెలవడానికి అవసరమైన నేరచరిత్ర లేక, కోట్లరూపాయల సంపదలేక చట్టసభల్లోకి ప్రవేశించలేకపోతున్నారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సమీప భవిష్యత్‌లో ప్రజాస్వామ్యంవైపు ధనస్వామ్యం మరోవైపు నేర ప్రపంచం చేతుల్లో బందీగా మారి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతుందేమోనని భయాందోళనలు పెచ్చుమీరుతున్నాయి.**



డాక్టర్ నీలం సంపత్

ఆధునిక ప్రపంచంలో అన్ని పాలనా విధానాలలో కెల్లా అత్యంత మేలైన పాలనా విధానం నిర్ద్వందంగా ప్రజాస్వామ్యమే. ప్రజల ద్వారా, ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజలే ఎన్నికల ద్వారా తమను తామే పాలించుకునే పాలకులను ఎంపిక చేసుకునే రాజ్యాంగపరమైన వెసులుబాటు కలిగిన ఈ పాలనా వ్యవస్థలో భాగంగా కొనసాగుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు పరస్పరం ఒకరిపై మరొకరు చేసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతి ఆరోపణల తీరుతెన్నుల్ని పరిశీలించినప్పుడు 75 వసంతాల తర్వాత ప్రజాస్వామ్యం మళ్లీ ప్రయోగశాలలోకి నెట్టి వేయబడుతుందేమోననే భయం కలుగుతోంది. ఎన్నికల నిర్వహణ వ్యవస్థ ప్రతిష్టకు మచ్చ తెచ్చే విధంగా ఎన్నికల్లో గెలుపు కోట్లరూపాయల ఖర్చులతో కూడినదిగా చట్టసభల్లోకి నిరుపేదలూ, మధ్యతరగతుల వారికి దారులు మూసుకుపోతున్నాయి. ఫలితంగా కోట్ల రూపాయల సంపదతో తులతూగుతున్న కుబేరులు, ఘోర నేరచరిత్ర కలిగిన వారే అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులుగా ప్రవేశిస్తున్నారు.ఘోర నేరాభియోగాలను మోస్తున్న వారి నుండి నేరరహిత ఆదర్శ సమాజ నిర్మాణం ఎలా జరుగుతుందో తెలియక బుద్ధిజీవులు విస్తుపోతున్నారు. ఈ పరిణామాల పట్ల సచ్ఛీలురెంతో మంది తమకు పాలనా నైపుణ్యాలున్నా ప్రజలకు సేవ చేయాలనే బలమైన కోరికఉన్నా ఎన్నికల్లో గెలవడానికి అవసరమైన నేరచరిత్ర లేక, కోట్లరూపాయల సంపదలేక చట్టసభల్లోకి ప్రవేశించలేకపోతున్నారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సమీప భవిష్యత్‌లో ప్రజాస్వామ్యంవైపు ధనస్వామ్యం మరోవైపు నేర ప్రపంచం చేతుల్లో బందీగా మారి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతుందేమోననే భయాందోళనలు పెచ్చుమీరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంతోపాటు మరో పదమూడు రాష్ట్రాలు సాక్షాత్తూ ఈ దేశ ప్రధాని ఈ దేశ ప్రజల సంపదను ప్రైవేటీకరణ పేరుతో అంబానీ, అదానీ లాంటి తన స్నేహితులకు అప్పణంగా అప్పగిస్తున్నాడని ఆరోపిస్తున్నాయి. బిజెపి పాలనలోనున్న ఓ రాష్ట్రం 40శాతం కమిషన్‌లతో నడుస్తుందనే ఆరోపణలు వెలువెత్తడమే కాదు. సదరు ప్రజాప్రతినిధులలో ఒకరిద్దరిపై చర్యలు తీసుకోకతప్పలేదు. తెలంగాణ రాష్ట్రంలోని బిజెపిపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దళితబంధు లాంటి పథకంలో 30 శాతం కమిషన్‌లతో శాసనసభ్యులే అవినీతి వ్యవహారాన్ని నడిపిస్తున్నారని సాక్షాత్తూ ముఖ్యమంత్రే ఆక్షేపించిన వైనాన్ని గమనించండంటూ చెప్పడాన్ని బట్టి ఆయా రాష్ట్రాలలో ప్రజాప్రతినిధులే ఆర్థిక అసమానతలకు పాల్పడుతూ ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారనే సంకేతాలనిచ్చేవేనని చెప్పకతప్పదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తన ప్రత్యక్ష పర్యవేక్షణలో విధులను నిర్వర్తించే ఈ.డి, సిబిఐ, ఐ.టి లాంటి నేరపరిశోధన సంస్థలతో దాడులు చేయిస్తూ అక్రమ కేసులతో తమ ప్రభుత్వాలను భయభ్రాంతులకు గురిచేస్తూ తమ పార్టీలకు చెందిననాయకులను ప్రజాప్రతినిధులను బెదిరిస్తూ, కోట్లరూపాయల ముడుపులతో ఉన్నత పదవులతో ప్రలోభపెడుతూ తమ ప్రభుత్వాలను కూలదోయడానికి కుట్ర చేస్తుందనే ప్రతిపక్ష పార్టీలు వాదిస్తున్నాయి.ఇకప్రతిపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలలో రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్న గవర్నర్లు ప్రజాప్రభుత్వాలను అస్థిరపరుస్తున్నారనే ఆరోపణలు షరా మామూలే. ఇక నిన్నటికి నిన్న కేంద్ర హోంశాఖామాత్యుల తెలంగాణ రాష్ట్ర పర్యటనను ఉటంకిస్తూ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పులివేట మొదలైందని రాష్ట్ర ప్రభుత్వం దాని వేటకు వేటు దూరంలో ఉన్నదని చేస్తున్న ప్రకటనలు ఫెడరల్ స్ఫూర్తికి భంగం కలిగించేవే.మరోవైపు ప్రధాన మంత్రి రాష్ట్రాల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, అది జరగాలంటే కేంద్రంలో,రాష్ట్రంలో ఒకేపార్టీ ప్రభుత్వం



ఉండాలని వాదిస్తుండడాన్ని బట్టి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల పట్ల కేంద్ర వైఖరి స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల నేతృత్వంలో కొనసాగుతున్న రాష్ట్రప్రభుత్వాలను కేంద్రం వేటాడుతుందో, కాపాడుతుందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఇకపోతే డబుల్ ఇంజన్ సర్కార్ కొనసాగుతున్న రాష్ట్రాలలో బుల్‌డోజర్ సంస్కృతితోపాటు పోలీస్ రాజ్యం స్వైరవిహారం చేయడం ద్వారా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని పాలనానిపుణులతోపాటు హక్కుల ఉద్యమకారులు వాపోతున్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రతిపక్షమే లేకుండా చేస్తున్న ప్రయత్నాలు ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వపెద్దలు వివిధ సందర్భాల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన అనేకమంది శాసనసభ్యులు తమతో టచ్‌లో ఉన్నారనే ప్రకటనలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా పదుల సంఖ్యలో ప్రతిపక్ష శాసనసభ్యులను తమ పార్టీలో చేర్చుకుని తాముచేస్తున్న అభివృద్ధి చేత ఆకర్షితులైన వారే తమ ప్రభుత్వంలో భాగస్వాములవుతున్నారని చేస్తున్న ప్రకటనలు రాజకీయాల్లో దిగజారుతున్న విలువలకు నిలువెత్తు ఉదాహరణగా చెప్పకతప్పదు. ఈ చర్యలకు అదనంగా ఈ దేశ ప్రధాని, హోంశాఖామాత్యులతో సహా కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు తెలంగాణ రాష్ట్రంతోసహా ఇంకా అనేక ప్రతిపక్ష పార్టీల పాలనలో కొనసాగుతున్న రాష్ట్రాల్లో కుటుంబాల పాలన కొనసాగుతుందనీ, ఆయా రాష్ట్రాల ప్రజలను పాలకులే వివిధ రకాల కుంభకోణాలలో నిలువునా దోపిడీ చేస్తున్నారనీ ఆరోపిస్తూ వారి కోసం జైళ్లను సిద్ధం చేస్తున్నామని ప్రకటనలు చేస్తుండడం గమనార్హం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ పత్రికలూ, ప్రసార సాధానాలతోపాటు ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా సైన్యంతో తమకు అనుకూలమైన కథనాలను వండివారుస్తూ పరస్పరం ఒకరిపై మరొకరు ఆరోపణల బురద జల్లుకునే క్రమంలో ఉపయోగిస్తున్న భాషను సభ్య సమాజం అసహ్యించుకుంటున్నా ఆయా పార్టీల అధినేతలు మాత్రం వారిని సెహభాష్ అంటూ రెచ్చ గొడుతుండడం అత్యంత దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలకోట్ల రూపాయలు అప్పులు చేస్తూ ఈ దేశాన్ని, రాష్ట్రాలను అప్పులకుప్పగా మారుస్తుండడాన్ని అధికారిక గణాంకాలే తేటతెల్లం చేస్తున్నాయి. అప్పులతో బడ్జెటరీ ప్రొవిజన్లను సమృద్ధిగా సమకూర్చినా రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, ఆకలి చావులు, విద్యావైద్య సదుపాయాల కొరత, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, విధ్వంసం పాలవుతున్న పర్యావరణం, మంటగలుస్తున్న మానవ సంబంధాలు పౌర హక్కుల హననం, పత్రికాస్వేచ్ఛ పాతాళానికి చేరుకోవడం,మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ లైంగికదాడులు, మత విద్వేషాలను రెచ్చగొడుతూ భారతీయ సెక్యులర్ ఆత్మపై ముప్పేటదాడి లాంటి వాస్తవిక ప్రజాసమస్యలపై పోరాడకుండా ఈ పరిస్థితులకు కారణం మీరంటే మీరేనని పరస్పరం దుమ్మెత్తిపోసుకుంటున్నారు. ఫలితంగా సదరు ప్రజాసమస్యల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలోపడుతున్న చందంగా మారుతుండడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం న్యాయవ్యవస్థ జోక్యం అనివార్యంగా మారడం పాలకుల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. న్యాయమూర్తుల నియామకాల్లో మా పాత్ర ఉండాల్సిందేననే కేంద్ర ప్రభుత్వ వైఖరి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోంది. వేల సంఖ్యలో కోర్టుల తీర్పులను ప్రభుత్వాలే ధిక్కరిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. దీనికి అదనంగా భాగ్యలక్ష్మి టెంపుల్‌లోనో, యాదాద్రి ఆలయంలోనో తడిబట్ట ప్రమాణాలతో న్యాయాన్యాయాల నిర్ణయం జరుగుతుందనే అధికార, విపక్ష రాజకీయ పార్టీల ఒరవడి ఈ దేశ న్యాయవ్యవస్థ అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తూ మళ్లీ సమాజాన్ని మధ్య యుగాలవైపు మళ్లిస్తోంది. ఈ దేశ అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తులుగా వ్యవహరించి, ఎన్నో జాతీయ స్థాయి వివాదాలపై తీర్పులు చెప్పిన న్యాయమూర్తులు పదవీ విరమణ తర్వాత ప్రభుత్వ ప్రాపకంతో ప్రభుత్వ ప్రాయోజిత పదవుల్లో చేరడం గతంలో వారిచ్చిన తీర్పుల్లో న్యాయాత్మకతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. రాజ్యాంగ నిర్మాత స్మృతి చిహ్నాలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయడం అభినందనీయమే అయితే ఈ నేపథ్యంలో ఆ మహనీయుని భావజాల వ్యాప్తి కోసం కృషి చేయకుండా అసలు ఈ రాజ్యాంగమే సరిగా లేదు దీన్ని రద్దు చేసి కొత్త రాజ్యాంగాన్ని రాసుకుందామనే పాలకుల వైఖరిని నిశితంగా పరిశీలించినప్పుడు రాజ్యాంగ నిర్మాతతోపాటు ఇతర మహనీయులు స్మృతి చిహ్నాల ఏర్పాటు ఓటు బ్యాంకును సృష్టించుకోవడం ద్వారా ఎన్నికలలో రాజకీయ లబ్ధిని పొందడం కోసం రాజకీయ పార్టీలు ఎంచుకున్న ఓ ఎత్తుగడగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. ●

# పోడు పట్టాలపై ప్రభుత్వం తీరు మారదా?

పి.క్రాంతి

ఫిబ్రవరి నెలాఖరులోగా పోడు భూములకు పట్టాలు ఇస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా సాగుదారులకు ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం మర్చిపోయినట్లేనా అన్న అనుమానం పోడుసాగుదారుల్లో కలుగుతుంది. ప్రస్తుతం ఏప్రిల్ నెలచివరి రోజుల్లో ఉండటం దీనికి కారణంకావచ్చు. ఎన్నికలముందు ఇచ్చిన అనేక హామీల మాదిరిగానే ఈ హామీ కూడా మరుగునపడుతుందేమో నన్న భయం కూడా గిరిజన రైతుల్లో వ్యక్తమవుతున్నది.ఆదివాసీ రైతుల అనుమానానికి కారణం లేకపోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రత్యేకించి ఆదివాసీలకు చేసిందికూడా ఏమీలేదు. ఇంకా గట్టిగా చెప్పాలంటే ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఇతరప్రాంతాల్లో ఖర్చు చేయబడ్డాయి. యేటా ట్రైకార్ పేరుతో ఆదివాసీలకు ఇచ్చే రుణాలు కూడా పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోయింది. అనేకచోట్ల బ్యాంకర్లు ట్రైకార్ లబ్ధిదారులకు ఏదోఒక కారణంచూపి రుణాలు ఇచ్చేందుకు అంగీకరించకపోవడంతో ఎవరితో చెప్పుకోవాలో అర్థంకాక నిస్సహాయులుగా ఉండి పోయారు.ముఖ్యంగా ఐటిడిఏలు నిర్వీర్యం అయ్యాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి అనేక కారణాలతో తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల నమ్మకాన్ని కోల్పోయిందనే చెప్పాలి. పోడు వ్యవహారం మరీ ముఖ్యంగా అటవీశాఖ అధికారులకు ప్రాణ సంకటంగా మారింది. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం పోడుభూములకు పట్టాలు ఇస్తామని చెప్పడంతో ఆదివాసీల్లో ఆ భూమిపై ఆశ కలిగి పెద్ద మొత్తంలో అడవి ధ్వంసానికి గురై పోడు పెరిగింది. మరోపక్క అటవీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, ఆక్రమణకు గురైన అటవీ భూములు గుంజుకొని వాటిల్లో తిరిగి అడవులు పెంచాలని ఒత్తిడితీసుకువస్తుంది. అనేకచోట్ల పేదలు సాగు చేస్తున్న పోడు భూములు గుంజుకొని వాటిల్లో ప్లాంటేషన్లు ఏర్పాటు చేశారు. ఇంకో పక్క హరితహారాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు



చేస్తూ అటవీ అధికారులకు టార్గెట్లు ఇస్తుంది. దీంతో ఓవైపు పోడుసాగుదారులను పట్టాల పేరుతో ప్రోత్సహిస్తూ ఇంకో పక్క అటవీ అధికారులకు అటవీ విస్తీర్ణం పెంచాలని ఆర్డర్లు వేయడంలో ప్రభుత్వఆంతర్యం ఏమిటో అంతుపట్టడంలేదు.ప్రస్తుతం తిరిగి వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతుంది. వ్యవసాయం కోసం ఆదివాసీలు తమ పోడు భూములను సిద్ధం చేస్తున్నారు. ఎప్పటి మాదిరిగానే అటవీశాఖ పోడువ్యవసాయాన్ని అడ్డుకుంటూనే ఉంది. వ్యవసాయ సీజన్ మొదలైందంటే ఇటు పోడు సాగుదారులు అటవీ అధికారులకు మధ్య రోజుల తరబడి ఆదివాసీ గ్రామాల్లో పెద్దయుద్ధమే జరుగుతుంది. అనేకసార్లు కొట్లాటల్లో రెండువైపుల నుంచి తీవ్ర గాయాలు కావడం, ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు అనేక చోటు చేసుకున్నాయి. ఇస్తానన్న పట్టాలు ఇంతవరకూ పత్తాలేవు. పైగా ఇస్తారన్న గ్యారంటీ లేదు.ఈ క్రమంలోనే తిరిగి వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. ఇప్పుడు క్షేత్రస్థాయిలో అటవీ అధికారులు ఏం చేయాలో, ఎలా ముందుకు సాగాలో అర్థంకావట్లేదు. పోడు సాగును అడ్డుకుంటే అధికారపార్టీనుంచి తీవ్రస్థాయిలో బెదిరింపులు ఎదురవుతున్నాయి.పోడుసాగు ఆపకుంటే ఉన్నతాధికారుల నుంచి తీవ్రస్థాయిలో ఒత్తిడి ఎదురవుతుంది.ఈ యేడాది వ్యవసాయ సీజన్‌లో పోడు సాగుదారుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.కెసిఆర్ కానీ, బిఆర్‌ఎస్‌పార్టీ కానీ పోడుభూముల సమస్యను ఆశామాషీగా తీసుకొని మాట తప్పితే ఆదివాసీలు కెసిఆర్‌ను ఎప్పటికీనమ్మరు.తెలంగాణలోఉన్న ఆదివాసీసమాజం బిఆర్‌ఎస్ పార్టీకి దూరంకాక తప్పదు. రాష్ట్రంలో 12 గిరిజన అసెంబ్లీ స్థానాలపై ఆప్రభావం ప్రత్యక్షంగానో,మరికొన్ని స్థానాల్లో పరోక్షంగానో పడనుంది. ఆదివాసీలను మోసం చేసిన చరిత్రలో కెసిఆర్ నిలిచిపోతారు.ఇప్పటికే అనేక సామాజికవర్గాల్లో ఆ పార్టీ అప్రతిష్టలను మూటగట్టుకుంది.ఏపథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలుచేయలేని ప్రభుత్వంగా ముద్రపడినమాట వాస్తవం. వర్షాకాలం మొదలు కాకముందే, ఎలాంటి భయం లేకుండా హక్కు పత్రాలతో తమ పోడు భూముల్లోకి ఆనందంగా అడుగు పెట్టి వ్యవసాయం చేసుకునేలా ప్రభుత్వం మాట నిలుపుకోవాలి. ●

# ఎన్నికలవేళ వాగ్దానాల జోరు

రావుశ్రీ

గత మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్, వివిధ రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకునే క్రమంలో రాజకీయ పార్టీ లు, వివిధ రకాల పథకాలు, వాగ్దానాలతో ఓటర్ల ముందుకు వస్తూ ఒకరికి మించి ఒకరు సాధ్యం కాని ఆ మాటకొస్తే ఆదాయానికి మించి అప్పులు చేసే విధంగా వాగ్దానాలు ఇస్తూ అధి కారం చేపట్టడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్ నవరత్నాలు పేరుతో అధికారం చేపట్టిన ప్రస్తుతం ప్రభు త్వం ఆ వాగ్దానాలు అమలు కొరకు గత నాలుగేళ్లుగా ఎన్నివేల కోట్ల రూపాయలు అప్పులు చేస్తున్నారో అందరం చూస్తూనే ఉన్నాం.సంక్షేమపథకాలు అర్హులైన పేదలకు అందించుట మంచిదే.కానీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ముఖ్యంగా చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధిఅశకాశాలు కల్పించకుండా,పరిశ్రమలు స్థాపించకుండా, కేవలం వచ్చిన ఆదాయం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు, రుణాల ద్వారా వచ్చిన సొమ్ము అంతా ఉచితాలకు ఖర్చు చేసుకుంటూపోతే భవిష్యత్తు ఏమిటి? ఆలోచన చేయాలి.ఇటీవలకాలంలో పంజాబ్‌లో జరిగినఎన్నికల్లో కూడా ఎన్నిపథకాలు, వాగ్దానాలు ఇస్తూ ఆప్ పార్టీఅధికారంలోకి వచ్చిందో మనం అందరం చూస్తూనేఉన్నాం. ప్రస్తుతంఅధికారంలో ఉన్న వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు అన్నీ ఆయా ప్రజలకు అనేక ఉచిత పథకాల హామీల ద్వారా అధికారంలోకి వచ్చాయి. సంక్షేమ పథకాలు అమలు ద్వారా సమాజంలో అసమానతలు తొలగించేందుకు ప్రయత్నాలు చేయాలి. సంక్షేమ రాజ్యస్థాపనకు కృషి చేయాలని రాజ్యాంగం కూడా సూచిస్తుంది. కానీ ప్రజలను ప్రలోభాలకు గురి చేయకూడదు. ముఖ్యంగా ప్రజలను, యువతను తమకాళ్లపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితికి ప్రభుత్వాలు కృషిచేయాలి.దానికి అనుగుణంగా విద్య, నైపుణ్యాలు అందించాలి. పరిశ్రమలు స్థాపించి ఉద్యోగఉపాధి అవకాశా లు కల్పించాలి. అప్పుడు మాత్రమే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేద,మధ్యతరగతి ప్రజల జీవితాలు మెరుగుపడుతుంది. రాష్ట్ర, దేశ జిడిపి వృద్ధి చెందుతుంది. వస్తు ఉత్పత్తి, రవాణా ఎగుమతుల ద్వారా ఆదాయం సమ కూర్చుకుంటూ రాష్ట్రాలు, దేశం కూడా పురోభివృద్ధి సాధిస్తాయి. ఆ విధంగా పార్టీలు తమ ఎజెండాతో ఎన్నికలవేళ ప్రజలముందుకు రావాలి. ఇక ప్రస్తుతం



జరుగుతున్న కర్ణాటక రాష్ట్ర ఎన్నికలవేళ ఆయాపార్టీలు ఎన్నెన్నో వాగ్దానాలు ఇస్తూ అధికారం చేపట్టడానికి విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాలు పూర్తయినా,అనేక సంవత్సరాలుగా అనేక వర్గాల ప్రజలకు అనేక రాయితీలు ఇస్తున్నా నేటికీ చాలామంది పేదరికంలో ఉండటానికి కారణం ఏమిటి?ఈ వాస్తవాన్ని అందరూ ఆలోచన చేయాలి. ప్రజల అందరికీ విద్య, వైద్యం అందించకుండా, వీటి కొరకు తగిన నిధులు మంజూరు చేయకుండా ఎన్ని పథకాలు, అమలు చేసినా దేశంలోని పేదరికం నిర్మూలించడం అసాధ్యం అని పార్టీలు,ప్రభుత్వాలు ఇకనైనా గ్రహించాలి. చదువుకున్న యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా ప్రభుత్వాలు ఉత్పాదక రంగాలకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. మేధోవలసలు అరికట్టాలి. ప్రతీ సంవత్సరం మనదేశం నుంచి అనేక లక్షలమంది దేశ పౌరసత్వం వదులుకుని, ఇతర దేశాలకు శాశ్వతంగా వెళ్లిపోవడం దేనికి సంకే తమో ఇకనైనా పాలకులు గ్రహించాలి.ధరల పెరుగుదల ముకుతాడు వేయాలి. వ్యవసాయ రంగానికి, రైతులకు ప్రభుత్వాలు భరోసా కల్పించాలి. కేవలం ఉచితాల ద్వారా వాస్తవ పరిస్థితిని మార్చలేం అని గ్రహించాలి. ఇటీవలకాలంలో ప్రతీనెలా పేద మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి ద్వారా ప్రభుత్వానికి జిఎస్టీ రూపంలో వస్తున్న లక్షల కోట్ల రూపాయలు ఏయే రంగాలకు ఖర్చు చేస్తున్నారో ప్రజలందరికీ తెలియాలి. గతనెల ఏప్రిల్ నెలలో రికార్డుస్థాయిలో 1.87లక్షల రూపాయలు జిఎస్టీ రాబడివచ్చింది అని గణాంకాలు చెబుతున్నాయి. ఈ రాబడులతో వ్యవసాయం, పారిశ్రామికరంగాల్లో ఎక్కువగా ఖర్చు చేయుటద్వారా దేశం స్వావలంబన దిశగాఅడుగులు వేస్తోంది. అంతేకానీ అనుత్పాదకరంగాల్లో ఖర్చుచేయడం ద్వారా ఫలితాలు శూన్యం అని గ్రహించాలి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అనేక లక్షల కోట్లరూపాయల అప్పులఊబిలో కూరుకుపోయింది. అదేబాటలో వివిధ రాష్ట్రాలు ఉన్నాయి. ఎఫ్‌ఆర్‌బియం పరిధి దాటి అనేక వేల కోట్లరూపాయల అప్పులు చేస్తున్నాయి. కావున ఎన్నికలవేళ పార్టీలు ప్రజల వాస్తవజీవితాల్లో వెలుగులు నింపేందుకు అవసరమైన విద్య,వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే వాగ్దానాలు ఇస్తూ అధికారం చేపట్టడానికి ప్రయత్నాలు చేయాలి.అదేవిధంగా ప్రజలు కూడా తమ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పార్టీలకు అండగానిలవాలి. తాత్కాలిక ఉపశమనం పొందే ఉచితాలకు లొంగరాదు. కుల,మత, వర్గప్రాంతీయ భాషా లింగ వంటి సంకుచిత భావాలకు లొంగకుండా తమకు తమపిల్లల భవిష్యత్తుగురించి ఆలోచించే పార్టీలకు అండగాఉండుట ద్వారానే భారత్ భవిష్యత్తులో అభివృద్ధిచెందిన దేశాల జాబితాలో చేరుతుందని గ్రహించాలి. ఎన్నికలవేళ అప్రమత్తంగా ఉండాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## సీఎం జగన్‌కు ఘన స్వాగతం పలికిన నగర మేయర్


7లో

## సీఎం జగన్మోహన్‌రెడ్డి కలవలేని కార్యకర్తలకు నాయకులకు భరోసా కల్పించిన ముత్తంశెట్టి



7లో

### సుప్రీంకోర్టు ఉత్తర్వులతో
## బెంబేలెత్తిపోతున్న బాబు


7లో

బాబు అవినీతి వెలికి తీయడానికి ఐబిఐ, ఇడిజోక్యం చేసుకునే అవకాశం -అవినీతి సామ్రాజ్యం కూలుతుందన్న భయం -విషయాన్ని పక్కదోవ పట్టించేందుకు బాబు ప్రయత్నం -రాజకీయం కోసం రాష్ట్రాన్నే పణంగా పెట్టిన ఘనుడు : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాధ్

## ఉత్తరాంధ్ర చిరకాల ఆకాంక్షలు సాకారం



7లో

సీఎం జగన్ నాలుగు వరాలు... -రూ.4,592 కోట్లతో భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం -విశాఖలో రూ. 21,844 కోట్లతో వైజాగ్ టెక్‌పార్క్ లిమిటెడ్ (ఆదానీ) -తారకరామ తీర్థ సాగరం పనులకు రూ. 194.40 కోట్లతో శంకుస్థాపన -రూ.23.73 కోట్లతో చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం - సీఎం జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఎయిర్‌పోర్టు భూమి పూజ -చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణ పనులు



### ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్-టెక్నాలజీ
## బిజినెస్ పార్క్ శంకుస్థాపన

### రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

**విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త**

విశాఖ సిటీని మరింత పారిశ్రామిక సిటీగా చేస్తూ ఉత్తరాంధ్ర ని అభివృద్ధి పథంలో నడుపుతామన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట ప్రకారం ఆదానీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి సౌజన్యంతో మదురవాడలో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ అండ్ టెక్నాలజీ బిజినెస్ పార్క్ నిర్మాణం కి శ్రీకారం చుట్టి బుధవారం రారష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని భీమిలి నియోజకవర్గంలో నిర్మాణం చేపడుతున్నందుకు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాషనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు.

### సీఎం జగన్మోహన్‌రెడ్డిని
## మర్యాదపూర్వకంగా కలిసిన ముత్తంశెట్టి


7లో

### సీఎం జగన్మోహన్‌రెడ్డిని
## మర్యాదపూర్వకంగా కలిసిన కాయల


7లో

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి


విజయనగరం జిల్లా బోగాపురం మండలంలో పర్యటనలో భాగంగా బుధవారం విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ నివాసంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.


రుషికొండలోని ఎంపీ నివాసంలో ఇటీవల వివాహం చేసుకున్న ఆయన కుమారుడు శరత్‌చౌదరి, జ్ఞానిత దంపతులను సీఎం ఆశీర్వదించారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

### అఖిలపక్షాల ఆధ్వర్యంలో
## నిరసన కార్యక్రమం


7లో

### అరకులోయలో ఘనంగా ముగిసిన
## శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాలు


7లో

## ఆరిలోవలో అలజడులు..!

- రౌడీషీటర్ దారుణ హత్య
- పసికందును కాగితంలో చుట్టి విసిరేసిన కసాయిలు
- రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి





7లో

# పాయకరావుపేట ఆరోగ్యకేంద్రంలో సౌకర్యాలు ఉన్నా- సేవలు సున్నా

## - కలర్‌ఫుల్‌గా ఉన్న అందమైన పిహెచ్‌సిలో రోగులకు అందని ఆనందం -టైంకు రాని సిబ్బంది - పిహెచ్‌సిలో రోగులకు కష్టాలు - రోగులను చీదరించుకుంటున్న వైద్యులు



పాయకరావుపేట, మే 3 ప్రభాతవార్త

శిథిలమైన పాయకరావుపేట ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రాన్ని ఆస్థానంలో కొత్తగా సుమారు కోటిరుపాయలకు పైగా నిదులతో పాతపిహెచ్‌సి ప్రాంగణంలోనే ఇటీవల ఆసుపత్రి నిర్మించారు. పాత ఆస్పత్రి కంటే మెరుగైన సౌకర్యాలు కల్పించారు. దీంతో పిహెచ్‌సి పరిదిలోని గ్రామాలప్రజలు ఇక తమకష్టాలు తీరతాయని ఎంతగానో ఆనందం వెళ్ళిబుచ్చారు. ఆస్పత్రి సౌకర్యంగానే ఉందికానీ ఆస్పత్రిలో పనిచేసే సిబ్బంది పనితీరు బాగోలేదని రోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వైద్యులు ఇద్దరు ఉండగా వాళ్ళుకూడా అందుబాటులో ఉండటంలేదని ఎప్పుడుచూడు వైద్యుని కుర్చీలు ఖాళీగానే దర్శనం ఇస్తు ఒటాయని అయితే ఫార్మాసిస్టు వైద్యుని అవతారంలో రోగులకు పరీక్షలు చేయడం ఆయన తరహాలో మందులు ఇవ్వడం ఇక్కడ పిహెచ్‌సిలో షరామామూలుగా జరుగుతున్న తంతు. వైద్యునికోసం రోగులు వెతికే కళ్ళకు ఫార్మాసిస్టే వైద్యసేవలు అందించడం చూస్తే ఒకవేళ రోగం వికటించి జరగరాని ఘోరం జరిగితే ఎవరు బాధ్యులు అంటూ రోగులు ప్రశ్నిస్తున్నారు. ఉదయం అత్యవసరచికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చే రోగులకు సిబ్బందివైద్యం చేయడంలేదని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ ఎక్కడని అడిగితే సిబ్బంది ఏదోసాకు చెప్తుంటారని అంటున్నారు. ఉదయం 9.30 దాటితే కాని సిబ్బంది రావడంలేదని ఈలోపు పేషెంట్లు పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి 24 గంటలు ఆసుపత్రిలో స్టాప్‌నర్సు షిప్టువైస్‌గా ఉండాలి అలా ఉండటం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆస్పత్రిలో పనిచేస్తున్న ఒక సీనియర్ స్టాప్‌నర్సు ఆస్పత్రికి వచ్చే పేషెంట్ల పట్ల దురుసుగా సమాధానం చెపుతున్నారని రోగులు ఆసీనియర్‌స్టాప్ నర్సుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 108 సిబ్బంది సైతం ప్రమాదంలో ఉన్న పేషెంట్లను ఈఆస్పత్రికి తీసుకువెళ్తే సక్రమంగా చికిత్స అందించడంలేదని 108 సిబ్బంది పట్లకూడా ఆసీనియర్ నర్సు దురుసుగా సమాధానం చెపుతున్నట్లు తెలిసింది. తాటికాయంత ఆస్పత్రి కట్టారుకానీ రోగులకు ప్రభుత్వం ఊహించే స్థాయిలో వైద్యసేవలు అందడంలేదు. ఆస్పత్రికి వచ్చే రోగులకు సేవలు చేయకుండా చీదరించుకోవడంపై రోగులు అసహనానికి గురౌతున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీవైద్యరంగానికి అత్యంతప్రాధాన్యత ఇస్తున్న నేఫద్యంలో పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సిబ్బంది పనితీరు వల్ల రోగులపై సిబ్బంది చిరాకుపడటం సమయానికి సిబ్బంది హాజరుకాకపోవడం తదితర కారణాలతో ఆసుపత్రిపై రోగులు అసంతృప్తి వెళ్ళబుచ్చుతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి పాయకరావుపేట పట్టణ ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రం పనితీరుపై నిఘావేసి రోగులకు సరైన వైద్యసేవలు అందించాలని కోరుతున్నారు.



# నాడు-నేడు పనుల్లో జాప్యంపై కలెక్టర్ అసంతృప్తి

## - నిర్లక్ష్యం ఏమిటని ప్రశ్న.. - కొంగసింగిలో విలేజ్ హెల్త్ సెంటర్ పరిశీలన - ఉపాధి పనులు..సందప కేంద్రాలు సందర్శన

గొలుగొండ మే 3, ప్రభాతవార్త



నాడు-నేడు పనులు నిర్వహణలో అలక్ష్యంపై జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి అసంతృప్తి వ్యక ్తం చేశారు. మండలంలో కలెక్టర్ గొలుగొండ, కృష్ణాదేవిపేట ప్రాథమిక అరోగ్య కేంద్రాల్లో నాడు-నేడులో చేపట్టిన పిహెచ్‌సిల ఆధునీరణ పనులు ఆలస్యంపై అసహనం వ్యక్తం చేశారు. ఇంతటి నిర్లక్ష్యం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. నిధులు చాలకపోతే మంజూరు చేస్తామని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలల్లో ఒపి, ఇన్ పేషెంట్ విభాగాలను పరిశీలించారు. నాడు నేడు పనులు ఏందుకు జాప్యం జరుగుతుందని తక్షణం పనులు పూర్తిచేసేలా చర్యలు చేట్టాలన్నారు. గొలుగొండ సిహెచ్‌సిలో అధునీకరణ పనులు అర్థాంతరంగా ఆగిపోవడం, ఏక్కడ పనులు అక్కడే వదిలేయడంపై ఆరా తీశారు. కృష్ణాదేవిపేట పిహెచ్‌సి ప్రహరి నిర్మాణంతో పాటు మంజూరైన పనులు ఏందుకు పూర్తి చేయలేక పోయారో అధికారుల వద్ద ఉన్న వివరాలను పరిశీలించారు. కొంగసింగిలో విలేజ్ హెల్తు క్లీనిక్‌ను సందిర్శిం చి అక్కడ అందిస్తున్న సేవలపై సిబ్బందితో మాట్లాడారు. అక్కడ నుండి పాత కృష్ణాదేవిపేట చెరువులో ఉపాధి పనుల వద్దకు వెళ్ళి సిబ్బంది కూలీలతో మాట్లాడారు. పనులు గుర్తింపు, కూలీకు కేటాయిస్తున్న పనులు వివరాలు అరాతీశారు. అనంతరం జోగంపేట సంపద కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. కోనేరు వద్ద చేపట్టిన పనుల వివరాలు, ప్రస్తుత స్థితిపై అధికారుల వివరించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి హేమంత్, ఆర్‌డిఓ జయరావు, ఎంపిపి గజ్జపు మణికుమారి, ప్రత్యేక అధికారి కూర్మినాయుడు, పిఆర్ డిఇ ప్రసాదరావు, హౌసింగ్ డిఓ ఫణి, ఎంపిడిఓ ఎస్ దేవిడ్‌రాజు, తాహాశీల్ధార్ జి ఆనందరావు, ఇఓ పిఆర్‌డి రఘురాం, ఇసీ రాధిక, ఎపిఎం మంగ, అన్ని శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వేసవి విజ్ఞాన శిబిరం



గొలుగొండ మే 3, ప్రభాతవార్త

గొలుగొండ శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిభిరం మే 8 నుంచి జూన్ 11 వరకు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారి రాజుబాబు తెలిపారు. జిల్లా గ్రందాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలతో గొలుగొండ శాఖ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ శిబిరం ప్రతీరోజు ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు న్విహిస్తామని తెలిపారు. ఆరు నుండి పది తరగతుల విద్యార్థినీ విధ్యార్థులు హాజరుకావచ్చు అన్నారు. 8వ తేది నుండి ప్రతీరోజు ఉదయం 8 గంటల 30 నిమిషాలకు కథలు వినడం, 10 గంటల నుండి గ్రందాలయంలో పుస్తకాలను చదవడం, అనంతరం కథలు చెప్పడం, 11 నుంచి 12 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లీష్ ,డ్రాయింగ్ చేర్పిండం ఉంటుదన్నారు. ఈ అవకావాన్ని విధ్యార్థులు సద్వినియెగం చేసుకోవాలని గ్రంథాలయాల అధికారి కోరారు. వేసవిలో పిల్లలు అటవిడుపు కాకుండా ఏర్పాటు చేశారన్నారు.

# షీలానగర్‌లో ఎస్టీబీఎల్ బ్రోచర్ విడుదల

గాజువాక, మే 3, ప్రభాతవార్త



షీలానగర్ ఎస్టీబీఎల్ కార్యాలయంలో ఎస్టీబీఎల్ ప్రాజెక్ట్సు నూతన వెంచర్ బ్రోచర్‌ను చైర్మన్ గుత్తికొండ బాలాజీ వీరభద్రరావు, జీఎం కృష్ణయ్య బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన అచ్చుతాపురంలో వేసిన శ్రీగంధం మొక్కల ప్రాజెక్టు బుకింగులను ప్రారంభిస్తున్నామని ఇప్పటి వరుకూ తమ సంస్థ ద్వారా పేదవాడి సొంత ఇంటికల నెరవేరిందని అదే తరహాలోనే ఈ ప్రాజెక్టు కూడా ఉండనుందని మరిన్ని వివరాలకు తమ షీలానగర్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# అంతరాయం వినియోగదారులు సహరించాలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్

పాయకరావుపేట రూరల్, మే 3 ప్రభాతవార్త

పాయకరావుపేటలో 4వ తేదీ గురువారం ఉదయం 8నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రంనందుగల తాండవా షుగర్‌ఫ్యాక్టరీ ఫీడర్ నందు చెట్టుకొమ్మలు తొలగించడంలో భాగంగా అంభేధ్కర్‌కోలనీ, దుర్గానగర్, రాజీవ్‌నగర్, ధనిశెట్టినగర్, షీలానగర్, పండరీపురం, లింగాలకాలనీ అలాగే పరిసరప్రాంతాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ డివిజన్ అనకాపల్లివారు తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడనున్న అంతరాయంనకు వినియోగదారులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# కొత్త గాజువాక అంగన్వాడీలో రెండు రోజులుగా అధిక సంఖ్యలో శిశు ఆధార్ నమోదు

గాజువాక, మే 3, ప్రభాతవార్త



రెండు రోజులుగా ఎండలు మండిపోవడంతో ఆధార్ సెంటర్‌కి వెళ్ళడానికి పిల్లలతో ఇబ్బందిపడకుండా గౌరీనగర్ బ్రాంచ్ ఆధార్ ప్రతినిధి చదరం తులసిరామ్ ఆధ్వర్యంలో శిశు నమోదు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పిల్లలు తల్లిదండ్రులు పాల్గొని ఈ ఒక అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. బుధవారం, గురువారం వాతావరణం తుఫాన్ ఉండడంతో గురువారం జరగాల్సి న శిశు ఆధార్ నమోదు ప్రక్రియను వాయిదా వేయడం జరిగిందని నిర్వాహాకులు తులసి తెలిపారు. కార్యక్రమంలో సిడిపిఓ నీలవేణి, స్రవంతి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు లబ్దిదారులకు శుభవార్త

గాజువాక, మే 3, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం నేడు లబ్దిదారులను ఉద్దేశించి డిపార్టుమెంటు ఆఫ్ యానిమల్ హస్బండ్రీ ద్వారా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. రైతులకు ఎంతో ఉపయోగపడే ఈ కార్యక్రమాన్ని ప్రజలకి చేరేలాగా సిఎస్సీ ద్వారా ఈ యొక్క వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గౌరీనగర్ బ్రాంచ్ సీఎస్సీ ప్రతినిధి చదరం తులసీరామ్ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీఎల్ఈ తులసీరామ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేస్తున్నారు. దీంట్లో భాగంగా ఎటువంటి పథకాలైనా ప్రజలకి నేరుగా చేరేలాగా మా సీఎస్సీ ద్వారా మావంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# 69వ వార్డులో జోరుగా సాగుతున్న గడప గడపకు వైసీపీ కార్యక్రమం

గాజువాక, మే 3, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డులో గడపగపడకు వైసీపీ కార్యక్రమం వార్డు వైసీపీ అధ్యక్షులు, ఏపీ స్టేట్ సివిల్ సప్లయి డైరక్టర్ బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో జోరుగా సాగుతుంది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. ప్రతీ ఇంటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. కొన్ని సమస్యలను అక్కడిక్కడే అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలపక్షపాతి సీఎం జగన్మోహన్‌రెడ్డి అని నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నారని కాబట్టి రానున్న ఎన్నికల్లో కూడా ప్రజలు ఆయననే సీఎంగా చూడాలని ఆశపడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు రాము, వెంకటరావు, కృష్ణంరాజు, బాబూరావు, శ్రీరాములు పాల్గొన్నారు.



# భెల్ గేటు వద్ద ఘనంగా ఇంటక్ 77వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



గాజువాక, మే 3, ప్రభాతవార్త

భెల్ గేటు వద్ద ఐఎన్‌టీయూసీ 77వ ఆవిర్భవ దినోత్స వ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఇంటక్ సీనియర్ నాయకులు సీహెచ్ ನಾ ೦ಾ ಯ್ ು ಣ ೦ಾ ವ ು పతాకావిష్కరణ చేశారు. ఇంటక్ జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి నాయకత్వంలో కార్మికుల పక్షాన పోరాడే ఇంటక్ 77వ ఆవిర్భవ దినోత్స వం జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం భవిష్యత్తు ప్రణాళికలు గురించి చర్చించుకున్నారు. కార్యక్రమంలో వారాడ ఆనందరావు, ఉరుకూటి బాబురావు, సీహెచ్ మురళీశ్వరరావు, జీటీపీ ప్రకాశ్, కొల్లి దేముడు, డి.చిట్టిబాబు, ఎస్ఎల్ నరసింహులు, సుధర్‌బాబు, వీరభద్రరావు, జి.దేముడు, పి.ఆనంద్‌కుమార్, పీవీ అప్పారావు, డి.నరసింహారావు, అల్లు అప్పారావు, సీహెచ్ అప్పలనాయుడు, జనార్ధన్, జగన్నాథం, అచ్చిమనాయుడు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్‌లో ఇంటక్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

గాజువాక, మే 3, ప్రభాతవార్త



కార్మిక సంక్షేమంతో పాటు సంస్థ అభివృద్దే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ఇంటక్ ఆవిర్భవ దినోత్స వ వేడుకలు బుధవారం స్టీల్ ప్లాంట్ పొట్టి శ్రీరాములు జంక్షన్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ క్రమశిక్షణ గల యూనియన్ ఇంటక్ అన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా కార్మిక సంక్షేమంపై, కార్మికులకు ఆర్ధిక ప్రయోజనాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్మికులకు అండగా యూనియన్ నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, బీఎస్ రావు, కొవిరి అవతారం, సుబ్బయ్య, బీఎంకె నాయక్, సంపూర్ణం, కోరాడ వెంకటరావు, డి.మోహన్, ఎంఎస్ రావు, ఆర్‌జగదీశ్‌కుమార్, కొమ్ము ప్రసాద్, సుదర్శన్‌రావు, వెంకటేశ్వరరావు, గంగవరం గోపి, ఎ.రాజేశ్వరరావు, జాన్‌మనీషా, అప్పారావు, రమణమూర్తి, రాథోడ్, ఎస్‌నర్సింగరావు, జెర్రిపోతుల మోహన్‌కుమార్, ఉమామహేశ్వరరావు, నతానీయల్, హరనాధ్, కృష్ణారావు పాల్గొన్నారు.

# సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన గుడివాడ అనూష లతీష్



గాజువాక, మే 3, ప్రభాతవార్త

భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, అదాని గ్రూప్ నిర్మించే విశాఖ ఐటీ టెక్ పార్క్ శంకుస్థాపనలకు బుధవారం విశాఖ విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, 68వ వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో విశాఖ మరింత అభివృద్ధి చెందనుందని వారిరువురు అభిప్రాయపడ్డారు.

# విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న జగనన్న కాలనీ సంతోషంలో కాలనీ వాసులు - జగనన్నకు రుణపడి ఉంటాం...



నక్కపల్లి, మే 3, ప్రభాతవార్త

పేదవాడు ఉండటానికి ఒక అందమైన ఇల్లు ఉంటే చాలు అని భావించే ఆ కుటుంబానికి పక్కా స్థలం మంజూరు చేసి ఆ స్థలంలో ఇళ్లు కట్టించి, రోడ్లు వేయించి, మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసి ఇన్ని చేసి ఊరు చివరిలో ఉన్న జగనన్న కాలనీకి విద్యుత్ సౌకర్యం ఉండాలని భావించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాలనీలు కళకళ లాడే విధంగా విద్యుత్ సౌకర్యం కల్పించడంతో కాలనీ వాసుల్లో ఆనందం ఇంతా...అంతా కాదు... నక్కపల్లి పట్టణంలో రెండు జగనన్న లే అవుట్లు ఉన్నాయి. ఆ లేఅవుట్లులో మంజూరైన ప్రతీ ఒక్క అబ్ధిదారుడికి ఎండివో దెందుకూరి సీతారామరాజు, తహాశీల్దార్ అప్పటిలో వివి రమణ, ఇప్పుడు నీరజా, ఎఇ రాజులతో పాటు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లాంటి వారు సందర్శించిన సమయాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తాము ముందుకు రండి నిర్మించండి అని చెప్పేవారు. కానీ అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు వీసం రామకృష్ణ, వీసం నానాజీ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం అభిరాజులతో పాటు పంచాయితీ ఇవో పివిపి రాజశేఖర్‌లతో పాటు ఇంజనీరింగ్ సిబ్బంది, వీఆర్వో కామరాజులు, వార్డు సభ్యులు భరోసా కల్పించడంతో ఊహించని విధంగా కాలనీల నిర్మాణాలు దాదాపు పూర్తి చేశారు. పూర్తయిన కాలనీలకు ప్రధానమైన విద్యుత్ సౌకర్యం కల్పించాలనే ఉద్ధేశ్యంతో గత నాలుగురోజులుగా ఎలక్రికల్ అధికారులు వెంకటేష్, ఎఇ కృష్ణ, నాగేంద్ర శ్రమించి బుధవారం రాత్రికి విద్యుత్ కాంతులు కాలనీపై కళకళలాడటంతో కాలనీ వాసులు ఆనందంతో ఊగిపోయారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న రుణం తీర్చుకోలేమంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ విద్యుత్ సౌకర్యం సిస్మ్‌ను ఉపసర్పంచ్ వీసం రాజు చేసే ముందుగా వేయించి లైట్లు వెలిగాయా లేదా కాలనీ రూపం ఎలా ఉంది అనేది విద్యుత్ అధికారులు పరిశీలన చేశారు. ఒక్కసారిగా లైట్లు వెలగడం, కాలనీ అంతా కళకళలాడటంతో విద్యుత్ సిబ్బందిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ, కొల్నాటి దుర్గా ప్రసాదులు అభినందించారు.



### అన్ని జగనన్న కాలనీల్లో విద్యుత్ సౌకర్యాలు : వీసం నానాజీ



మండలంలోని ఒక్క నక్కపల్లి జగనన్న లే అవుట్లలోనే కాకుండా అన్ని జగనన్న లే అవుట్లు అన్ని సౌకర్యాలు, రహదారులు, విద్యుత్ సౌకర్యాలను కల్పిస్తామని దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ప్రభాతవార్తకు బుధవారం తెలిపారు. ఈ కాలనీల పూర్తి విషయంలో ప్రభా ప్రతినిధులు అధికారులను సమన్వయంతో పని చేస్తున్నామని అన్నారు. మండలంలో ఉన్న జగనన్న లే అవుట్ల లబ్ధిదారులతో మండల స్థాయిలో కొద్ది రోజుల్లో ప్రత్యేక సమావేశం పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గొల్లబాబూరావు, ఎంపీ సత్యవతి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణలను ఆహ్వానించి జగనన్నకు కృతజ్ఞతలు, మిగిలిన సమస్యల పరిష్కారం ఈ విధంగా సిద్ధమవుతున్నామని నానాజీ చెప్పారు.

# అఖిల భారత విద్యా సంఘాల సమైక్య (ఎఐఎఫ్ఈఎ)లో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్‌కు ప్రాధాన్యత

మాధవధార, మే 3, ప్రభాతవార్త



అఖిల భారత విద్యా సంఘాల సమైక్య (ఎఐఎఫ్ఈఎ)లో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్‌కు ప్రాధాన్యత లభించింది. ఐఫియా జాతీయ కౌన్సిల్ సమావేశం బుద్ధగయలో రెండు రోజులపాటు జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్‌కు చెందిన నాయకులు కామ్రేడ్ కె.సుబ్బారెడ్డికి చీఫ్ పాట్నర్‌గా, రాష్ట్ర మాజీ అధ్యక్షులు వై.సత్యంకి ఉపాధ్యక్షులుగాను, కార్యదర్శిగా సన్నశెట్టి రాజశేఖర్, జాతీయ కార్యవర్గ సభ్యునిగా విశాఖపట్నం జిల్లా ఎపీ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు కామ్రేడ్ ఎఎస్ నాయుడు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేడు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విద్యా విధానాన్ని నిరసిస్తూ, ఉపాధ్యాయ సంక్షేమం కోసం చేయాల్సి న కార్యాచరణను ఐపియు ఆధ్వర్యంలో ముందుకు తీసుకుపోతుందని తెలిపారు. నూతన జాతీయ కౌన్సి ల్ కార్యాచరణను ప్రకటించి ఐఫియా సారథ్యంలో పోరాటం చేయడం ద్వారా ప్రజా అనుకూల, అవసర విద్యా విధానాన్ని, ముందుకు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ హృదయ రాజ్, కామ్రేడ్ చిరంజీవికి ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ రహదారిపై భారీ వాహనాల నిలుపుదల





నక్కపల్లి, మే 3, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా భోగాపురం వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాక సందర్భంగా జాతీయ రహదారిపై నడిపే భారీ వాహనాలను ముందస్తు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నిలుపుదల చేశారు. బుధవారం ఉదయం నుంచే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాయకరావుపేట నుంచి యలమంచిలి వరకు ఎక్కడికక్కడే ఆయా స్టేషన్ సిబ్బంది జాతీయ రహదారుల ప్రక్కన నిలుపుదల చేశారు. సుమారు రెండు గంటల పాటు వాహనాలు ఉండిపోవడంతో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉపాధి పనుల పరిశీలన.... సమీక్షా...

నక్కపల్లి, మే 3, ప్రభాతవార్త





మండలంలోని దోసలపాడులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎండివో దెందుకూరి సీతారామరాజు బుధవారం పరిశీలించారు. ఎండివో ఉదయం 7గంకే పని ప్రదేశానికి వెళ్లి కూలీలతో కొంతసేపు పనిలో ఉన్న పరిస్థితులు, ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరూ పనిలోకి రావాలని రాని వారి కార్డు రద్దు చేస్తామని చెబుతూ కూలీల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వీఆర్పీ శ్రమను చూసి ఆమెను అభినందించారు. ఎపివో ఈశ్వరరావు పనిలో ఉన్న పరిస్థితులు వివరించగా మంచినీటిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# లక్ష్యాలను చేరుకోవాలి : ఎండివో



నక్కపల్లి, మే3 ప్రభాతవార్త

మండలంలోని ఉపాధి హామీ పనుల్లో పాల్గొనేన కూలీలను లక్ష్యాలను అనుగుణంగా వచ్చేటట్లు చూడాలని ఎండివో దెందుకూరి సీతారామరాజు సూచించారు. ఎపివో ఈశ్వరరావు అధ్యక్షతన బుధవారం టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అందరికి జాబ్ కాడ్డులు మంజూరు చేయాలని మండలంలో 13 వేల జాబ్ కార్డులు ఉండగా సుమారు 10 వేల మంది పనులకు వచ్చేటట్లు చూడాలని ఆదేశించారు. ప్రధానంగా బ్యూటీఫికేష్ లో భాగంగా గొడిచెర్ల కాగిత, దేవవరం, గ్రామలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎపిడి, ఇసి, టెక్నికల్ అసిస్టెంట్స్, విఆర్వోలు ఉన్నారు.



# పర్యాటక కేంద్రాలకు పోటెత్తిన పర్యాటకులు

పాడేరు, ప్రభాతవార్త

ప్రముఖ పర్యాటక కేంద్రమైన పాడేరు మండలం వంజంగి మేఘాల కొండలను తిలకించడానికి తెల్లవారుజాము నుంచే తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి పర్యాటకులు రావడంతో వంజంగి మేఘాల కొండ పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. వంజంగి వెళ్లే రహదారి పొడవునా వందలాది వాహనాలు బారులు తీరాయి. దీంతో వంజంగి మేఘాల కొండ పర్యాటకులతో సందడిగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి పర్యటకులు వంజంగి కొండ ప్రాంతంలో ఇచ్చే ప్రకృతి అందాలైన మేఘాల అందాలు అలాగే కొండల మధ్య నుంచి తెల్లవారుజామున ఉదయించే సూర్యుడు కాంతి కిరణాలు అద్భుతంగా కనిపించడంతో పర్యాటకులు తన్మయం చెందుతున్నారు. అంతేకాకుండా మేఘాల అందాలను, సూర్యుని కాంతి కిరణాలను సెల్ కెమెరాలతో బంధిస్తూ ఆ అందాలను సెల్ఫీలు తీసుకుంటూ పర్యాటకులు ఎంతో ఎంజాయ్ చేశారు. వేకువజామునే వంజంగి కొండపైకి చేరుకుంటేనే మేఘాలతో పాటు సూర్యడు ఉదయించే సమయంలో ఆకాశం పసుపు పచ్చగా మారడంతో పాటు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ పర్యాటకుల మనస్సు దోచుకూంటూ వారిని కట్టిపడేస్తున్నాయి. వంజంగి మేఘాల కొండలను తిలకించడానికి వచ్చిన పర్యాటకులు వింత అనుభూతి పొందుతూ మళ్లీమళ్లీ రావాలంటూ వారి అభిప్రాయాలను ఎంతో సంతోషంగా తెలియజేస్తున్నారు. వంజంగి మేఘాల కొండపై మేఘాలు విడిచినా ఆ ప్రదేశంలో కనిపించే కొండలు దీవులు మాదిరిగా కనిపిస్తూ పర్యాటకులను మరింత కట్టిపడేస్తున్నాయి. వంజంగి మేఘాల కొండను ఆదివారం ఒక్క రోజే వేలాది మంది తరలివచ్చారు. రెండవ శనివారంతో పాటు ఆదివారంకలిసి రావడంతో వంజంగి మేఘాల కొండను తిలకించడానికి పర్యాటకులు పోటెత్తారు. దీంతో వంజంగి రహదారి అంతా వాహనాలు రాకపోకలతో కిక్కిరిసిపోయింది. అంతేకాకుండా పర్యాటకుల తాకిడి ఎక్కువ కావడంతో పాడేరు పట్టణంలో ఉన్న టిఫిన్, భోజన హోటల్స్ రద్దీ గా మారాయి. ఇదిలా ఉండగా మరో పర్యాటక ప్రదేశం అయిన జి.మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతాన్ని తిలకించడానికి పర్యాటకులు ఆదివారం పోటెత్తారు. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు కొత్తపల్లి జలపాతం చూసేందుకు బారులు తీరడంతో జి.మాడుగుల -చింతపల్లి ప్రధాన రహదారి వాహనాలతో రద్దీగా మారింది.

# సీఎం జగన్‌కు ఘన స్వాగతం పలికిన నగర మేయర్

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖపట్నం, విజయనగరం, పర్యటనలో భాగంగా ఆయన బుధవారం ఉదయం ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయంలో ట్రాన్సిట్ హాల్ట్ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లా కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, మేయర్ గొలగాని హరివెంకటకుమారి, మంత్రి గుడివాడ అమర్నాథ్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జి.సుభద్ర పార్లమెంట్ సభ్యురాలు జి.మాధవి, శాషనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు నెట్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, నగర అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాధన్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి భోగాపురంకి ప్రత్యేక హెలికాప్టర్లో మంత్రి గుడివాడ అమర్నాథ్ టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి బయలుదేరి వెళ్లారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డి కలవలేని కార్యకర్తలకు నాయకులకు భరోసా కల్పించిన ముత్తంశెట్టి

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని విశాఖ వచ్చిన నేపథ్యంలో మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు బృందం మధురవాడ ఐటీ సెజ్ ఎలిపెడ్ వద్దకు చేరుకుని సీఎం జగన్మోహన్‌రెడ్డితో భేటీ కాలేని పరిస్థితుల్లో వాతవరణం అనుకూలించని నేపథ్యంలో కార్యకర్తలు, అభిమానులు, నాయకులు నిరాశ చెందవద్దని మరల 10 రోజులలో తిరిగి వైజాగ్ రానున్నారని ఆ సమయంలో తప్పక మీతో భేటీ అవుతానని తనతో చెప్పారని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు భరోసా కల్పించి వారిలో ఉత్సాహాన్ని నింపారు.

# సుప్రీంకోర్టు ఉత్తర్వులతో బెంబేలెత్తిపోతున్న బాబు

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటుచేసిన సిట్‌కార్యకలాపాలను అడ్డుకునేందుకు హైకోర్టులో స్టే తెచ్చుఉన్న చంద్రబాబునాయుడుకు పెద్ద ఎదరుదెబ్బ తగిలింది.హైకోర్టు ఉత్తర్వులను పక్క పెడుతూ, సిట్ తనపని తాను చేసుకోవచ్చని సుప్రీంకోర్టు బుధవారం ఇచ్చిన ఆదేశాలు చంద్రబాబునాయుడు గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తున్నాయని రాష్ట్రపరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు.స్థానిక సర్క్యూట్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన అవినీతి భాగోతం ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతో, మీడియా ముందుకు వచ్చి రాష్ట్ర ప్రజలను పక్కదారి పట్టించే విధంగా అర్ధంపర్ధం లేని మాటలు మాట్లాడుతున్నారన్నారు. చంద్రబబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సైబర్నెట్, స్కిల్ డెవలప్మెంట్ తదితర సంస్థల ద్వారా ఏమేరకు అక్రమార్జన చేశారన్నవిషయాన్ని 2019లోనే క్యాబినెట్ పబ్‌కమిటీ విచారించి 2020 ఫిబ్రవరిలో నివేదిక ఇచ్చిందన్నారు. అమరావతిలో రాజధాని ఏర్పాటు చేస్తామని ముందుగానేతన వారికి చెప్పుకుని, వారితో రియల్‌ఎస్టేట్ వ్యాపారం ఏవిధంగా చేసారన్న విషయాన్ని కూడా క్యాబినెట్ సబ్‌కమిటీ గుర్తించిందని ఆయన తెలిపారు. తన అక్రమార్జన కోసం రాష్ట్రాన్నీ ఏవిధంగా ఫణంగా పెట్టారో కూడా కమిటీ తన నివేదికలో పేర్కొందన్నారు.ఈ నివేదిక ఆధారంగా జరిగిన అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిందని, తన అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు హైకోర్టుకు వెళ్ళిచంద్రబాబునాయుడు స్టే తెచ్చుకున్నారన్నారు.అయితేఇప్పుడే ఈ విషయంలో తాము స ప్రీంకోర్టుకు వెళ్తామని కూడా ప్రభుత్వం తెలియచేసిందన్నారు. అవసరమైతే ఈ కేసు విచారణలో సిబిఐ, ఇడి కూడా జోక్యం చేసుకొనేందుకు అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ కేసు విచారణకు రాష్ట్రప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. 2015లో ఓటేరే పోటేరూఏలో దొరికిపోయి, పారిపోయివచ్చి కరకట్టక మీద చంద్రబాబు తలదాచుకున్నాడన్నారు. బాబు హయాంలో జరిగిన ఏలేరుకాలువ కుంభకోణం, స్టాంప్ పేపర్స్ కుంభకోణం వంటి అనేక అంశాలపై విచారణ జరిపి వాస్తవాలుబయటపడితే తామెక్కడ జైలుకు వెళ్ళాల్సి వసు ందోనని,కొన్ని గంటల కిందట నుంచి చంద్రబాబునాయుడు అండ్‌కో బెంబేలెత్తిపోతున్నారని అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రజలకు తప్పుడుసంకేతాలు ఇచ్చేందుకు చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారని, చేస్తూనే ఉంటారని అమర్నాథ్ చెప్పారు.భోగాపురం ఎయిర్‌పోర్టుకు తానే శంఖుస్థాపన చేశానని,భావనపాడుపోరుటలను తానే నిర్మించతలపెట్టానని, హైదరాబాద్‌లో రింగ్‌రోడ్డు, శంషాబాద్ ఎయిర్పోర్ట్ తానే నిర్మించానని చంద్రబాబునాయుడు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈరోజు జరిగిన సిఎం మీటింగ్‌లో జిఎంఆర్ సంస్థ అధినేత గ్రంధి మల్లిఖార్జునరావు మాట్లాడుతూ శంషాబాద్‌ఎయిర్పోర్ట్‌కానీ, ఔటర్‌రింగ్‌రోడ్డునిర్మాణం ప్రారంభోత్స వాలు రాజశేకరరెడ్డి ముఖ్యమంత్రగా ఉన్నప్పుడు జరిగిన విషయాన్ని మరోసారి స్పష్టంచేసినా చంద్రబాబునాయుడు తలకెక్కించుకోడని ఆయనన్నారు. చంద్రబాబు నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సులో 16 లక్షల కోట్లరూపాయలు పెట్టుబడులు వచ్చినట్టుప్రకటించుకున్నాడని, అయితే 45వేల కోట్ల రూపాయలకు మించి పెట్టుబడి రాలేదని మంత్రి అమర్నాథ్ స్పష్టంచేసారు.రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి కంకణంబద్ధుడైన జగన్మోహన్‌రెడ్డి, చిత్తశుద్ధితో ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. 2020 జనవరి నుంచి నవంబర్‌వరకు దేశంలో అత్యధికపెట్టుబడులు వచ్చినరాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ నిలిచదంటే పారిశ్రామిక విధానంలో తమ ప్రభుత్వ వైఖరి ఏమిటో అర్ధం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు పదేపదే తరలి వెళ్ళిపోతున్నాయని చంద్రబాబు పదేపదే చెబుతున్నారన్నారు. భోగాపురం ఎయిర్పోర్ట్, భావనపాడు కోర్టుకి సంబంధించి భూసేకరణ జరగకుండా, అనుమతులు లేకుండాఏవిధంగాచంద్రబాబు వాటిని తన ఖాతాలో వేసుకుంటాడని అమర్నాథ్‌ప్రశ్నించారు. చంద్రబాబు నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సులో 16 లక్షల కోట్లరూపాయల పెట్టుబడులు వచ్చినట్టు ప్రకటించుకున్నాడని, అయితే 45 వేలకోట్ల రూపాయలకు మించి పెట్టుబడి రాలేదని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

# ఉత్తరాంధ్ర చిరకాల ఆకాంక్షలు సాకారం

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

దాదాపు 2,203 ఎకరాల విస్తీర్ణంలో రూ. 4,592 కోట్ల వ్యయంతో 36 నెల్లో జీఎంఆర్ విశాఖ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ దీన్నినిర్మిస్తోంది. తొలి దశ నిర్మాణమే ఏటా 60 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు వీలుగా ఉంటుంది. అనంతరం ఏటా 1.8 కోట్ల మంది ప్రయాణించే విధంగా దశలవారీగా సౌకర్యాలను విస్తరిస్తారు. విశాఖ భోగాపురం మధ్య రూ. 6,300 కోట్లతో 55 కిలోమీటర్ల మేర 6లేన్ల రహదారి నిర్మాణం కానుంది. రూ. 21,844 కోట్లతో వైజాగ్ టెక్‌పార్క్ అదానీ గ్రూప్ ఆధ్వర్యంలో రూ.14,634 కోట్లతో మధురవాడలో 200 మెగావాట్ల ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ టెక్నాలజీ బిజినెస్ పార్క్‌లను అభివృద్ధి చేస్తారు. తద్వారా 39,815 మందికి ప్రత్యక్షంగా మరో 10,610 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఆగానీ డెటా సెంటర్‌తో ఐటీ బూమ్ డేటా హబ్‌తో డేటా స్పీడ్ గణనీయంగా పెరగనుంది సింగపూర్–విశాఖ వరకు సముద్ర సబ్‌మెరైన్ కేబుల్ ఏర్పాటు ద్వారా ఇంటర్నెట్ బ్యాండ్ విడ్త్ ఐదు రెట్లు పెరుగుతుంది. తద్వారా భవిష్యత్‌లో ఈ ప్రాంతంలో మరిన్ని ఐటీ సంస్థలు ఏర్పాటు కానున్నాయి. విశాఖలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఐటీ ఐటీ అనుబంధ భారీ స్థాయిలో హైటెక్ ఉద్యోగాల కల్పనకు సానుకూల వాతావరణం నెలకొంటుంది.

**తారకరామతీర్థ సాగరం ప్రాజెక్టు**

జలయజ్ఞంలో భాగంగా విజయనగరం జిల్లాలో 24,710 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పంపావతి నదిపై 2005 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి నాంది పలికారు. ఆయన హఠాన్మరణంతో ఈ ప్రజెక్టు పనులు మందగించాయి. పెండింగ్ పనులను రూ. 194.90 కోట్లతో పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పించారు. పూసపాటిరేగ భోగాపురం, డెంకాడ మండలాల్లోని 49 గ్రామాల ప్రజలకు తాగునీరు 24,710 ఎకరాలకు సాగునీటితో పాటు భోగాపురం, ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన నీటిని అందించడం లక్ష్యంగా తారకరామ తీర్ధ సాగరం ప్రాజెక్ట్ చేపట్టారు. 20214 డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు.

**చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్:**

విజయనగరం జిల్లాలోని వేలాదిమంది మత్స్యకారులకు ప్రత్యేక్షంగా పరోక్షంగా మేలు చేస్తూ పూసపాటిరేగ మండలం చింతపల్లి సముద్ర తీరంలో రూ. 23.73 కోట్ల వ్యయంతో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం కానుంది. ఈ కార్యక్రమంలో కరణ్‌ఆదానీ, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, జిల్లా ఇన్‌చార్జి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ టిటిడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జిల్లాపరిషత్ అధ్యక్షులు జె సుబ్రధ, పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, ఐటీ శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఐటీ పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికల్ వలవన్ ,ఐటీ పరిశ్రమల శాఖ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ శాసన సభ్యులు అదీప్‌రాజ్, భాగ్యలక్ష్మి, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఎస్టీ కమిషనర్ చైర్మన్ కుంబా రవిబాబు, డిప్యూటీ మేయర్లు జియన్ శ్రీధర్, కె సతీష్, కార్పొరేటర్లు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



గాజువాక, మే 3, ప్రభాతవార్త

విశాఖ ఉక్కు పోరాట కమిటీ చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా 711వ రోజు బుధవారం గాజువాక, పెదగంట్యాడ ప్రాంతాల్లో అఖిలపక్షాల నాయకులు నిరసన చేశారు. అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ నాయకులు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ కొరకు 32మంది బలిదానం చేసారని, 67వేల ఎకరాల భూమిని పంట పండే వ్యవసాయం చేసే భూమిని తక్కువ ధరకే దారాదత్తం చేసి స్టీల్‌ప్లాంట్ వస్తే ఎంతో మంది నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయనే తరుణంలో కొంత మందికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి ఇంకా 8వేల మందికి ఉద్యోగాలకు ఇవ్వకుండా మొండి చెయ్యి చూపించడమే కాకుండా ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమయ్యారని దీనిని ఎలాగైనా అడ్డుకొని తీరుతామని అన్నారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు మార్టుపూడి పరదేశి, దల్లి గోవిందరెడ్డి, పులి రమణారెడ్డి, గంట్యాడ గురుమూర్తి, పిట్టారెడ్డి, మంత్రి శంకర్‌నారాయణ, నందికి తాతారావు, ధర్మాల శ్రీను, బొడ్డు పైడిరాజు, నమ్మి సింహాద్రి, గొందేశి అప్పలరెడ్డి, వాసా అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాయల

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేయనున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా బుధవారం ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి కలిశారు. ఫేజ్–1లో రూ. 4,600 కోట్ల పెట్టుబడితో ఎయిర్‌పోర్టు నిర్మాణం, ఎయిర్‌పోర్టు నిర్మాణం చేపట్టనున్న జీఎంఆర్ సంస్థ, 6 మిలియన్ ప్యాసింజర్ కెపాసిటీతో ఎయిర్‌పోర్టు నిర్మాణం 2,203 ఎకరాల్లో భోగాపురం, ఎయిర్‌పోర్టు నిర్మాణం వంటి వాటి వివరాలను ప్రస్థావించారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముత్తంశెట్టి

విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా బోగాపురం మండలంలో గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంకి శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయంలో మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పలికారు.

# పవిత్ర పుణ్యస్థలం.... సింహాచలం

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

పవిత్ర పుణ్యస్థలం... సింహాచలం... ఇది ఎంతో పవిత్ర స్థలం... భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా కొలువై ఉన్న శ్రీలక్ష్మీనృసిం హస్వామి. శ్రీవరా హాలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలం అనే గ్రామంలో విశాఖపట్నంనకు 11 కి.మీ దూరంలో తూర్పు కనుమలలో పర్వతంపై ఉన్న ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రమైన విశాఖ పరిసర ప్రాంతాల్లో ప్రజలు సింహాద్రి అప్పన్నగా పిలిచే వరాహలక్ష్మీ నృసింహస్వామి కొలువై ఉన్నాడు. ఈ దేవాలయం సముద్ర మట్టానికి 244 మీ ఎత్తున సింహగిరి పర్వతంపై ఉంది. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వైష్ణవ పుణ్యక్షేత్రాలలో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (52 కోట్ల రూపాయలు) కలిగిన దేవాలయము. సంవత్సరానికి 12 గంటలు మాత్రమే ఈ దేవుని నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. మిగిలిన సమయంలో ఈ విగ్రహం చందనంతో కప్పబడి ఉంటుంది. నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతీ సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ తదియనాడు మే నెలలో వస్తుంది.

స్థల పురాణం

సింహాచలం చరిత్ర ఆధారాలతో సహా పదకొండవ శతాబ్ధం వరకు కనిపిస్తుంది. కానీ భారత ఇతిహాసాల ప్రకారం ఇది ఇంకా పురాతనమైనదై ఉండవచ్చు. సింహాచలం అంటే సింహం యొక్క పర్వతము అని అర్థం. ఇక్కడ మహావిష్ణువు దశావతారాలలో నాల్గవదైన లక్ష్మీ నరసింహ అవతారమూర్తిగా వెలశాడు. ఇతిహాసం ప్రకారం రాక్షస రాజు హిరణ్యకశిపుడు విష్ణువుకు బద్ధవైరి. తన కుమారుడైన ప్రహ్లాదుడుని పుట్టుకతోనే విష్ణ భక్తుడు. అనేక విధాలుగా ప్రయత్నించి కూడా కుమారుని విష్ణ విముఖుణ్ణి చెయ్యలేకపోతాడు. చివరికి చంపించేందుకు కూడా ప్రయత్నిస్తాడు. కానీ ప్రతీసారి ప్రహ్లాదుని విష్ణుమూర్తి రక్షిస్తాడు. విసిగిన హిరణ్యకశిపుడు విష్ణువు సర్వవ్యాప్తమని చెబుతున్నావు కదా.. ఏడీ ఈ స్తంభంలో ఉన్నాడా? చూపించు అని స్తంభాన్ని పగులకొట్టగా శ్రీ మహావిష్ణువు నరసింహస్వామిగా స్తంభాన్ని చీల్చుకొని వచ్చి, హిరణ్యకశిపుని సంహరించి, ప్రహ్లాదుడిని రక్షించాడు.

స్థల పురాణం ప్రకారం ప్రహ్లాదుడు ఇక్కడ మొట్టమొదటిగా వరాహనరసింహ స్వామి విగ్రహాన్ని ఆరాధించాడు. ఆ తరువాత కాలంలో చంద్రవంశానికి చెందిన పురూరవుడు అనే రాజు విమానం మీద వెళుతుండగా ఈ స్థలానికి ఉన్న అత్యంత ప్రశస్తమైన శక్తి ప్రభావం వల్ల పురూరవుడి విమానం క్రిందకు ఆకర్షించబడింది. అతడికి పుట్టలో కప్పబడి ఉన్న వరాహనరసింహస్వామి కనిపించాడు. విగ్రహాన్ని సంవత్సరకాలం పాటు చందనంతో కప్పి ఉంచి వైశాఖ శుద్ధ తదియ రోజు మాత్రమే చందనం లేకుండా నిజరూప దర్శనం కలిగేటట్టు చేయమని ఆకాశవాణి పురూరవుడికి చెబుతుంది. ఆకాశవాణీ పలికిన పలుకుల మేరకు పురూరవుడు వరాహనరసింహ స్వామికి దేవాలయాన్ని నిర్మించాడు. ఆ సాంప్రదాయం ఇప్పటికీ పాటించబడుతోంది. స్వామిలోని వేడిని చల్లార్చడానికి చందనంతో పూత పూస్తుంటారు. వరాహము నరుడు, సింహము రూపాలు కలిసిన ఈ నరసింహుని అవతార నిజరూపం త్రిభంగ ముద్రలో (ఆసనంలో) వరాహము తల సింహం తోక కలిగిన మనిషి శరీరంతో ఉంటుంది. మిగిలిన సమయంలో చందనంతో కప్పబడి లింగాకృతిలో స్వామి వారి నిత్యరూపం ఉంటుంది. ప్రతీ సంవత్సరం వచ్చే వైశాఖ శుద్ధ తదియ (వైశాఖ పూర్ణిమకు దగ్గరలో) నాటికి చందనం తీసివేసి నిజరూప దర్శనం ఇస్తారు.

శాసన సమృద్ధి

క్రీ.శ.1087లో సింహగిరి స్వామి నరసింహదేవరగా ప్రఖ్యాతుడు. స్వామి వారి ప్రసూనాల కోసం తిరునందనవనం కల్పించే శాసనం. ఇప్పటి నుండి ఈ దేవాలయంలో ద్రావిడ శ్రీ వైష్ణవ సంప్రదాయం కనబడుతోంది.

క్రీ.శ.1198లో వాయు స్పటికామలాభవపుషి సింహాచల స్థాయినే... సింహాద్రి నాధుని స్పాటికామలాభ వపువుగా వర్ణించబడింది.

క్రీ.శ. 1266లో గాంగ నరసింహ చక్రవర్తి స్వామి సన్నిధిలో సంకీర్తనం కోసం నూరుగురు స్త్రీలను స్వామివారికి సమర్పిస్తాడు.

క్రీ.శ.1268లో ఒక శాసనం ఈనాటికీ వ్యవహారంలో ఉన్న అడవివరాన్ని పేర్కొన్నది.

క్రీ.శ. 1201, 1291 లో రెండు శాసనాలు దేవాలయంలో వేద పఠన, అధ్యయన వైభవాన్ని తెలియజేస్తున్నాయి.

క్రీ.శ.1293లో అక్షయ తృతీయనాడు చందన కర్పూరాలు దాచడానికి ఒక నిబంధన చేస్తూ, ఆనాడే పాయసము, అప్పాలు మొదలైన పర్యావరణాల ఆరగింపు కోసం నిబంధన కనబడుతోంది.

క్రీ.శ.1342లో స్వామికి ఒక మహారాణి అనంత లక్ష్మీదేవి అనేక ఆభరణాలు సమర్పించింది. అందులో బంగారు పొగడపూల మాల, సంపెంగ మాలలున్నాయి.

క్రీ.శ. 1350లో వీర నరసింహదేవుల రాణి గంగా మహాదేవి దేవునికి అనేక సమర్పణలు కావిస్తూ వేయించిన శాసనం.

క్రీ.శ. 1371లో సింహాచలం అన్న పేరు సింహికారోగిరి నుండి వచ్చినట్టు చెబుతోంది.

క్రీ.శ.1394లో సింహగిరి నరహరిని అహోబల దేవరగా పేర్కొనటం జరిగింది.

ఈ దేవాలయము లాంగూల గజపతిచే నిర్మించబడినది. పలు శాసనములు తెలుపుచున్నవి. ఈ ఆలయము నందలి శాసనకాలము క్రీ.శ.1100 నుండి 7 శతాబ్ధముల వరకు వ్యాప్తము తూర్పు గాంగులు, రెడ్డి రాజులు, సందపురమును పాలించిన శిలావంశయుజులు, మత్స్య వంశీయులు, గజపతులు స్వామికి అనేక దానములు గావించిరి. శక సం.1438, 1441లలో కృష్ణదేవరాయులు స్వామిని సేవించినాడు. శక సం.1438లో కృష్ణదేవరాయులు చిన్నాదేవీ తిరుమల దేవి సహితుడై ఇక్కడకేతించి స్వామిని అనేక అలంకారములు అర్పించెను. కైంకర్యములను అర్పించెను. అనేక గ్రామములను క్రీ.శ.1441లో ధారపోసినాడు.

గజపతులు పతనమైన తరువాత కుతుబ్ షాహీ వంశము వారు ఈ ప్రదేశముపై దండెత్తి దేవాలయ సంపదను దోచుకొనినారు. క్రీ.శ.1604లో పద్మనాయక కులుడను విప్పర్ల గోత్రుడును, అగు సర్వప్ప అశ్వరాయుడు స్వామికి నిత్య నైవేద్య రాగభోగములను పునరుద్ధరించి అవి యవిచ్ఛిన్నముగా జరుగునిమిత్తము సరవ అనుగ్రామమును సమర్పించెను.

మిధ్య యుగమున ఈ క్షేత్రము విద్యా కేంద్రమని పెక్కు శాసనములవలన అవగతమగుచున్నది. శక సం.1275లో గంగానరసింహ భోగకాలమున పురాణములు పఠించు బ్రాహ్మణులకు జీతమిచ్చు నిమిత్తము ఈ భండారమున 52 మాడలను గంగాదేవి యొసగినది. శా.సం.1305లో సింహాచల మందలి బ్రాహ్మణులకు వేదము చెప్పుటకు జంపూ మహాసేనాపతి యొద్య పెద్దిభట్టును నియమించెను. పురాణ కావ్య నాటక వ్యాకరణ కాండవ తైత్తిరీయశాఖలను బోధించు బ్రాహ్మణులకు అదే విధముగా నారాయణా సేనాపతి నిబంధముల నిచ్చెను.

కూచిమంచి తిమ్మకవి (1690–1757) కట్టమూరి కామేశ్వరకవి (1830–90) సింహాచల మహత్మ్య శ్రీ లక్ష్మీ నృసింహ చరిత్రములను పేర పేర రచించిన ప్రబంధముల సింహసైల మహాత్మ్యమును వర్ణించిరి. కూచిమంచి తిమ్మకవి 5 అశ్వాసముల కావ్యముగా తెలుగులో రచియించి గౌరీ వల్లభునికి అంకితమిచ్చినాడు.

ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులు – సమర్పించిన కానుకలు

విశిష్టాద్వైతమునకు ఆద్యుడైన రామానుజులవారు శైవాగమ పద్ధతిని వైష్ణవ సాంప్రదాయంలోకి (ప్రస్తుత గర్భగుడిలో ఉండే విగ్రహం) మార్చారని ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజలు చెబుతుంటారు.

క్రీ.శ.1098 నాటి చోళరాజు కులోత్తుంగ చోళుడు వేయించిన శాసనం ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో ఆయన పాత్ర ఉన్నట్టు విశదమవుతుంది. మరికొన్ని శాసనముల ద్వారా ఈ ఆలయ నిర్మాణంలో 11వ శతాబ్ధంలో వేంగి చాళుక్యులు, 13వ శతాబ్ధంలో తూర్పు గంగా సామ్రాజ్యధిపతి మొదటి నరసింహుడు పాలు పంచుకున్నట్టు తెలుస్తుంది. ఈ ఆలయ ప్రాంతంలోనున్న దాదాపు 252 శాసనాలు సింహాచలం ప్రాముఖ్యతను వివరిస్తున్నాయి.

శ్రీ కృష్ణదేవరాయులు గజపతి ప్రతాప రుద్రుడుని ఓడించిన తర్వాత సింహాచల పుణ్యక్షేత్రాన్ని రెండు సార్లు క్రీ.శ.1516, క్రీ.శ.1519లో దర్శించుకుని స్వామివారి సేవల కోసం కొన్ని గ్రామాలను ఏర్పాటు చేశాడు. స్వామివారికి ఎన్నో విలువైన ఆభరణములను సమర్పించాడు. ఇప్పటికీ ఒక పచ్చల హారంలో ఆలయంలో ఉంది. 14–15 శతాబ్ధములలో 1428 కళింగ దిగ్విజయ యాత్ర ముగించుకుని, సింహాద్రి నాధుని దర్శించి నిర్మించిన శ్రీ కృష్ణదేవరాయుల విజయ ధ్వజము శిలా శాసనము ఉంది. ఇదే కాక, క్షేత్ర పరిసరాలలో క్రీ.శ.1098 తరువాత చెక్కిన దాదాపు ఐదు వందల శిలాశాసనాలు ఉన్నాయి. గత రెండు శతాబ్ధాలుగా విజయనగర రాజుల కుటుంబ సభ్యులు ఈ ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్నారు.

ఆలయ విశేషాలు..

గాలి గోపురము–సింహద్వారం

సింహాచల దేవాలయం మిగిలిన అన్ని దేవాలయాలు ఉన్నట్టు తూర్పు ముఖముగా కాకుండా, పడమర వైపు ముఖమును కలిగి ఉంటుంది. సాధారణంగా తూర్పున ముఖద్వారము ఐశ్వర్యమును ప్రసాదిస్తే, పడమర ముఖద్వారము విజయాన్ని ఒసగుతుందని హిందువుల నమ్మకం. కొండ మీద నుంచి గాలి గోపురము మీదుగా ఆలయాన్ని చేరుకోవడానికి 41 మెట్లు ఉంటాయి.

కప్ప స్తంభం

దేవాలయపు గర్భగుడికి ఎదురుగా ఉన్న ప్రాకారములో కప్ప స్తంభం ఉంది. ఈ స్తంభం సంతాన గోపాల యంత్రంపై ప్రతిష్టితమై ఉంది. ఇది అత్యంత శక్తివంతమైనది అని భక్తుల నమ్మకం. సంతనాం లేనివారు ఈ కప్పస్తంభమును కౌగిలిఒంచుకొంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. స్వామి వారికి భక్తులు ఇక్కడే కప్పాలు (కప్పం, పన్ను) చెల్లించేవారు కనుక దీనిని కప్పపు స్తంభం అనేవారు. కాలక్రమేణ అది కప్ప స్తంభం అయింది.

# అరకులోయలో ఘనంగా ముగిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు

అరకులోయ, మే 3, ప్రభాతవార్త

అరకులోయ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ నేతృత్వంలో పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు సాయంత్రం శ్రీ వెంకన్న ఉత్సవ మూర్తుల ఊరేగింపును దేవాలయం ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్లు సమర్ధి రఘునాథ్, శీలం అప్పలరాం, మాజీ చైర్మన్ కొల్లా రమేష్, కోశాధికారులు కొర్రా రామారావు, వెలగా సుబ్రహ్మణ్య గుప్తా, జన్ని అర్జున్, ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులు పాంగి మోహనరావు, ఎల్.పైడిరాజు, కాపుగంటి హరిబాబు, గెమ్మెలి బాబురావు, పాంగి అప్పన్న, కామేష్, రాం చందర్, లక్ష్మణ్, శ్రీను, రమేష్, నాయుడు, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, నానిలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు అరకు సంత బయలు చేరుకుని అక్కడనుండి ఎండపల్లి వలస మీదగా అరకులోయ వరకు కొనసాగింది. స్వామి వారి ఊరేగింపులో పులి వేషాలు, కాంతారా, బిందెల డాన్స్, కోలాటం, తీన్మార్, మంకీ మాస్ సూపర్‌లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మూడు రాజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన ఉత్సవాలు చివరి రోజు స్వామి ఊరేగింపుతో ముగియడంతో అరకులోయ ఎండపల్లి వలస అరకు, పానిరంగని, చొంపి తదితర గ్రామాలకు చెందిన భక్తులతో పాటు ఇతర మండలాలకు చెందిన పలువురు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మూడు రోజులపాటు వర్షం దోబూచులాడినప్పటికీ శ్రీ వెంకన్న కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ ఉత్సవ కమిటీలు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించేందుకు భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో అరకులోయ మూడు రోజులపాటు శ్రీ వెంకన్న భక్తులతో నిండిపోయింది. అరకులోయలో దిసరి సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాల అలంకరణ వెంకన్న ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇదిలా ఉండగా అరకలోయలో భక్తి శ్రద్దలతో మూడు రోజులపాటు వైభవోపేతంగా జరిగిన శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. కాగా స్వామివారి ఊరేగింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ సిహెచ్ రుద్రశేఖర్ నేతృత్వంలో ఎస్ఐలు సంతోష్, జి.కుమార్ బాబు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# యలమంచిలి పట్టణం తీరు మారేనా...



యలమంచిలి, మే 3, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో వర్షం పడితే రోడ్లు జలమయంగా మారుతున్నాయి గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి మున్సిపాలిటీగా అవతరించిన తర్వాత అభివృద్ధి చెందుతుంది అంటున్నారే తప్ప ఏమాత్రం ఎక్కడా కనబడడం లేదు. బుధవారం పట్టణంలో కురిసిన వర్షానికి మెయిన్ రోడ్డు, కొన్ని వీధులు జలమయమయ్యాయి. పట్టణంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉంది. మున్సిపల్ ప్రజా ఆరోగ్య శాఖ వారు సరైన దృష్టి లేకపోవడంతో యనాద్రి కాలవ ఆక్రములు గురి కావడంతో ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో ప్రధాన కాలువల్లో ఒకటైన యానాద్రి కాలువ ఆక్రములకు గురి కావడంతో కాల్వ ద్వారా వెళ్లే నీరు వెళ్లకుండా రోడ్లపైకి రావడంతో వర్షం పడితే చాలు రోడ్లన్నీ కాలువ నీరుతో జలమయంగా మారుతున్నాయి. తక్షణం ఈ సమస్యను పరిష్కరించే దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. మెయిన్ రోడ్డుపై కాలువలు ఆక్రమించి చిన్న చిన్న బడ్డీ ఏర్పాటు చేయడంతో ఈ సమస్య ఉందని వాటిని తొలగించి కాలవలో పూర్తిస్థాయిలో సిల్ట్‌ను తొలగించి ఈ సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఆరిలోవలో అలజడులు ..!

(విశాఖ క్రైమ్ /ఆరిలోవ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని ఆరిలోవ జరిగిన ఘటనల నేపథ్యంలో అలజడులు సంతరించుకొన్నాయి. ఓ రౌడీషీటర్ అత్యంత దారుణ హత్యకు గురికాగా, మరో ఘటనలో అప్పుడే పుట్టిన పసికందును కసాయి తల్లి కాగితంలో చుట్టి వదిలేసింది. అలాగే మరో ఘటనలో ఓ మహిళ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందింది. మంగళవారం అర్ధరాత్రి నుండి బుధవారం మధ్యాహ్నం వరకు ఆరిలోవలో వెలుగు చూసిన ఈ మూడు ఘటనల నేపథ్యంలో స్థానికంగా కలకలం నెలకొంది.

**రౌడీ షీటర్ దారుణ హత్య**

మద్యం సేవిస్తున్న ఇద్దరు యువకులపై ఓ రౌడీ షీటర్ అజమాయిషీ ప్రదర్శించాడు. అక్కడితో ఆగకుండా వారిపై దాడికి దిగి ఓవర్ చేసి రౌడీ షీటర్ ప్రాణాల మీదకు తెచ్చుకొన్నాడు. మత్తులో వారి మధ్య జరిగిన ఘర్షణ కాస్తా హత్యకు దారితీసింది. వివరాల్లోకి వెళ్తే ఆరిలోవ, దుర్గాబాజార్‌కు చెందిన ఇరుసుమండల ఆదినారాయణ అలియాస్ ఆది(29) ఆటో నడుపుకొంటున్నాడు. గతంలో(2017) ఆదిపై ఒక హత్య కేసులో షీట్ తెరిచారు. ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి 12.30 గంటల సమయంలో ఆదినారాయణ బాలాజీనగర్ మీదుగా వెళ్తున్నాడు. ఆ సమయంలో సులబ్ కాంప్లెక్స్ దగ్గర అదే ప్రాంతానికి చెందిన పాలిష్ పనులు చేసుకొనే అప్పికొండ జగదీష్(25), పెయింటింగ్ పనులు చేసుకొనే కంది శివ(21)లు మద్యం సేవిస్తున్నారు. రౌడీ షీటర్ ఆది వారి వద్దకు వెళ్లి అక్కడి నుండి వెళ్లిపోవాలంటూ అజమాయిషీ ప్రదర్శించాడు. నీకెందుకు నీ పని చూసుకొని వెళ్ళు అని ఎదురు తిరిగారు. దీంతో ఇరు వర్గాల మధ్య చాలా సేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో రౌడీ షీటర్ ఆది బీర్ బాటిల్ తీసుకొని ఇద్దరి తలలపై దాడి చేశాడు. అలాగే కర్ర తీసుకొని చేతి మండలను తీవ్రంగా గాయపరిచాడు. తీవ్రంగా గాయపడడంతో ఆ ఇదరు కోపం కట్టలు తెంచుకొని రౌడీ షీటర్ ఆదిని కర్రతో దాడి చేసి హతమార్చారు. అనంతరం ఆరిలోవ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. సిఐ సోమశేఖర్ నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులు జగదీష్, శివకు కూడా గాయాలవ్వడంతో వారికీ కూడా మృతుడు ఆదినారాయణకు వివాహం కాలేదు. ముగ్గురు కూడా మద్యం మత్తుతో పాటుగా గంజాయి మత్తులో ఉండడం వల్లనే చిన్నిపాటి గొడవ హత్య వరకు దారితీసిందని పోలీసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**పసికందును కాగితంలో చుట్టి పారేసిన కసాయిలు..**

తల్లి పొత్తిళ్లల్లో వెచ్చగా నిదరోతూ ప్రపంచాన్ని చూడాల్సిన ఆ పసికందు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతూ వీధిలోని రోడ్డు పక్కన పడి ఉంది. సమయానికి పోలీసులొచ్చినా ప్రయోజనం లేకపోయింది. కసాయి తల్లిదండ్రులు చేసిన పాపానికి ఆ చిన్నారి బలైంది. వివరాల్లోకి వెళ్తే.... స్థానికుల సమాచారం మేరకు రవీంద్ర నగర్‌కు చెందిన శివ కార్పెంటర్ పనులతో పాటుగా వంట పనులు చేస్తుంటాడు. ఈ మేరకు కొంత కాలం క్రితం కాకినాడలోని ఓ హాస్టల్‌కు వంటపని కోసం వెళ్ళాడు. అక్కడ ఓ దివ్య అనే యువతితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ఇద్దరు శారీరకంగా దగ్గరైనట్టు, దివ్య గర్భం దాల్చడంతో ఆమెను ఆరిలోవ, తోటగరువు వద్ద ఓ ఇల్లు తీసుకొని ఉంచినట్టు తెలుస్తుంది. ఇదిలా ఉండగా దివ్యకు నెలలు నిండడంతో ఇంట్లోనే కాన్పు జరిగినట్టు తెలుస్తుంది. తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ అప్పుడే పుట్టిన పసికందును కాగితంలో చుట్టి వారు ఉన్న ఇంటి పక్కకు విసిరేసినట్టు తెలుస్తుంది. ఆ హృదయ విదారకర ఘటన వెలుగుచూడడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు శిశువును కేజీహెచ్‌కు తరలించి చికిత్స అందజేసినా ప్రయోజనం లేకపోయింది. శిశువు అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘాతుకానికి కారకులు ఎవరన్నది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే పసికందును విసిరేసిన సదరు శివ స్వయంగా తానే శిశువును కేజీహెచ్ తీసుకెళ్లినట్టు తెలుస్తుంది. అసలు ఎందుకు శిశువును విసిరేసినట్టు..? ఎందుకు అకస్మాత్తుగా ప్రత్యక్షమై ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు..? ఏదిఏమైనా ఈ మహా పాపానికి ఒడిగట్టిందో ఎవరో కనిపెట్టి వారిపై చర్యలు తీసుకోవ్వాలని శానికులు కోరుకొంటున్నారు.

**రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి..**

రోడ్డు దాటుతున్న మహిళను బైకు ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే ఆరిలోవ, చినగదిలి, రామలక్ష్మణపురంకి చెందిన మూకార రమాదేవి(43) రోజువారీ కూలి పనులు చేసుకొంటుంది. ఈ మేరకు బుధవారం ఉదయం 6గం.ల సమయంలో పాల ప్యాకెట్ కొనుగోలు చేసుకొనేందుకు బీఆర్టీఎస్ రోడ్డు దాటుతుంది. ఆ సమయంలో హనుమంతవాక నుండి చినగదిలి వైపు ఇన్‌ఫీల్డ్ బైకు మీద ప్రయాణిస్తున్న వ్యక్తి ఆమెను ఢీకొట్టాడు. దీంతో రమాదేవి అక్కడిక్కడే మృతి చెందింది. సమాచారం అందుకొన్న ఆరిలోవ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీకాకుళంలో విశాఖ యువకుని అనుమానాస్పద మృతి

## ఒంటిపై గాయాలను బట్టి హత్యగా అనుమానాలు..

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరానికి చెందిన యువకుడు శ్రీకాకుళంలో అనుమానాస్పదంగా మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే విశాఖ నగరంలోని పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి, మధురవాడ, స్వతంత్ర నగర్‌కు చెందిన గేదెల భరత్(26) సీలింగ్ పనులు చేస్తుంటాడు. భరత్ స్నేహితుడు మధు ద్వారా ఉషోదయకు చెందిన వెంకీ పరిచయమవ్వడంతో స్నేహితులయ్యారు. వెంకీకి చెందిన వెర్నా కారును విక్రయానికి పెట్టారు. రాజాంకు చెందిన ఒకరు కారును కొనుగోలు చేసుకోవడానికి మంగళవారం మధురవాడ వచ్చారు. కారు యజమాని వెంకీతో పాటుగా భరత్, మధులు దోబీ కోలనీలో ఓ జెరాక్స్ షాపులో డాక్యుమెంటేషన్ చేయించి కారును విక్రయించారు. ఆ తరువాత సిటీకి వెళ్లి తాకట్టులో ఉన్న క్రెటినా కారును విడిపించుకొని ఉషోదయాలో మధుని డ్రాప్ చేశారు. తర్వాత వెంకీ శ్రీకాకుళంలో ఉన్న భార్య వద్దకు వెళ్తానని చెప్పడంతో భరత్ మధురవాడలో దిగిపోతానని చెప్పాడు. కానీ భరత్ మధురవాడలో దిగకుండా వెంకీతో పాటు కారులో శ్రీకాకుళం వెళ్ళాడు. ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. తర్వాత భరత్ ఇంటికి వెళ్తాను అనడంతో తెల్లవారు జామున శ్రీకాకుళంలో బస్సు ఎక్కించారు. అయితే భరత్ మాత్రం ఇంటికి చేరుకోలేదు. తీరా చూస్తే భరత్ దుమూరు జాతీయ రహదారి పక్కన శవమై కనిపించాడు. సమాచారం అందుకొన్న సీలేరు పోలీసులు ఘటన స్థలికి చేరుకొని మృతుని వివరాలు సేకరించి బంధువులకు సమాచారం అందించారు. భరత్ శరీరంపై ఉన్న గాయాలు పలు అనుమానాలు దారి తీయడంతో అతని భార్య ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంగా భావిస్తున్నప్పటికీ గాయాలు బట్టి ఎవరో హత్య చేసి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మృతుడు భరత్‌కు వివాహం జరిగి ఒక పాప ఉంది.

## సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటేలో వేసవి శిక్షణ శిబిరం



విజయనగరం, మే 3, (ప్రభాతవార్త)

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో తేదీ 1 నుంచి 30మే వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడ సాధికార సంస్థ ఆధ్వర్యంలో మన విజయనగరం జిల్లా తరఫున సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటేలో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరం కోచ్ సంతోష్ ఆధ్వర్యంలో జరుగుతుందని ఆసక్తి గల అభ్యర్థులు కళాశాలకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చునని ఈ శిక్షణ ఉదయం 6గం.ల నుంచి 8గం.ల వరకు, సాయంత్రం 4గం.ల నుంచి నుంచి 6గం.ల వరకు జరుగునని తెలిపారు.

## కస్తూర్బా కళాశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గడానికి కారణం ప్రభుత్వం, ఐటీడీఏ అధికారులే కారణం

### గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ



చింతపల్లి, మే 3, (ప్రభాతవార్త)

మండలంలోని తాజంగి కస్తూర్బా గాంధీ కళాశాలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తగ్గిపోవడానికి ఐటీడీఏ అధికారులు ప్రధాన కారణమని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ ఆరోపించారు. బుధవారం ఆయన చింతపల్లి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాజంగి కస్తూర్బా గాంధీ ఇంటర్మీడియట్ విద్యార్థుల ఉత్తీర్ణత తగ్గటానికి ప్రధాన కారణం ప్రభుత్వ అధికారులేనని, గతంలో కస్తూర్బా పాఠశాల అప్గ్రేడ్ చేశాక ఇంటర్మీడియట్ కోర్సులకు అవకాశం ఇస్తూ విద్యార్థినులను జాయినింగ్ చేసుకున్న తర్వాత మొదటి సంవత్సరంలో కొంత బాగున్నా, గత విద్యా సంవత్సరం మాత్రం వారి బోధనకు తగ్గ అర్హత కలిగినటువంటి బోధన సిబ్బందిని నియమించడంలో అధికారులు విఫలం చెందా రని, అందువల్లే విద్యార్థులకు ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. గత విద్యా సంవత్సరం ప్రారంభంలోనే కేవలం ఇద్దరు బోధన సిబ్బంది తోనే కొనసాగిస్తూ తర్వాత చివరి మూడు నెలల కాలంలో గెస్ట్ లెక్చరర్స్ ను నియమించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధన అందకుండా కాలం గడిపేస్తే ఇలాగే ఉంటుందన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో గిరిజనులు విద్యార్థుల మనోభావాలతో ఆటలాడుకోవద్దని, ఈ సందర్భంగా తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకుంటున్న గిరిజన సంఘాలు, విద్యార్థి సంఘాలు పాఠశాలల్లో ఎటువంటి అసౌకర్యాలు ఉన్నప్పటికీ తెలుసుకొని గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారని, ఆ తర్వాత సమస్య పరిష్కారానికి పోరాడి పరిష్కారం చేసుకున్న సందర్భాలు ఉన్నాయన్నారు. ఐటీడీఏలో గతంలో ఉన్న పిఓ గోపాలకృష్ణ అత్యుత్సాహం చూపుతూ బాధ్యతగల సంఘాలను వసతి గృహాల్లో, పాఠశాలల్లో, కళాశాల సమస్యల కోసం అడిగి తెలుసుకునే అవకాశం లేకుండా ఆయా ఆశ్రమాల్లో సిబ్బందిని భయపెట్టి సంఘ నాయకులను సమస్యలు చెప్పనివ్వవద్దని హుకుం జారీ చేయడం వల్ల ఇటువంటి సమస్యలు బయటకి రాకుండా పాఠశాల కళాశాలలో విద్యార్థులు ఈరోజు బలి అయిపోయిన సందర్భం మనకు కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసం ఇది కచ్చితంగా అధికారుల నిర్లక్ష్యమేనని అక్కడ బోధన సిబ్బంది లేకుండా సంవత్సరకాలం ఏమీ తెలియనట్టు గడిపిన గిరిజన విద్యార్థినుల జీవితాలతో అధికారులు చెలగాటం ఆడినట్లుగా ఉన్నదని దీనికి ఐటీడీఏ అధికారులు కలెక్టర్ ప్రభుత్వం కూడా పూర్తి బాధ్యత వహించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన విద్యార్థి సంఘాల ద్వారా అధికారులు ప్రభుత్వం ఆశ్రమాల్లో విద్యార్థిని, విద్యార్థుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించి విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించుటకు గల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అధికారుల నిర్లక్ష్యంతో ఈ దుస్థితికి బాధితులైన విద్యార్థినులకు తిరిగి న్యాయం చేయటానికి చర్యలు తీసుకోవాలని రాబోయే విద్యా సంవత్సరం నాటికి అన్ని పాఠశాల, కళాశాలలో బోధన సిబ్బంది కొరత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆటు ప్రభుత్వం ఇటు సంబంధిత అధికారులు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో గిరిజన విద్యార్థి సంఘాల ద్వారా పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం



చింతపల్లి, మే 3, (ప్రభాతవార్త)

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ కార్మిక సంఘాల ఐక్యవేదిక సిఐటియు, సిపిఎం ఇతర వామపక్ష పార్టీల పిలుపు మేరకు విశాఖపట్నంలో రాజకీయ పార్టీలు, కార్మిక, ప్రజా సంఘాలు పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాలలో భాగంగా బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో సిఐటియు మండల కార్యదర్శి వేముల పూడి రామకృష్ణ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ధనుంజయ్ మాట్లాడుతూ వామ పక్ష పార్టీలు మద్దతు ప్రకటించి, ప్రత్యక్షంగా పాల్గొనాలని నిర్ణయించుకున్నాయన్నారు. అయితే సుమారు 810 రోజులు పైగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తున్నా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ఎలాగైనా అమ్మేయాలని మొండిగా వ్యవహరించడం రాష్ట్ర ప్రజలను మోసం చెయ్యడమేనన్నారు. కేంద్రం ఇంత అన్యాయం చేస్తున్నా ఏమి అనలేని మాట్లాడలేని దుస్థితిలో ఉండటం రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉన్నారని,అందోళన చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టులు చెయ్యడం ద్వారా మీరు విశాఖ ఉక్కు అమ్మకోండి, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టుకోండి అని కేంద్ర ప్రభుత్వానికి పరోక్షంగా చెప్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. అరెస్టులు వల్ల సమస్యలు పరిష్కారం కావని, అరెస్టులేమీ కమ్యూనిస్టులకు కొత్తకాదని తక్షణమే అక్రమంగా అరెస్టు చేసిన వారందరిని విడుదల చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్ మోహన్ రెడ్డి కేవలం తన కేసుల నుండి బయట పడడం కోసం రాష్ట్రాన్ని ఇలా కేంద్ర బీజేపీకి స్వాధీనం చేస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు ప్రభుత్వం రంగంలోనే కొనసాగించాలని, సొంత ఘనులు కేటాయించాలని, వర్కింగ్ కేపిటల్ ఇచ్చి ఉక్కును ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ముక్క రాంబాబు, రామారావు,పాల్గొన్నారు.

## చిట్టివలస జ్యూట్ మిల్లు కార్మికులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

భీమునిపట్నం, మే 3, (ప్రభాతవార్త)

యాజమాన్యం వారు, కార్మికులకు పెండింగ్ బకాయిలు కొంతమందికి చెల్లించలేదంటూ వాటి తాలూకా లిస్టులో పంపించడం జరిగిందని 7 మార్చిన స్థానిక శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుని జూట్ కార్మికుల సమస్యలపై కలిసిన సందర్భంలో ఎమ్మెల్యే చిట్టివలస జూట్ యాజమాన్యం కెకె భజోరియాతో ఫోన్లో మాట్లాడినప్పుడు చిట్టివలస జ్యూట్ మిల్ కార్మికులకు ఏమి ఇవ్వనవసరం లేదని, బకాయిలు చెల్లించేస్తామని, ఎమ్మెల్యేతో అబద్దం చెప్పిన యాజమాన్యం వారు, 2వ కార్మికులకు పెండింగ్ బకాయిలు ఇవ్వాలని లిస్టులు ఇవ్వడం తేటతెల్లమయ్యింది. చిట్టివలస జూట్ కార్మికులకు చెందిన భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో ఇంతవరకు కార్మికులకు యాజమాన్యం వారి నుండి సుమారుగా రూ.32 కోట్ల ఇప్పించారు. అదే విధంగా కొంతమంది కార్మికులకు పెండింగ్ బకాయిలు యాజమాన్యం వారు చెల్లించవలసి ఉంది. కొద్దిమంది కార్మికులకు యాజమాన్యం వారి నుండి అడిగి ఇప్పించవలసిందిగా సవినియంగా కార్మికుల తరఫున, కార్మిక సంఘాల నాయకులు తరుపున కోరుతున్నామన్నారు. ఈ మార్చాడి వాళ్లను సమ్మతేమని, ఒక మీటింగ్‌లో ఎమ్మెల్యే చెప్పిన మాటలు నిజమయ్యేవని చిట్టివలస జూట్ కార్మికుల సమస్యలపై, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావుని త్వరలోనే ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు కలవడం జరుగుతుందని తెలియజేస్తున్నా మన్నారు. జేసీఎల్ వారిని కలిసిన కార్మిక సంఘాల నాయకులు చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం ఎ౦.ఆదినారాయణ రెడ్డి, దల్లి అప్పల రెడ్డి, సి.హెచ్.ఆదిరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు అల్లు బాబు రావు, రాంబాబు, టీఎన్‌టీయుసి నాయకులు ఎం.వేపుక్కు, ఎస్.రామారావు కార్మికులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతి కార్యక్రమాలు



పద్మనాభం, మే 3, (ప్రభాతవార్త)

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో ఉన్న శ్రీ జట్టమ్మ తల్లి అమ్మవారుకు ఇచ్చే పసుపు కుంకాల కార్యక్రమంలో పాండ్రంగి సర్పంచ్ పల్లి రుస్సీ మహేష్, పాండ్రంగి పిఎసిఎస్ అధ్యక్షులు అప్పారావు ఆధ్వర్యంలో పాండ్రంగి పంచాయితీ లో ఉన్న గ్రామంలో గ్రామాల్లో భాగంగా పాండ్రంగి మునివానిపాలెం ఏనుగులపాలెం కురువాడ్డి, బద్దవీడ గ్రామస్తులు ప్రతీటలు వేకువజాము నుండే రాత్రి 10గం.ల వరకు భక్తి శ్రద్ధలతో పసుపు, కుంకాలు ఇచ్చుట జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాండ్రంగి గ్రామంలో కల్చరల్ ప్రోగ్రామ్స్, కాళీమాత తీన్మార్ తప్పెట గుళ్ళు మొదలైన వేష వేషాలు ఈ పోటీలు నిర్వహించారు. పసుపు, కుంకాలు ఇచ్చుటకు వచ్చే భక్తులు ఈ ప్రదర్శన నలను చూచి సంతోష పడ్డారు. ఈ కార్యక్రమాలు అన్నింటిని పాండ్రంగి సర్పంచ్ పల్లి రుస్సీ మహేష్, పిఎసిఎస్ అధ్యక్షులు అముజురి అప్పారావు ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ యువతతో పాటు తాటిపూడి కృష్ణ కోరాడ కృష్ణ బల్గాల శ్రీను ఎంపిటిసి పిన్నింటి నారాయణమ్మ రవణ మాజీ ఎంపిటిసి పిన్నింటి వెంకటరావు మాజీ ఎంపీటీసీ బొబ్బిలి సంతోష్ లు శ్రీ జట్టమ్మ తల్లి అమ్మవారి పసుపు కుంకాల కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు. శ్రీశ్రీశ్రీ జట్టమ్మ తల్లి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని అమ్మవారిని కోరారు.

## 5న చంద్రంపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సీఎం పాలెం, మే 3, (ప్రభాతవార్త)

పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు 5న శుక్రవారం ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు 11కెవి పూడా కాలనీ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం ఎన్.జిఒ కాలనీ, చంద్రంపాలెం, సుద్ద గడ్డ ఏరియా, వాంబే కాలనీ, పోర్ట్ కాలనీ, శ్రీనివాస్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ ఆపరేషన్, ఏఇఇ ఎస్.వి.ఎస్.రామూర్తి తెలిపారు.

## కృష్ణాపురం పైడితల్లి అమ్మవారు సిరిమానుకు ప్రత్యేక పూజలు



పద్మనాభం, మే 3, (ప్రభాతవార్త)

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామములో వెలసిన శ్రీ పైడితల్లి అమ్మవారు పండగ ఈనెల 15న జరుగు సందర్భంగా ఊరేగింపు సిరిమానును బుధవారం మద్ది గ్రామ పంచాయితీ తునిపాలెంలో కళ్ళ వారి కల్లాలలో ఉన్న సిరిమానుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కృష్ణాపురంలో ఉన్న ప్రజలు రైతులు యువత చిన్న పిల్లలు వృద్ధులతో సహా భక్తిశ్రద్ధలతో వేకువజామునే వందలాదిగా ట్రాక్టర్ల మీద వెళ్లి సిరిమాను కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిరిమానును ఎడ్లబండ్ల మీద ఊరేగింపుగా మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో యువత కేరింతలతో మద్ది గ్రామం గుండా పద్మనాభం గ్రామంలో ప్రవేశించి కృష్ణాపురంకు తీసుకొని వెళ్లారు. ఈ బృహత్తర కార్యక్రమంలో సిరిమానును చూడటానికి పలు గ్రామాల నుండి మహిళలు వచ్చి పసుపు, కుంకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ ఎంపీపీ కే రాంబాబు కృష్ణాపురం గ్రామ నివాసి గాడు అప్పలరాజు సుంకర పైడి నాయుడు పద్మనాభ ఎంపీటీసీ కే లక్ష్మీ ఎర్రినాయుడు కృష్ణాపురం మాజీ సర్పంచ్ సుంకర నారాయణరావు సుంకర అప్పల నాయుడు గ్రామ యువత పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయానికి పద్మనాభ ఎంపీపీ కే రాంబాబు చేతుల మీదుగా శంకుస్థాపన

పద్మనాభం, మే 3, (ప్రభాతవార్త)

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం మద్ది గ్రామపంచాయితీలో ఉన్న తాన పాలెం గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించే గ్రంథాలయానికి పద్మనాభ ఎంపీపీ కే.రాంబాబు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ గ్రంథాలయం వల్ల గ్రామీణ యువతకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మద్ది గ్రామ సర్పంచ్ బుగత సత్యనారాయణ సన్యాసమ్మ గ్రామపంచాయితీ వార్డు సభ్యులు కన్వీనర్లు గృహ సారథులు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు యువకులు గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నేడు సిపిఎం, సిపిఐ జాతీయ నాయకులు చింతూరు రాక

### ప్రచార భేరి ముగింపు భారీ బహిరంగ సభ



వి.ఆర్.పురం, మే 3, (ప్రభాతవార్త)

సిపిఎం పోలిట్ బ్యూరో (జాతీయ నాయకురాలు), బృందాకారత్, సిపిఐ జాతీయ కార్యదర్శి సభ్యులు రావుల వెంకయ్యలు గురువారం చింతూరు రానున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని మోడీ బిజెపి ప్రభుత్వ మతోన్మాద నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 4 నుండి జరిగిన ప్రచార భేరి ముగింపును పురస్కరించుకొని, మండల కేంద్రం చింతూరులో జరుగుతున్న సిపిఎం, సిపిఐ భారీ బహిరంగ సభలో బృందాకారత్, రావుల వెంకయ్యలు పాల్గొని ప్రసంగించనున్నారు. సుదీర్ఘ కాలం తరువాత సిపిఎం, సిపిఐ ఉమ్మడి కార్యాచరణతో జరుగనున్న ఈ భారీ బహిరంగ సభకు ఇరు పార్టీల నుండి జాతీయ నాయకులు రానుండటంతో, ఆయా పార్టీల నాయకులు బహిరంగ సభను విజయవంతం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఆమేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా మోదమ్మ జాతర: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మే 3, (ప్రభాతవార్త)

గిరిజన సంస్కృతి సాంప్రదాయా లు ప్రతిబింబించేలా మోదమ్మ జాతర నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారు లను ఆదేశించారు. ఈనెల 14,15,16 తేదీలలో నిర్వహించనున్న మోదకొండమ్మ జాతర ఏర్పాట్లపై అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో ఐటిడిఏ సమావేశ మందిరంలో బుధవారం రెండవ విడత సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవంలో నిరంతరం రెండు షిఫ్టులలో పారిశుధ్యపనులు నిర్వహించాలని పంచాయితీ విభాగం అధికారులను ఆదేశించారు. అనుభవం కలిగిన స్కిల్డ్ లేబర్‌ను నియమించాలని సూచించారు. అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయాలని ఆమేరకు విద్యుత్ సిబ్బందిని నియమించాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. పట్టణంలోను, ఉత్సవంలోను తాగునీటి సమస్యలు లేకుండా ప్రత్యేకంగా ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు సూచనలు జారీ చేశారు. మొబైల్ మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరంతరం వైద్య సేవలందించాలని, మూడు అంబులెన్సులను అందుబాటులో ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అత్యవసర మందుల నిల్వలను సమకూర్చుకోవాలని స్పష్టం చేశారు. పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను సూచించారు. పట్టణంలో పూర్తి స్థాయిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఉత్సవం విధులు నిర్వహించడానికి కేటాయించిన అధికారులు, సిబ్బందికి ప్రోసీడింగ్సు జారీ చేయాలని జిల్లా అధికారులకు సూచించారు.ప్రభుత్వ శాఖలు స్టాల్సు ఏర్పాటు ఐటిడిఏ కాఫీ విభాగం, ఉద్యాన వనశాఖ, వ్యవసాయశాఖ, పశు సంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, జి.సి.సి, ఐసిడిఎస్, వెలుగు విభాగాలు, గిరిజన సంస్కృతి, సమాచార శాఖ ఫోటో ప్రదర్శన, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రదర్శన స్టాల్సు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, ఏ.ఎస్పి కె.ధీరజ్, అసిస్టెంట్ కలెక్టర్ ఆతుకోష్ శ్రీవాత్సవ, ఐటిడిఏ ఏపిఓలు వి.ఎస్.ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, డిపిఓ కొండలరావు, డి.ఎల్.పిఓ, పి.ఎస్.కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం.రాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్య దొర, గౌరవ అధ్యక్షులు కొట్టగుళ్లి సుబ్బారావు, ఉపాధ్యక్షులు వంతినళ రాజుబాబు, ప్రధాన కార్యదర్శులు నవర మోదకొండబాబు, తమర్బ ప్రసాదరావు నాయుడు, సంయుక్త కార్యదర్శులు మాగాపు సత్యమోహన్, బూరెడ్డి రాము, వివిధ శాఖల

### పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహోత్సవాలకు

## సీఎం జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆహ్వానం



పాడేరు, మే 3, (ప్రభాతవార్త)

గిరిజనుల ఇలవేల్పు, ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం పాడేరులో వెలసిన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహోత్సవాలకు విచ్చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పాడేరు మోద కొండమ్మ ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి బుధవారం ఆహ్వానించారు. ఈనెల 14,15, 16 తేదీల్లో శ్రీ పాడేరు మోద కొండమ్మ వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలకు సీఎం జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించారు. విజయనగరంలోని భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, తారకరామా తీర్థ సాగరం ప్రాజెక్టు, చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్, విశాఖపట్నంలో అదాని డేటా సెంటర్లకు శంకుస్థాపన చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలోని అదాని డేటా సెంటర్ శంకుస్థాపన చేసేందుకు వచ్చిన సమయంలో జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. మోదకొండమ్మ మహోత్సవాలకు హాజరవుతానని సీఎం జగన్మోహన్ రెడ్డి తెలియజేశారని భాగ్యలక్ష్మి వెల్లడించారు.

## ఘనంగా ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### నిరుద్యోగ యువతను మోసం చేసిన మోదీ -జగన్ ప్రభుత్వాలను సాగనంపాలని యువతకు పిలుపు




పాడేరు, మే 3, (ప్రభాతవార్త)

అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో కర్నూలు జిల్లా పాడేరు పాత బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ మాజీ నాయకులు అమర్ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ముచ్చల లక్ష్మణరావు మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి మౌలిక వసతులు కల్పనకై ఏఐవైఎఫ్ రాజీలేని పోరాటాలు చేస్తున్నదని, 1959 మే 3న ఏఐవైఎఫ్ భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు, చేగువేరా స్ఫూర్తితో ఏర్పాటై నేటికీ 64గం.లోనికి అడుగుపెట్టిందని మతోన్మాదానికి, కాషాయ భావజాలానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ప్రతి ఒక్కరూ పోరాడాలని దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు అంబానీ అదానికి దాసోహం చేస్తూ దేశ అభివృద్ధికి అడ్డంకిగా మారిందని దేశంలో అభివృద్ధి తిరోగమనపథంలోని శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయకుండా పాఠ్యాంశాలలో డార్విన్ సిద్ధాంతం భగత్ సింగ్, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్ర మొగలుల చరిత్ర లాంటి పాఠ్యాంశాలను తొలగించడం ద్వారా చరిత్ర కనుమరుగవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారతదేశం అవతరించినప్పటికీ ఉద్యోగ ఉపాధి కల్పనలో పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారని దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరిగిపోయాయని నూతన సరైన మార్గంలో నడపాల్సినటువంటి పాలకులు అభివృద్ధిని మరిచి కేవలం ఎన్నికలే ప్రధాన అజెండాగా తప్పుడు సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తూ యువతను పెడదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐఎస్‌ఎఫ్ నాయకులు కె.చంటిబాబు ప్రకాష్, కే.అరవిందు లక్ష్మణరావు, మహేష్ ఏఐవైఎఫ్ మాజీ నాయకులు సిగ్గె లక్ష్మణరావు కూడ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ రైతులకు అండగా ఉండండి

### 16 వేల ఎకరాలలో కాఫీ విస్తరణ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మే 3,(ప్రభాతవార్త)

కాఫీ లైజన్ వర్కర్లు కాఫీ రైతులకు అండగా ఉండి రైతులను ప్రోత్సహించాలని, ఈ ఏడాది అదనంగా మరో 16 వేల ఎకరాలలో కాఫీ విస్తరణకు చర్యలు తీసుకోవాలని అందుకు అనుగుణంగా నర్సరీలను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాఫీ పంటపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కాఫీ నర్సరీలు పెంపొందించి రైతులకు కాఫీ రకాల గుర్తింపు వివరించి ఒకే రకమైన మొక్కలను ఒకే వరుసలో వేసేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని రకాల మొక్కలు ఇష్టానుసారంగా వేయటం వల్ల పంట దిగుబడి తగ్గటంతో పాటు, మిశ్రమ రకాల వల్ల ధర తగ్గి రైతు నష్టపోతారని, అలా జరగకుండా వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత లైజన్ వర్కర్లు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా నర్సరీ మొక్కలకోసం వినియోగిస్తున్న పోలీ బ్యాగ్స్ నాణ్యతపై మండిపడ్డారు. నాణ్యత లేని పోలీ బ్యాగులు ఎందుకు తీసుకున్నారని లైజన్ వర్కర్లపై ఆగ్రహం వ్యక్తపరిచారు. తన దగ్గర ఉన్న మూడు రకాల పోలీబ్యాగు నమూనాలను తెప్పించి వాటి నాణ్యతతో వీటిలాపై పోల్చిచూసి నాణ్యతా ప్రమాణాలను చూపించారు. అందులో ఉత్తమ రకాన్ని ఎంపిక చేసి సంబంధిత కాంట్రాక్టర్‌తో చర్చించి టోకున ఆర్డర్ ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా గతంలో నాణ్యత లేని పోలీబ్యాగుల సరఫరాదారుకు బిల్లు చెల్లించవద్దని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్‌ను ఆదేశించారు. నర్సరీ యాజమాన్యం తప్పనిసరని, నర్సరీలో మొక్కలు రైతులకు సరఫరా చేసిన తరువాత వాటిని ప్రూనింగ్ (కత్తిరింపు), పాదులు తొలగింపు లాంటి యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి వారికి అండగా నిలవాలని ఆదేశించారు. ఎక్కడైనా గ్యాపులుంటే ఏకీకరణ చేపట్టాలని అందుకు సంబంధించిన ప్రణాళికను కాఫీ బోర్డుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. నర్సరీలలో మొక్కలు లేకుండా అన్ని మొక్కలు సరఫరా చేయాలని, 45 రోజుల తరువాత జూన్ 15 నాటికి మొక్కలు ఎదుగుదలపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. రైతులకు సరఫరా చేసిన మొక్కల రకాలు, పోలీ బ్యాగులను రికార్డులలో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, కాఫీ ఏడి ఎస్.అశోక్, ఏఇఒ (పిటిజి) ఎం.వెంకటేశ్వర రావు, కాఫీ బోర్డు ప్రతినిధులు, ఉద్యానశాఖ అధికారులు, లైజన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అల్లు రమేష్‌కు ఘన నివాళి



పాడేరు, మే 3, (ప్రభాతవార్త)

ప్రముఖ హాస్యనటుడు స్నేహశీలి అల్లు రమేష్ సంస్మరణ దినోత్సవం కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు, అభిమానులు అల్లు రమేష్ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి.ఖాన్, క్యారెక్టర్ నటి షహనాజ్ అల్లూరి జిల్లా బిసి సెల్ ప్రతినిధి బేరా కోటి, వెంకట అప్పారావు, వావిడి క్లబ్ ప్రతినిధి సత్యనారాయణ మోహన్‌కుమార్, రామకృష్ణ, మాధురి శ్రీను, విశాఖ ఉమ్మడి జిల్లాలో ఉన్న నటి నటులు అభిమానులు, స్నేహితులు కుటుంబ సభ్యులు హాజరై నివాళులు అర్పించారు.

## జేసీసి రాష్ట్ర కార్యదర్శి సొనాయి గంగరాజు ఆధ్వర్యంలో పాడేరు మండల శాఖ కమిటీ ఏర్పాటు



పాడేరు, మే 3, (ప్రభాతవార్త)

గిరిజన భవన్, పాడేరులో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, జేసిసి రాష్ట్ర కార్యదర్శి సొనాయి గంగరాజు ఆధ్వర్యంలో ఆదివాసీ ఉద్యమ జేఎసి పాడేరు మండల శాఖ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కన్వీనర్ వనుగు దేముడు, కో-కన్వీనర్ గబ్బెల లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి తామర సురేష్‌బాబు, కోశాధికారి బద్నాయని విశ్వేశ్వరరావు, 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జిల్లా శాఖలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కమిటీలు ఏర్పడుతున్నాయి. ఆదివాసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, జేసిసి రాష్ట్ర కార్యదర్శి సొనాయి గంగరాజు అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆర్మీ ఉద్యోగి మృతి



ఆనందపురం, మే 5, (ప్రభాతవార్త)

ఆనందపురం నేషనల్ హైవే పైన బుధవారం వేకువ జామున రెండున్నర గంటల సమయంలో వేములవలస వెంకటేశ్వర స్కూల్ సమీపాన పెందుర్తి నుండి శ్రీకాకుళం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో భీమిలి మండలం చిప్పాడ విలేజ్‌కి చెందిన సరగడ భరద్వాజ్ వయసు 25సం.లు, రాంగ్ రూట్లో కారును ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాలతో వైద్య నిమిత్తం వైజాగ్ తరలించారు. అనంతరం పరిశీలించిన వైద్యులు మృతి చెందారని తెలిపారు. భరద్వాజ్ ఇండియన్ ఆర్మీలో ఆరు సం.గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్లో విధులు చేస్తున్నారు. పండుగ నిమిత్తం పది రోజులు సెలవు పై తన స్వగ్రామానికి చేరుకున్నాడు ఇంతలోనే ఇలా జరగడం పట్ల కుటుంబం అంతా శోకసంద్రం లో మునిగిపోయింది. బాడీని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, బంధువులకు అప్పగించారు. తన సోదర రుదు ఫిర్యాదు మేరకు సిఐ రామచంద్రరావు ఆదేశాలమేరకు నరసింహమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు స్పెషల్ క్లాసులు



ఆనందపురం, మే 3, (ప్రభాతవార్త)

కేజీబీవీ ఆనందపురం, భీమిలి, పద్మనాభం, మూడు మండలాలకు సంబంధించి సప్లమెంటరీ విద్యార్థులకు జూనియర్ కాలేజీలు విద్యార్థులకు ఉత్తమ బోధనకై స్పెషల్ క్లాసులు కండక్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులు పిల్లల బోధనకై నియమించడం జరిగిందని పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో చంద్రకళ, డీఓఈవో సత్యనారాయణ, డైట్ ప్రిన్సిపాల్ మాణిక్యం నాయుడు, ఏపీసీ శ్రీనివాసరావు ఖలీషా బేగం, ఎంఈఓ పద్మావతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం ప్రముఖులు గర్నేటి ప్రతాప్ మృతి



కూనవరం, మే 3, (ప్రభాతవార్త)

కూనవరం నివాసి, స్థానిక వ్యవసాయదారులూ, సినిమా హాలు యజమానిగా ప్రముఖ పాత్ర పోషించి గర్నేటి ప్రతాప్(63) బుధవారం రోజున అనారోగ్యం కారణంగా హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ప్రతాప్ తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు స్వయంగా బావ కాగా సిపిఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావుకు స్వయంగా మేనల్లుడు. ఈయన మృతి పట్ల పలువురు ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ సంతాపం వ్యక్తం చేశారు. మృతి చెందిన ప్రతాప్ భౌతిక కాయాన్ని హైదరాబాద్ నుండి కూనవరం తరలిస్తున్నట్లు అక్కడే అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు.

## లుమినస్ టెక్నాలజీస్ 'క్రికెట్ మెయిన్ నో పవర్‌కట్'

జగదాంబ, ఏప్రిల్ 3,(ప్రభాతవార్త)

ఐపిఎల్ ఫీవర్ దేశాన్ని ఊపేస్తున్న వేళ ప్రముఖ పవర్, ఎనర్జీ సొల్యూషన్స్ ప్రొవైడర్ లుమినస్ పవర్ టెక్నాలజీస్ కొత్త క్యాంపెయిన్ క్రికెట్ మెయిన్ నో పవర్‌కట్‌ను ప్రారంభించింది.సంభంగా, వేగవంతమైన చార్జింగ్ ఇన్వెర్టర్‌తో ఈ ప్రచారం ఐటీవల ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ సహా అన్ని డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రసారం ప్రారంభమయ్యింది. టీవి,ప్రింట్, ఓటిటిలో కూడా ప్రసారమవుతుంది. ఈ సీజన్‌లో రాజస్థాన్‌రాయల్స్ టైటిల్ స్పాన్సర్‌గా ఉంది. ఈ ప్రచారంలో భాగంగా విడుదలైన ప్రచార చిత్రంలో జట్టులోనిప్రముఖఆటగాళ్ళైన యుజ్వేంద్ర చాహల్, రవిచంద్రన్ అశ్విన్, జోస్ బట్లర్ తదితర ప్రముఖ ఆటగాళ్ళు ఉన్నారు. ఫాస్ట్ చార్జింగ్, హెవీ డ్యూటీ ఇన్వర్టర్‌తో పవర్ బ్యాకప్ ప్రాముఖ్యతను వివరించడానికి ప్రయత్నిస్తుంది.

## అమెజాన్ ఫ్రెష్ సూపర్ వాల్యూడేస్‌తో ఈ క్రికెట్ సీజన్

### -మే 1 నుంచి 7వ తేదీ వరకు భారీగా పొదుపు స్కోర్ చేసుకోండి

విశాఖపట్నం, మే 3, (ప్రభాతవార్త)

అమెజాన్ ఫ్రెష్ సమ్మర్ స్టోర్ తో గొప్ప డీల్స్ విలువైన ఆఫర్లను పొంది మీ వేసవి రిఫ్రెష్ గా చేసుకోండి అమెజాన్ క్రికెట్ మేనియా స్టోర్ నుండి మీ జీవిక్రు అవసరాలు స్టాక్‌తో ప్రతి రన్‌ను ఆనందించండి.మే 1 నుంచి 7వ తారీఖు వరకు అమెజాన్ ఫ్రెష్ సూపర్ వాల్యూడేస్ తో మీరు మెచ్చిన చిరుతిండ్లు లేదా చాక్లెట్లు తాజా రసాలు ఐస్ క్రీములు యోగర్ట్ వంటి ఇతరములు మిస్సవ్వకుండా వాటిని మీ నవోద్దేశంతో ఉండండి. వంద్ఫు కూరగాయలు రసాలాగే మామిడిసంద్యను స్టాక్ అప్ చేసుకోండి మీ నేచురల్ క్వాలిటీ వాల్స్ ఫార్మన్ దావత్ వంటి ఇతర ప్రజాదరణ పొందిన బ్రాండ్ల పై 45శాతం వరకు తగ్గింపు. అన్ని రకాల బ్యాంక్ క్రెడిట్ డెబిట్ కార్డు పై 1వ-4వ మే 2023 మధ్య రూ. 2,500ల కనీస లావాదేవి జరిపి 10శాతం తగ్గింపును కస్టమర్లు పొందవచ్చు. ఇక మీరు సీజన్‌లో ఒక యాక్షన్ క్షణాన్ని కూడా మిస్ కాకుండా మిమ్మల్ని ఇది గారాబం చేస్తుంది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
గురువారం, 04 మే 2023





# జాబ్‌హబ్‌గా ఉత్తరాంధ్ర మారనుంది : సీఎం

**భోగాపురం (విజయనగరం), మే3 (ప్రభాత వార్త) :**
రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్ర జాబ్ హబ్‌గా మారనుందని దీనితో ఉత్తరాంధ్ర యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం సీఎం జగన్ పలు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. జిల్లా భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం, తారకరామ తీర్థసాగర్, చింతపల్లి ఫిష్‌ల్యాండింగ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్, అదానీ డేటా సెంటర్, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు సీఎం జగన్ పునాది రాళ్లు వేశారు. అనంతరం భోగాపురం మండలం సవరవిల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. రానున్న కాలంలో ఉత్తరాంధ్రుల కోసం తీసుకురానున్న అభివృద్ధి ప్రాజెక్టులు, పథకాల గురించి వివరించారు. అదానీ డేటా సెంటర్, చింతపల్లిలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్, భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేశామని, ఇందుకు ఎంతో చిత్తశుద్ధితో పనిచేశామన్నారు. 2026 నాటికి రెండు రన్‌వేలతో ప్రాజెక్ట్ ఎయిరోపోర్టు టేక్ ఆఫ్ అవుతుందని, రూ.23.73 కోట్లతో చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం చేపట్టామని తెలిపారు.

ఈ ప్రాంతానికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కీర్తికిరీటంగా నిలవబోతోందని అభివర్ణించారు. ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్ర వైభవానికి భోగాపురం ఎయిర్‌పోర్టు కేంద్ర బిందువుగా నిలవబోతోందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం నగరాలకు దాదాపు సమానదూరంలో ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. మరో మూడేళ్లలో ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణం పూర్తవుతుందని.. 2026 నుంచి ఇక్కడ విమానాలు ఎగిరే పరిస్థితి వస్తుందన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి విశాఖపట్నంలోనే తాను నివాసముంటానని జగన్ పునరుద్ఘాటించారు. విజయనగరం జిల్లాలో 49 గ్రామాలు, విజయనగరం పట్టణం, భోగాపురం ఎయిర్‌పోర్టుకు తాగునీటితో పాటు.. సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే తారకరామతీర్థ సాగర్ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు రూ.195 కోట్లను ఖర్చు చేస్తూ శంకుస్థాపన చేశామన్నారు. ఈ పనులన్నీ 2024 డిసెంబర్ నాటికి పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు అంకితమిస్తామన్నారు. చింతపల్లిలో రూ.24 కోట్లతో ఫిష్‌లాండ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశామని చెప్పారు.

## ఘనంగా గురాన అయ్యలు జన్మదిన వేడుకలు




**విజయనగరంటౌన్, మే3 (ప్రభాత వార్త) :**
జనసేన నాయకులు గురాన అయ్యలు జన్మదిన వేడుకలను జనసేన నాయకులు, అభిమానులు బుధవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం జొన్నగుడ్డిలో మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం, పుష్పగిరి ఆసుపత్రి సౌజన్యంతో కంటివైద్య శిబిరం నిర్వహించారు. పెద్ద ఎత్తున పేదలు వైద్య సేవలను వినియోగించుకున్నారు. వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వెలుగు ఆశ్రమం, పినవేమలి ఆశ్రమం, నిరాశ్రయుల వసతిగృహం, పలు దేవాలయాల్లో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అలాగే పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. అలాగే న్యూలైఫ్ బ్లడ్ బ్యాంకులో యువత పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. అనంతరం జిఎస్ఆర్ హోటల్‌లో అభిమానులు సమక్షంలో బర్త్‌డే కేక్‌ను కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. జిల్లాలోని జనసేన నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలతో అయ్యలుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మీడియాతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను స్ఫూర్తిగా తీసుకుని తన జన్మదినం రోజున అభిమానులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో జనసేన బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పార్టీ పెద్దల సహకారంతో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు, జన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

### వందన్ వికాస్ కేంద్రాల ద్వారా

## స్వయం సమృద్ధి సాధించాలి



**మక్కువ, మే 3 ప్రభాతవార్త :**
దళారీల ప్రమేయం లేకుండా స్వయం సమృద్ధి సాధించాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ అన్నారు. మక్కువ మండలం మార్కొండపుట్టి, అనసభద్ర గ్రామాలలో బుధవారం పర్యటించిన ప్రాజెక్టు అధికారి వన్ ధన్ వికాస్ కేంద్రాలను (వి.డి.వి.కె), పసుపు ప్రాసెసింగ్ కేంద్రాలను, పసుపు పంటను పరిశీలించారు. మార్కొండపుట్టిలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖాముఖి మాట్లాడారు. అటవీ ఉత్పత్తులు, స్థానికంగా లభించే ఉత్పత్తులను వి.డి.వి.కెలు సేకరించి విలువ ఆధారిత పెంచాలని ఆయన సూచించారు. ఉత్పాదకాల సేకరణ సమయంలో వడ్డీ వ్యాపారుల నుండి రుణాలు తీసుకోవడం వంటి పనులు చేయరాదని ఆయన చెప్పారు. సంఘాల ద్వారా అవసరం మేరకు రుణాలు తీసుకునే వెసులుబాటు ఉందని ఆయన అన్నారు. జీడి పప్పుకు మార్కెట్ లో గిరాకీ ఉందని, ప్రాసెసింగ్‌లో సరైన చర్యలు చేపట్టి నాణ్యతలో రాజీ లేకుండా పని చేయాలని ఆయన సూచించారు. పసుపు పంట దశ నుండి అవసరమగు చర్యలు చేపట్టడం వలన వాటి నాణ్యత చక్కగా ఉండి మరింత గిరాకీ పెరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిఎంయు ఏపిడి వై. సత్యం నాయుడు, ఏపీఎం సన్నీబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి



**పాచిపెంట, మే 3 ప్రభాతవార్త :**
కొటికిపెంట పంచాయతీ పరిధిలో గల ఉపాధి హామీ కూలీలు సమస్యను సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్ బాధ్యత వహించి పరిష్కరించా లని కోటికిపెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు ఉపాధి హామీ సిబ్బందికి కోరారు. మండలంలో ఈ పంచాయతీ పరిధిలో గల నీలయమ్మ చెరువులో బుధవారం ఉపాధి హామీ కూలీలు చెరువు పనులు ప్రారంభించారు. ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో సర్పంచ్ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జాబ్‌కార్డ్‌లో ఉన్నప్పటికీ ఆధార్ కార్డుకి జాబుకార్డ్ అనుసంధానం కానీ వారికి కూలి డబ్బులు ఇవ్వలేమని సిబ్బంది చెప్పడంతో కూలీలు సర్పంచ్ వద్ద వాపోయారు. ఈ విషయంపై ఆయనస్పందించి సర్పంచు అప్పలనాయుడు ఉపాధిని టక్నికల్ అసిస్టెంట్‌తో మాట్లాడి వారి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందిని కోరారు. ఏ విధంగా ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో నిరక్షరాస్యులు కావడం వల్ల వారికి అవగాహన ఉండదని చిన్నచిన్న సమస్యలను సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ దగ్గరుండి వారి సమస్యలను పరిష్కరించి పనిచేసిన వ్యక్తులకు ఉపాధి కూలీ అందేటట్లు చూడాలని సిబ్బందిని కోరారు. సంబంధిత టెక్నికల్ అసిస్టెంట్ తవిటయ్య, నూతనంగా అమలవుతున్న ఎన్ఐసి, పద్ధతి వలన గ్రూపులో ఒక ఉపాధి హామీ కూలికి జాబు కార్డు ఉన్నప్పటికీ జాబ్ కార్డుకి ఆధార్ అనుసంధానం లేకపోతే పనికి వచ్చినప్పటికీ ప్రభుత్వం వారికి డబ్బులు చెల్లించలేదని ఆయన తెలిపారు. అనుసంధానం లేని జాబు కార్డు కలిగిన కూలి పనికి వచ్చినప్పటికీ వారితో పాటు గ్రూపులో ఉన్న వారందరికీ డబ్బులు చెల్లించబడవన్నారు. ఈ విషయం గమనించి జాబు కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డుకు జాబు కార్డు అనుసంధానం చేసుకోవాలని ఉపాధి కూలీలకు కోరారు. కూలీలకు తెలియకపోతే మీ ఫీల్డ్ అస్టెంట్ సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఉపాధి కూలీలకు ఏవిధమైన సమస్య లేకుండా చేసిన పనికి సకాలంలో కూలీ డబ్బులు అందేవిధంగా చర్యలు చేపడతామని ఆయన సర్పంచ్‌కు తెలియజేశారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి



**రామభద్రపురం, మే 3 ప్రభాతవార్త :**
విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా రామభద్రపురం ఆర్టీసి కాంప్లెక్స్ దగ్గర రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోడీ విధానాలు దేశానికి నష్టం ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం దుర్మార్గమన్నారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రం వైసిపి,టిడిపి, నోరు విప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు,మోడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ నాయకులు అలమండ ఆనందరావు, మండల కార్యదర్శి బలస శ్రీను, వెంకీ, వడిపిల్లి గోవింద్, దాలయ్య, సుంకరి బాలు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన

## ఎమ్మెల్సీ ఇందుకూరి దంపతులు




**శృంగవరపుకోట, మే 3 ప్రభాతవార్త :**
విజయనగరం జిల్లా పరిధిలో భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానా శ్రయం శంఖుస్థాపన కార్యక్రమానికి బుధ వారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెడ్డి శ్రీరామమూర్తి వర్ధంతి



**రామభద్రపురం, మే 3 ప్రభాతవార్త :**
కామ్రేడ్ రెడ్డి శ్రీరామ్మూర్తి ఈ పేరు జిల్లాలో ముఖ్యంగా పార్వతీపురం రెవెన్యూ డివిజన్‌లో పరిచయం అక్కర్లేనిది. నిత్యం పేదలపై చెరగని చిరనవ్వు,పేదలకు ఆప్యాయత, అనురాగాలు పంచడం ఆయన జీవన శైలి. ప్రజా ఉద్యమాలలో పెనవేసుకుపోయిన నాయకుడని గిరిజన ఉద్యమాల ఘనకీర్తి.ఆదివాసీ హక్కుల రణనేత. ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి గిరిజన దళితులు, రైతులు, కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలపై పోరాడి, జూట్‌మిల్ సమస్యలపై, సుగర్ ఫ్యాక్టరీ రైతుల బకాయిలపై పోరాడిన మహోన్నత నాయకుడు. ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన రామ్మూర్తి సుమారు 20 రోజుల పాటు కరోనా మహమ్మారితో పోరాడి మే3 వ తేదీన తుది శ్వాస విడిచారు.ఈ నేథ్యంలో శ్రీరామ్మూర్తి ఘన నివాళి అర్పిస్తూ ఆయన ఉద్యమ ప్రస్థానం సహచరులతో ఉన్న అనుబంధంపై తెలియచేస్తూ మండల కార్యదర్శి బలసా శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో అలమండ ఆనందరావు, కరింగి వెంకట్,వడపిల్లి గోవింద్, దాలయ్య, శంకరరావు,వెంకట్రావు, బాలు శ్రీరామ మూర్తి పూలదండ వేస్తూ నివాళులు అర్పించారు.

## దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ



**కొత్తవలస మే 3 ప్రభాతవార్త :**
మండలంలో మంగాలపాలెం గ్రామానికీ చెందిన శ్రీ గురు దేవా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దివ్యంగులకు కృత్రిమ అవయవాలు పంపిణి కార్యక్రమం జరిగింది. బుదవారం జరిగిన ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిలుగా వి.సత్య వెంకటరావు (డిఎం డి,సిబ్ ది), ఎస్.ఎస్.ఆచార్య ( సిజీఎం సిభ్ డి ), ప్రవీణ్ (జిఎం, సిబ్ ది), ముందుగా ట్రస్ట్ అందిస్తున్న కృత్రిమ కాళ్ల చేతులు తయారీ పరికరాల కేంద్రాన్ని, ఉచితంగా ట్రస్టు ద్వారా వైద్యం అందిస్తున్న హాస్పిటల్ భవనాన్ని సందర్శించి ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీశ్ కుమార్ చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం కార్యక్రమంలో సుమారు 200 కు పైగా వికలాంగులకు కృత్రిమ కాళ్ళు , చేతులు, వీల్‌ఛైర్స్, కాలిపర్స్, హ్యాండ్ క్రచెస్, బ్లైండ్ స్టిక్స్, చెవిటి మెషిన్స్. అంధులకు పెన్షన్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంనకు వచ్చిన దివ్యాంగులకు బోజనాలతో పాటు వచ్చి వెళ్ళుటకు చార్జీలు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ వసతిగృహంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



**సాలూరు, మే 3 ప్రభాతవార్త :**
సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్స్ హాస్టల్‌లో ఆర్గ నైజర్ చిక్కాల చిన్నమ్మలు (శాంతి) ఆధ్వర్యంలో విజయనగరం పుష్పగిరిఆసుపత్రి వైద్య సిబ్బంది ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన శిబిరంలో సుమారు 83 మందికి కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అంతేకా కుండా కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం 29 మందికి ఆపరేషన్ అవసర నిమిత్తం పుష్పగిరి హాస్పిటల్‌లో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ చిన్నమ్మలు మాట్లాడుతూ తిరుపతి నవజీవన్ ట్రస్ట్ అధ్యక్షులు కె.శ్రీధర్ ఆచార్య ఆర్థిక సాయంతో ఐ.ఆర్.డి.ఎస్. ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. దీని ద్వారా పేదలెందరో కంటి చూపులు పొందుతున్నాందుకు సంతోషంగా ఉందన్నారు. నవజీవన్ చీఫ్ మేనేజర్ ఎస్.వి.రమణ, ఐ.ఆర్.డి.ఎస్.అధ్యక్షురాలు చిక్కాల స్వాతిశ్రీ, వైద్య సిబ్బంది పి.సురేష్, బి.మధు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం సెక్షన్ హెడ్‌గా సీతారామమూర్తి

### – అదనపు బాధ్యతలు అప్పగింత



**విజయనగరం కార్పొరేషన్, మే 3 ప్రభాతవార్త :**
విజయనగరం నగరపాలక సంస్థ సచివా లయం సెక్షన్ హెడ్‌గా పెంటపాటి సీతారామ మూర్తికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కమిషనర్ శ్రీరాములునాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. నగరపాలక సంస్థలో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా పని చేస్తున్న సీతారామూర్తికి రెగ్యులర్ విధులతో పాటు అదనంగా సచివాలయ సెక్షన్ హెడ్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. సెక్షన్‌హెడ్‌గా సీతారామమూర్తి జారీ చేసి ఆదేశాలను అమలు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు సీనియర్‌అసిస్టెంట్ ఎం.అప్పలరాజు అందుబాటులో ఉండాలని కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## పెన్షనర్లకు ఈ కేవైసీ డ్రైవ్‌ను వినియోగించుకోవాలి

**జియ్యమ్మవలస, మే 3 ప్రభాతవార్త :**
కురుపాం పరిధిలో ఉన్న కురుపాం,జియ్యమ్మవలస,గుమ్మలక్ష్మిపురం, మండలాలలో ఉన్న పెన్షనర్ మిత్రులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు ముఖ్యంగా తెలియజేశారు. బుధవారం అన్ని పత్రికలలో వచ్చిన ప్రకటన ప్రకారం ప్రతీ పెన్ష నర్ దారుడు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. ఎవరైనా ఇప్పటి వరకు నమోదు చేసుకోలేదో వారంతా ఈనెల 3,4,5 తేదీ లలో మన సౌకర్యం కోసం, మన కురుపాం కోసం వారు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారని గుమ్మలక్ష్మీపురం పెన్షన్ల సంఘం నాయకులు తెలియజేశారు.

## విధుల నిర్వహణలో అలసత్వం వద్దు

### – అంగన్వాడి గడపలోనే కూర్చొని రికార్డులు పరిశీలించిన కలెక్టర్



**గుమ్మలక్ష్మీపురం మే 3 ప్రభాతవార్త :**
విధులు నిర్వహణలో నిర్లక్ష్యం వహించ వద్దని మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. గుమ్మ లక్ష్మీపురం మండలం ఎగువ తాడికొండ అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము బుధ వారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎగువ తాడికొండఅంగన్వాడి కేంద్రంలో గడపలోనే కూర్చొని రికార్డులను పరిశీలించారు. రికార్డులలో పిల్లలు, కిషోర్ బాలికలు, గర్భిణీలు, బాలింతలు ఇటీవల ప్రసవించిన తల్లుల వివరాలు క్షుణ్ణంగా కలెక్టర్ పరిశీలించారు. రికార్డును నమోదుకు వాస్తవ వివరాలకు తేడాలు గమనించిన జిల్లా కలెక్టర్ సిబ్బందిని ప్రశ్నించారు. ప్రసవించిన తల్లుల వివరాలు లేకపోవడంతో పాటు తప్పులు నమోదు చేయడం, ప్రసవించి నాలుగు రోజులు అయినప్పటికీ యాప్ లో నమోదు కాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడి సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్, వెల్ఫేర్ రెస్టారెంట్ ఇచ్చిన వివరాలలో తేడాలు గమనించిన కలెక్టర్ ఇకపై ఇదేవిధంగా విధులు నిర్వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్స్, ఏఎన్ఎం, అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో పనిచేసే ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడి కేంద్రంలోతల్లులతో ముఖాముఖి మాట్లాడుతూ ఐరన్ మాత్రలు, పౌష్టికా హార పదార్థాల కిట్లు, గుడ్లు సకాలంలో ఇస్తున్నారా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యంపై తగిన సలహాలు, సూచనలు ఇస్తున్నారా టేక్ హోమ్ రేషన్ ఇస్తున్నారా అంటూ కలెక్టర్ ఆరా తీశారు. గ్రామంలో రక్తహీనత గల పిల్లలు, తల్లుల వివరాలు తెలుసుకుని వారి సంఖ్యను తగ్గించాలన్నారు. వారికి సరైన అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడి కేంద్రంలో గల వంటగదిని ఆహార పదార్థాలను పరిశీలించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని ఆహార పదార్థాల తయారీలో అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది హాజరు పట్టి, ప్రసవం జరిగిన వివరాలు, చికిత్స పొందుతున్న వారి వివరాలు పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్, శానిటేషన్ రిశీలించారు. పారిశుద్ధ్యం పక్కాగా పాటించాలని అలాగే డ్యూటీ డాక్టర్లు శ్రద్ధ వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రసవాల రికార్డును పరిశీలించగా ఇటీవల డెలివరీ అయిన తల్లుల వివరాలు లేకపోవడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు ఇకపై ఇలాంటి తప్పులు జరిగితే తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు నిర్మిస్తున్న లబ్ధిదారుల వివరాలను సంబంధిత శాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.విజయ గౌరీ, ఎంపీడీవో సాల్మన్‌రాజ్, వైద్యాధికారి ఎం.బుద్దేశ్వరరావు, సచివాలయ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కడలి ప్రకాశరావు మాస్టారికి

## స్వర్ణనంది జాతీయ పురస్కారం




**నెల్లిమర్ల, మే 3 (ప్రభాతవార్త) :**
నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు, కవి, సాహితీ వేత్త, చిత్రకారుడు కడలి ప్రకాశరావు మాస్టారికి హైదరాబాద్‌కు చెందిన ఆదర్శకళా నిలయం, సాహితీ సాంస్కృతిక సంస్థ స్వర్ణ నంది పురస్కారం అందజేశారు. చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ కళా క్షేత్రంలో ఆదర్శ కళానిలయం అధ్యక్షుడు సి.హెచ్.ప్రకాష్ సారథ్యంలో జరిగిన కార్యక్రమంలో మాస్టారికి స్వర్ణనంది జాతీయ పురస్కారంతో పాటు ప్రశంసాపత్రం అందజేసి ధుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీరాల ప్రకాష్, సినీ, టివి నటులు ఎస్.రాజేంద్ర, జ్యోతిరెడ్డి, దైవజ్ఞశర్మ, డాక్టర్ అరుణా సుబ్బారావు, సినీ దర్శకులు ఎస్.కుమనన్, నటుడు బలగం సహదేవ్, పోతుగంటి, బలగం ఫేమ్ సత్య ఈశ్వరమ్ తితరులు మాస్టార్ని ఘనంగా సత్కరించారు.కడలి ప్రకాశరావు మాస్టారికి స్వర్ణ నంది పురస్కారం రావడం పట్ల గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## శిష్టకరణాల అభ్యున్నతికి కార్యాచరణ

### – జిల్లా అధ్యక్షులు గౌరీశ్వరరావు, కార్యదర్శి రేగ సురేష్




**విజయనగరం, మే 3 ప్రభాతవార్త :**
జిల్లాలోని శిష్టకరణాల అభ్యున్నతికి ఒక కార్యాచరణ రూపొందించి, అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా శిష్టకరణాల సంఘం అధ్యక్షుడు ఎం.పి గౌరీశ్వరరావు అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఉన్నతస్థాయికి తీసుకొచ్చేలా పలు కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా శిష్టకరణాల సంఘం నూతన కార్యవర్గం ఇటీవల ఏర్పడింది. ఏకగ్రీవంగా ఎన్నికైన ఈ నూతన కమిటీకి అధ్యక్షుడైన గౌరీశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ శిష్టకరణాలు అనేక మంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. ఈకారణంగా శిష్టకరణాల ఆర్థిక బలోపేతానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రధాన కార్యదర్శి రేగ సురేష్ మాట్లాడుతూ సభ్యుల సమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తామన్నారు. శిష్టకరణ కులాన్ని ఓబిసిలో చేర్పించేం దుకు తమవంతు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఇందుకు అవసరమైతే అన్ని రాజకీయ పక్షాల మద్దతును కూడగడతామన్నారు. శిష్టకరణాల రాష్ట్ర అధ్యక్షుడు పోలు మహంతి నేతృత్వంలో జరిగిన నూతన కమిటీలో కోశాధికారిగా వాండ్రంగి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ప్రభాత్ పట్నాయక్, గౌరవాధ్యక్షులుగా ఆర్.ఆనంద్‌పట్నాయక్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బగ్గం సుధాకరరావు, సహాయ కార్యదర్శులుగా ఎ.టి.వి.ప్రసాద్, పి.మోహనరావు, సలహా కార్యదర్శులుగా ఆరికతోట తిరుపతి రావు, బోగిల శ్రీనివాసరావు, డబ్బీరు నాగరాజు తదితరులు ఎంపికయ్యారు.

## ముఖ్యమంత్రి కలిసిన అవనాపు విక్రమ్ దంపతులు



**భోగాపురం, మే 3 ప్రభాతవార్త :**
భోగాపురంలో 4,852 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం శంకుస్థాపనకు విచ్చేసిన ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌చార్జ్ అవనాపు విక్రమ్, డీసీఎంఎస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆత్మీయంగా పలకరించి, రానున్న ఎన్నికలలో పార్టీ విజయానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అనంతరం సవరవిల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఉమ్మడి విజయనగరం జిల్లా డీసీఎంఎస్ ఛైర్‌పర్సన్ డా.అవనాపు భావన పాల్గొన్నారు. సిఎం వై.యస్.జగన్ మోహన్‌రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు సంబంధించిన మంత్రులు, ఎంపీలు, ఏమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలజంగిడితో ఘటాలు ఊరేగింపు

## – అమ్మవారి ఘటాన్ని మోసిన ఎమ్మెల్యే కళావతి



**వీరఘట్టం, మే 3 ప్రభాతవార్త :** మండల కేంద్రం వీరఘట్టంలో పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. అన్ని వీధుల్లో పండుగ వాతావరణంతో కళకళలాడుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం పాలజంగిడిలో ఘటాలను ఆంజనేయ కాలనీ, బంగ్లా కాలనీ, చినమాలవీధి కాలనీ, బిసి కాలనీ,రెల్లివీధి, గొల్లవీధుల్లో తిప్పారు. వీరివెంట వేలాది మంది భక్తులు తరలి వెళ్లారు. ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఘటాల వెనుక నడిచారు. ఘటాలు ఘట్టం జరుగుతుండగా ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి హాజరయ్యారు. తిరువీధుల్లో తిరుగుతున్న అమ్మవారి ఘటాలను తిలకించారు. అయితే అంతటితో ఆమె ఆగకుండా ఆమె కూడా ఘటాన్ని నెత్తిన పెట్టుకుని భక్తులతో కొంత దూరం నడిచారు. మెయిన్‌రోడ్డు అంతటా రంగు రంగుల విద్యుత్ దీపాలతో ఎంతో చూడ ముచ్చటగా అలంకరించారు. ఈ విద్యుత్‌దీపాలు చూపరులకు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. రేపు జరగబోయే కార్యక్రమాలను ముందుగానే ఉత్సాహకమిటీ ప్రతినిధి దిబ్బ శంకర్ జయదేవ్ (కన్న మాస్టారు) భక్తులకు సమాచారాన్ని అందిస్తున్నారు. కమిటీ సభ్యులు కూడా ఎంతో చురుగ్గా పాల్గొంటూ ఉత్సవాలను విజయవంత మయ్యేలా కృషి చేస్తున్నారు.

# వైసీపీ అవినీతిపరులపై పోరాటం చేస్తాం!



**రేగిడి, మే 3 ప్రభాతవార్త :** వైసీపీ అవినీతిపరులపై పోరాటం చేస్తామని విజయనగరం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లి మోహనరావు అన్నారు. ఈ మేరకు మండలం ఉనుకూరు గ్రామంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అవినీతి పాలనపై పోరాటం చేస్తామని అలాగే వైసీపీ పాలనలో జరుగుతున్న అవినీతిపై బిజేపీ ఆధ్వర్యంలో చార్జిషీట్ తయారు చేసి రాజాం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్‌లలో కేసులు పెడతామని తెలిపారు. అలాగే వైసీపీ ప్రభుత్వం స్యాండ్, ల్యాండ్, వైన్, మైన్ అన్ని రంగాల్లో అవినీతికి పాల్పడుతుందని విమర్శించారు. మే నెల 5వతేదీ నుంచి 15వ తేదీవరకు ఈ కార్యక్రమం చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు సూచన మేరకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో రేగిడి మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు లక్షుంనాయుడు, నాయకులు వెంకటరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఎంసెట్ కోచింగ్ సద్వినియోగం చేసుకోవాలి



## – ఐటిడిఎ పిఓ కల్పనాకుమారి

**సీతంపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ఎంసెట్ అర్హత పరీక్ష కోసం ఏర్పాటు చేసిన కోచింగ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఎ పీఓ కల్పనకుమారి అన్నారు. బుధవారం స్థానిక బాలికల గురుకుల కళాశాలను పిఓ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదివి మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. ఎటువంటి ఒత్తిడికిలోను కాకూడదన్నారు. విద్యార్థులకు అర్థం అయ్యేలా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అవసరమయ్యే మెటీరియల్‌ను అందించాలని సూచించారు. అనంతరం అక్కడే ఉన్న బాలికల గురుకుల పాఠశాలను పరిశీలించారు. మొదటి విడతలో జరిగిన నాడు-నేడు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీతంపేట ఐటిఐ కళాశాలను పిఓ సందర్శించారు. కళాశాలలో ఉన్న అన్ని విభాగాలను పరిశీలించారు. కళాశాల నిర్వహణ చాలా బాగుందని, అన్ని విభాగాలకు ల్యాబ్ సౌకర్యం ఉందన్నారు. దీనిని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. కళాశాలలో విద్యుత్ సమస్య, నీటి సమస్య ఉందని పీఓ దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పిఓ సందర్శించారు. కళాశాల నిర్వహణ సక్రమంగా లేదని, విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించలేకపోవడంపై పీఓ అసంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా 6 సంవత్సరాల క్రితం ఇచ్చిన కంప్యూటర్లను ఇప్పటికి వినియోగంలోకి తేకపోవడం ఏమిటని ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పీఓ మాట్లాడారు. మరుగుదొడ్లు బాగులేవని, హాస్టల్స్‌లో భోజనం బాగులేదని విద్యార్థులు చెప్పగా సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వారం రోజుల్లో కళాశాలలో అన్ని రకాల మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతికుమారి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ టి.వి.గిరి, బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయంకు రీడింగ్ చైర్స్ వితరణ



**శృంగవరపుకోట, మే 3 ప్రభాతవార్త :** ఎస్.కోట శాఖ గ్రంధాలయంకు మండలంలోని ఉసిరి గ్రామానికి చెందిన అడ్వకేట్ పిల్లా రామకృష్ణ 12వేల రూపాయలు విలువ చేసే 20 రీడింగ్ చైర్స్‌ను బుధవారం గ్రంధాలయ శాఖాధికారి దామోదర శ్రీధర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గ్రంధాలయ శాఖాధికారి శ్రీధర్ అడ్వకేట్ రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.



# వాలంటీరు ఔన్నత్యం

**సంతకవిటి, మే 3 ప్రభాతవార్త :** మండలంలో మండాకురిటి గ్రామంలో నివసిస్తున్న అట్ల సావిత్రమ్మ కొన్ని రోజులుగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉన్నది నెల మూడో తేదీ వచ్చింది. ఆవిడ పెన్షన్ తీసుకోవడం లేదని వాలంటీరుని వెల్ఫేర్ అసిస్టెంట్ అడగడం జరిగింది. ఆవిడకి ఒంట్లో బాగోక పోవడంతో హాస్పిటల్లో ఉందని చెప్పారు. వెల్ఫే అసిస్టెంట్ విజయనగరం హాస్పిటల్‌కి వెళ్లి ఆవిడకి పెన్షన్ ఇచ్చి ఔన్నత్యాన్ని చాటుకున్నాడు.

# తప్పిపోయిన బాలిక తల్లిదండ్రులకు అప్పగింత



**విజయనగరం కార్పొరేషన్, మే 3 (ప్రభాతవార్త) :** భోగాపురం మండలం సవరవిల్లిలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్న బహిరంగ సభలో తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు విజయనగరం డిటిసి ఎస్.ఐ కె.విక్రమ్ అప్పగించారు. ముఖ్యమంత్రి పాల్గొన్న సభలో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ విక్రమ్‌కు తప్పిపోయిన డెంకాడ మండలం రెల్లివలస గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలిక సాన్విత తప్పిపోయింది. ఈ మేరకు తల్లిదండ్రులకు బాలికను అప్పగించారు. దీంతో తల్లిదండ్రులు ఎస్.ఐ విక్రమ్‌ను అభినందించారు.

# నేటి నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు

## – జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

**విజయనగరం, మే3 (ప్రభాత వార్త) :** విజయనగరం జిల్లాలో 23,500 హెక్టార్ల విస్తీర్ణంలో మొక్క జొన్న పంట రబీ పంటకాలంలో సాగు అవుతున్నది. దీనికి గాను 2,07,300 మెట్రిక్ టన్నుల మొక్క జొన్న ఉత్పత్తి జరగనుంది. ప్రస్తుతం జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో మొక్క జొన్న కనీస మద్దతు ధర కన్నా(1962/) తక్కువకు రైతులు అమ్మకాలు జరుపు చున్నారని తమ దృష్టికి వచ్చిందని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ ఆశోక్ తెలిపారు. దీనిని దృష్టిలో వుంచుకొని మార్క్‌ఫెడ్ ద్వార మొక్క జొన్న కనీస మద్దతు ధరకు కొనుగోలు చెయ్యాలని లేఖ వ్రాయడం జరిగిందన్నారు. ఈ రోజు ప్రభుత్వం నుండి మొక్క జొన్నను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు. రేపటినుండి మొక్క జొన్న రైతు భరోసా కేంద్రాల ద్వార మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కనీస మద్దతు ధరకు కొనుగోలు చెయ్యడం జరుగుతుందన్నారు. మొక్క జొన్న అమ్మదలచిన రైతులు తమ తమ రైతు భరోసా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేసారు.

# సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి.. శాస్త్రోక్తంగా విగ్రహ స్థాపన



**సీతంపేట, మే 3 ప్రభాతవార్త :** సనాతన ధర్మాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత అందరిపై ఉందని శారదాపీఠం స్వామిజీ శ్రీశ్రీశ్రీ స్వరూపనందేంద్రస్వామి అన్నారు. సీతంపేట మన్యం ప్రాంతంలో రూ.6.5 కోట్ల టీటీడీ నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ విగ్రహ స్థాపన బుధవారం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విశాఖ శారదపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూప నందేంద్ర సరస్వతి స్వామి హాజరై వేద పండితుల సమక్షంలో వేద మంత్రాల నడుమ విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ సందర్భంగా స్వామిజీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అన్యమత ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో టీటీడీ ఇటువంటి దేవాలయాలు స్థాపించడం శుభపరిణామమన్నారు. గిరిజనులు అమాయకులని, ఆంజనేయస్వామి కూడా గిరిజనుడేనని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలైన పాడేరు, రంపచోడవరం, సీతంపేటలో టీటీడీ ఆధ్వర్యంలో దేవాలయాలు నిర్మించడం అదృష్టమని అన్నారు. సీతంపేట టీటీడీ దేవాలయంలో శారదాపీఠం ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సతీమణి వైవీ స్వర్ణలతరెడ్డి, ఎమ్మెల్యే వి.కళావతి, జెఈఓ వీరబ్రహ్మం, కార్యక్రమ ప్రధాన పర్యవేక్షకులు, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు, ఉపద్రష్ట, టీటీడీ వైఖానస ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు, కంకణభట్టార్ శేషాచార్యులు, ఎస్ఈలు సత్యన్నారాయణ, వెంకటేశ్వర్లు, విజిఓ మనోహర్, డెప్యూటీ ఈఓలు గుణభూషణ్‌రెడ్డి, వెంకటయ్య, శివప్రసాద్, ఈఈ సుధాకర్, ఎఈఓ రమేష్, డెప్యూటీ ఈఈలు ఆనందరావు, నాగరాజు, జేఈ రవికుమార్, సూపరింటెండెంట్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.





**ఆకట్టుకున్న భజన, కోలాట కార్యక్రమాలు :** సీతంపేటలోని టీటీడీ ఆలయం వద్ద గల వేదికపై టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గిరిజన ప్రాంతాల నుంచి భజన బృందాలుకళారూపాలను ప్రదర్శించారు. అదేవిధంగా ప్రచార రథం ద్వారా సీతంపేట పరిసర గ్రామాల్లో ఆలయ మహాసంప్రోక్షణ గురించి భక్తులకు తెలియజేసేలా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

# ఉపాధికి అర్హులైన వారందరికీ పని కల్పించాలి



**వీరఘట్టం, మే 3 ప్రభాతవార్త :** ఉపాధిహామీ పథకంలో అర్హులైన వారందరికీ తప్పనిసరిగా పని కల్పించాల్సిందేనని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని డిఎల్‌పిఓ యు.వి.గోపాలకృష్ణ హెచ్చరించారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలో సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండలంలో జరుగుతున్న పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎన్ని పనులు గుర్తించారు. వీటివలన ప్రజలకు ఉపయోగంగా ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. ఉపాధి పనులు కల్పించడం ద్వారా వేతనదారులు ఆర్థికంగా నిలదొక్కుకుని జీవనోపాధిని మెరుగు పర్చుకోవాలని సూచించారు. ప్రతి వేతనదారునికి పూర్తిస్థాయిలో పని కల్పించాల్సి తీరాల్సిందేనని అన్నారు. మస్టర్లు సరిగా నిర్వహించాలని, పనులు జరుగుతున్న చోట త్రాగునీటి సదుపాయం కల్పించాలని ఆయన ఆదేశించారు. ఎంపిడిఓ యు.వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎపిఓ జి.సత్యంనాయుడు, ఇసిలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మక్కువ, మే3 ప్రభాతవార్త :** మక్కువ మండలంలోని కొయ్యానపేట గ్రామపంచాయతీలో గల అయ్యప్ప చెరువులో వేతన దారులు పని ఆకస్మికంగా పార్వతీపురం మన్యం జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే రామచంద్రరావు తనిఖీ చేశారు. వేతన దారులు సమయపాలన పాటించి పనులకు రావాల్సిందిగా సూచించారు. అనంతరం కొలతల ప్రకారం తప్పనిసరిగా పని చేయాలన్నారు. మొత్తం 129 మంది వేతనదారులు పనిలో ఉండగా హాజరు పట్టికను వెరిఫై చేశారు ఎవరు పేరు మీద వాళ్లే పనికి రావాలని ఇతరుల పేరు మీద పనిచేయడం చట్ట విరుద్ధమని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు ప్రకారం వేతనదారుడు పనిచేస్తే ప్రభుత్వం 272 రూపాయలు చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఈశ్వరమ్మ ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# మానాపురంలోని రెడీమేడ్ షాప్‌లో చోరీ



**దత్తిరాజేరు, మే 3 ప్రభాతవార్త :** మండలంలోని మానాపురం సంతలో కేటీఆర్ రెడీమేడ్ షాప్‌లో అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. షాపులో ఉన్న 15 వేలు నగదు. బట్టలు దొంగలించారు. బుధవారం తెల్లవారు జామున షాప్ తెరిచేసరికి బట్టలన్నీ చిందరవందరగా ఉన్నాయి. షాప్‌పై నుంచి రేకులు కోసి కిందకు దిగి దొంగలించాడు. విజయనగరం క్లూస్ టీం ఎస్ఐ మురళి మోహన్, శారద వచ్చి షాపును పరిశీలించి వేలు ముద్రలును తీసుకున్నారు. త్వరలో దొంగలను పట్టుకుంటామని షాప్ యజమాని తిరుపతిరావు తెలిపారు.

# జనసేన మండల అధ్యక్షుడుగా అప్పలనాయుడు



**రేగిడి, మే3 (ప్రభాతవార్త) :** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా రాజాం నియోజకవర్గం రేగిడి ఆమదాలవలస మండలం జనసేన మండల అధ్యక్షులుగా సరసనాపల్లి గ్రామానికి చెందిన శాసపు అప్పలనాయుడును నియమిస్తూ కేంద్ర కార్యాలయం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు రేగిడి మండలం జనసేన నూతన అధ్యక్షులు అప్పలనాయుడు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ జనసేన రేగిడి మండలం అధ్యక్షునిగా కేంద్ర కార్యాలయం నుంచి నిర్ణయం తీసుకుని బాధ్యతలు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఏ నమ్మకంతో అయితే బాధ్యతలు అప్పగించారో తమ పార్టీని మండల స్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించినందుకు జనసేనపార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా ఉద్యమాలు బలోపేతమే

# రెడ్డి శ్రీరామమూర్తికి నివాళి : సిపిఎం



**విజయనగరం, మే3 (ప్రభాత వార్త) :** దేశంలో పెరుగుతున్న మతోన్మాదం, కార్పొరేట్ శక్తులుకీ వ్యతిరేఖంగా ప్రజా ఉద్యమాలు బలోపేతం చేయడమే రెడ్డి శ్రీరామమూర్తికి నిజమైన నివాళి అని సీఐటీయూ సీనియర్ నేత జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాస అన్నారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు అధ్యక్షతన ఎల్‌బిజి భవన్‌లో జరిగిన సీపీఎం నేత రెడ్డి శ్రీరామమూర్తి రెండవ వర్ధంతి సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. జిల్లాలో సీపీఎం పార్టీ అభివృద్ధికి, విశేషమైన కృషి చేసిన మహనీయుడు శ్రీరామ మూర్తి అని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి, నిత్యం ప్రజలతో మమేకమైన ప్రజా నాయకుడు అని ఆయన బాటలో నేటితరం కృషి చేయాలని పిలువు నిచ్చారు. తోటపల్లి, రైతుల పోరాటంలో ముందుండి నడిపించారు రెడ్డీ శ్రీరామమూర్తి. గిరిజనులు సమస్యలపై నిరంతరం ఐటీడీయేలో పోరాడే వ్యక్తి గిరిజనుల హృదయాలలో నిలిచిపోయే ప్రజా ఉద్యమ నాయకుడు శ్రీరామమూర్తి అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.లక్ష్మి అన్నారు. మహిళా పక్షపాతి రెడ్డి శ్రీరామ మూర్తి అని, మహిళలకు సమస్య వస్తే ఆదుకునేందుకు, సమస్య చెప్పుకునేందుకు నేనున్నానని ధైర్యాన్నిచ్చిన వ్యక్తి. తన భార్య శ్రీదేవిని ప్రోత్సహించి మహిళా ఉద్యమాలు నిమించడంలో ఆయన ముందున్నారని, ఆయన బాటలో పయనిస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి.రమణమ్మ అన్నారు. నేటితరం శ్రీరామమూర్తి జీవితం నుండి నేర్చుకుని ప్రజా ఉద్యమాలు నిర్మించాలని రెడ్డి శంకరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ జగన్ మోహన్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేశ్. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి.రమణ, సీఐటీయూ జిల్లా నాయకులు యు.ఎస్.రవి కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాము, కెవిపిస్ జిల్లా కార్యదర్శి ఆనంద్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ దుర్మార్గం




**బొబ్బిలి, మే3 (ప్రభాత వార్త) :** విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, పిసిసి సభ్యులు మువ్వల శ్రీనివాసరావు, ముగడ వెంకటరమణ, సీపీఐ ఎంఎల్ ప్రజాపందా జిల్లా నాయకులు వి.కృష్ణ అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎన్టీఆర్ బొమ్మ వద్ద బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ విధానాలతో దేశానికి తీవ్ర నష్టమన్నారు. ప్రబుత్వ రంగ సంస్థలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు అప్పగించడం అన్యాయమన్నారు. ఆధానికు విశాఖ భూములను అప్పగించడం దుర్మార్గమన్నారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ నోరు విప్పాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు, మోడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సీపీఐ నాయకులు ఎస్.గోపాలం, ఎ.సురేష్, జి.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్లలో ఉత్తరాంధ్రకు చేసిందేంటి?

## – మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు ఎద్దేవా



**బొబ్బిలి, మే3 (ప్రభాత వార్త) :** నాలుగేళ్లలో ఉత్తరాంధ్రకు సీఎం జగన్మోహన్‌రెడ్డి చేసిందేంటని, ఉత్తరాంధ్ర అభివృద్ధి ఇప్పుడు గుర్తురావడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు ఎద్దేవా చేశారు. ఆయన బుధవారం కోటలో విలేకర్లతో మాట్లాడుతూ జగన్ భోగాపురంలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి మరోమారు శంకుస్థాపన చేయడం హాస్యాస్పదామన్నారు. భోగాపురంలో అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం జరగాలనే చిత్తశుద్ధితో కేంద్రాన్ని ఒప్పించి అనుమతులు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకు, అప్పటి కేంద్ర పౌరవిమనయాన శాఖా మంత్రి అశోక్ గజపతిరాజుకి దక్కుతాయని సుజయ్ అన్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు మధ్యలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం జరిగితే ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదపడుతుందనే తలంపుతో ఆనాడు భోగాపురం ఎయిర్‌పోర్టు స్థలాన్ని ఎంపిక చేసి కేంద్రాన్ని ఒప్పించిన నాయకుడు చంద్రబాబు అని సుజయ్ స్పష్టం చేశారు. కొందరు వైసిపి నేతలు కోర్టులను ఆశ్రయించి స్థల సేకరణ కొంతమేర అడ్డుకున్న సంగతి జగన్ మర్చిపోయారా అని సుజరు ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు రెండువేల ఎకరాలు అవసరం లేదు కేవలం ఐదారొందల ఎకరాలు చాలు అంటూ రైతులను రెచ్చగొట్టిన జగన్ ఇప్పుడు మాట తప్పి మడమ తిప్పారా అని మండిపడ్డారు. ఎన్నికల సమయం అసన్నమయ్యేసరికి సదరు ప్రాజెక్టులకు మరలా శంకుస్థాపన కార్యక్రమాలకు జగన్ సర్కార్ దిగడం ఓ నీచమైన చర్యగా సుజరు అభివర్ణించారు. ఉత్తరాంధ్రలో ఒక్క సీటు కూడా గెలవలేరని పీకే టీమ్ సర్వే చెప్పడంతో జగన్ సరికొత్త డ్రామాలకు తెరాలేపారని విమర్శించారు.

# గజపతినగరంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు



**గజపతినగరం, మే3 (ప్రభాత వార్త) :** గజపతినగరం-2 సచివాలయం పరిధిలో బుధవారం మరుపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి సుష్మ ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ, పాఠశాలలో పిల్లలకు, వృద్ధులకు మొత్తం 109 మందికి బి.పి, షుగర్ వంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇచ్చామన్నారు. ఈ ఫ్యామిలీ డాక్టర్ సేవలను గ్రామస్థాయిలో అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ఎస్.శివాని, ఎఎన్ఎం ఎస్.బేగం, ఆశ పి.పైడిరాజు, డిఇఒ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# అనీమియా ముక్త భారత్ ప్రోగ్రామ్ నిర్వహించాలి

**పార్వతీపురం, మే3 (ప్రభాత వార్త) :** అనీమియా ముక్త భారత్ ప్రోగ్రామ్ ను బుధ, శనివారాలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బి.జగన్నాథరావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్న పరిధిలో పలు సచివాలయాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. కొత్తూరు సచివాలయం పరిధిలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాన్ని, గొట్టివలస సచివాలయం పరిధిలో జరిగిన టీకా కార్యక్రమంను సందర్శించారు. గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. గర్భిణి స్త్రీలకు ఉపయోగపడే కిల్కరీ యాప్ గురించి ఆశాలకు అవగాహన ఏ మేరకు ఉందో సమీక్షించారు. ప్రతీ ఒక్క ఆశ, సి.హెచ్.డబ్ల్యు దగ్గర కిల్కారి నంబర్ ఉండాలని, ఎవరైనా గర్భిణీలు ఫోన్ ఎత్తకపోతే తిరిగి వారి చేత ఫోన్ చేయించి దాని ద్వారా వచ్చే ఆరోగ్య సూచనలు జాగ్రత్తగా విని పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు హాస్పిటల్‌లోనే ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని ముఖ్యంగా రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న అందరినీ గుర్తించి ప్రతీ నెల ఫ్యామిలీ డాక్టర్ కు చూపించి మందులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రక్త లోపంతో బాధ పడుతున్న ప్రతీ ఒక్క కౌమార దశ లో ఉన్న ఆడపిల్లలను ప్రతీ నెల పరీక్షించి వారికి ఐరన్ మాత్రలు పౌష్టికాహారం మీద అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతీ బుధవారం, శనివారం జరిగే అనీమియా ముక్త భారత్ ప్రోగ్రామ్‌లో భాగంగా అవసరమైన ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్ లు ,అలాగే గర్భిణీలు బాలింతలకు మధ్యాహ్న భోజన కార్యక్రమం తరువాత ప్రతీ రోజు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. రెడ్ కలర్ ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు ఉన్నాయా లేదా అని సమీక్షించారు. అర్హులైన ప్రతీ పిల్లవానికి క్రమం తప్పకుండా టీకాలు వేయాలని సూచించారు. అలాగే హెల్త్, వెల్నెస్ సెంటర్ దగ్గర అవసరమైన మందులు, పరీక్షలు ఉన్నాయో లేదో సమీక్ష చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇసిఆర్‌పి నిధులతో నిర్మిస్తున్న 6 పడకల వార్డ్ పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికిన వైసీపీ శ్రేణులు









**విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త**

భోగాపురం ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని విశాఖ పట్నం విమానాశ్రయంలో టీటీడీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఉత్తర నియోజకవర్గం సమన్వ యకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, కన్నబాబురాజు తనయుడు సుకుమార్‌వర్మ (తేజ) బ్రహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, విశాఖపట్నం సిటీ అండ్ పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ఐటీ వింగ్స్ ప్రెసిడెంట్, ఆనరరీ సెక్రటరీ ఐఎస్‌టీడీ విశాఖపట్నం చాప్టర్ గాది శ్రీధర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డి కలిసిన ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి



**విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని బుధవారం ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పనులు శ్రీకారానికి హాజరవ్వటంతో ఉత్తరాంధ్ర చిరకాల కల నెరవేరిందన్నారు. అదేవిధంగా ఆధాని డేటా సెంటర్ ఏర్పాటుకు కూడా శంకుస్థాపన చేయటంతో ఈ ప్రాంతానికి వచ్చే సబ్ మైరెన్ కేబుల్ కనెక్టివిటీతో పాటు సుమారు 30వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఈ ప్రాంతానికి భీజం పడుతుందని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యాల వృద్ధిపై గీతం దృష్టి

### వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం



**రుషికొండ, మే 3, ప్రభాతవార్త**

ఇంజనీరింగ్ ఫార్మశీ, మేనేజ్‌మెంట్ తదితర వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాలను పెంచడానికి గీతం విశ్వవిద్యాలయం అన్ని చర్యలు తీసికుంటోందని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం పేర్కొన్నారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ శిక్షణ కార్యక్రమాలు ఆన్‌లైన్ కోర్సులు సదస్సులు నిర్వహించడానికి ప్రెపెన్‌స్టా, ఎడూమూన్ సంస్థలతో బుధవారం జరిగిన అవగాహన ఒప్పందంలో ఆయన పాల్గొన్నారు విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా నైపుణ్యాలను పెంచుకోవడానికి ఈ ఒప్పందాలు ఉపయోగపడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రెపెన్‌స్టాసంస్థ వ్యవస్థాపకుడు అతుల్య కౌశిక్ డైరెక్టర్ మనీస్ అగర్వాల్ లతో పాటు ఎడూమున్ చీప్ డవలప్‌మెంట్ ఆఫీసర్ బ్రిజేష్‌బాబు, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అవగాహన ఒప్పందాల ద్వారా గీతం విద్యార్థులకు 20కి పైగా సర్టిఫికేట్ కోర్సులు ప్రాంగణ నియామకాలకు ఉపయోగపడే స్టడీమెటీరియల్ నూతన నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధికారులు తెలియజేశారు.

## ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఈ-ఆఫీస్‌లోనే జరగాలి

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



**అనకాపల్లి, మే 3 ,ప్రభాతవార్త**

రెవెన్యూ శాఖలో ఉత్తర ప్రత్యుత్తరాలని ఈ ఆఫీసులోనే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రీ సర్వే, స్పందన, ధృవపత్రాల జారీ, 22ఎ, మొదలైన పనులన్నీ మరింత వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. స్పందన అర్జీల పరిష్కారంలో ప్రజల సంతృప్తి శాతం పెంచేందుకు ప్రతి శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం చేపడుతున న్నట్టు తెలిపారు. ఆర్డీఒ నుంచి ఎల్‌డిసి వరకు అందరూ ఈ-ఆఫీస్‌ను అనుసరించాలన్నారు. సర్వేలో అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. జాయిన్ కలెక్టర్ ఎం.జాహంనవి మాట్లాడుతూ స్టోన్ ప్లాంటేషన్ (సర్వేరాల్ళు వేయడం) మొదటి పేస్ విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందించారు. ఇదే స్ఫూర్తితో రెండవ పేస్‌కూడా పూర్తిచేయాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, జిల్లా సర్వే అధికారి, అన్ని మండలాల తాహసిల్దార్లు డిటిలు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ను కలిసిన అక్కరమాని విజయనిర్మల, రోహిణి



**ఆరిలోవ, మే 3, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖపట్నం పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం విశాఖ విమానాశ్రయంకు చేరుకున్నారు. అక్కడ నుండి హెలీ కాప్టర్‌లో విజయనగరం జిల్లా భోగాపురం బయలుదేరారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్‌కు విఎంఆర్డీఏ ఛైర్‌పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

## సీఎం జగన్మోహన్‌రెడ్డి సాదర స్వాగతం పలికిన మాజీ మంత్రి ముత్తంశెట్టి



**విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త**

భోగాపురంలో గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంకు ఆదానీ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఇంటిగ్రేటెడ్ డేటా సంటర్ (టెక్నాలజీ బిజినెస్ పార్క్‌కు శంకుస్థాపన చేయడం కోసం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు 6వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ చీఫ్ విప్ ప్రియాంక, అవంతి కళాశాల వైస్ ఛైర్మన్ శివనందీష్ తదితరులు పాల్గొన్నారు.

## చినగదిలిలో ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రారంభం



**ఆరిలోవ, మే 3, ప్రభాతవార్త**

స్థానిక 12వ వార్డు చినగదిలి, రామలక్ష్మాణపురంలో వయోవృద్ధులకు, నర్సింగ్ అవసరమైన రోగులకు జేజికేస్ వారాహి ఓల్డ్ ఏజ్ హోమ్‌ను ఫిజియోథేరఫీ డిగ్రీ కోర్స్ చదువుతున్న విద్యార్థిని ప్రారంభించింది. వృద్ధులకు, పేద రోగులకు సేవ చేయాలనే ఆకాంక్షతో దీన్ని ప్రారంభిస్తున్నట్లు హోం నిర్వాహకులు జే. పద్మప్రియ తెలిపారు. ఈమేరకు బుధవారం న్యూరో ఫిజిషియన్ బి. సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి 12 పడకల ఓల్డ్ ఏజ్ హోంను ప్రారంభించారు. అనంతరం పద్మప్రియా మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం జగ్గుపల్లి గోపాలకృష్ణ మెమోరియల్ అసోసియేషన్ కు అనుబంధంగా, తల్లి జై హేమలత ఆర్థిక సహాకారంతో జేజి కేస్ వారాహి హోమో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఆర్థికంగా వెనకబడిన వారికి రుసుములో రాయితీ కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7993705834 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సువర్ణ పరిపాలన అందిస్తున్న సీఎం జగన్

### 2024లో అఖండ విజయం సాధించాలని అందుకు సైన్యంను సన్నద్ధం చేయాలి

### : పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి పిలుపు



**విశాఖపట్నం, మే 3, ప్రభాతవార్త**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమం పరమావధిగా భావించి సువర్ణ పరిపాలనందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ప్రభుత్వం 2024లో అఖండ విజయం సాధించాలని అందుకు సైన్యంను సన్నద్ధం చేస్తున్నాని ఏపీ ఎంఎస్‌ఎంఈ డిసి ఛైర్మన్, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 90వ వార్డు అధ్యక్షులు చుక్కా ప్రసాదరెడ్డి మరియు వైఎస్‌ఆర్సీపీ సీనియర్ నాయకులు నమ్మి శ్రీను, ఆధ్వర్యంలో బాజీ జంక్షన్ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందు పాల్గొన్నారు. బుధవారం 250 గడపలను సందర్శించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి తెలియజేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటికి పరిష్కారాల కోసం సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ ప్రభుత్వ ఎన్నికలలో చెప్పిన విధంగా మాట తప్పకుండా మడమ తిప్పకుండా పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి ఫలాలను ఎటువంటి వర్గ విభేదములు లేకుండా అర్హత ప్రామాణికంగా తీసుకొని ప్రతి ఒక్కరికి అందజేస్తుందని ప్రభుత్వ పథకాలను ఎటువంటి అవినీతి లేకుండా అందజేస్తుందని ప్రభుత్వ పథఖాలను ఎటువంటి అవినీతి లేకుండా అందజేయడమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని రానున్న కాలంలో ఇటువంటి ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ప్రతి లబ్ధిదారులను 90వ వార్డు ప్రజలను విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యల్లపు వేంకటేశ్వరరావు, ఎన్ సూరిబాబు, రామకృష్ణ ముఖ్య వైఎస్‌ఆర్సీపీ సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు, స్థానిక నాయకులు సచివాలయం సిబ్బంది, ఆర్పీలు వాలంటీర్లు యువత, మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండండి

### జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



**అనకాపల్లి, మే 3, ప్రభాతవార్త**

సైబర్ క్రైమ్ నేరాల వలన ఎందరో అమాయక ప్రజలు, యువత మోసపోతున్నారని, రోజురోజుకు కొత్తకొత్త నేరాలుచేస్తూ సైబర్ నేరగాళ్ళు ఆర్థికంగా,మానసికంగా వేదనకు గురిచేస్తున్నారు. వాటికి అనుగుణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంక్ అకౌంట్, ఎటిఎం పిన్, సివివి, ఆధార్, పాన్ డిటైల్స్ అపరిచితులతో పంచుకోవద్దు. ఆర్థిక మోసానికి గురైతే తక్షణమే 1930 నెంబర్‌కు కాల్‌చేయండని జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ తెలిపారు. మీ బ్యాంకు ఖాతా భద్రంగా ఉండటానికి ఇలాచేయండి...మీ ఖాతా కార్డు లావాదేవీలన్నింటితో కనెక్ట్ అయి ఉండటానికి లేదా ఎస్ఎంఎస్/ఇ-మెయిల్ అలెర్ట్‌కోసం మీ బ్యాంక్ ఖాతాతో మీ మొబైల్ సెంటర్, ఇ-మెయిల్ అడ్రస్స్ అనుసంధానంచేసుకోండి. అపరిచిత వ్యక్తులతో ఆర్థిక లావాదేవీలు జరపకడి, ఆన్లైన్ పోర్టల్లో జాబ్ గురించి సెర్చ్ చేసినప్పుడు అప్రమత్తంగా ఉండటం అవసరం, మీకు ఉద్యోగం ఇస్తామని కాల్ చేసి జాయినింగ్ ఫీజ్‌కట్టాలని అడిగితే అది ఖశ్చితంగా ఫ్రాడ్‌కాల్ అయి ఉంటుందని గమనించాలన్నారు. ఫిషింగ్ విషయంలో జాగ్రత్త వహించండని, బ్యాంకులు, భీమా కంపెనీలు ఇ-మెయిల్ ద్వారా గాని కాల్‌చేసి గాని వ్యక్తిగ సమాచారం కోసం మిమ్మల్ని ఎప్పటికీ అడగవు. ఫోన్‌కాల్ ద్వారా ఈ సమాచారాన్ని ఎవరైనా అడిగితే, అది మోసం చేసే ప్రయత్నం కావచు ్చనని తమనించాలన్నారు. పొరపాటున మీ ఫాన్‌పే, గూగుల్‌పే, యుపిఐ ఖాతాలో డబ్బులు వేసామని, వాటిని వెనక్కి పంపండని, మీకు ఎవరైనా కాల్‌చేసినట్టయితే వారికి తిరిగి డబ్బులు పంపకండి. నేరగాళ్ళుఇలా మీ యుపిఐ ఐడికి డబ్బులు పంపి మీకు కాల్‌చేసినప్పుడు తిరిగి మీరు వారికి డబ్బులు పంపితే మీ అకౌంట్ హాక్‌చేసి మీ డబ్బులు ఖాళీ చేస్తారు.మీ ప్రమేయం లేకుండానే మీ ఫోన్‌లో ఏదైనా యాప్ డౌన్లోడ్ అయ్యిందా? మీరుఎక్కువ వాడకుండానే మీ ఫోన్ చార్జింగ్ తగ్గిపోతుందా? అయితే అది హాకర్ల పని అని గమనించండి, వెంటనే అప్రమత్తమై వాటిని డిలీట్ చేయండి. కస్టమర్ కేర్ సెంటర్ కోసం గూగుల్లో వెతుకుతున్నారా? ఐదు ఈ జాగ్రత్తలు పాటించండి మీరు వెతికే అసలు కంపెనీ యొక్క పోలికతో కూడిన నకిలీ కంపెనీ వెబ్‌సైఉ సృష్టించి సైబర్ నేరగాళ్ళు మోసంచేస్తారు. తస్మాత్ జాగ్రత్త..అని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు.బెట్టింగ్‌లలో యువత సులువుగా డబ్బు సంపాదించవచ్చనే అత్యాశకు పోయి. అప్పులలో మునిగి ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. కదలికలపై నిఘా వేసి, ఇటువంటి ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించండి, ఆన్లైన్‌లోన్ యాప్స్‌లో రుణం తీసుకుంటున్నారా.? ఆర్‌బిఐ అనుమతిలేని యాప్స్ నుంచిరుణాలు తీసుకోవడం వల్ల అనేక ఇబ్బందులు వస్తాయి జాగ్రత్త, ఆన్లైన్ డేటింగ్‌యాప్స్ , సోషల్ మీడియాలో యువతుల, మహిళుజాగ్రత్తగా ఉండాల్సి న అవసరం ఉందని, అపరిచితులు చెప్పే మాటలు, కాంప్లిమెంట్స్ ఏవి నిజం కాకపోవచ్చు. మిమ్మల్ని ట్రాప్ చేయడానికి మీకు గిఫ్ట్స్ కూడా పంపించే అవకాశాలు ఉన్నాయి. డేటింగ్ సైట్లు, డేటింగ్‌యాప్స్ పట్ల జాగ్రత్తగా ఉండండి.పర్సనల్ ఫోటోలు, వీడియోలు పెట్టకండి.వాటిని అడ్డుపెట్టుకుని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడతారు.

**సైబర్ నేరం బారిన పదితే తీసుకోవాల్సిన చర్యలు**

1.హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి ఫోన్‌చేసి సహాయం పొందవచ్చు. 2.బ్యాంకు లావాదేవిలకు సంబంధించింది అయితే వెంటనే బ్యాంకు వారిని సంప్రదించాలి. 3.సైబర్‌క్రైమ్ పోర్టల్ : సైబర్‌క్రైమ్.జిఒవి.ఇన్ లో వివరాలను నమోదు చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఏదైనా తెలియని కమర్షియల్ కాల్‌గాని, మెసేజ్‌లు,నోటిఫికేషన్‌లు గాని వచ్చినట్టయితే ట్రాయ్ సంస్థకు 1909 ద్వారా ఎస్ఎంఎస్ పంపి వాటిని బ్లాక్ చేయించాలని, భాధితులు నేరం జరిగిన తర్వాత ఎంత త్వరగా ఫిర్యాదుచేస్తే అంత త్వరగా న్యాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. చివరగా 'కష్టపడనిదే ఏది రాదు అన్న విషయాన్ని మర్చిపోకుండా', అపరిచిత వ్యక్తుల మోసపూరిత మాటలు నమ్మి మీరు ఆర్థిక నష్టంతో పాటు మానసిక వ్యధకి లోనుకాకండని ఎస్పీ కెవి.మురళీకృష్ణ తెలిపారు.

## మత్స్యకారులపై కన్నబాబురాజు ఆగడాలకు హద్దే లేదా ?

### మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్



**అనకాపల్లి, మే 3, ప్రభాతవార్త**

పూడిమడక గ్రామంలో తెలుగుదేశంపార్టీ మత్స్యకార నాయకుల మీద కార్యకర్తల మీద అక్రమంగా ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు, ఆయన అనుచరులు తప్పుడు దుష్ప్రచారాలుచేస్తూ మత్స్యకారులకు అందాల్సి న ప్యాకేజీ ఎక ్కడ ఇవ్వబడుతుందో అని ఇటువంటి ఆరోపనలు చేయడం వల్ల ఆగ్రామ మాజీ సర్పంచ్ మేరుగు బాపునాయుడు, ఆ గ్రామం మత్స్యకారులందరూ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయానికి వచ్చి జిల్లా అధ్యక్షులు బుద్దనాగజగదీష్ మాజీ ఎమ్మెల్సీ పప్పుల చలపతిరావు, ఎలమంచిలి ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు వివరణ ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రతి ఒక్క లబ్దిదారునికి నేరుగా కలెక్టర్ అకౌంట్ నుండి ఆన్లైన్లో ప్యాకేజి అందించడం జరిగేది ఈ విషయంపై తెలుగుదేశం పార్టీప్రభుత్వం హయాంలో ఎపి ఐఒసి పైప్‌లైన్ నిమిత్తం మత్స్యకారులందరికి నష్టపరిహారంగా తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటన చేసిందనిమొత్తం 4480 రేషన్‌కార్డులు నిమిత్తం సివిల్ సప్లై డేటా ఆధారంగా రేషన్‌కార్డుకు, మేజర్ సన్స్‌కి మేజర్ డాటర్స్‌కి అందరికి ఒక్కక్కరికి లక్ష పాతిక వేలు రూపాయలు తెలుగుదేశం పార్టీ హయాంలో ఆన్లైన్ ద్వారా సుమారు 61 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని నేరుగా కలెక్టర్ అకౌంట్ నుంచి ప్రతి లబ్దిదారుని అకౌంట్‌కిచేరడం జరిగేదని తెలుగుదేశం పార్టీ హయాంలో అవినీతి జరిగిందని వైసిపి ఎమ్మెల్యే కన్నబాబురాజు, ఆయన అనుచరులు తప్పుడు ఆరోపణ చేస్తున్నారు. మరి మా ప్రభుత్వంలో అవినీతి జరిగిందని స్థానిక ఎమ్మెల్యే కన్నబాబురాజు ఆయన అనుచరులు దు ష్ప్రచారాలు చేస్తున్నారు. ఈ దుష్ప్రచారాల వలన ప్యాకేజీ అనే అంశాన్ని పక్కన పెట్టాలని ఆలోచిస్తున్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు , కార్యకర్తలు అవినతీ చేసినట్టు మీరు నిరూపిస్తే దానికి తగిననిర్ణయాలు మేము తీసుకుంటామని పూడిమడక గ్రామంలో తెలుగుదేశంపీర్టా పై నిందలు మోపి దుష్ప్రచారాలు చేసి బురద జల్లి మీరు లబ్దిపొందాలనిచూస్తున్నారు తప్ప, మీరు ఒకటి గమనించాలి ప్రతి గ్రామంలో గమనించాలి మీరు అభివృద్ధి చేయలేదని ప్రతి ఒక్కరూ నిరసనలుచేస్తున్నారు. తిరుగుబాటు చేస్తున్నారు. మీపై ప్రతి చోట ప్రజల అసంతృప్తికనబడుతూనే ఉంది. మీపై మత్స్యకారులకు అభివృద్ధి చేయలేదని ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. నియోజకవర్గంలో ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి దుష్ప్రచారాలు చేసి దాన్ని సొమ్ముచేసుకోవాలని మీరేదో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అయినా కూడా దుష్ప్రచారాలు చేస్తు ఉన్నారు. ఇటువంటి దుష్ప్రచారాలకు నిరసనగా అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యఓఉలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూడిమడక మత్స్యకారులందరూ పాల్గొన్నారు.





రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— ఇంటర్ లేదా డిగ్రీ
— స్థానికంగా నివాసం
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

పెదగంట్యాడ, ఉక్కునగరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 06-05-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్లు 9848306312, 8500297996

# గిరిజన రైతులపై ప్రభుత్వం చిన్న చూపు తగదు

## మన్యంలో గిరి రైతులు ఎక్కువ పంటలు పండించేలాగా ప్రభుత్వం ప్రోత్సహించాలి

## మాజీ టిడిపి జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ డిమాండ్



గూడెంకొత్తవీధి, మే 3, ప్రభాతవార్త

అల్లూరి మన్యంలో గిరిజన రైతులు పండిస్తున్న పసుపు అల్లం, పప్పు దినుసు పంటలకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో లబోదిబోమంటున్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెడితే గిట్టుబాటు ధర లేకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం సైతం గిరిజన రైతుల పండిస్తున్న పంటలకు రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయకపోవడం బాధాకరమని నిరాశ చెందుతున్నారు. అలాగే గిరి రైతులు వ్యవసాయ రుణాలను సైతం అరకొరగా అందించటం వలన సరిగ్గా పంటలు పండక పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక వ్యవసాయం చేద్దామన్న పెట్టుబడులు లేక కొంతమంది రైతులు మైదాన ప్రాంతాలకు వలస వెళ్లి పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్ అన్నారు. గిరిజన రైతుల సమస్యలపై ప్రజాప్రతినిధులు గాని అధికారులు కానీ పట్టించుకోకపోవడం శోచనీయమైన అంశమని ఇప్పటికైనా గిరిజన రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రజాప్రతినిధులు అధికారులు గుర్తించి గిరిజన రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాట్లు ధరలు కల్పించి గిరిజన రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గుంట బుజ్జిబాబు, టిఎన్ఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి కళ్యాణి పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన అధికారులు



గూడెంకొత్తవీధి, మే 3, ప్రభాతవార్త

మండలంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జాతీయ ఉపాధి హామీ పనులపై ఏపీడి రామారావు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథక సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల జామ ఖర్చుల అంచనా ఆర్థిక ప్రణాళిక ఏర్పాటుకు అలాగే అందరికీ తప్పనిసరిగా ఆదార్ సిడింగ్ నమోదు ప్రక్రియ అంశాలను గురించి తెలిపారు. అలాగే కూలి రేట్లు రూ.272 వచ్చేలాగా అన్ని గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పనులు జరిగేలాగా చొరవ చూపాలని సిబ్బందికి సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి పాపారావు, ఉపాధి హామీ పథక సిబ్బంది పాల్గొన్నారు.

# పలు పంచాయితీలలో వివిధ సమస్యల అర్జీల పరిశీలన క్షేత్ర సమావేశం

## సాధ్యమైనంత వరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: తహశీల్దార్ రాజ్‌కుమార్



గూడెంకొత్తవీధి, మే 3, ప్రభాతవార్త

మండలంలోని వంచుల, మొండిగడ్డ సచివాలయాల పరిధిలో ప్రజలు వివిధ సమస్యలపై పెట్టుకున్న అర్జీలపై క్షేత్ర స్థాయిలో దరఖాస్తు దారుల సమ క్షంలో పరిశీలన చేయడం జరిగిందని జీకేవీధి తహశీల్దార్ గిడ్డి రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ మండలంలో మా దృష్టిలో వచ్చిన ప్రతి సమస్యను సాధ్యమైనంత వరకు పరిష్క రానికి కృషి చేస్తామని అన్నారు. అదే విధంగా పౌర సరఫరాలకు సంబంధించిన ఎటువంటి సమస్య లున్న సంబంధిత సచివాలయాలను సంప్రదించాలని లేదా తహశీల్దార్ కార్యాలయానికి తెలియజేసిన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

# నేడు జీకె వీధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా హాజరుకానున్న పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, మే 3, ప్రభాతవార్త

మండలంలో గురువారం 4న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు, అధికారులు అందరూ పాల్గొనాలని ఎంపీడీవో తెలిపారు.

# కీర్తన, వేదాంతలను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, మే 3, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, వారి టీంతో కలిసి పి.ఎం.పాలెంలో గల కీర్తన ఆసుపత్రి, వేదాంత ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ రెండు ఆసుపత్రులకు అవసరమైనటువంటి డాక్టర్స్, సిబ్బంది అర్హతలు కలిగి ఉన్నారని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కలదని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్‌కి సంబంధించిన అన్ని ధృవపత్రాలు కలవని, ఆసుపత్రి యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. పేదవారిని దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలు అందించాలని, రుసుములు సంబంధించిన ధరల పట్టిక, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌లు ఆసుపత్రి రిసెప్షన్ విభాగంలో ప్రదర్శించాలని, స్కాన్ సెంటర్‌లు ఐ.ఇ.సి. బోర్డ్స్, ప్రదర్శించాలని, లింగ నిర్ధారణ చేయరాదని ఆదేశించారు. ఇదే విధంగా డా.బి.ఉమావతి, వసంతకుమారులతో గల ఆసుపత్రులను సందర్శించారు. జిల్లా మీడియా అధికారి బి.నాగేశ్వరరావు, ఎన్ఏడి కూడలిలో గల సాయి బాలాజీ హాస్పిటల్, పార్క్ డెంటల్ క్లినిక్, మద్రిపాలెంలో గల విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిన్ అండ్ ఎలర్జీ క్లినిక్ లను ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. వీటికి హాస్పిటల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కలదని, నిబంధనలు పాటిస్తున్నారని తెలిపారు. ఈ సందర్శనలో డా.ఎన్.రమాదేవి, నాగభూషణం, పాల్గొన్నారు.

# అసంక్రమిత వ్యాధుల సర్వే



పీఎం పాలెం, మే 3, ప్రభాతవార్త

మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసంక్రమిత వ్యాధుల ఎన్‌సిడి, సిడి సర్వే 65 సచివాలయం పరిధిలో 65 మంది ఆరోగ్య కార్యకర్తలు, 73 మంది ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారు. ఈ సర్వేలో భాగంగా రక్త పోటు, చెక్కెర వ్యాధి, గుండె జబ్బులు, హార్మోన్ సమస్యలు, రక్త హీనత, కంటి సమస్యలు, క్యాన్సర్, మానసిక వ్యాధులు, కిడ్నీ సమస్యలు, ఉబకాయం, టిబిఎ, దంత సమస్యలు మొదలగు వాటిని గుర్తించి, ఎన్.సి.డి.సి.డి ఎపిపి అప్‌లో నమోదు చేసి ప్రతి ఒక్కరికి ఒక ఏబిహెచ్ఏఐడిని జనరేట్ చేస్తారని, ఈ ఐడిని చెయ్యాలంటే మొబైల్ నెంబర్‌ని ఆధార్‌తో లింక్ చేసుకోవాలని అలా కాని యెడల ఓటిపి చెప్పవలసిన అవసరం ఉందని ఆ ఐడి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఐడి చేయించుకోవాలని ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని డా.ఎస్.ప్రశాంతి, మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కోరారు. ఈ ఐడి ప్రతి ఒక్కరికి ఉండాలని రానున్న రోజులలో ఏ ప్రభుత్వ, ప్రైవేట ఆసుపత్రికి వెళ్ళిన తప్పని సరిగా ఈ ఐడి అవసరం అవుతుందని ఎందుకంటే ఈ ఐడి ఆన్‌లైన్ ఎంటర్ చెయ్యగానే ఆ వ్యక్తి పూర్వ చరిత్ర అనగా ఇంతకుముందు ఏ మందులు వాడారు, ఏ వ్యాధులు వున్నాయి, ఏ ఆసుపత్రికి వెళ్ళారు అనే విషయాలు తెలుస్తాయి. దీనివల చికిత్సచేయడం తేలిక, సరియైన చికిత్స అందించడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి కోరారు. ఎన్.సి.డి.సి.డి అప్‌లో మొత్తం జనాభా 173042 మ్యాప్ అయినవి 101995 ఐ.డిలు జనరేట్ అయినవి ఇంకా 71017 ఐ.డిలు చేయాల్సివుంది ఇందులో వలస వెళ్ళినవారు, చనిపోయినవారు, ఉండటాబులలో లేని వారు 25% మంది వుంటారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన



నర్సీపట్నం, మే 3, ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం జిల్లా నాయకులు మాకిరెడ్డి రామునాయుడు డి.సత్తిబాబులు మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రజాసంక్షేమ పాలన చేయకుండా ప్రభుత్వ ఆస్తులను అమ్మడానికి ఉత్సాహం పెట్టుకోవడం దుర్మార్గమైన ఆలోచన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ చూపులేని కబోదులా, జాలి, దయలేని దుర్మార్గుల్లా ఎన్నో ఉద్యమాలతో 32 మంది ప్రాణాలు అర్పించి ఎంతో పోరాడించిన విశాఖకు విశాఖ హక్కు అంధ్రుల హక్కుగా సాధించుకున్న స్టీల్ పరిశ్రమను ఎందుకు అమ్ముతున్నారన్నారు. జబువుదలి పరిశ్రమలను దేశవ్యాప్తంగా ఎన్నెన్నో ప్రభుత్వ పరిశ్రమలు పెట్టి నిరుద్యోగులను కాపాడాల్సింది పోయి డబ్బున్నవాడే పెత్తందారుడు అనే రీతిలో అదాని, అంబానీలకు, ప్రైవేట వ్యక్తులకు జబువుదలి పరిశ్రమలను అమ్మడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రజలంతా నిలదీసిన సిగ్గు లేకుండా కుర్చీలో కూర్చోవడం అనేది మనసు ఎలా వస్తుందన్నారు. ఈ దుర్మార్గమైన పనికి విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం, మీ ప్రభుత్వంలో వామపక్ష పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మికులు, విద్యార్థులు, యువజనులు ఎంతో మంది స్టీల్‌ప్లాంట్‌కు తాకట్టు పెట్టడం, అమ్మడం గాని ఆపాలని, నాటి నుండి నేటి వరకు 811 రోజులుగా గడుస్తున్న ప్రజానీకం అంతా స్టీల్ ప్లాంట్ పరిశ్రమను కాపాడాలని, మరిన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రజల ఆకాంక్షలు పొందాలని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీ నాయకులు జి.గురుబాబు, కె.ప్రసన్న, శివలంక కొండలరావు, మేకా సత్యనారాయణ, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను జూన్ మొదటి వారానికి పూర్తి చేయండి

## పద్మనాభ ఎంపీడీవో ఎం.విజయ్‌కుమార్



పద్మనాభం, మే 3, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో పద్మనాభం ఎంపీడీవో ఎం. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో ఉన్న 16 సచివాలయాలలో పూర్తికావాల్సి ఉన్న రైతు భరోసా కేంద్రాలను గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను పూర్తికాని సచివాలయాలను జూన్ మొదటి వారానికల్లా పెండింగ్ పనులను పూర్తి చేయాలని సమీక్ష సమావేశంలో తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న జగనన్న కాలనీలలో పూర్తికాని గృహ నిర్మాణాల లబ్ధిదారులకు వద్దకు వెళ్లి మోటివేట్ చేసి గృహ నిర్మాణ బిల్లుల త్వరగా పడతాయని వెంటనే నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో సచివాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు జేఈ సుధాకర్ పద్మనాభం హౌసింగ్ ఏఈ పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ రాజ్యాధికార సభ పోస్టర్ ఆవిష్కరణ



నర్సీపట్నం, మే 3, ప్రభాతవార్త

నర్సీపట్నం బిఎస్పీ కార్యాలయంలో బుధవారం బిఎస్పీ నాయకులు ఛలో హైదరాబాద్ రాజ్యాధికార సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గ నేత బొట్టా నాగరాజు మాట్లాడుతూ ఈ సభకు యూపీ రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన బెహన్ జీ కుమారి మాయావతి ముఖ్య అతిథిగా హాజరువుతున్నారన్నారు. రాజ్యాధికార సభకు నర్సీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బహుజనులందరూ హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల్లో అధికారం చేజిక్కించుకోవడానికి పార్టీ శ్రేణులను దిశా నిర్దేశం చేయడానికి ఏర్పాటు చేసిన ఈ సభకి ఎంతో రాజకీయ ప్రాధాన్యత ఉందని తెలిపారు. బిఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ కొల్లు గంగాధర, అప్పారావు, జగదీష్, కుసరాజు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ప్రగతి కళాశాల చైర్మన్ డా.శ్రీనివాస్ రావు



నర్సీపట్నం, మే 3, ప్రభాతవార్త

మార్చి 2023 ఇంటర్మీడియట్ ఫలితాలలో నర్సీపట్నంలో గల శ్రీ ప్రగతి జూనియర్ కళాశాల చైర్మన్ శ్రీనివాస ఆసుపత్రి డా.రాయపురెడ్డి శ్రీనివాస్ శ్రీ ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు అభినందించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఎస్.సరిష్మా 988/1000 మార్కులు, ఎంపిసిలో 987/1000 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపిసిలో సిహెచ్.కోటి లోక్ తేజ 464/470 బైసీపీలో కె.శ్రావణి 424/440 మార్కులు సాధించిన నర్సీపట్నం టౌన్ ఫస్ట్‌గా నిలిచిన ఈ విద్యార్థులకు బహుమతులు ఇచ్చి అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు పొందాలని ఆశీర్వదించారు. కళాశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

# నేత్ర దానం.. మహా దానం



చోడవరం, మే 3, ప్రభాతవార్త

చోడవరం కొత్తూరు జంక్షన్‌లో దుర్గా విలాస్ పేరుతో గత కొన్ని ఏళ్లుగా భోజనం హెూటల్ నిర్వహిస్తున్న తుమ్మల కృష్ణారావు భార్య పద్మ కుమారి (53) బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో ఆమె నేత్రాలను దానం చేయాలని అది మరొకరికి వెలుగునిస్తుందని భావించిన భర్త కృష్ణారావు, కుమారుడు రాము, కుమార్తె నిర్ణయించి వెంటనే విశాఖ ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య శాలకు సమాచారం అందించారు. దీంతో ఆసుపత్రి నేత్ర వైద్యురాలు కాత్యాయని బృందం హుటాహుటీన చోడవరం చేరుకుని మృతురాలు పద్మ కుమారి నేత్రాలను సేకరించారు. దీంతో అనేకమంది వారిని ప్రశంసిస్తూ కొనియాడారు. నేత్రాలు దానం చేసినట్టు ఆసుపత్రి వైద్యురాలు మృతురాలు భర్తకి సర్టిఫికెట్ అందజేశారు. తదుపరి సాంప్రదాయ ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.

# ఘనంగా షిరిడి సాయి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



మాడుగుల, మే 3, ప్రభాతవార్త

మాడుగులలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 24వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం నగర సంకీర్తన అనంతరం ఆలయ అర్చకుడు శ్రీపాద ముత్యాలరావు పంతులు ఆధ్వర్యంలో కాకడ హారతి తదుపరి మృత్యుంజయ హెూమం అనంతరం పంచామృత అభిషేకాలు ప్రత్యేక అభిషేకాలు, సాయి సత్య వ్రతాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి మహిళలచే విష్ణు సహస్రనామ పారాయణం, చిన్నారులతో భగవద్గీత శ్లోకాలు పఠనం అనంతరం స్వామివారి పల్లకి సేవ గ్రామ పురవీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామధర్మజ, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ ఎస్.శ్రీనివాసరావు, బిజెపి నాయకులు పుట్ట గంగయ్య, ఎంపీటీసీలు పి విజయ లక్ష్మి, కే మహేశ్వరి, మాజీ ఎంపీపీ అప్పలరాజు, దంగేటి సూర్యారావు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రి నామ సంకీర్తనతో ఉత్సవాలు ముగించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ముద్దుల సత్యనారాయణ, ఆలయ గౌరవ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ ఎస్ శ్రీని వాసరావు, ఆలయ కమిటీ అధ్యక్షురాలు సిహెచ్ ఉష, కమిటీ ప్రతినిధులు ఎస్.జగన్, డి.రామ చంద్రరావు, మహిళా విభాగ అధ్యక్షురాలు సుబ్బరత్నం, కే.శైలజ, పి.అమరయ్యాగుప్త, పి.రవి, కే గుప్తా, సిహెచ్ రవిరాజు, రామకృష్ణ, మద్దుల విజయ్, ఎం.కళావతి, గణ, ఎస్.ప్రసాద్, అప్పలనాయుడు ప్రసాదు పాల్గొన్నారు.

# బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ



మాడుగుల, మే 3, ప్రభాతవార్త

బుద్ధ యోగ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి మాడుగులలో ఉచిత వేసవి యోగా శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. జూన్ ఒకటో తేదీ వరకు ఈ శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయి. యోగ టీచర్ ధర్మశెట్టి పైడి నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవిలో యోగా శిక్షణ ఈ శిక్షణ ఇవ్వడం ద్వారా వారిలో ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించవచ్చని, ఏకాగ్రత పెరుగుతుందని, సమయస్ఫూర్తితో విద్య పట్ల శ్రద్ధ కనబరచిన చెప్పారు. కాబట్టి మాడుగుల ప్రాంత విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరుతున్నారు. మాడుగుల జగ్గన్నచావడి ప్రాంతంలో ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు చెప్పారు.

# ఘనంగా మోదమ్మ పండుగ రాట కార్యక్రమం



మాడుగుల, మే 3, ప్రభాతవార్త

మాడుగుల ప్రాంత ఇలవేల్పు ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ మాడుగుల మోద కొండమ్మ అమ్మవారి జాతర మహెూత్సవ ముహూర్తపు రాట వేసే కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శతకం పట్టు వద్ద ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా ఆలయ సిద్ధాంతి బమ్మిడిపాటి సుబ్రహ్మణ్య శాస్త్రి సూచన మేరకు ఉదయం ఏడు గంటలకు ముహూర్తపు రాట వేశారు. ఈనెల 7న జాతరకు సంబంధించి గ్రామంలో చాటింపు వేసి తొమ్మిదో తేదీన కొలువు ప్రారంభిస్తామని జూన్ 6న అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా నిర్వహించినట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల అప్పలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన సభ్యులు ఎస్.శ్రీనివాసరావు, డి.సూర్యారావు, బీహెచ్ పైడయ్యా నాయుడు, ఎంపీపీ వి రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి, మాజీ ఎంపీపీ బీమరిశెట్టి పైడయ్యనాయుడు, స్థానిక ప్రతినిధులు ఎస్ నారాయణరావు, ఎం.సతీష్, బి.శ్రీనివాసరావు, ఎస్.వెంకట రాజు, వి.రంజిత్ వర్మ, పి.రమేష్, జే.వరహాలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



అరకులోయ, మే 3, ప్రభాతవార్త

అరకులోయలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి దర్శించుకున్నారు. అరకులోయ పట్టణంలో జరుగుతున్న శ్రీ వెంకన్న కళ్యాణ మహెూత్సవాలకు దేవాలయం ఆలయ, ఉత్సవ కమిటీల ఆహ్వాన మేరకు ఇక్కడకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి స్వామివారిని దర్శించుకున్నారు. ఇది ఇలా ఉండగా అరకులోయకి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి ఆలయ ఉత్సవ కమిటీల చైర్మన్‌లు సమర్ధి రఘునాథ్, శీలం అప్పలరాం, పాంగి మోహనరావు, జన్ని అర్జున్, కొర్రా రామారావు తదితరులు ఘన స్వాగతం పలికారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేట్‌కి వ్యతిరేకించండి. అఖిలపక్షం డిమాండ్




అరకులోయ, మే 3, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని అఖి లపక్ష కార్మిక సంఘాల రాష్ట్రవ్యాప్త ఆం దోళనకు పిలుపునిచ్చాయి. ఆందోళన మద్దతు గా రాజకీయ పార్టీలు పాల్గొన్నారు. అందులో భాగంగా బుధవారం అరకు వ్యాలీ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ముందుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా విశాఖ కార్మికవర్గం పెద్ద ఎత్తున ప్లాంట్ ప్రైవేట్ కంపెనీ వ్యతిరేకంగా ఆందోళన నిర్వహిస్తున్న కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోని స్టీల్ ప్లాంట్ ప్రైవేటు కరణ కాకుండా అడ్డుకొని తీర్చమని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యమానికి మద్దతు తెలిపిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిలో సురేంద్ర మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కారు చౌకగా మోడీ అనుచరులకు కట్టబెడుతున్నారని అన్నారు. ప్రైవేటీకరణ వలన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రద్దువుతాయని తెలిపారు బిజెపి పాలనలో ఎస్సీ, ఎస్టీ వర్గానికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపారు. అందుకు దేశవ్యాప్తంగా బిజెపి వ్యతిరేక శక్తులు ఐక్యం కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాచిపెంట శాంతి కుమారి మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు కరణ జరుగుతుంటే రాష్ట్రంలో జగన్ మాట్లాడటం లేదని అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వల్ల నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగి పేదలకి జరుగుతుందని తెలిపారు నిరుద్యోగం సమస్య దేశంలో రోజురోజుకు పెరుగుతుందని అన్నారు రాహుల్ గాంధీ ప్రైవేటికను వ్యతిరేకమని తెలిపారు. భవిష్యత్తులో కార్మికులకు పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి కె రామా రావు, సిఐటియు జిల్లాకార్యదర్శి ఎస్‌బి పోతురాజు, గిరిజన సంఘం అరకు వేలి మండల అధ్యక్షులు గతం బుచ్చిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాచిపెంట స్వామి, భగత్ రాం, గిరిజనసంఘం నాయకులు పి.రామన్న, కొండలరావు, అనంతగిరి సిపిఎం మండల కార్యదర్శి ఎస్.నాగులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న చెట్టి వికాస్, వినయ్



అరకులోయ, మే 3, ప్రభాతవార్త

అరకులోయలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తనయులు మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెట్టి వికాస్, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్‌లు దర్శించుకున్నారు. అరకులోయ పట్టణంలో జరుగుతున్న శ్రీ వెంకన్న కళ్యాణ మహెూత్సవాలకు దేవాలయం ఆలయ, ఉత్సవ కమిటీల ఆహ్వాన మేరకు ఇక్కడకు విచ్చేసిన వారు స్వామివారిని దర్శించుకున్నారు. ఇది ఇలా ఉండగా అరకులోయకి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్న వికాస్, వినయ్‌లకు ఆలయ ఉత్సవ కమిటీల చైర్మన్‌లు సమర్ధి రఘునాథ్, శీలం అప్పలరాం, పాంగి మోహనరావు, జన్ని అర్జున్, కొర్రా రామారావు తదితరులు ఘన స్వాగతం పలికి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు.

# యుటిఎఫ్ ఉద్యమ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

## యూటిఎఫ్ జిల్లా నాయకులు పండా కృష్ణయ్య పిలుపు



వి.ఆర్.పురం, మే 3, ప్రభాతవార్త

ఈ నెల 8,9 తేదిల్లో రంపచోడవరం పట్టణంలోని యూటిఎఫ్ భవనంలో జరుగనున్న యూటిఎఫ్ ఉద్యమ శిక్షణా తరగతులను జయప్రధం చేయాలని, ఆ సంఘం జిల్లా నాయకులు పండా కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని సున్నంవారిగూడెం గ్రామంలో, వి.ఆర్. పురం, చింతూరు, కూనవరం, ఎటపాక నాలుగు మండలాల యూటిఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం ఆ సంఘం జిల్లా మహిళా అసోషియేషన్ సభ్యులు ముర్రం కవిత అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణయ్య, యూటిఎఫ్ ఉద్యమ కార్యాచరణను వివరించారు. కాకినాడలో ఈ నెల 7న యుటీఎఫ్ భవన్‌లో జరిగే ఒక రోజు వర్క్ షాప్‌ను విజయవంతం చేయాలని, అదే విధంగా కాంప్లెక్స్ పరిధిలో ప్రాధమిక శాఖలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఐటిడిఎ సబ్ కమిటీ సభ్యులు యు.వెంకటనారాయణ, నాలుగు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.కన్నా రావు, ఎన్.జగదీష్, బి.ముత్తయ్య, ఎం.రాంబాబు, కుర్సం బ్రహ్మయ్య, కె.తులసి, నూనె రామకృష్ణ పాల్గొన్నారు.

# సీఎం జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్సీ



కోటవురట్ల, మే3, ప్రభాతవార్త

విశాఖ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్సీ, విశాఖ తూర్పు నియోజకవర్గం పార్టీ పరిశీలకులు డీవి సూర్యనారాయణ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పార్టీ తరఫున చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా సీఎంకు మాజీ ఎమ్మెల్సీ వివరించారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి నియోజకవర్గంలో మంచి స్పందన వస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ అన్నారు.

# ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారిణి గైర్హాజర్‌పై సభ్యులు ఆగ్రహం



కోటవురట్ల, మే 3, ప్రభాతవార్త

కోటవురట్ల మండల సర్వసభ్య సమావేశానికి ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారిణి కరుణ గైర్హాజర్‌పై ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెకు బదులుగా మరో అధికారి సమాధానం ఇస్తుండగా జడ్పిటిసి ఉమాదేవి, ఎంపీటీసీలు పీవీ సూర్యారావు, పెట్ల రాంబాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత సమావేశంలోసభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆమెకు బదులుగా వచ్చిన అధికారికి తెలియదని అన్నారు. సమావేశంలో ఎంపీపీ అప్పలనాయుడు, ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# అధ్వానంగా మారిన ప్రధాన రహదారులు



కోటవురట్ల, మే 3, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్లు అధ్వానంగా మారాయి. యండపల్లి - అన్నవరం రోడ్డు, కైలాసపట్నం, రాజుపేట, కొడవటిపూడి, తుని, ఇందేశమ్మ ఘాట్‌రోడ్డులో ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. గోతుల మయంగా మారిన ఈ మార్గంలో వర్షం నీరు నిలిచిపోవడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్ అండ్‌బీ అధికారులు స్పందించి కనీసం గోతుల పూడ్చివేతకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు (నక్కపల్లి, ప్రభాతవార్త)



దువ్వాడలో రైల్వే మోడ్రలైజేషన్ పనులను బుధవారం పరిశీలిస్తున్న రైల్వే డీఆర్ఎం అనూప్ సత్పతి (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## రెజ్లర్ల దీక్షకు ఒలింపిక్ సంఘం చీఫ్ పిటి ఉష మద్దతు

**న్యూఢిల్లీ, మే 3:** రెజ్లింగ్ సమాఖ్యచీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని నిరసన తెలుపుతూ గడిచిన పదిరోజులుగా జంతర్‌మంతర్‌వద్ద దీక్ష చేస్తున్న రెజ్లర్ల శిబిరానికి భారత్ ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్, ఎంపి పిటి ఉష వెళ్లి బాధితులను పరామర్శించారు. దీక్షచేస్తున్న రెజ్లర్లకు తన మద్దతును ప్రకటించారు. మొదట తాను అథ్లెట్‌ను అని తర్వాతనే ఒలింపిక్ అసోసియేషన్‌ఛైర్మన్ అని ఆమె చెప్పారు. గతనెల 23వ తేదీనుంచి నిరవధిక నిరసన దీక్షలునిర్వహిస్తున్న రెజ్లర్లకు తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలిపారు.



మీడియాలో తన వ్యాఖ్యలను తప్పుగా ప్రచారంచేసారని ఆమె పేర్కొంటూ రెజ్లర్లకు తన మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఆమె ఛైర్మన్ హోదాలో దీక్షచేస్తున్న రెజ్లర్లు క్రమశిక్షణ తప్పారని, ముందు ఐఒఎను సంప్రదించి ఉంటే చర్యలకు సిఫారసు చేసే వారమని ముందు ఆటపై దృష్టిసారించాలని వ్యాఖ్యలుచేయడంతో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తుననిరసనలు వెల్లువెత్తాయి. తాజాగా శిబిరంలో పిటి ఉష సుమారు గంటపాటు రెజ్లర్లతో గడిపారు. ప్రభుత్వంపై పోరాటం తమ లక్ష్యం కాదని, తమకు న్యాయం జరగాలన్నదే తమ అభిమతమని రెజ్లర్లు పిటి ఉషకు స్పష్టంచేసినట్లు రెజ్లర్ బజరంగ్‌పూనియా తెలిపారు.

### మహారాష్ట్ర వ్యవసాయ కమిటీ ఎన్నికల్లో
# ఏక్‌నాథ్‌షిండేకు షాక్
## ఎంవిఎ కూటమికి మెజార్టీ కమిటీలు

**ముంబయి, మే 3:** మహారాష్ట్రలో మార్కెట్ కమిటీలకు జరిగిన ఎన్నికల్లో మహావికాస్ అగాఢి అత్యధిక స్థానాలను గెలుచుకుని తన సత్తాను చూపించింది. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కమిటీలకు ఇటీవలే మహారాష్ట్రలో ఎన్నికలు జరిగాయి. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరిగిన ఎన్నికలు ఎంవిఎ కూటమికి పట్టం కట్టాయి. కాగా షిండేకు ఇదొక షాక్ అనే చెప్పాలి. ఉద్ధవ్‌థాకరే శివసేన, శరద్‌పవార్ నేతృత్వంలోని నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీ సంగ్లీలో 18 స్థానాలు గెలిచింది. మొత్తం 148 ఎపిఎంసి స్థానాలు ఎన్నికలకు రాగా బారామతి ఎపిఎంసి ఎన్‌సిపి 18 స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ మాజీ సిఎం అశోక్‌చవాన్ స్వస్థలం పార్లి, నాందేడ్‌లలో కూడా గణనీయంగా ఎపిఎంసి స్థానాలు గెలిచినట్లుప్రకటించారు. పూణెలో మొత్తం 18 స్థానాల్లో బిజెపి అధీనంలోని ప్యానెల్ 13స్థానాలు గెలిచింది. బారామతి ఎపిఎంసి ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారు. 20 ఏళ్ల తర్వాత పూణె ఎపిఎంసికి ఎన్నికలు జరిగాయి. అన్నాసాహెబ్ మగర్ షెత్కారీ వికాస్ ప్యానెల్‌కు బిజెపి మద్దతుఇవ్వడంతో 13స్థానాలు గెలిచింది. ఎన్‌సిపికి ఈ స్థానిక పార్టీకి గట్టిపోటీ ఎదురయింది. బారామతి ఎపిఎంసిలో ఎన్‌సిపి అభ్యర్థులు అన్నినాలుగుస్థానాలు గెలిచారు. బారామతి ఎమ్మెల్యే అజిత్‌పవార్ మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ సొసైటీలు మంచి తీర్పును ఇచ్చారన్నారు. బారామతిలో ప్రతిసారి 80 నుంచి 85శాతం ఓట్లుస్థాఇస్తామని, కొత్తగ ఆఎన్నికైన అభ్యర్థులు మార్కెట్ల వృద్ధికి కృషిచేస్తారని హామీ ఇచ్చారు. శరద్‌పవార్ మార్గదర్శకత్వంలో బారామతిలో పటిష్టంగా కృషిచేస్తున్నామని అకోలా ఎపిఎంసిలో కూడా 18స్థానాలు గెలిచామని, విదర్భ ప్రాంతంలో ఎన్‌సిపి 11 స్థానాలు గెలిస్తే బిజెపి మద్దతున్న ప్యానెల్‌కు ఐదుసీట్లు లభించాయి. థాకరే వర్గానికి రెండుసీట్లు లభించాయి. వంచిత్ అగాధి ప్యానెల్‌కు ఒక్కస్థానం కూడా రాలేదు.



గోండియా ఎపిఎంసిలో సిట్టింగ్ ఎమ్మెల్యే వినోద్ అగర్వాల్ ప్యానెల్ విజయంవైపు దూసుకుపోయింది. టిరోరాలో బిజెపి అభ్యర్థులు 18 స్థానాల్లో పదింట గెలిచారు. అర్జుని మోర్గాంవ్‌ఖలో బిజెపి మద్దతున్న షెట్కారి వికాస్ ప్యానెల్, మహావికాస్ అగాధి మద్దతున్న కృషి వికాస్ పరివర్తన్ ప్యానెల్ తొమ్మిదిసీట్ల చొప్పున గెలిచాయి. అమగాంవ్‌లో బిజెపి ఎన్‌సిపిలపోటీలో ఎన్‌సిపి ప్యానెల్ 14స్థానాలు గెలిచింది. గోండియాస్థానంలో ఎమ్మెల్యే అగర్వాల్, కాంగ్రెస్‌నేత అశోక్గఉప్తాల ప్యానెల్ 18 స్థానాల్లో 14 సీట్లు దక్కించుకోగలిగాయి.

## పాకిస్థాన్‌లో గత నెలలో 48కి పెరిగిన టెర్రరిస్ట్ దాడులు

**ఇస్లామాబాద్, మే 3:** పాకిస్థాన్‌లో తీవ్రవాద దాడులు ఏప్రిల్ నెలలో పెరిగాయి. గత నెలలో మొత్తం 48 ఉగ్రదాడి ఘటనలు జరగగా 68 మంది మృతి చెందగా, 55 మంది గాయపడినట్లుగా తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ విడుదల చేసిన తన నివేదికలో మార్చిలో 39 మిలిటెంట్ దాడులు నమోదు కాగా ఈ ఘటనల్లో 58 మంది మృతి చెందారని, 73 మంది గాయపడినట్లు తెలిపింది. గత నెలలో ఉగ్రవాదుల దాడుల్లో 23 శాతం పెరుగుదల, మరణాలు 17 శాతం పెరిగినట్లు వెల్లడించింది. గాయపడ్డ వారి సంఖ్య మాత్రమే 25 శాతం తగ్గిందని ఈ ఇస్లామాబాద్ థింక్ ట్యాంక్ వెల్లడించింది. భద్రతా బలగాల మరణాలు ఏప్రిల్ నెలలో 35 శాతం పెరిగాయి. పాక్ సెక్యూరిటీ సిబ్బంది దాదాపు 41 మంది ఉగ్రవాదులను హతమార్చినట్లు వెల్లడించింది. అలాగే 40 మందిని అరెస్ట్ చేశారని నివేదిక పేర్కొంది. ఉగ్రదాడుల్లో ఖైబర్ పఖ్తుంఖ్వా అత్యంత ప్రభావిత ప్రావిన్స్‌గా మిగిలిందని, ఏప్రిల్‌లో ఇక్కడే 49 శాతం నమోదయినట్లు వెల్లడించింది. కాగా ఈ ఏడాది జనవరి నుండి పాకిస్థాన్‌లో 439 ఉగ్రవాద దాడుల్లో మొత్తం 293 మంది మరణించగా 521 మంది గాయపడ్డారని మిలటరీ మీడియా వింగ్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్ గతవారం తెలిపింది.

# అధ్వాన్న స్థితిలో భారత్ పత్రికాస్వేచ్ఛ




## 180 దేశాల్లో భారత్‌కు 161వ ర్యాంకు
## రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ నివేదిక

**న్యూఢిల్లీ, మే 3:** పత్రికా స్వేచ్ఛపరంగా ప్రపంచంలోని 180 దేశాల్లో భారత్ 161వ స్థానంలో ఉంది. ప్రపంచ పత్రికాస్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా విడుదలయిన 2023 పత్రికాస్వేచ్ఛ సూచీని ప్రపంచ ఫోరమ్ విడుదలచేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భాసిల్లుతున్న భారత్‌లో జర్నలిస్టులపై హింస పెరిగిందని, రాజకీయంగా మీడియాపట్ల వివక్ష కొనసాగుతోందని రాజకీయ నేతలచేతుల్లో మీడియా యాజమాన్యాలు చేరుకోవడం వల్లనే భారత్‌లో పత్రికాస్వేచ్ఛపై ఆంక్షలు ఉన్నట్లు తేలింది. 2014లో ప్రధాని నరేంద్రమోడీ పాలనప్పటినుంచి బిజెపి తన హిందూ జాతీయ వాదహక్కులపైనే పని చేస్తున్నట్లు రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్(ఆర్‌ఎస్‌ఎఫ్) నివేదిక విడుదలచేసింది. గడచిన కొన్నేళ్లుగా పత్రికాస్వేచ్ఛలో భారత్ రాంకు పడిపోతోంది. 2019లో 140వ స్థానంలో ఉంటే 2020లో 142, 2021లో కూడా అదే ర్యాంకులో కొనసాగితే 2022లో మాత్రం 150వ ర్యాంకుకు దిగజారింది. భారత్‌కు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మాత్రం పత్రికాస్వేచ్ఛపరంగా కొంత మెరుగైన స్థానంలో ఉంది. 2022లో 157వ ర్యాంకులో ఉంటే 2023లో 150వ ర్యాంకుకు చేరింది. ఆర్‌ఎస్‌ఎఫ్ విశ్లేషణ ప్రకారం సమా చార ప్రసారాన్ని భారత్‌లో ప్రమాద కరమైన ఆంక్షలతో తొక్కి పెడు తున్నట్లు వెల్లడించింది. రాజకీయ నాయకులతో సన్నిహిత సంబంధాలున్న వాణిజ్యవేత్తలచేతుల్లోకి మీడియా సంస్థలు వెళ్లడం వల్లనే ఈ విధాన ంకొనసాగుతోందని, ప్రధాన మీడియా స్రవంతి మొత్తం ఇపుడు సంపన్న వ్యాపార వేత్తలచేతుల్లోకి వెళ్లినట్లు అందులోనూ వారంతా ప్రధాని నరేంద్రమోడీకి సన్నిహితంగా ఉంటున్నవారి చేతుల్లోకి వెళ్లాయని ఆర్‌ఎస్‌ఎఫ్ వెల్లడించింది. పెరుగుతున్న ఆంక్షల కారణంగా అనేక మంది జర్నలిస్టులు తమపై వస్తున్న ఒత్తిళ్లకు లొంగిపనిచేయాల్సి వస్తోందని వారంతటవారే సెన్సార్ చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడినట్లు ఆర్‌ఎస్‌ఎఫ్ వెల్లడించింది. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 130 కోట్లరూపాయలు ప్రింట్, ఆన్‌లైన్ మీడియాకోసం వ్యాపా ప్రకటనలు జారీచేస్తోందని, ఇటీవలి కాలంలో గోడీ మీడియా కూడా పెరిగిందని ఆర్‌ఎస్‌ఎఫ్ వెల్లడించింది. మీడియా ఔట్‌లెట్లు టైమ్స్‌నౌ, రిపబ్లిక్ టివి వంటివి ఇపుడు బిజెపి సానుకూల సంస్థలుగా మారినట్లు ఆర్‌ఎస్‌ఎఫ్ వివరించింది. ఇపుడు దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో జర్నలిస్టులు భౌతిక దాడులకు ఎక్కువ గురవుతున్నారని పోలీస్ హింసకూడా వీరిపై పెరిగిందని అలాగే రాజకీయ కార్యకర్తలు కూడా విరుచుకుపడుతున్నట్లు రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ వెల్లడించింది. వీటికి తోడు క్రిమినల్ గ్యాంగులు, అవినీతి స్థానిక అధికారులు, హిందూత్వ మద్దతుదారులునుంచి కూడా భౌతిక హింస పెరుగుతోందని వీటన్నింటికంటే ఇపుడు వేతనాల కోత ఆంక్షలు కూడాపెరిగినట్లు వెల్లడించింది. సోషల్‌మీడియాలో బెదిరింపులు, హత్యలు చేస్తామన్న హెచ్చరికలు పెరుగుతున్నట్లు గుర్తించింది. మహిళా జర్నలిస్టులను టార్గెట్‌చేస్తూ వారి వ్యక్తిగత డేటా మొత్తం ఆన్‌లైన్‌లో ఉంచుతూ అదనపు ఒత్తిడి, హింసకు గురిచేస్తున్నారని వివరించారు. కాశ్మీర్‌లో ఇప్పటికీ విలేకరులపరిస్థితి అధ్వాన్నంగా ఉందని పోలీస్, పారామిలిటరీ అధికారులే వీరిని ఎక్కువ హింసిస్తున్నట్లు ఆర్‌ఎస్‌ఎఫ్ వివరించింది. ప్రత్యేకచట్టాలమాటున ఏళ్లతరబడి వీరిని డిటెన్షన్ సెంటర్లకు బదలీచేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని 31 దేశాల్లో తీవ్రస్థాయి ప్రమాదంలో పత్రికాస్వేచ్ఛ ఉన్నదని, 42 దేశాల్లో కష్టమైన పరిస్థితులు, 55 దేశాల్లో సమస్యాత్మక పరిస్థితుల్లో పని చేయాల్సి వస్తున్నట్లు వెల్లడించింది. మరో 52 దేశాల్లో పత్రికాస్వేచ్ఛ సంతృప్తికరమైన స్థాయిలో ఉందని వివరించింది. మొత్తంగా చూస్తే ప్రతి పదిదేశాల్లో ఏడింట పత్రికాస్వేచ్ఛ అధ్వాన్నంగా ఉందని, ప్రతి పదిదేశాల్లో మూడు చోట్ల మాత్రమే సంతృప్తికరంగా ఉందని వెల్లడించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 3715, మృతులు 15
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,56,716

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3718 కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,56,716కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,84,955మంది కోలుకోగా 40,177 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,584చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,66,207కి చేరగా, 80,14,341 మంది వరకు కోలుకున్నారు. 1,48,515మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,96,951కి చేరింది. అందులో 68,16,094మంది కోలుకున్నారు.

## బకింగ్‌హామ్ ప్యాలెస్ వద్ద తూటాల కలకలం

**లండన్, మే 3:** లండన్‌లోని బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో ఓ దుండగుడు కలకలం సృష్టించాడు. ప్యాలెస్‌లోకి తూటాలను విసిరాడు. బ్రిటన్ రాజు చార్లెస్-3 పట్టాభిషేకానికి నాలుగు రోజుల ముందు ఈ ఘటన చోటు చేసుకోవడంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. అప్రమత్తమైన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ప్యాలెస్ సమీపంలోని రహదారులను కొద్దిసేపు మూసివేశారు. ప్యాలెస్ చుట్టుపక్కల గస్తీ పెంచారు. ఈ ఘటనలో ఉగ్రకోణం లేదని పోలీసులు స్పష్టం చేశారు. ప్యాలెస్‌లో నిందితుడు కాల్పులు జరపలేదని, అధికారులు, ప్రజలు ఎవరికీ గాయాలు కాలేదన్నారు. అతడి వద్ద అనుమానాస్పదంగా ఒక బ్యాగ్, కత్తి ఉన్నట్లు వెల్లడించారు. అయితే ఘటనా సమయంలో రాజు ఛార్లెస్, ఆయన భార్య కెమిల్లా ప్యాలెస్‌లో లేరని చెప్పారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులు అప్రమత్తమై నిందితుడిని త్వరగా పట్టుకున్నారని, అతడు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు మెట్రో పోలీస్ చీఫ్ సూపరింటెండెంట్ జోసెఫ్ మెక్‌డొనాల్డ్ తెలిపారు.



బ్రిటన్ రాజుగా ఛార్లెస్-3 పట్టాభిషేక్ లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్‌లో మే 6వ తేదీన జరగనున్న విషయం విదితమే. ఈ వేడుకలకు పలు దేశాల అధినేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరవనున్నారు. పట్టాభిషేక వేడుకల్లో భాగంగా మే 7న విండ్సర్ కళాశాలలో సంగీత కచేరీ జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంగీత కళాకారులు ఈ కచేరీలో పాల్గొంటారు. రాజు ఊరేగింపు ప్యాలెస్ మైదానంలో ప్రారంభమై లండన్ వీధుల్లో అబే వైపు కొనసాగుతుందని మెట్ పోలీసులు తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలు మే 8న ముగుస్తాయి.

## వ్లాదిమిర్ పుతిన్ హత్యకు ఉక్రెయిన్ కుట్ర
### రెండుడ్రోన్లను కూల్చివేసామని రష్యా భద్రతా బలగాలు వెల్లడి



**మాస్కో, మే 3:** తమ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ను హత్యచేసేందుకు ఉక్రెయిన్‌కుట్రలుచేసిందని రష్యా ఆరోపించింది. ఉక్రెయిన్ ప్రయోగించిన రెండు డ్రోన్లను తమ సైనిక దళాలు మట్టుబెట్టాయని రష్యా సైనికాధికారులు తెలిపారు. అయితే ఇందుకు సంబంధించిన ప్రతీకార చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని క్రెమ్లిన్ ప్రకటించింది. ఇది ఒక వ్యూహాత్మకమైన ఉగ్రవాద చర్య అని రష్యాసమాఖ్య అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు ప్రాణహాని తలపెట్టేందుకే ఈ డ్రోన్లను విడుదలచేసినట్లు వెల్లడించారు. రెండు మానవరహిత వాహికలు క్రెమ్లిన్ లక్ష్యంగా దూసుకువచ్చాయని అయితే సైనికదళాలు అప్రమత్తం కావడంతో వాటిని కూల్చివేసినట్లు తెలిపారు. క్రెమ్లిన్ భవనానికిగాని అటు పుతిన్‌కు కానీ ఎలాంటి నష్టం జరగలేదని సైనిక అధికారులు చెప్పారు. రష్యా ఇందన, రవాణా మిలిటరీ స్థావరాలను డ్రోన్ల దాడులతో హడలెత్తిస్తున్నాయి. మాస్కో ఉక్రెయిన్‌పై దాడులుప్రారంభించినప్పటినుంచి ఉక్రెయిన్‌కూడా తగ్గకుండా ప్రతిదాడులకు దిగుతూనే ఉంది. అయితే ఈ దాడులకు తామే బాధ్యులమని క్యీవ్ ఇప్పటికీ ప్రకటించలేదు. రష్యా తమపై జరుపుతున్న యుద్ధాన్నిప్రతిఘటించడంలో భాగంగానేప్రతిదాడులు జరుగుతాయని ఆమె తెలిపారు.



## తండ్రి తుపాకీ దొంగిలించి తోటి విద్యార్థులను చంపిన బాలుడు!

**బెల్‌గ్రాడ్, మే 3:** ఏడో తరగతి చదువుతోన్న ఓ బాలుడు తుపాకీతో కలకలం సృష్టించాడు. ఇష్టారీతిగా కాల్పులు జరపడంతో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. సెర్బియా రాజధాని బెల్‌గ్రాడ్‌కు సమీపంలోని ఒక ప్రాథమిక పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. బుధవారం ఉదయం ఈ కాల్పులు జరిగినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఆ విద్యార్థి వయసు 12,13 ఏళ్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ఆ బాలుడు ఏడో తరగతి చదువుతున్నాడు. హిస్టరీ క్లాస్ జరుగుతున్నప్పుడు ఆకస్మాత్తుగా విద్యార్థులపై కాల్పులు జరిపాడు. వాటిని ఆపేందుకు వచ్చిన సెక్యూరిటీ గార్డును షూట్ చేశాడు. దాంతో గార్డుతో సహా 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లోఎనిమిది మంది విద్యార్థులు ఉన్నారు. ఒక టీచర్, పలువురు విద్యార్థులు గాయలపాలయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే పాఠశాలకు చేరుకున్నారు. వారు వచ్చేసరికి బాలుడు తుపాకీతోసహా మైదానంలో నిలుచుని ఉన్నాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో విద్యార్థులంతా వణికిపోయారు. నిందితుడి క్లాస్‌మేట్ ఒకరు మాట్లాడుతూ అతడు చాలా నెమ్మదస్తుడు. ఎవరితోనూ ఎక్కువగా కలవడు. కానీ మంచిమార్కులు తెచ్చుకుంటాడు అని చెప్పారు. ఈ ఘటన జరిగిన పాఠశాల వ్రాచర్ ప్రాంతంలో ఉంది. అదొక సంపన్న ప్రాంతం. అక్కడ దౌత్యకార్యాలయాలు, మ్యూజియాలు ఉన్నాయి. ఈ కాల్పులతో చుట్టుపక్కల పాఠశాలను కూడా మూసివేశారు.

# ప్రపంచదేశాల్లో 68.73 కోట్లకు పెరిగిన కేసులు
## 68.67 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 3:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. కరోనావేరియంట్లు, ఒమిక్రాన్ ఉపవేరియంట్లతో చిన్నదేశాల్లో వైరస్ ఉధృతిపట్ల మరింత కలవరం వ్యక్తం అవుతోంది. వీటికితోడు ఇన్‌ఫ్లుయేంజా కేసులు మరింతపెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.73 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 68.67 లక్షలమందిచనిపోయారు. మరో 39,382 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 65.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.88 కోట్లమందికికరోనాసోకి 20.53 లక్షల మంది చనిపోయారు.

మరో 6403 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.01 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.62 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.29 లక్షల మంది చనిపోయారు. మరో 6534 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.20 కోట్లకుపైగా ఉంటే మరో 26.07 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.66 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.44 లక్షలమందిచనిపోయారు. మరో 15,667 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా ఉంటే మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,141 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,710 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనాసోకినవారుంటే వారిలో ఇప్పటివరకూ 2,58,730 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,019 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే 1.42 కోట్లమందికిపైగా కరోనా బాధితులున్నారు. వారిలో 27,279 మంది చనిపోయారు.

రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,186 మందిపరిస్థితి మరింత సీరియస్‌గా ఉన్నట్లు ఆదేశాలనుంచి వెలువడిన హెల్త్‌బులిటెన్లు స్పష్టంచేస్తున్నాయి.

## రాజోనా మరణశిక్షను తగ్గించలేం: సుప్రీం

**న్యూఢిల్లీ, మే 3:** పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో మరణ శిక్ష పడిన బల్వంత్ సింగ్ రాజోనాకు సుప్రీంకోర్టులో ఊరట లభించలేదు. అతడి మరణశిక్షను జీవిత ఖైదుగా మార్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాజోనా క్షమాభిక్ష పిటిషన్‌పై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకుంటారని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. అతడి పిటిషన్‌పై తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని కేంద్ర హోంశాఖను ఆదేశించింది. సిక్కులకు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ జరుగుతున్న ఆందోళనల్లో భాగంగా 1995లో చండీగఢ్ సచివాలయం ముందు జరిగిన పేలుడులో అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్‌తో పాటు మరో 16 మంది మరణించారు. ఈ పేలుడులో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బల్వంత్ సింగ్ రాజోనా ప్రమేయం ఉన్నట్లు రుజువు కావడంతో 2007లో అతడికి ప్రత్యేక న్యాయస్థానం మరణశిక్ష విధించింది. గత 26యేళ్లుగా రాజోనా జైలు శిక్షను అనుభవిస్తున్నాడు. తనకు క్షమాభిక్ష ప్రసాదించాలని కోరుతూ 2012లో రాజోనా కేంద్రాన్ని ఆశ్రయించాడు. అప్పటి నుంచి అతడి పిటిషన్ పెండింగ్‌లోనే ఉంది. ఈ క్రమంలోనే తన మరణ శిక్షను జీవితఖైదుకు తగ్గించాలని కోరుతూ 2020లో రాజోనా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై విచారణ జరుపుతున్న న్యాయస్థానం, పలు మార్లు కేంద్రానికి సూచనలు చేసింది. తాజాగా మరోసారి విచారణ జరిపిన త్రిసభ్య ధర్మాసనం, శిక్షను తగ్గించబోమని తేల్చిచెప్పింది.

## పాకిస్థాన్‌లో చుక్కల్ని అంటిన ద్రవ్యోల్బణం

**ఇస్లామాబాద్, మే 3:** ఆసియాలో అత్యంత వేగంగా ద్రవ్యోల్బణం పెరుగుతున్న దేశంగా ఏప్రిల్‌లో పాకిస్థాన్ నిలిచింది. గతంలో ఈ రికార్డు శ్రీలంక పేరిట ఉండేది. పాక్‌లో రిటైల్ ధరలు గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 36.4 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 1964 తర్వాత ద్రవ్యోల్బణం ఈ స్థాయిలోకి చేరడం ఇదే తొలిసారి. ఒక సర్వే ప్రకారం ఏప్రిల్‌లో శ్రీలంక ద్రవ్యోల్బణం 35.3 శాతానికి తగ్గడంతో అక్కడి ఆర్థిక వ్యవస్థ కోలుకుంటోందనే సంకేతాలు వచ్చాయి. మరోసారి పాకిస్థాన్ కరెన్సీ పతనం కూడా ఆ దేశ కష్టాలను మరింత ఎగదోస్తోంది. 2023లో పాక్ రూపాయి డాలర్‌తో పోలిస్తే 20శాతం పతనమైంది. ప్రపంచంలోనే అత్యంత బలహీనమైన కరెన్సీల్లో ఒకటిగా నిలిచింది. గత నెలలో పాక్ రూపాయి జీవిత కాల కనిష్టానికి చేరింది. రవాణా ధరలు 56.8 శాతం పెరిగాయి. ఇక ఆహార ద్రవ్యోల్బణం కూడా గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 48.1శాతం పెరిగింది. దుస్తులు, పాదరక్షల ధరలు 21.6 శాతం, హౌసింగ్, నీరు, విద్యుత్తుకు సంబంధించి ధరలు 16.9 పెరిగాయి. ఐఎంఎఫ్ నుంచి 6.5 బిలియన్ డాలర్ల రుణ కార్యక్రమాన్ని పునరుద్ధరించడానికి పాక్ ఆపసోపాలు పడుతోంది. తాజాగా ఆ సంస్థ మెప్పుకోసం దేశీయంగా పూర్తిస్థాయిలో పన్నులు పెంచాల్సి ఉంది. అప్పుడు ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉంది. ధరల ఒత్తిడిని తగ్గించుకోవడానికి పాకిస్థాన్ గతనెల వడ్డీరేట్లను 21శాతానికి చేరింది. 1956 తర్వాత ఆ స్థాయిలో వడ్డీరేట్లు ఉండడం ఇదే తొలిసారి. ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం కారణంగా దేశ ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయని కార్మిక నేతలు ఇటీవల మేడు సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. నగరాల్లో ర్యాలీలను కూడా అధికారులు నిషేధించారు. మెరుగైన హక్కుల కోసం పెషావర్‌లో కార్మిక సంఘాలు గళమెత్తాయి. లాహోర్, కరాచీల్లో సెమినార్లు, ర్యాలీలు కొనసాగాయి.



## మా నిరసనను అణచివేయాలని చూశారు: వినేశ్ ఫొగాట్

**న్యూఢిల్లీ, మే 3:** లైంగిక వేధింపుల ఆరోపణలను ఎదుర్కొంటున్న బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీలో అగ్రశ్రేణి క్రీడాకారులు నిరసన కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నిరసన దీక్షను ముందుండి నడిపిస్తోన్న స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌పై ఆరోపణలు చేశారు. "చాలా కాలం పాటు అధికార దుర్వినియోగానికి పాల్పడుతోన్న ఓ శక్తిమంతమైన వ్యక్తికి వ్యతిరేకంగా నిలబడడం అత్యంత కష్టం. నాలుగు నెలల క్రితం మొదటిసారి ఆందోళన చేపట్టడానికి ముందు మే ఓ అధికారిని కలిశాం. మహిళా అథ్లెట్లు శారీరకంగా, మానసికంగా ఎలా వేధింపులకు గురవుతున్నారో మొత్తం వివరించాం. కానీ చర్యలు తీసుకోలేదు. అందుకే మేం ధర్మాకు కూర్చున్నాం. అనంతరం కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్‌తో మాట్లాడిన తర్వాత నిరసనను నిలిపివేశాం. ఆ సమయంలో లైంగిక వేధింపుల గురించి ఆయనకు చెప్పాం. అయితే కమిటీని ఏర్పాటు చేసి, ఈ వ్యవహారాన్ని అణచివేయాలని మంత్రి ప్రయత్నించారు. బ్రిట్‌భూషణ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు" అని ఫొగాట్ ఆరోపించారు. మరో రెజ్లర్ బజరంగ్ పునియా మాట్లాడుతూ, ఒలింపిక్స్‌కు సంబంధించి తీసుకొచ్చిన నిబంధనలు నచ్చకే రెజ్లర్లు నిరసన చేస్తున్నారని బ్రిజ్ భూషణ్ అన్నారు. అసలు ఇక్కడ విషయం ఒలింపిక్స్ కాదు, లైంగిక వేధింపులు అని వెల్లడించారు. నిబంధనలు ఏవైనా, ట్రయల్స్ నిర్వహించే క్రీడాకారుల్ని ఎంపిక చేస్తారని పునియా గుర్తుచేశారు. ఈ ఆరోపణలపై ఇదివరకు బ్రిజ్ భూషణ్ స్పందిస్తూ తాను రాజీనామా చేస్తే, వాటిని తాను అంగీకరించినట్లు అవుతుందన్నారు. 90శాతం మంది హరియాణా రెజ్లర్లు తనకు అనుకూలంగా నిలబడ్డారని, జంతర్‌మంతర్ వద్ద ఒక్క కుటుంబమే నిరసన చేస్తోందని వ్యాఖ్యానించారు.

## వాప్‌కాస్ మాజీ సిఎండి ఇంట్లో రూ.38 కోట్లు సీజ్ - తండ్రీ, కొడుకు అరెస్ట్

**న్యూఢిల్లీ, మే 3:** కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నియంత్రణలో పనిచేసే ప్రభుత్వరంగ సంస్థ వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ మాజీ సిఎండి రాజిందర్‌కుమార్ గుప్తా ఇంట్లో భారీగా నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపుతోంది. ఆయనకు చెందిన నివాసాల్లో సిబిఐ ఏకకాలంలో జరిపిన తనిఖీల్లో ఇప్పటివరకు మొత్తంగా రూ.38 కోట్లకు పైగా నగదు పట్టుబడింది. ఆదాయ మార్గాల కన్నా ఎక్కువగా ఆస్తులు ఉన్నట్లు గుర్తించి గుప్తాపై ఇటీవల కేసులు నమోదు చేసినట్లు అధికారులు నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. ఆదాయానికి మించిన ఆస్తులను కూడబెట్టిన కేసులో గుప్తాతో పాటు ఆయన తనయుడు గౌరవ్ సింఘాల్‌ను సిబిఐ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. 2011 ఏప్రిల్ నుంచి 2019 మార్చి 31 వరకు వాప్‌కాస్ సంస్థలో గుప్తా పదవీకాలంలో ఉన్న సమయంలో భారీగా అక్రమార్జనకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో రాజిందర్ కుమార్ గుప్తాతో పాటు ఆయన భార్య రీమా సింఘాల్, తనయుడు గౌరవ్ సింఘాల్, కోడలు కోమల్ సింఘాల్‌లపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన సిబిఐ అధికారులు ఢిల్లీ, గురుగ్రామ్, చండీగఢ్, సోనీపట్, ఘజియాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా 19 చోట్ల సోదాలు జరిపారు. ఈ సోదాల్లో రూ.20 కోట్ల నగదు స్వాధీనంచేసుకోగా మరో రూ.18 కోట్లకు పైగా డబ్బును సీజ్ చేసినట్లు సిబిఐ అధికార ప్రతినిధి వెల్లడించారు. భారీగా నగదుతో పాటు నగలు, విలువైన ఆభరణాలు, ఆస్తులకు సంబంధించిన పలు దస్త్రాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుప్తా పదవీ విరమణ చేసిన తర్వాత ఢిల్లీలో ఓ ప్రైవేటు కన్సల్టెన్సీ వ్యాపారాన్ని ప్రారంభించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. స్థిరాస్తుల్లో పలు ఫ్లాట్లు, కమర్షియల్ ప్రాపర్టీస్‌తో పాటు ఢిల్లీ, గురుగ్రామ్, పంచకుల, సోనీపట్, చండీగఢ్‌లలో ఫామ్‌హౌస్‌లు కూడా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయని అధికారి వెల్లడించారు.



స్టార్ హీరో గోపీచంద్, దర్శకుడు శ్రీవాస్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం 'రామబాణం'.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో ప్రముఖ నటుడు జగపతిబాబు విలక్షణ పాత్రలో కన్పించనున్నారు. మే 5న ఈచిత్రం విడుదల సందర్భంగా జగపతిబాబుతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..



# నాకు డబ్బు ప్రాధాన్యత కాదు.. పాత్ర ముఖ్యం..

**'రామబాణం' కథ ఒప్పుకోవటానికి కారణం?**

ఇపుడసీన హారర్, యాక్షన్, థ్రిల్లర్స్ ఎక్కువగా వస్తున్నాయి.. ఫ్యామిలీ డ్రామా వచ్చి చాలా కాలమైంది.. అలాగే గోపీచంద్, శ్రీవాస్, నేను కలిసి లక్ష్యం మూవీ చేశాం. ఇది మెయిన్ ఎట్రాక్షన్.. అలాగే రామబాణం లో అన్నదమ్ముల కాన్సెప్ట్ అద్భుతంగా కుదిరింది.. గతంలో చేసిన శివరామరాజు కూడ అన్నదమ్ముల కథే. ఈసినిమా చూసి విడిపోయిన కొన్ని కుటుంబాలు కలిశాయి.. రామబాణం కూడ చాలా మంచి ఉద్దేశ్యంతో చేసిన సినిమా.. సింగిల్ సెన్సార్ కట్ లేకుండా హాయిగా ఓ మంచిసినిమా చూశామనే అనుభూతిని కల్గిస్తుంది రామబాణం.

**జగపతిబాబు పాత్ర బావుండాలని హీరోలు కూడ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కదా.. ఆ కోణంలో చూసుకుంటే రామబాణంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇప్పటి వరకు దాదాపు 70కి పైగా క్యారెక్టర్ రోల్స్‌చేశాను.. అయితే ఇందులో చెప్పుకోవటానికి ఏడెనిమిది సినిమాలే ఉన్నాయి.. కొన్ని సరిగ్గా వాడుకోలేదని చెప్పాలి.. రామబాణంలోగోపీచంద్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి.. అన్నదమ్ముల కథ కావాలి.. ఇద్దరి పాత్రలు పండితేనే సినిమా ఆడుతుందని గోపీచంద్ కచ్చితంగా ఉన్నారు. అది క్లైమాక్స్‌లో తెలుస్తుంది.. ఈ విషయంలో గోపీచంద్‌ను మెచ్చుకోవాలి.. సెంటిమెంట్ తగ్గిపోయిన రోజుల్లో ఇలాంటి కథలు రావటం చాలా అవసరమని నా భావన.

**నెగిటివ్ రోల్స్ బలంగా చేస్తున్న సమయంలో మళ్లీ పాజిటివ్ రోల్స్ వైపు రావటానికి కారణం?**

నేను యాక్టర్‌ని.. అందులోనూ డైరెక్టర్ యాక్టర్‌ని, డైరెక్టర్‌కి ఏం కావాలో వాళ్ల కళ్లతో చూస్తే అర్ధమవుతుంది. ఆ ఫీల్ వచ్చినపుడు పెర్ఫామెన్స్ కూడ బాగుంటుంది.. ఇపుడు మంచి డైరెక్టర్లు ఉన్నారు. కొన్నిటికి కాంబినేషన్ కుదురుతుంది..

**అన్నీ న్యూక్లియర్ ఫ్యామిలీలు అయిపోతున్నాయి? ఫ్యామిలీ కథలు జనాలు చూడటం లేదనే అభిప్రాయం కూడ ఉంది.. ఇలాంటి సమయంలో రామబాణం రావటం ఎలా అన్పిస్తోంది?**

రామబాణం గొప్పదనం అదే.. ఇపుడు సెంటిమెంట్ తగ్గిపోయింది. నెగిటివిటీ పెరిగిపోయింది.. సినిమా ఎంత క్రూరంగా ఉంటే అంత బాగుంటుంది.. ఆందుకే నేను సక్సెస్ అయ్యాను (నవ్వుతూ).. అయితే అంత నెగిటివిటీలో కూడ పాజిటివిటీ ఉందని చెప్పటానికి వస్తుంది రామబాణం.

**ఖుష్బూగారితో కలిసి పనిచేయటం ఎలా అన్పించింది?**

ఖుష్బూకి నాకు స్నేహం చిన్నప్పటి నుంచి ఉంది.. కానీ ఎపుడూ సినిమా చేయటం కుదరలేదు.. తనుమంచి కంఫర్టబుల్ ఆర్టిస్టు.. తనతో కచ్చితంగా మళ్లీ మళ్లీ వర్క్‌చేస్తా..

**ఇపుడు ఏదైనా పాత్ర నచ్చకపోతే నో చెప్పగలుగుతున్నారా?**

కాంబినేషనన ఉంటే చాలు.. సెట్ ప్రాపర్టీగా కావాలనుకునే పాత్రలు చేయటం లేదు. ఒక రిచ్‌నెస్ కావాలి.. జగపతిబాబు ఉన్నాడు. పెట్టేయండనే సినిమాలకు నేను రాను.. గతంలో అలాంటివి తప్పక చేశాను.. కానీఇపుడు అలాంటి వాటికి నో చెబుతున్నా.

**బాలీవుడ్ వలన మైలేజ్ వస్తుందా?**

వందశాతం వస్తుంది.. అందులో సల్మాన్‌ఖాన్‌తో చేసిన సినిమాతో డౌట్ లేకుండా వచ్చింది.. ఇపుడు బాలీవుడ్ నుంచి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

**మీ సెకండ్ ఇన్నింగ్స్‌లో మార్కెట్, స్టార్‌డమ్ పెరిగాయి కదా.. ఎలా అన్పిస్తోంది?**

నా జీవితమే పెరిగింది. (నవ్వుతూ).. ఈ ఫేజ్ అన్ని రకాలుగా బావుంది.. హీరో అనేది పెద్ద బాధ్యత.. ఇపుడా ఒత్తిడి లేకపోవటంతో దర్శకుడు కోరుకునే పెర్ఫామెన్స్ డెలివరీ చేయటం ఇంకా సులువవుతుంది..

**సెకండ్ ఇన్నింగ్స్‌లో మీకు బాగా నచ్చిన పాత్ర?**

లెజెండ్‌లో చేసిన పాత్ర.. అది అన్‌బిలీవిబుల్ క్యారెక్టర్. తర్వాత అరవింద సమేత.. రంగస్థలం కూడ తృప్తినిచ్చాయి.

**రామబాణంలో ఆర్గానిక్ ఫుడ్ అనే పాయింట్ ఉంది.. మీరు ఆర్గానిక్ ఫుడ్ ఇష్టపతారు దాని గురించి?**

ఆర్గానిక్ ఫుడ్ అనేది లేదు.. మనం తినే రైస్‌లో కూడ లేదు.. చద్దన్నం యుఎస్‌లో కూడ హెల్తీఫుడ్.. ఆ సెన్స్ వస్తుంది.. కానీ ఎవరూ సరిగా ఫాలో కావటం లేదు.. నాకు చద్దన్నం, పప్పుచారు అన్నం చాలా ఇష్టం.. ఇప్పటికీ అదే తింటాను.

**సముద్రం అనే వెబ్‌సిరీస్ అనుకున్నారు కదా.. ఏమైంది?**

మెటీరియల్ షూట్ చేశాం. కానీ మేం అనుకున్నట్టు రాలేదు.. దీంతో నా లైబ్రరీలోనే ఉంచేశాను.. అలాంటి కంటెంట్ తీసే సెన్సిబులిటీ ఉన్న దర్శకుడు దొరికినపుడు దాని గురించి ఆలోచిస్తాను.

**చిన్న సినిమాలు, యువదర్శకులు మిమ్మల్ని అప్రోచ్ అవ్వాలంటే వారి కోణం ఎలా ఉంది?**

చిన్న సినిమా అనేది ఉండదు. సినిమా హిట్ అయితే పెద్ద సినిమా అవుతుంది.. కలర్‌ఫోటో, కేరాఫ్ కంచరపాలెం, బలగం సినిమాలు చూశాను.. నాకు చాలా నచ్చాయి.. అందులో నేను నేను అనే బాధ కూడ ఉంది.. అయితే నేను చిన్న సినిమాలు చేయను, వారికి అందనని ఫిక్స్ అయిపోయారు. రెండూ తప్పే... నాకు డబ్బు ప్రాధాన్యత కాదు.. పాత్ర సినిమా ముఖ్యం.. నాకు రెమ్యూనరేషన్ కంటే ప్యాషన్ ముఖ్యం.

**చాలా పాత్రలు చేశారు కదా.. ఇంకా చేయాలనుకునే పాత్ర ఉందా?**

నాకు గాడ్‌ఫాదర్ లాంటి పాత్ర చేయాలని ఉంది.. అలాగే 'గాయం'కు మరోస్థాయిలో ఉండే పాత్ర చేయాలని ఉంది.

# 'భువన విజయమ్' రిలీజ్ డేట్

సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెల కిశోర్, ధనరాజ్ ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు యలమంద చరణ్ దర్శకత్వంలో హిమాలయ స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా బ్యానర్లపై కిరణ్, వి ఎస్కే నిర్మిస్తున్న చిత్రం భువన విజయమ్. ఈ చిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇప్పటికే టీజర్, థీమ్‌సాంగ్ బర్త్ ఆఫ్ భువన విజయమ్. సినిమాపై ఆసక్తిని పెంచాయి... తాజాగా మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు.. మే 12న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. శ్రీమతి లక్ష్మి సమర్పిస్తున్నారు.శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు..



# పదేళ్ల కష్టం 'బలగం'తో ఫలించింది: సంజయ్ కృష్ణ



పదేళ్ల కష్టం బలగం సినిమాతో ఫలించిందని యాక్టర్ సంజయ్ కృష్ణ అన్నారు. ఆయన ఇండస్ట్రీ లోకి ఎలా వచ్చారో ఆయన మాటల్లోనే.. మే 5న ఆయన పుట్టిన రోజు సందర్భంగా సంజయ్ కృష్ణ చిట్‌చాట్... బలగంలో నటించి సక్సెస్ సాధించాను.. ఇంటర్ వరకు నా ఎడ్యుకేషన్ అంతా విజయవాడలోనే జరిగింది.. తర్వాత హైదరాబాద్‌లోని అరోరా డిగ్రీ కళాశాలలో చదివాను.. తర్వాత అమెరికాలో ఎంబిఎ పూర్తి చేశాను.. ఇండియాకు వచ్చి ఎల్‌ఎల్‌బి చేశాను.. ఇక్కడకు వచ్చాక సినిమాల్లో ట్రై చేశా.. ఆడిషన్స్‌కువెళ్లి అక్కడ రూ.50, 000 పోగొట్టుకున్నాను.. తర్వాత 2013లో రిలీజ్ అయిన కాలిచరణ్ మూవీలో అవకాశం వచ్చింది. తర్వాత సాగర్‌కి చంద్ర పరచయం అవ్వటంతో అప్పట్లో ఒకడుండేవాడు అనే సినిమాలో మంచి క్యారెక్టర్ దొరికింది.. అది నాకు ప్లస్ అయ్యింది. తర్వాత కాటమరాయుడు లో చేశాను.. అలా 32 సినిమాల్లో నటించాను. ఆచార్య, గని, అఖండ, భీమ్లానాయక్ చిత్రాల్లో నేనున్నాను.. దీంతో ఇక సెట్ అయ్యింది. బ్రేక్ వచ్చేసింది అనుకున్నా.. కానీ మళ్లీ ఇంట్రడక్షన్ చేసుకోవాల్సి వచ్చేది.. ఆశలు వదులుకుని ఆల్‌రెడీ చదువుతున్నాను.. కాబట్టి ఏడాది నుంచి అడ్వకేట్ ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో బలగం రావటం జరిగింది.. అది పెద్ద హిట్ కావటంతో యాజ్ ఎ యాక్టర్ నాకది సక్సెస్.. ఇన్నేళ్ల కష్టం ఇపుడిలా సక్సెస్ వచ్చింది.

న్యూ ఫొటో లుక్: నిఖితా శర్మ



# విజయ్ దేవరకొండ కొత్తచిత్రం ప్రారంభం



విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి ఓచిత్రాన్ని రూపొందించ నున్న సంగతితెలిసిందే. విజయ్ దేవరకొండ కెరీర్‌లో 12వ చిత్రంగా తెరకెక్కనున్న ఈచిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్.నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో అంగరంగ వైభవంగా జరిగింది.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధినేత ఎస్.రాధాకృష్ణ (చినబాబు) తన చేతులమీదుగా స్క్రిప్టును యూనిట్‌కు అందజేశారు.. తొలి సన్నివేశానికి ప్రగతి ప్రింటర్స్ ఎండి పరుచూరి మహేంద్ర కెమెరా స్విచ్చాన్ చేయగా, హానరరీ కౌన్సిల్ జనరల్ ఆఫ్ సౌత్ కొరియా చుక్కపల్లి సురేష్ క్లాప్ ఇచ్చారు. అభిమానులు, ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రాన్ని అందిస్తామని యూనిట్ నమ్మకంగా చెబుతోంది.. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్.అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానుంది.

# ఆ లోటుని 'రామబాణం' భర్తీ చేస్తుంది: దర్శకుడు శ్రీవాస్

లక్ష్యం,లౌక్యం వంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత మాచో స్టార్ గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'రామబాణం'.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత... గోపీచంద్ సరసన డింపుల్ హాయతి నటిస్తోంది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా దర్శకుడు శ్రీవాస్ మీడియాతో మాట్లాడారు.



**'రామబాణం' ట్రైలర్ చూస్తుంటే మీ స్టయిల్‌లో మాస్ స్టైలిష్ యాక్షన్ కన్పిస్తోంది.. ఇప్పటి ప్రేక్షకుల ట్రెండ్‌కు తగ్గ అంశాలు ఇందులో ఎలా ఉండబోతున్నాయి?**

గోపీచంద్‌గారు నేను కలిసి మళ్లీ సిఇమా చేయాలని అనుకున్నపుడు ఒక మంచి యాక్షన్ సినిమా చేయాలని అనుకున్నాను.. అయితే లక్ష్యం, లౌక్యం ఫ్యామిలీఆడియెన్స్‌తో పాటు మాస్ క్లాస్ అందరూ లైక్ చేసిన కథలు, మళ్లీ కలిసి చేస్తున్నపుడు మన నుంచి ప్రేక్షకులు అలాంటి సినిమా కోరుకుంటారు.. అని గోపీచంద్‌గారు నేను భావించాం... ఆయనకి ఉండే యాక్షన్, ఎమోషన్స్ అన్నీ చక్కగా కుదిరేలా అదే సమయంలో మంచి ఉద్దేశ్యం ఉన్న కథ చేయాలని అనుకున్నాం.. అన్నదమ్ముల అనుబంధం మీద ఓ కొత్త పాయింట్ దొరికతే దాన్ని అన్ని ఎమోషన్స్ ఎలిమెంట్స్ ఉన్న కథ చేయటం జరిగింది.

**ఈసినిమాకు మొదట లక్ష్యం 2 అనే టైటిల్నుఉ అనుకున్నారట.. బాలకృష్ణగారు రామబాణం టైటిల్‌ను సూచించారని విన్నాం?**

గోపీచంద్, జగపతిబాబు గారు మళ్లీ కలిసి చేస్తున్నారు కాబట్టి కొన్ని రోజ్ఉలు లక్ష్యం2 అని వర్కింగ్ టైటిల్ అనుకున్నాం. అయితే ఈసినిమా వచ్చి చాలా ఏళ్లు గడిచింది. మళ్లీ ఆ కథకు సీక్వెల్ అనుకునే ఛాన్స్ ఉంది కాబట్ట ప్రత్యామ్నాయం చూశాం..

**ఆర్గానిక్ ఫుడ్ అనేది చాలా పెద్ద సబ్జెక్టు కదా.. దాని మూలాల్లోకి వెళ్లారా?**

ఆర్గానిక్ ఫుడన పాయింట్‌ను కథకు ఎంత అవసరమో అంత వాడాం.. ఏ కథ చేయాలన్నా కాన్‌ఫ్లిక్ట్ కావాలి.. కాన్‌ఫ్లిక్ట్ గురించి ఆలోచించినపుడు కరోనా తర్వాత జనాల్లో ఫుడ్‌పై అవగాహన పెరిగింది.. దాని రిలేట్‌గా పెడితే ఇంకా కనెక్టింగ్‌గా ఉంటుందని అన్పించింది.. ఆర్గానిక్ ఫుడ్ పెద్ద సబ్జెక్టు.. ఈసినిమా కథకు ఎంత కావాలో అంతవరకు చెప్పాం.

**ప్రేక్షకుల అభిరుచి మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతున్న సమయంలో రామబాణం లాంటి కథలు చేయటం రిస్క్‌అన్పించలేదా?**

హారర్, డార్క్, రగ్గడ్ మూవీస్ విడుదలై విజయం సాధిస్తే.. అందరూ అవే సినిమాలు చూస్తారని అనుకుంటాం కానీ, నాకున్న అనుభవం అవగాహన ప్రకారం.. కటుంబం అంతా కలిసి వెళ్లి చూడటానికి ఒక మంచి సినిమా కావాలి.. అందరూ కూర్చుని హ్యాపీగా చూసే సినిమా అవసరం.. ఫ్యామిలీ అంతా కూర్చుని చూసే సిఇమా రావటం లేదనే వెలితి ఎపుడూ ఉంటుంది. ఆ వెలితిని రామబాణం భర్తీచేస్తుంది.

**మీరు ఎక్కువ ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న చిత్రాలు చేస్తారు కదా.. ఇది మీ సేఫ్ జోన్ అని భావిస్తారా?**

ఫ్యామిలీ ఎమోషన్స్ తీయటం అంత తేలిక కాదండి.. అది సేఫ్‌జోన్ జోనర్ కూడా కాదు.. హారర్, థ్రిల్లర్స్ యాక్షన్, కొరియన్, ఇంగ్లీషు చిత్రాలు చూసి ప్రేరణ పొందే అవకాశం ఉంది. కానీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ అలా కాదు. కథ పాత్రలు మన జీవితం నుంచి రావాలి.. మనం నిత్యం చూసే పాత్రలోనే కొత్తదనం చూపించటం అంత తేలిక కాదు. నేను ఇలాంటి తరహాసినిమాలు చేయటానికి నేను వచ్చిన నేపథ్యం కారణం కావచ్చు. అలాగే ఇలాంటి చిత్రాల్లో నాకు ప్రేక్షకుల నుంచి ఆదరణ లభించింది.. అయితే దర్శకుడిగా అన్ని రకాల చిత్రాలు చేయటానికి సిద్ధం

**సొంత కథ, బయటి కథ ..ఈ రెండింటిలో ఏది చేయటానికి ఇష్టపడతారు?**

నేను రెండూ చేయగలను... దాసరి గారిలా సొంతగా కథ రాసుకుని డైరెక్టు చేయగలను. అలాగే రాఘవేంద్రరావుగారిలా ఎవరైనా మంచి పాయింట్ చెబితే దాన్ని స్క్రిప్టుగా మలచుకోగలను.. అయితే రెడీమేడ్‌గా ఉన్న మంచి కథలను ఎంచుకుని దర్శకత్వంవైపు ఎక్కువ దృష్టి పెట్టాలనేది నా వ్యక్తిగత అభిప్రాయం.

**పాన్‌ఇండియా సినిమాలు చేసే ఆలోచన ఉందా?**

మనం చేసేసినిమా పాన్‌ఇండియా వెళ్లాలి కానీ,, పాన్‌ఇండియా సినిమా అనుకుఇ చేస్తే కుదరదని నా అభిప్రాయం.

**గోపీచంద్‌తో రెండు సినిమాలుచేశారు కదా.. ఆ అనుబంధం రామాబాణంలో ఎంత హెల్ప్ అయ్యింది?**

గోపీచంద్‌గారి బాడీ లాంగ్వేజ్‌పై ముందే ఒక అవగాహన ఉంది.. ఆయనకి ఎలాంటి సీన్స్ నప్పుతాయనేది స్క్రిప్ట్‌లెవల్‌లోనే ఫిల్టర్ అయిపోతాయి.. తర్వాత వర్క్ చేయటం చాలా తేలికగా ఉంటుంది.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతల గురించి?**

రామబాణం లాంటి సినిమాలు గ్రాండ్ స్కిల్ చేయాలని అనుకున్నపుడు కథను అర్థం చేసుకుని అన్నీ సమకూర్చే నిర్మాతలు కావాలి.. రామబాణం సినిమా ఇంత గ్రాండ్‌గా రావటానికి కారణం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌గారు.. వివేక్‌గారు. ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. రామబాణం చూస్తున్నపుడు ప్రేక్షకులకు ఫుల్‌మీల్స్‌లా ఉంటుంది.. ఈ సమ్మర్‌కి ప్రేక్షకులకు మంచి అనుభూతి ఇస్తుంది.



'నాంది'తో విజయవంతమైన చిత్రాన్ని అందించిన హీరో అల్లరి నరేష్.. దర్శకుడు విజయ్ కనకమేడల మరో యూనిక్ ఇంటెన్స్ మూవీ ఉగ్రంతో రాబోతున్నారు.. ఈచిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్‌పెద్ది నిర్మించారు. మిర్నా మీనన్ హీరోయిన్‌గా నటించింది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో హీరో 'అల్లరి' నరేష్ మీడియాతో మాట్లాడారు.

# 60 సినిమాలు అద్భుతమైన ప్రయాణం..

**'ఉగ్రం'పై చాలా నమ్మకంగా కన్పిస్తున్నారు?**

అవునండీ... చాలా నమ్మకంగా ఉన్నాను.. ఉగ్రం సిఇమా చూసిన తర్వాత ప్రతి క్రాఫ్ట్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు.. శ్రీచరణ్ దాదాపు రెండున్నర నెలలు కష్టపడి చాలా కొత్త సౌండ్ చేశాడు.. అలాగే బ్రహ్మకడలి సిద్ ఎడిటర్ ప్రసాద్, అబ్బూరి రవిగారు ఇలా అందరం కలిసి టీం వర్క్‌చేశాం.. నాంది తర్వాత టీం అందరిపై అంచనాలు పెరిగాయి.. ఆ అంచనాలు అందుకోవటం కోసం పదింతలు కసిగా పనిచేశాం..

**'నాంది', మారేడుమిల్లి, ఉగ్రం మూడు సిరియస్ కథలే చేశారు కదా.. అదే జోనర్‌లో వెళ్లాలని అనుకుంటున్నారా?**

నాందికి ముందు రచయితలు నన్ను దృష్టిలోపెట్టుకుని ఒక తరహా కతలు రాసేవారు. మహర్షి తర్వాత ఇలాంటి సినిమాలు కూడ చేయగలను అని కొత్త కథలు రాయటం మొదలుపెట్టారు.. ఉగ్రం తర్వాత మరిన్ని కొత్త కథలు రాస్తారనే నమ్మకం ఉంది..

**కామెడీ పాత్రలు సునాయాసంగా చేశారు కదా..యాక్షన్ రోల్ చేయటం సవాల్‌గా అన్పించిందా?**

కామెడీ చేయటం చాలా కష్టం.. కామెడీ చేసేవారు ఏదైనా చేయగలుగుతారు.. రంగమార్తాండలో బ్రహ్మానందంగారు, విడుదలలో సూరి అని అందరూ వెల్‌కమ్ చేశారు. ఇపుడు ట్రెండ్ మారుతోంది.. ఉగ్రం విషయానికొస్తే దర్శకుడు విజయ్ నా ప్లస్సుల కంటే మైనస్సులు ముందుగా చెప్పేశాడు.. పోలీసు పాత్రకు నా ఎత్తు పొడుగు ఓకే. అయితే నా కంటే ఎత్తు తక్కువ ఉన్న వాళ్లతో చేసినపుడు నేను ఒంగి మాట్లాడతానని, వరుసగా కామెడీ సినిమాలు చేయటం వలన వీటన్నిటినీ అధిగమించాలని ముందే వివరంగా చెప్పాడు.. చాలా జాగ్రత్తలు తీసుకుని కంట్రోల్ చేసి ఉగ్రం చేశాను.. క్రిష్‌గారి నమ్మకంతో గమ్యం వచ్చింది. సముద్రఖని గారి నమ్మకంతో శంభో శివ శంభో వచ్చింది. ఇపుడు విజయ్ నమ్మకంతో నాంది, ఉగ్రం వచ్చాయి. దర్శకుడు నమ్మితే రిజల్ట్ వేరేలా ఉంటుంది.. ఇంత ఇంటెన్స్ రోల్ చేస్తానని కలలో కూడ అనుకోలేదు. ఈ క్రెడిట్ అంతా విజయ్‌కి వెళుతుంది.

> నాన్నగారి పేరు కాపాడుకుంటే చాలు.. పరిశ్రమలో వివాదాల జోలికి వెళ్లొద్దు.. ఎవరి గురించి చెడుగా మాట్లాడొద్దని ఆయన చెప్పారు.. నాన్నగారు చెప్పినట్టు నా పని తప్ప నాకు మరో ఆలోచన లేదు.

**ఈచిత్రంలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

ఇందులోమూడు వేరియేషన్స్ ఉండే పాత్రలో కన్పిస్తాను. ఐదేళ్ల టైం లిమిట్‌లో జరుగుతుంది.. ఎస్ ఐ శిక్షణ ఉండగా, ఒక అమ్మాయిని ప్రేమించటం, తర్వాత పెళ్లి , ఒక కూతురు ఉంటుంది.. పెళ్లి తర్వాత బరువు పెరుగుతారని నా బరువు కూడ కాస్త పెంచాడు విజయ్ (నవ్వుతూ), మొదట సిఐ, తర్వాత ఎస్‌ఐ, చివర్లోషార్ట్ హెయిర్ పాత్ర చేయటం జరిగింది.

**యాంగ్రీ మ్యాన్ పాత్రలో కూడ మిమ్మల్ని ప్రేక్షకులు ఇష్టపడుతున్నారని అర్థమవుతోంది. ఎలా అన్పిస్తోంది?**

ప్రేక్షకులు ఎక్కడా ఒక్క నెగిటివ్ కామెంట్ కూడ చేయలేదు. ఒక్కసారి యాక్షన్‌లోకి మారినపుడు నాకూ ఓ చిన్న భయం ఉండేది.. కానీ ప్రేక్షకులు పాత్రకే కనెక్ట్ అయ్యారు. నిజాయితీని చూశారు. ఇందులోయాక్షన్ కూడ సహజంగానే చేయటం జరిగింది.

**హీరోయిన్ మిర్నా ఎంపిక ఎవరి ఛాయిస్?**

విజయ్‌దే... ఇందులో చాలా కష్టమైన ఒక సన్నివేశం ఉంది.. అందులో కోసం, ఏడుపు , బాధ ఇలా అన్నీ కన్పించాలి.. ఆ సీన్ ఆడిషన్‌ని చాలా చక్కగా చేసింది..

**యాక్షన్ సీన్స్ చేయటం ఎలా అన్పించింది?**

ఇది వరకూ యాక్షన్ సీన్స్‌చేశాను. అవి కామెడీగా ఉంటాయి..నాకు రోప్, ఫైట్లు కొత్త కాదు.. అయితే ఇందులో ఎమోషన్ కొత్త ఫైట్లు కోసం రిహార్సల్స్ చేయటం కలిసొచ్చింది.. యాక్షన్ సీన్స్ అన్నీ డూప్ లేకుండా చేశాను..

**మీకు ఇది 60వ చిత్రం.. ఈ ప్రయాణం ఎలా అన్పిస్తోంది?**

ఇది అద్భుతమైన ప్రయాణం.. ఎత్తుపల్లాలు ఉన్నాయి... గెలుపు, ఓటములని ఎలా బ్యాలెన్స్ చేసుకోవాలో నేర్చుకున్నాను. 60 సినిమాలు చేయటం అంత సులభం కాదు. ప్రేక్షకుల ఆదరణ వలనే ఇది సాధ్యపడింది.. ఈ ప్రయాణంలో బాపుగారు, విశ్వనాథ్‌గారు, పెద్ద వంశీ, కృష్ణవంశీ గారు లాంటి లెజెండరీ దర్శకులతో పనిచేసే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నా..

**ఇవివి గారి వారసత్వాన్ని మీరు ఎలా కంటిన్యూ చేయాలని అనుకుంటున్నారు?**

ఆయన్ని మించి చేయటం కష్టం. ఆయన పేరు కాపాడుకుంటే చాలు.. పరిశ్రమలో వివాదాల జోలికి వెళ్లొద్దు.. ఎవరి గురించి చెడుగా మాట్లాడొద్దని ఆయన చెప్పారు.. నాన్నగారు చెప్పినట్టు నా పని తప్ప నాకు మరో ఆలోచన లేదు.

**ఇవివిలో సినిమాలు చేసే ఆలోచన ఉందా?**

ఉంది. ఆ బ్యానర్‌లో నాన్నగారి మార్క్ సినిమాలు చేయాలి..అలాంటి కథలు కోసం ఎదురుచూస్తున్నాను. కథ దొరికితే నేనే నిర్మాణం చేస్తాను. దర్శకత్వం చేసే ఆలోచన ఉంది. కానీ ఇపుడు కాదు దానికి చాలా సమయం ఉంది.. నేను దర్శకత్వం చేస్తే మాత్రం ఆందులోనటించను.

**ఉగ్రం 2 ఉంటుందా?**

లేదండీ.. కానీ నరేష్ విజయ్ 3 మాత్రం ఉంటుంది.. దానికి ఒక లుక్ కూడ అనుకున్నాం. వచ్చే ఏడాది అది జరగొచ్చు.ఈ సినిమా తర్వాత ఒక కామెడీ సినిమా చేస్తున్నాను.. కామెడీ వదలటం లేదు.నేను ఆడా ఉంటా,, ఈడా ఉంటా.. (నవ్వుతూ)

**కొత్త సినిమా విశేషాలు?**

నేను ఫరియా అబ్దుల్లా కలిసి ఒక సినిమా చేస్తున్నాం.. సబ్బుగారి దర్శకత్వంలోసినిమా చేస్తు న్నా. జెండా అనే కథను కొనుకున్నాను.. నేనే నిర్మాతగా చేస్తాను.. దర్శకుడు పేరు ఖరారు కాలేదు.

# 26న నరేష్, పవిత్ర లోకేష్ 'మళ్లీ పెళ్లి'



నవరసరాయ డాక్టర్ నరేష్ వికె. గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి.. హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది.. యూనిక్ కథతో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ కథానా యిక... మెగా మేకర్ ఎంఎస్ రాజు రచన, దర్శకత్వం వహిస్తున్నారు. విజయకృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా దీన్ని నిర్మిస్తున్నారు. తాజాగా బుధవారం మేకర్స్ సినిమా విడుదల తేదీని ప్రకటించారు.. మళ్లీ పెళ్లి వేసవిలో మే 26న విడుదల కానుంది.. విడుదల తేదీ పోస్టర్‌లో నరేష్,పవిత్ర లోకేష్ తమ అనురాగబంధాన్ని పంచుకునానరు.. పోస్టర్‌లో ఒకరినొకరు ప్రేమగా కౌగిలించుకుంటూ కన్పించారు. సురేష్ బొబ్బిలి, అరుల్‌దేవ్ కలిసి ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. జయసుధ, శరత్‌బాబు కీలక పాత్రల్లో కన్పించనున్నారు.. వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం, యుక్త, ప్రవీణ్ యండమూరి, మధు తదితరులు నటిస్తున్నారు.

# పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో 'అధర్వ'



ప్రేక్షకుల ముందుకు త్వరలో 'అధర్వ' చిత్రం రాబోతోంది.. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యువ హీరో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా నటీనటులుగా తెరకెక్కుతున్న కొత్త చిత్రమిది.. డిఫరెంట్ కాన్సెప్ట్ టచ్ చేస్తూ క్రైమ్ థ్రిల్లర్ మూవీగా రూపొందుతున్న ఈసినిమాకు మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తు న్నారు. సుభాష్ నూతలపాటి నిర్మాత బాధ్యతలు చేపట్టారు.. విజయ్, ఝాన్సీ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహారిస్తున్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రస్తుతం చివరి దశలోఉన్నాయి. జూన్‌లోఈచిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు.

## మోడీ నిరంకుశ పాలనతో రాష్ట్రానికి ముప్పు

పలాస, మే 3 ప్రభాతవార్త

మోడీ నిరంకుశ పాలనతో రాష్ట్రానికి ముప్పు అని, అరెస్టలతో ఉద్యమాలను ఆపలేరని, విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం పోరాటం ఆపేది లేదని, వైసీపీ ప్రభుత్వం కూడా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటానికి మద్దతు ఇవ్వాలని వామపక్షాల నాయకులు అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణకై రాస్తారోకోలకు పరిరక్షణ కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఎవ్వరినీ పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం వామపక్ష పార్టీల నాయకులను ముందస్తు అరెస్టలను చేయడం సరైనది కాదని వామపక్షాల నాయకులు చాపర వెంకటరమణ, మద్దిల రామారావు, ఎన్.గణపతి, సిహెచ్.వేణుగోపాల్, వంకల మాధవరావులు విమర్శించారు. వీరిని 2వతేదీ రాత్రి నుంచే అరెస్టలు చేశారు. వీరు పలాస, కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లలో పత్రికల వారితో మాట్లాడుతూ దేశాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం గుండు గుత్తగా అమ్మేస్తుందని, దానిని ఆపాలని డిమాండ్ చేస్తూ పోరాడుతున్న నాయకులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టలు చేయడం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు ఈ ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదా ప్రజలకు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చర్యలపై అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంఘాలతో కలిసి పోరాడాలని, లేకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## సిఎం జగన్‌ను గౌరవప్రదంగా కలిసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, మే 3 ప్రభాతవార్త

రూ.2592 కోట్లతో భోగాపురం అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి శంకుస్థాపన చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విజయనగరం జిల్లా భోగాపురం విచ్చేసినందున, పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డిశాంతి హెలిప్యాడ్ వద్ద గౌరవప్రదంగా కలిశారు. ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు తాగునీరు అందజేయుటకు 265 కోట్ల రూపాయలు మంజూరు చేసినందున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి పనులను గూర్చి చర్చించారు.

## కంచమ్మతల్లి దేవాలయంకు ప్రహరీ నిర్మాణం

కంచిలి, మే 3 ప్రభాతవార



కంచిలి మండల ప్రజల ఆరాధ్యదైవం కంచమ్మతల్లి అమ్మవారి దేవాలయంకు ప్రహరీ శంకుస్థాపన జరిగింది. బుధవారం కంచమ్మతల్లి దేవాలయం ప్రాంగణంలో 16లక్షల రూపాయలతో నిర్మించబడుతున్న ప్రహరీగోడకు దాత విజయ్‌కుమార్ అగర్వాలా దంపతులచే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కంచమ్మతల్లి దేవాలయం అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి భారీగా విరాళాలు అందజేస్తున్నారు. కంచమ్మతల్లి దేవాలయం పూర్వ చైర్మన్ జగదీష్‌పట్నాయక్, ప్రస్తుత చైర్మన్ మద్దిల ఆనంద్ కమిటీ సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి కోసం నడుం కట్టారు. ఇప్పటికే అమ్మవారికి బంగారు నగల కోసం నగదును విరాళాల ద్వారా బ్యాంక్ ఖాతాల ద్వారా భారీగా చెల్లిస్తూ భక్తులు స్పందిస్తున్నారు. ఇంకా దాతలు ముందుకొస్తే ఆలయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చైర్మన్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,పూజార్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీపీ దేవదాసు జన్మదిన వేడుకలు



కంచిలి, మే 3 ప్రభాతవార్త

కంచిలి మండలం ఎంపీపీ పైల దేవదాసురెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ దేవదాసురెడ్డికి చెందిన రైస్‌మిల్లులో కంచిలి మండలం నుంచి వివిధ పార్టీల నాయకులు, అధికారపార్టీ నాయకులు వందలాది మందిగా తరలివచ్చి అభినందనలు తెలిపారు. దేవదాసు ఎంపీపీ అయిన తర్వాత కంచిలి మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పలువురు పేర్కొన్నారు. దేవదాసురెడ్డి ఎన్నో జన్మదినవేడుకలు జరుపుకోవాలని, ఉన్నత పదవులు స్వీకరించాలని పలువురు పేర్కొన్నారు.

## బేతాళపురం గ్రామంలో మానమ్మకం నువ్వే జగనన్న

మందస, మే 3 ప్రభాతవార్త



బేతాళపురం గ్రామంలో 6వ రోజు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో జగనన్నే మన భవిష్యత్తు అంటూ గ్రామంలో ఉన్న ప్రతి గడపగడపకు వెళ్లి వాళ్ల అనుమతితో స్టిక్కర్లు అతికించి ప్రజామద్దతు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, ఎంపీటీసీ వాసు, కన్వీనర్లు తాడల దామోదర్, జుత్తు పాపారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జుత్తు నారాయణ,గృహసారథులు, పార్టీ ముఖ్య నాయకులు కీలు మోహనరావు, మడియా రుషి, తాడల అప్పలస్వామి, తిమ్మల గణేష్, బైపల్లి రామారావు, మడియా సూర్యం పాల్గొన్నారు.

## హెచ్‌ఎంలు తప్పనిసరిగా పాఠశాలలో అందుబాటులో ఉండాలి



మందస, మే 3 ప్రభాతవార్త

ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనబడి, నాడునేడు పేజ్ 2 పరిశీలన కొరకు తప్పనిసరిగా పాఠశాల యందు ఉండాలని మండల విద్యాశాఖాధికారి మణ్రిపాటి లక్ష్మణరావు తెలిపారు. సరిపురం, బుడారిసింగి, కృష్ణపురం, పాతకోట పాఠశాలను సందర్శించిన మణ్రిపాటి లక్ష్మణరావు నాడు నేడు ఫేజ్ 2 పనులు జూన్ మొదటి వారంలో పూర్తవ్వాలని ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. జిల్లాస్థాయి మరియు రాష్ట్రస్థాయి అధికారులు ఏ క్షణంలో అయినా ఆకస్మిక తనిఖీలు. పర్యటనలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారితో పాటు నోడల్ ప్రధానోపాధ్యాయులు సత్యం మరియు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్‌గా పరపటి చెంచమ్మ

సంతబొమ్మాళి, మే 3 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి ఎఎంసి చైర్మన్ పదవి కోసం ఎందరో పోటీ పడినా చివరికి రెడ్డి సామాజికవర్గానికి చెందిన పరపటి చెంచమ్మకే అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవి వరించింది. ఎప్పటి నుంచో ఎఎంసీ చైర్మన్ పదవి రెడ్డి సామాజిక వర్గం ఆశించినా దక్కలేదు. చివరికి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ గట్టి పట్టు పట్టడంతో సంతబొమ్మాళి మండలం మేఘవరం పంచాయతీకి చెందిన సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకులు పరపతి మీనకేతన్‌రెడ్డి భార్య పరపటి చెంచమ్మ అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వీరికి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాస్‌కు కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ కమిటీ చైర్మన్ భర్త పరపటి మీనకేతన్‌రెడ్డి గత అనేక సంవత్సరాలుగా పార్టీ కోసం విశేష సేవలు అందించారని అన్నారు. ప్రస్తుతం చెంచమ్మ కోడలు పరపటి సునీతరెడ్డి మేఘవరం సర్పంచ్‌గా ఉన్నారు. ఈ సందర్భంగా సభ్యులందరూ మార్కెట్ కమిటీకి పేరు తెచ్చేలా కృషి చేయాలని దువ్వాడ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో నందిగాం మాజీ ఎంపీపీ ఎర్ర చక్రవర్తితో పాటు మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి క్షేత్ర సహాయకులకు నియామక పత్రాలు అందజేత



కొత్తూరు, మే 3 ప్రభాతవార్త

కొత్తూరు మండలంలో నూతనంగా ఏర్పడిన కొత్త పంచాయతీలందు క్షేత్ర సహాయకులకు ఎంపీపీ సవర సావిత్రమ్మ చేతుల మీదుగా బుధవారం నియామకపత్రములు అందజేశారు. ఈ మేరకు మండలంలోని కర్లెమ్మ ఆర్ఆర్‌కాలనీకి గుల్లపాటి మిన్నారావు, ఇరుపాడుగూడ సవర నాగరాజు, మెట్టూరు బిట్ 2 బర్రి రేవతి, కాకరగూడ బొడ్డగూడ అనిల్‌కుమార్, కౌసల్యాపురం గణేన లక్ష్మీబాయ్, గూనభద్ర ఆర్ఆర్ కాలనీ పెదకోట ప్రసాదరావు, అడ్డంగి పంచాయతీకి గాను సవర బాపులను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్‌కుమార్, సర్పంచ్ పుచ్చ అప్పారావు, పెదింటి కృష్ణమూర్తి, సవర ఫల్గుణరావు, అదపాకల శంకరరావు, ఎంపీటీసీ పొడ్డిని సింహాచలం, కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ, కొత్తూరు హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ వడమ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా టీమ్ జగనన్న ఇన్‌చార్జ్ ఇసై ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ మొదటికే వచ్చిన నౌపడ బజారువీధి వరద సమస్య



సంతబొమ్మాళి, మే 3 ప్రభాతవార్త

మండలంలో నౌపడ బజార్‌వీధి వరద సమస్య మళ్లీ మొదటికే వచ్చింది. బుధవారం కురిసిన చిన్నపాటి వర్షానికి బజారువీధి,కొత్తవీధిలు చెరువును తలపించాయి. వర్షపునీరు వెళ్లేందుకు దారిలేకపోవడంతో వీధిలోనే నిల్వగా ఉండి ప్రతిఒక్కరి ఇంటిలోకి చొరబడింది. నీరు వెళ్లే మురుగునీటి కాలువలు మూసివేసి పక్కన ఉన్న చెరువులో ఆక్రమించుకుని ఎత్తు చేయడంతో వర్షం పడిన ప్రతిసారి ఈపరిస్థితికి దారి తీసింది. దీని కారణంగా వీధులు కంపు కొట్టి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిన ప్రతిసారి ఇంట్లోకి చేరిన నీటిని బకెట్లతో ఎత్తి పారబోస్తున్నామని, కొన్ని సందర్భాల్లో విషసర్పాలు కూడా ఇంటిలో చొరబడుతున్నాయని బజారువీధి ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షానికి రెండు మూడు అడుగుల నీరు నిల్వ ఉండడంతో ద్విచక్ర వాహనంపై రాకపోకలు చేసే సమయంలో భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు. ప్రభుత్వాలు మారినా మా వీధి స్థితిగతులు మారలేదని పంచాయతీ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా అనేకసార్లు అధికారులకు చెప్పినా ఏ మాత్రం స్పందించలేదని వాపోతున్నారు. ఇటీవల బజారువీధిలో వర్షపునీరు నిల్వ లేకుండా ఉండేందుకు చర్యలు చేపట్టినా మళ్లీ పరిస్థితి మొదటకే వచ్చింది. అలాగే సాల్ట్ కాలనీలో చినుకు పడితే చిత్తడేనని, వర్షం పడితే వీధిలో మురుగునీరు చేరి కాలనీ కంపు కొడుతుందని పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామాల్లో సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగునీరు రాకుండా చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రిటైర్డ్ ఎస్సైకి ఘన స్వాగతం

సోంపేట, మే 3 ప్రభాతవార్త



మండలంలో ఎర్రముక్కాం గ్రామానికి చెందిన బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అంబటి రాజారావు ఇటీవల కాలంలో కోరాపుట్ బిఎస్ఎఫ్ హెడ్ క్వార్టర్‌లో పదవి విరమణ చేశారు. బిఎస్ఎఫ్ హెడ్ క్వార్టర్స్ డిఐజి శైలేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం ఉదయం గ్రామానికి చేరుకున్న రాజారావుకి నేతాజీ యువజనసంఘ సభ్యులు పెద్దఎత్తున పలాస రైల్వేస్టేషన్‌కు చేరుకుని భారతమాతాకీ జై అంటూ రాజారావు సేవలను కొనియాడుతూ గజపూలమాలతో ఘనంగా సత్కరించారు. ఆ తర్వాత గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం చేశారు. రాజారావు మాట్లాడుతూ 1985 బిఎస్ఎఫ్ జవాన్‌గా చేరి హవల్దార్‌గా మరియు సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా అస్సాం, మేఘాలయ,పశ్చిమ బెంగాల్,పంజాబ్, జమ్మూకాశ్మీర్, రాజస్థాన్, గుజరాత్, ఒరిస్సా రాష్ట్రాల్లో బోర్డర్ మరియు ఆపరేషన్ డ్యూటీలు బాధ్యతగా చేశానని తెలిపారు. పలు ఎన్‌కౌంటర్‌లలో కూడా రాజారావు పాల్గొన్నారు. రాజారావుకి గ్రామపెద్దలు మరియు మహిళలు దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. రాజారావు సేవలు గ్రామానికి అవసరమని సర్పంచ్ బైపల్లి ఈశ్వరి మరియు ఎంపీటీసీ సరోజిని తెలిపారు. రాజారావుకి కుమారుడు సచిన్, కుమార్తె మేఘన ఉన్నారు. కార్యక్రమంలో నేతాజీయువజన సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## టీకేఎం ఇన్నోవా క్రిస్టా టాప్ గ్రేడ్స్ ధరల ప్రకటన

ఎల్.ఎన్.పేట, మే 3 ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) నేడు తమ నూతన ఇన్నోవా క్రిస్టా రెండు గ్రేడ్స్ (జెడ్ఎక్స్ మరియు వీఎక్స్) ధరలను వెల్లడించింది. టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ ఈ వాహనం మెరుగైన ఫ్రంట్ ఫేసిమా కలిగి ఉంటుందని, దీనిని కఠినమైన ధృడమైన ప్రదర్శన కోసం నిర్దిష్టమైన ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిందన్నారు. తద్వారా భారతీయ కుటుంబాలు, వ్యాపారవేత్తలు, కార్పొరేట్ అవసరాలు తీరుస్తుందని ఎక్స్ షోరూం ధరలు దేశవ్యాప్తంగా అన్ని గ్రేడ్‌లకూ వర్తిస్తాయన్నారు. ప్రీమియం కలర్స్‌కు అదనపు ధరలు వర్తిస్తాయని, తమ విభాగంలో ఈ ప్రతిష్టాత్మక ఎంపీవీ అగ్రగామిగా 2005లో మార్కెట్‌లో విడుదలైన నాటి నుంచి నిలవడంతో పాటుగా ఇప్పటి వరకు ఒకమిలియన్‌కు పైగా యూనిట్లు విక్రయించబడ్డాయని చెప్పారు.

## వైసీపీలో వెలమ సామాజికవర్గానికే అధిక ప్రాధాన్యత

కోటబొమ్మాళి, మే 3 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దువ్వాడ శ్రీనివాస్ వెలమ సామాజికవర్గానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ విషయమై పార్టీ కోసం కష్టపడిన పదవులు పొందిన వెలమ సామాజికవర్గానికి చెందిన వారికి తెలుసునని మండల విప్ బొడ్డు అప్పన్న అన్నారు. ఆయన బుధవారం స్థానిక మండల పరిషత్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వెలమ సామాజికవర్గానికి వైకాపా ప్రభుత్వం దువ్వాడ శ్రీనివాస్ ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఇటీవల వూడికలపాడు గ్రామంలో ఓ సమావేశం పెట్టారని వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీకి చెందిన కొంత మంది వెలమ సామాజికవర్గానికి చెందినవారు లబ్ధి పొందేందుకు మాపార్టీలో చేరి లబ్ధి పొంది తిరిగి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వీళ్ల టీడీపీలోకి వెళ్లేందుకు మాపార్టీపైన, మా నాయకుడు దువ్వాడపైన బురద జల్లే కార్యక్రమం చేపడుతున్నారని అలాంటివారి చరిత్ర నావద్ద ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా వూడికలపాడు గ్రామానికి చెందిన ఒక టీడీపీనాయకుడు ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడుల పేరు చెప్పుకుని అడ్డగోలుగా డబ్బులు సంపాదించుకుని డబ్బు ఉందన్న అహంకారంతో నమ్మి చేరదీసిన స్థానిక టీడీపీ నాయకులకు ద్రోహం చేసి వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడు మళ్లీ వైకాపా నాయకులతో సంబంధాలు కలిగి ఉన్నాడని ఇలాంటి వారి ప్రయోజనం కోసం అవసరం బట్టి పార్టీలు మారుతుంటారని అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని అప్పన్న హితవు పలికారు. నిజమైన వైఎస్సార్‌సీపీ వెలమ సామాజికవర్గ కార్యకర్తలు దువ్వాడ గెలుపు కోసం బాగా కష్టపడుతున్నారని అన్ని సామాజికవర్గాల వారము ఒకే తాటిపై ఉన్నామని రాబోయే ఎన్నికల్లో దువ్వాడకు 50వేల ఓట్లు మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన జోష్యం పలికారు.

## నిరుపేద కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్‌ఆర్థిక సహాయం

కోటబొమ్మాళి, మే 3 ప్రభాతవార్త

మండలంలోని సరియాబొడ్డపాడు గ్రామానికి చెందిన కాశీ మురళికి వెన్నెముకలో కణితి ఏర్పడడం వలన రెండు కాళ్లు కదల్లేని పరిస్థితిలో ఉన్నాయి. శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని కుటుంబ సభ్యులు తెలియజేయడంతో కొంత మంది పెద్దలు కూడా సమాచారం ఇవ్వడం వలన వారిపరిస్థితిని పరిశీలించి కొత్తపేటకు చెందిన హెల్పింగ్‌హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు శ్రీకాకుళం ఆసుపత్రిలో ఉన్న రోగికి పది వేల రూపాయలు ఆర్థికసహాయం అందజేశారు. అలాగే దాతలు ఎవరైనా ముందుకు వచ్చి రోగికి ఆర్థికంగా ఆదుకోవాలని సంస్థ సభ్యులు విన్నవిస్తున్నారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కంబాళ్ల అప్పలరాజు, ముకుందరావు, రాకేష్, జీరు రామకృష్ణ,దాసరి కృష్ణవర్ధన్, రెడ్డి సిమ్మన్నలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## అంబేద్కర్ సామాజిక భవన నిర్మాణానికి భూమిపూజ

కోటబొమ్మాళి, మే 3 ప్రభాతవార్త

మండల కేంద్రం కోటబొమ్మాళి మండల పరిషత్ వాణిజ్యసముదాయాల వెనుకభాగంలో ఉన్న స్థలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజిక భవన నిర్మాణానికి సర్పంచ్ కాళ్ల సంజీవరావు బుధవారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ సేవాసమితి అధ్యక్ష, కార్యదర్శులు బోకర జడ్డన్న,దువ్వారపు సింహాచలం, విశ్రాంతి ఉద్యోగులు కూన మల్లయ్య, కరజాన భాస్కరరావు, ఉపాధ్యాయులు సామ సంజీవరావు, వార్డెన్ దేవాది రామారావు, దళితనాయకులు అక్కురాడ సురేష్, దేవాది కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

## క్షేత్ర సహాకులకు నియామకపత్రాలు అందజేసిన ఎమ్మెల్యే శాంతి

కొత్తూరు, మే 3 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలో గల5 మండలాలకు చెందిన నూతనంగా నియామకమైన పలువురు ఉపాధి క్షత్ర సహాయకులకు బుధవారం స్థానిక ఎమ్మెల్యేరెడ్డి శాంతి తన క్యాంపు కార్యాలయంలో ఆమె చేతుల మీదుగా నియామకపత్రాలు అందజేశారు. ఇందులో భాగంగా కొత్తూరు మండలానికి చెందిన బెజ్జి బాలకృష్ణ, నిర్వాసిత పంచాయతీ గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ పెద్దకోట ప్రసాదరావులకు ఆమె తన చేతుల మీదుగా నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గూనభద్ర ఆర్అండ్ఆర్ కాలనీ సర్పంచ్ పెదకోట సాధుబాబు ఉపాధిహామీ ఎపిఓ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.




శ్రీకాకుళం వార్త 25



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బూర్జ, మే 3 ప్రభాతవార్త

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ సభ్యులు బెజ్జిపురపు రామారావు అన్నారు. బుధవారం బూర్జ రైతు భరోసా కేంద్రం వద్ద ఆయన చెరకు రైతులకు రాయితీపై ఎరువులను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటిసి మాట్లాడుతూ రైతులు వీటిని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడి పొందాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాలనలో రైతులు సుభిక్షంగా ఉండాలని ఆశయంతో పని చేస్తున్నారన్నారు. మండల వ్యవసాయ అధికారి వావిలపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ నుంచి రైతులకు ద్రవరూపం కలిగిన నానో యూరియా మరియు నానో డిఏపిని సబ్సిడీపై రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం 80శాతం ఎరువుల పంపిణీ రైతు భరోసా కేంద్రాల ద్వారా మిగతా 20శాతం ప్రైవేటు డీలర్లు మరియు సొసైటీల ద్వారా అందించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిందని అందుకు అనుగుణంగా మే నెల నుంచి ఎరువుల నిల్వ మరియు పంపిణీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఎఓ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ వై.అనురాధ, రైతులు అల్లు రామ్మూర్తి, పాలకొండ ఎర్రన్న, బి.కృష్ణమూర్తి, వ్యవసాయ సహాయకురాలు కింజరాపు వసంత తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టలతో ఉద్యమాన్ని ఆపలేరు

### -సీపీఐ జిల్లా సమితి సభ్యులు లక్కోజి శ్రీనివాసరావు

సారవకోట, మే 3 ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వమే నడపాలని కోరుతూ కార్మిక సంఘాలు, వాపపక్ష పార్టీల పిలుపు మేరకు మే 3వ తేదీన నిరసన కార్యక్రమం చేపట్టకుండా అడ్డుకుని అక్రమంగా నిర్బంధించి అరెస్టలు చేయడం తీవ్రంగా ఖండించారు. బుధవారం పోలీసులు స్టీలు ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగే కార్యక్రమంలో పాల్గొంటే కేసులు నమోదు చేస్తామని నోటీసులు జారీ చేశారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అరాచకాలు పెరుగుతున్నాయని ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కు అని రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కును కూడా కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణత్యాగాలతో ప్రజా పోరాటాలు ద్వారా సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సమరశీల పోరాటాలు చేసి కాపాడుకుంటామని అన్నారు.

## ఎస్సీపీసీఆర్ ఆదేశాలతో అనుమతులు లేని శ్రీచైతన్య కళాశాల మూసివేత



ఆమదాలవలస, మే 3 ప్రభాతవార్త

అనధికార,గుర్తింపు లేని ఇంటర్మీడియెట్ కళాశాలలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబో మని శ్రీకాకుళం జిల్లా ఇంటర్మీడియెట్ ఆర్ఐఓ తవిటినాయుడు అన్నారు. గత గురువారం శ్రీకాకుళం పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సీపీసీఆర్) చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, కమిషన్ సభ్యులు గొండు సీతారాంలు నగరంలోని న్యూకాలనీలోని పలు కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలను ఆకస్మికంగా సందర్శించారు. దీంట్లో భాగంగా శ్రీచైతన్య కళాశాలను సందర్శించారు. వేసవి సెలవులు అమలు చేయకుండా వందలాది మంది విద్యార్థులతో ప్రత్యేక తరగతులు నిర్వహించడాన్ని తప్పు పట్టారు. కళాశాల గుర్తింపుపత్రాలుపై ఆరా తీశారు. యాజమాన్య ప్రతినిధులు పొంతన లేని సమాధానాలు, దాటవేత సమాచారం ఇచ్చే ప్రయత్నం చేశారు. దీనిపై సీరియస్ అయిన కమిషన్ చైర్‌పర్సన్, మెంబర్లు కళాశాల గుర్తింపు పత్రాలపై వారం రోజుల్లోగా పూర్తి నివేదిక అందించాలన్న కమిషన్ ఆదేశాలతో ఆర్ఐఓ తవిటినాయుడు బుధవారం కళాశాలకు చేరుకుని తాళాలు వేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కళాశాలకు ఎటువంటి అనుమతులు లేవని, ఇటువంటి కళాశాలల్లో అడ్మిషన్లు చేసే ముందు తల్లిదండ్రులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలతో జిల్లాలోని ఇటువంటి గుర్తింపులేని ప్రభుత్వ ఆదేశాలు పాటించని కళాశాలల జాబితాలు రూపొందించి చట్టప్రకారం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

## తెగిన 'బాహుదా' బంధం

### -కూలిన 94 ఏళ్ల నాటి బాహుదా వంతెన

ఇచ్ఛాపురం, మే 3 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం బాహుదానదిపై ఉన్న వంతెన బుధవారం ఉదయం కుప్పకూలింది. శిథిలావస్థకు చేరుకున్న 94ఏళ్ల నాటి బాహుదావంతెనపై భారీ గ్రానైట్ లోడుతో వెళ్తున్న ట్రాలర్ వంతెనపై ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ట్రాలర్ శిథిలాల కింద ఉండిపోయింది. వంతెనతో పాటే ట్రాలర్ కిందకి కుంగిపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం, ప్రమాదం సంభవించలేదు. 1929 ఫిబ్రవరిలో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం శ్రీరామచంద్ర మరదరాజ బ్రిడ్జి పేరుతో వంతెన నిర్మించారు. ఈ వంతెన కాలపరిమితి 50 ఏళ్లు మాత్రమే. అయినప్పటికి మరో 44 ఏళ్ల పాటు సేవలందించింది. ఒకప్పటి కలకత్తా మద్రాస్ (ఇప్పటి కోల్‌కత్తా చెన్నై) పాత 5వ నెంబరు జాతీయ రహదారిపై ఆర్అండ్‌బి శాఖ ఆధ్వర్యంలో వంతెన నిర్మాణం జరిగింది. వంతెన కాలపరిమితి దాటినా భారీ వాహనాలు ప్రయాణిస్తుండడంతో రోజురోజుకు వంతెన క్షీణించింది. ఒరిస్సా అస్కారోడ్డునుంచి బెంగుళూరుకు వెళ్తున్న ఒంగోలుకు చెందిన ట్రాలర్ 80 టన్నుల భారీ గ్రానైట్ రాయితో ప్రయాణించింది. చీకటిరోడ్డు నుంచి రావడంతో ఈ ట్రాలర్ ఇచ్ఛాపురం పట్టణం గుండా వచ్చింది. 20 టన్నులకు మించి వంతెనపై ప్రయాణం చేయకూడదు. అటువంటిది ఏకంగా గ్రానైట్ బరువుతో కలిపి వంద టన్నుల ట్రాలర్ వంతెనపైకి రావడంతో ఆ బరువుకు ఒక్కసారిగా నిట్టనిలువుగా కుంగిపోయి కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఒంగోలుకు చెందిన డ్రైవర్ కె.రాఘవ, క్లీనర్ కె.అనీల్ ఉన్నప్పటికి ఎవరికి ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. సురక్షితంగా బయటపడ్డారు. లొద్దపుట్టి వీఆర్వో రుంకు భీమారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై వి.రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలానికి జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ చేరుకున్నారు. వంతెనను పరిశీలించి అక్కడే జిల్లాకలెక్టర్ శ్రీకేష్‌బి లాఠకర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. తక్షణ రహదారి నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ నిధుల నుంచి 40లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారని సాయిరాజ్ తెలిపారు. యుద్ధప్రాతిపదికన తాత్కాలిక రవాణా ఏర్పాట్లు చేయాలని వంతెన నిర్మాణానికి అంచనాలు తయారు చేసి నిధులు మంజూరు కోసం సిద్ధం చేయాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తాత్కాలిక మరమ్మతులు చేసి రాకపోకలు పునరుద్దరించాలని అధికారులను కోరారు. శాశ్వత బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనసేనపార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు దాసరి రాజు వంతెనపైనే వర్షంలో తడుస్తూ ధర్నా నిర్వహించారు. భారీవాహనాలను పట్టణంలోకి అనుమతించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, వంతెన కింద ఇసుక తరలించడం వల్ల వంతెన బలం తగ్గి క్షీణించి ప్రమాదం సంభవించిందని అన్నారు. హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని ఎన్నిరోజుల్లో రాకపోకలు పునరుద్దరిస్తారో తెలియజేయాలని శాశ్వత బ్రిడ్జి నిర్మాణం ఎప్పటి లోగా పూర్తిచేస్తారోతెలపాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఇసుక అక్రమ రవాణాను నివారించాలని అన్నారు. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలు జరుగుతున్న వేళ లక్షలాది మంది ప్రజలు రాకపోకలు సాగించే వంతెన కూలడంతో బాహ్యా ప్రపంచానికి బంధం తెగింది. తిత్లీతుపాన్ సమయంలో బెల్లుపడ వరదగట్టు కొట్టుకుపోవడంతో నాలుగేళ్లు పూర్తవుతున్నా కనీసం మరమ్మతు చేయలేదు. వంతెన కూలిన వేళ వరదగట్టు ఉండి ఉంటే పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు రహదారి మళ్లించే మార్గంగా ఉపయోగపడేది. తాత్కాలిక ఉపశమనం లభించేది. ప్రస్తుతం కొత్త జాతీయ రహదారి గుండా వాహనాలకు అనుమతి ఇచ్చారు. దీంతో బెల్లుపడ కోటేరుబంద రోడ్డు మీదుగా తాత్కాలికంగా వాహన రాకపోకలు సాగిస్తున్నాయి. టౌన్ ఎస్సై కె.గోవిందరావు ట్రాఫిక్‌ను మళ్లించారు. వేకువజామున ప్రమాదం జరగడంతో భారీ ప్రాణనష్టం తప్పిందని చెప్పవచ్చు. సంబరాల వేళ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తూ నిత్యం రద్దీగా ఉండే వంతెన కూలి ఉంటే చాలా పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ముఖద్వారంలాగా దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లేందుకు వారధిలా ఉపయోగపడే వంతెన కూలిపోవడంతో బాహ్య ప్రపంచంతో బంధం తెగినట్లు అనిపిస్తుంది. ఆర్అండ్‌బి ఎస్ఈ కాంతిమణి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని పరిశీలించారు. 1929లో శ్రీరామచంద్ర మరదరాజ బ్రిడ్జి పేరుతో నిర్మించిన వంతెన ఖర్చు అక్షరాలా 3.11 లక్షలు మాత్రమే. అప్పట్లో కలకత్తా రామకృష్ణమిషన్ ఆధ్వర్యంలో వంతెన నిర్మాణం చేపట్టినప్పుడు స్థానికంగా అధికారులు, ఇంజనీర్లు ఉండేందుకు ఓ భవనాన్ని నిర్మించుకున్నారు. వంతెన నిర్మాణం పూర్తయిన తర్వాత దాన్ని ప్రభుత్వానికి అప్పగించడంతో రామకృష్ణ ఫ్రీరీడింగ్ రూం పేరుతో ప్రస్తుతం మున్సిపల్ లైబ్రరీ ఇందులో నడుస్తోంది. 50ఏళ్ల ఆయుష్షు గల వంతెన వందేళ్లు సేవలందించినప్పటికి ఇదే బాహుదానదిపై 200 ఏళ్ల కిందట నిర్మించిన హౌరా చెన్నై రైల్వే మార్గం ఉంది. దాని విషయమై కూడా ప్రభుత్వాలు, రైల్వే అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. వంతెన శిథిలావస్థపై 2009లో ఆయుష్షు తీరిన వంతెనతో క్షణక్షణం భయంభయం అనే శీర్షికన హెచ్చరిస్తూ ప్రభాతవార్త కథనం ప్రచురించినప్పటికి అప్పటి ఆర్అండ్‌బి అధికారులుగాని, జాతీయ రహదారి అధికారులు గాని చర్యలు తీసుకోలేదు. నూతన జాతీయ రహదారి నిర్మాణంచేపట్టాక బైపాస్ మార్గం గుండా వాహనాల రాకపోకలు సాగిస్తున్నాయి. అయినప్పటికి స్థానికంగా రవాణా రంగ కేంద్రం ఉండడంతో లారీలు కూడా ఈ వంతెనపైనే ప్రయాణిస్తున్నాయి. 30 టన్నులకు మించి భారీ వాహనాలు ప్రయాణించకూడదు. 80 టన్నుల గ్రానైట్ లోడుతో కలిపి వందటన్నుల బరువు గల ట్రాలర్ ప్రయాణించడంతో ఈ ప్రమాదం సంభవించింది. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి తాత్కాలిక రహదారి సౌకర్యం కల్పించాలని, శాశ్వత వంతెన నిర్మాణానికి ఆగమేఘాల మీద యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

04-05Pg10exHMNWJQEL:Layout 1 5/4/23 12:36 AM Page 1



# లక్నో వర్సెస్ చెన్నై జట్ల మ్యాచ్ రద్దు

## అకాల వర్షంతో చెరొక పాయింట్‌తో సరి



**లక్నో:** ఐపిఎల్ 2023సీజన్‌లో 45వ మ్యాచ్‌గా జరిగిన లక్నో పోరు అర్ధాంతరంగా ముగిసింది. చెన్నై సూపర్‌కింగ్స్, లక్నోసూపర్‌జెయింట్స్ జట్లమధ్య జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు. బుధవారం సాయంత్రం ఈ మ్యాచ్‌మొదలుకావడమే వర్షం కారణంగా ఆలశ్యంగా మొదలయింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నో ఇన్నింగ్స్ పూర్తికావడా నికి నాలుగు బం తులు ఉండగా 19.2 ఓవర్లవద్ద వరుణుడు మరోసారి ఎంట్రీ ఇచ్చాడు. దీనితో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేసారు. తర్వాతకూడా మ్యాచ్ నిర్వహించేపరిస్థితి లతేకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను పూర్తిగా రద్దుచేస్తు న్నట్లు ప్రకటించారు. ఐపిఎల్ చరిత్రలో వర్షం కారణంగా రద్దయిన అతికొద్దిమ్యాచ్‌ల్లో ఈ మ్యాచ్‌కూడా చేరింది.

ఈ మ్యాచ్‌కు ముందువరకూ చెన్నై 9 మ్యాచ్‌లు ఆడి ఐదింట విజయం సాధించి పాయింట్ల పట్టికలో నాలుగోస్థానంలో ఉంది. లక్నోపైనెగ్గి 12 పాయింట్లతో రెండోస్థానానికి రావాలనిచూసింది. మ్యాచ్ రద్దయి ఒక్కపాయింట్ రావడంతోమూడోస్థానానికి చేరింది. అటు లక్నోకూడా మూడోస్థానంనుంచి రెండోస్థానానికి ఎగబాకింది. గుజరాత్ టైటాన్స్ 12పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా లక్నో, చెన్నై సూపర్‌కింగ్స్ చెరొక 11 పాయింట్లతో వరుసగా రెండుమూడుస్థానాల్లోకొనసాగుతున్నాయి.

మ్యాచ్‌కు ముందువరకూ పది పాయింట్లతో రెండోస్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ నాలుగోస్థానంలోకి పడిపోయింది.ముంబై పంజా బ్‌మధ్య నేడు జరుగుతున్న రెండో మ్యాచ్‌లో పంజాబ్ విజయం సాధిస్తే ఆ జట్టు 12 పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకే అవకాశం ఉంటుంది.



## పిచ్‌కవర్లను కప్పుతూ జాంటీరోడ్స్ పెద్దమనసు!

**లక్నో:** ఐపిఎల్ సీజన్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌కు కోచ్‌గా వ్యవహరిస్తున్న దక్షిణాఫ్రికా క్రికెటర్ జాంటీ రోడ్స్ మంచి ఫీల్డర్‌మాత్రమేకాకుండా ఎంతోమంచి మనసున్నవాడు కూడా. సాధారణంగా మ్యాచ్‌లకు వర్షం అంతరాయి కలిగిస్తే పిచ్‌పై కవర్లను కప్పడం చూస్తాం. కానీ ఆ కవర్లు లాగడానికి గ్రౌండ్‌మెన్ చాలా కష్టపడతారు. చాలా బరువుండే దానికి గ్రౌండ్‌లోకి తీసుకురావడం కత్తిమీద సామే. ఆకష్టం తెలిసినోడు కాబట్టే జాంటీరోడ్స్ గ్రౌండ్‌మెన్‌కు తనవంతు సాయం చేసాడు. బుధవారం సిఎస్కే, ఎల్ఎస్జీ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. లక్నో ఇన్నింగ్స్ సమయంలో వర్షం రావడంతో గ్రౌండ్ సిబ్బంది రెయిన్ టర్పయిన్ కవర్‌తో గ్రౌండ్‌లోకి వస్తున్నారు. ఇదిచూసిన జాంటీరోడ్స్ వారితోపాడు కవర్‌ను లాగేందుకు యత్నించాడుఏ. సిబ్బంది వద్దని వారించినా రోడ్స్ వినిపించుకోకుండా తన పనిచేసాడు. ఇంతలో ఒక వ్యక్తి వచ్చి వద్దుసార్ మేం చూసుకుంటాం అనగానే రోడ్స్ అక్కడినుంచి నిష్క్రమించాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఈమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. లక్నో తొలి ఇన్నింగ్స్‌లోనే ప్రారంభం అయిన వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో మ్యాచ్‌రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించిన సంగతి తెలిసిందే.

# ఐపిఎల్‌కు లక్నోకెప్టెన్ దూరం

## మిగిలిన మ్యాచ్‌లకు కృనాల్‌పాండ్య కెప్టెన్

**లక్నో:** ఐపిఎల్2023సీజన్‌లో లక్నోసూపర్‌జెయింట్స్‌కు సూపర్‌షాక్ తగిలింది. గాయంతో లక్నో కెప్టెన్ కెఎల్‌రాహుల్ ఐపిఎల్ టోర్నీ మొత్తానికి దూరం కానున్నాడు. సోమవారం ఆర్సీబీతో జరిగినమ్యాచ్‌లో కెఎల్‌రాహుల్ ఫీల్డింగ్‌చేస్తూ తీవ్రంగా గాయపడ్డాడు. బౌడరీ లైన్‌వద్ద బంతిని ఆపేందుకు పరిగెడుతూ మైదానంలో కుప్పకూలాడు. దీనితో తొడ కండరానికి గాయం కావడంతో లేవడానికి ఇబ్బందిపడ్డాడు. ఫిజియోలు వచ్చి స్ట్రెచర్‌పై రాహుల్‌ను తీసుకెళ్లారు. అయితే లక్నో బ్యాటింగ్ సమయంలో చివరిలో వచ్చిన రాహుల్ పరిగెత్తడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. కెఎల్‌రాహుల్‌ప్రస్తుతం లక్నోజట్టుతో ఉన్నప్పటికీ సిఎస్కేతో మ్యాచ్‌కు దూరం అవుగతాడు. రాహుల్ బుధశారమే ముంబయికి బయలుదేరాడు. బిసిసిఐ అధ్వర్యంలో వైద్యులు స్క్రీనింగ్‌చేసారు. రిపోర్టులతో వచ్చే ఫలితంపైనే కెఎల్‌రాహుల్ ఆడతాడా లేదా అనే అంశంపై స్పష్టత రానుంది. రాహుల్ గాయంతో తీవ్రత ఎక్కువ ఉంటే ఐపిఎల్ టోర్నీమొత్తానికే దూరం అవుతాడు. డబ్ల్యుటిసి ఫైనల్ కూడా అనుమానమే. ఆర్సీబీతో మ్యాచ్‌కుముందుప్రాక్టీస్‌లో గాయపడిన లక్నో బౌలర్ జయదేవ్ ఉనద్కత్ ప్రస్తుతంముంబైలో బిసిసిఐ పర్యవేక్షణలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. ఇక లక్నోకు కెప్టెన్‌గా కృనాల్‌పాండ్యా కొనసాగుతాడు. జూన్ 7నుంచి 11వరకూ జరిగే డబ్ల్యుటిసి ఫైనల్ ఆడేందుకు టీమిండియా జట్టులో రాహుల్ ఉన్నాడు. రాహుల్ దూరంఅయితే ఆతనిస్థానంలో ఎవరిని ఎంపికచేయాలన్నది బిసిసిఐ ఆలోచిస్తోంది. సోషల్‌మీడియాలోమాత్రం రాహుల్ దూరం అయితే సర్ఫరాజ్‌ఖాన్ ఇషాన్‌కిషన్ హనుమ విహారిల్లో ఎవరో ఒకరిని ఎంపికచేసే అవకాశం ఉందని అభిమానులు వెల్లడించారు.



# కాల్‌గర్ల్స్‌తో షమీ కాలక్షేపం

## షమీభార్య హాసీన్ జహాన్ ఆగ్రహం

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్‌పేసర్ మహ్మద్‌షమీపై ఆతడిభార్య హాసిన్‌జహాన్ మరోసారి సంచలన ఆరోపణలుచేసారు. షమీ తనను కట్నం డిమాండ్‌చేసాడని, ఆతడికి వేశ్యలతో వివాహేతర సంబంధాలున్నాయని ఆమె ఆరోపించారు. ఇప్పటికీ ఆతడు వేశ్యలతో గడుపుతున్నాడని ఆమె ఆరోపించింది. షమీ అరెస్టు వారంట్‌పై స్టే ఎత్తివేయాలని ఆమె దాఖలుచేసిన పిటిషన్‌ను కలకత్తా హైకోర్టు కొట్టివేసింది. దీనితో తనభర్తపై మరిన్ని ఆరోపణలుచేసిన ఆమె సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్‌పిటిషన్ దాఖలుచేసారు. షమీ జహాన్‌మధ్య సంబందాలు దెబ్బతిన్నాయి. షమీపై గృహహింసకేసు పెట్టిన హాసన్ ఆతడికి ఇతరస్త్రీలతో సంబంధాలున్నాయని ఆరోపించారు. దీనితోకోల్‌కత్తా పోలీస్ ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ షమీని ప్రశ్నించింది. తర్వాత ఆతడిపై అరెస్టు వారంట్ జారీ అయింది. తనపై హాసిన్‌చేసిన ఆరోపణలు షమీ ఖండించారు. 2019సెప్టెంబరులోసెషన్స్‌కోర్టు అరెస్టు వారంట్‌తోపాటుక్రిమినల్ విచారణపైనా స్టే విధించిందని చెప్పాడు. దీనితో హాసిన్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. అక్కడా ఆమెకు బ్రేక్‌పడింది. ఈసారి సేఉప్రీం కోర్టుకువెళ్లింది. షమీ కట్నం కావాలని డిమాండ్‌చేసాడని, వేశ్యలతో సంబందాలుపెట్టుకున్నాడని, ముఖ్యంగా బిసిసిఐ పర్యటనల సమయంలో ఆతడు వేశ్యలతోగడిపాడని తాజాగా ఆరోపించింది. నెలకు పదిలక్షలు భరణం చెల్లించాలని ఆమె కోర్టునుకోరారు. కాని కోర్టు మాత్రం ప్రతినెలా రూ.1.30 లక్షలు భరణంగా చెల్లించాలని షమీని ఆదేశించింది. గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న షమీ ఇప్పటివరకూ తొమ్మిది మ్యాచ్‌లు ఆడి14 వికెట్లుతీసిపర్పుల్‌క్యాప్అందుకున్నాడు.ఢిల్లీకేపిటల్స్ మ్యాచ్‌లో షమీ 4వికెట్లుతీసాడు.



## ఇదే నా రిటైర్మెంట్ అని మీరే డిసైడ్‌చేసుకున్నారు!

### కామెంటేటర్‌కు ధోనీ ఝలక్

**చెన్నై:** ఐపిఎల్ 16వ సీజన్ సిఎస్కే కెప్టెన్ ఎంఎస్‌ధోనీకి చివరిదని అందరూ అనుకుంటున్నారు. అందుకే సిఎస్కే ఎక్కడ మ్యాచ్ ఆడినా కేవలం ధోనీని చూడటంకోసమే పోటెత్తినట్లుగా ఫ్యాన్స్ వస్తున్నారు. సిఎస్కే గెలవడంతో సంబంధం లేకుండా కేవలం ధోనీకోసమే ఐపిఎల్‌చూస్తున్నట్లుగా అభిమానులుసైతం వివరిస్తున్నారు. ఎక్కడ మ్యాచ్ ఆడినాధోనీ బ్యాటింగ్‌కోసమే ఎంతో ఆతృతతో చూస్తున్నారు. రెండు బంతులాడినా చాలన్నట్లుగా ఫ్యాన్స్‌తీరు ఉంది. స్టేడియంలోని స్టాండ్స్‌మొత్తం సిఎస్కే జెర్సీలతో నిండిపోతాయి. టాస్ పడటానికి ముందునుంచే స్టేడియానికి పోటెత్తిన అభిమానులు ధోనీ ధోనీ అంటూ లక్నోస్టేడియంలో బుధవారం హోరెత్తించారు. టాస్ గెలిచిన సిఎస్కే కెప్టెన్‌ధోనీ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇది చివరి ఐపిఎల్ అని ఫేర్‌వెల్‌గా మీకు సపోర్టుచేయడానిక ఇఇంతమంది వచ్చారు. దీన్ని ఎలా స్వీకరిస్తారు అని కామెంటేటర్ ప్రశ్నించాడు. ధోనీ ఇదినా చివరి ఐపిఎల్ అని మీరే డిసైడ్ అయ్యారు. నేనుకాదు అని నవ్వుతూ చెప్పాడు. అయితే వచ్చే ఏడాది ఐపిఎల్‌లో లక్నోలో మళ్లీ ధోనీని చూస్తాం సిద్ధంగా ఉండండి అనగానే అభిమానులు ధోనీ ధోనీ అని గట్టిగా అరుస్తూ చప్పట్లు చరిచారు. ఐపిఎల్ తర్వాత రిటైర్ కావాలని అనుకోడంలేదని, వచ్చే ఐపిఎల్‌కూడా ఆడే ఛాన్స్ ఉందని అభిమానులు తమకుతాము ఊహించుకుంటున్నారు. ఏదైనా ధోనీ రిటైర్మెంట్ వెనుక ఉన్న మిస్టరీకి కొంత జవాబు దొరికింది. క్లియర్ కావాలంటే ఐపిఎల్ 16వ సీజన్‌ఎండింగ్‌వరకూ చూడాల్సిందే.



## కోహ్లీ వర్సెస్ గంభీర్

# జరిమానా సరిపోదు.. శిక్ష పడాల్సిందే

### దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్

**న్యూఢిల్లీ:** గౌతమ్ గంభీర్, విరాట్‌కోహ్లీ మైదానంలోచేసిన హాల్‌చల్ సోషల్‌మీడియాలో పదేపదే వైరల్ అయింది. దీనితో ఐపిఎల్ నిబంధనలమేరకు వారిద్దరికి మ్యాచ్‌ఫీజులో 100శాతం కోత విధించారు. విరాట్‌కు కోటిరూపాయలకుపైగాను, గౌతమ్ గంభీర్‌కు 25 లక్షలవరకూ జరిమానాపడింది. ఈక్రమంలో క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసాడు. సీనియర్లుప్రవర్థించిన తీరు ప్రపంచానికి ఏం చెపుతామనుకున్నారని ప్రశ్నించాడు. ఇలాంటి సంఘటన జరిగినపుడు కేవలం జరిమానాతో సరిపెట్టడం సరైందికాదని కఠిన శిక్ష విధించాలనిసూచించాడు. లక్నో ఆర్సీబీ మ్యాచ్ లైవ్ చూడలేదని, వాగ్వాదం మాత్రం విజువల్స్ చూసానని ఇలాంటివి క్రికెట్‌కు మంచిది కాదు. వందశాతం జరిమానా ఏంటి. కోహ్లీ సీజన్‌కు 17 కోట్లు తీసుకుంటాడు. టోర్నీమొత్తం ప్లే ఆఫ్స్ ఫైనల్‌కలిపి 16 మ్యాచ్‌లు ఆడతాడనుకుంటే ఒక్కోమ్యాచ్‌ఫీజు కోటి అవుతుంది. ఆతడిపై జరిమానా కోటి అవుతుంది. ఇది భారీ జరిమానాయే. అయితే గంభీర్‌పరిస్థితి నాకు తెలియదు. ఆతడి ఫీజువివరాలుఫ్రాంచైజీకే తెలుసు. ఐపిఎల్ నిర్వాహకులు ఇలాంటివి మళ్లీ రాకుండా చూడాలి.

ఇప్పటికైతే భారీ శిక్ష వేసినట్లే అయితే ఇది సరిపోదు. పనిష్మెంట్‌మోతాదు పెంచాలి. మాకాలంలోను మైదానంలో పోటీతత్వం ఉండేది. మరీ ఇంత దూకుడును ఎవరిలోనూ చూడలేదు. ఇపుడు అంతా టీవీల్లోప్రత్యక్షంగా మ్యాచ్‌లను చూస్తున్నారని కాబట్టి మరింత అప్రమత్తంగా ఉండాల్సి న అవసరం క్రికెటర్లుకు ఎంతో ఉందని అన్నాడు. మళ్లీరిపీట్‌చేస్తే క్రికెటర్లను సస్పెండ్‌చేయాలని సూచించాడు.

# గోఫస్ట్‌పై ప్రాట్ అండ్ విట్నీ కౌంటర్!

**న్యూఢిల్లీ, మే 3:** బడ్జెట్ ధరలో విమాన సేవలు అందించే గోఫస్ట్ విమాన సంస్థను ఆర్థిక కష్టాలు చుట్టుముట్టాయి. దీంతో మూడు రోజుల పాటు సర్వీసులను నిలిపివేసింది. స్వచ్ఛంద దివాలా ప్రక్రియ కోసం ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించింది. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీ సంస్థ సకాలంలో ఇంజిన్లను సరఫరా చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని గోఫస్ట్ ఆరోపించింది. ఈ ఆరోపణలను పిడబ్ల్యూ సంస్థ ఖండించింది. తమకు గోఫస్ట్ సంస్థ సకాలంలో చెల్లింపులు చేయని దాఖలాలు చాలా ఉన్నాయని తెలిపింది. 'ప్రాట్ అండ్ విట్నీ సంస్థ ఎయిర్‌లైన్ కస్టమర్ల విజయానికి కట్టుబడి ఉంటుంది. మేం కస్టమర్లందరికీ డెలివరీ షెడ్యూల్‌ల విషయంలో ప్రాధాన్యత నిస్తూనే ఉన్నాం. గో ఫస్ట్‌కి సంబంధించిన మార్చి 2023 మధ్యవర్తిత్వ తీర్పును మా సంస్థ పాటిస్తోంది. ఇది న్యాయస్థానం పరిధిలో ఉన్నందున ఇంతకుమించి మేం ఏమీ మాట్లాడబోం' అని ప్రకటనలో పేర్కొంది. చెల్లింపుల వివరాలను మాత్రం ఆ సంస్థ వెల్లడించలేదు.

ఇంజిన్ల సమస్యలతో గోఫస్ట్ సంస్థ 57 విమానాల్లో 28 కార్యకలాపాలు ఆపేయడంతో ఆర్థిక సమస్యలు తీవ్రమయ్యాయి. ఫలితంగా ఈ నెల 3,4 తేదీల్లో సర్వీసులను నిలిపి వేయడంతో పాటు దివాలా పరిష్కార ప్రక్రియ కోసం ఎన్‌సిఎల్‌టి ఢిల్లీ బెంచ్‌కి స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకుంది.



గోఫస్ట్‌కు అనుకూలంగా సింగపూర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు అమెరికా ఇంజిన్ల సంస్థ ప్రాట్ అండ్ విట్నీ నిరాకరించడంతోనే తాము ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపింది. ఎన్‌సిఎల్‌టి కనుక తమ దరఖాస్తును అంగీకరిస్తే, విమానాలు మళ్లీ నడుపుతామని సంస్థ తెలిపింది. గోఫస్ట్ దివాలా నేపథ్యంలో స్టాక్ మార్కెట్లో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, స్పైస్‌జెట్ షేర్లు పరుగులు తీశాయి. గోఫస్ట్ దివాలా పరిష్కారానికి దరఖాస్తు చేయడం, మూడు రోజుల పాటు సర్వీసుల రద్దు నేపథ్యంలో ఈ స్టాక్స్‌కు కొనుగోళ్లు వెల్లువెత్తాయి. బిఎస్ఇలో ఇండిగో షేరు 7.99 శాతం మేర లాభంతో 2,235 వద్ద ట్రేడవుతుండగా, స్పైస్‌జెట్ షేరు కూడా 5.58 శాతం లాభంతో 33.25 వద్ద ట్రేడవుతోంది.

## స్పైస్‌జెట్ సేవలు పునరుద్ధరణ

**ముంబై, మే 3:** దేశీయ విమానయాన రంగంలో కొంత గందరగోళ పరిస్థితులు అలుముకున్నాయి. మంగళవారం గో ఫస్ట్ డబ్బు కొరతతో దివాలా తీస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. అయితే ఈ అవకాశాన్ని అనుకూలంగా మలుచుకోవాలని స్పైస్‌జెట్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గోఫస్ట్ దివాలా తీసిన తీయడంతో స్పైస్‌జెట్ పెద్ద నిర్ణయం తీసుకుంది. గ్రౌండ్ ఫ్లీట్‌ను తిరిగి ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు స్పైస్‌జెట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ సింగ్ వెల్లడించారు. దాదాపు 25 విమానాలను పునరుద్ధరించడానికి రూ.400కోట్ల రుణం తీసుకోవాలని చూస్తోంది. పునరుద్ధరణ కోసం నిధులను ప్రభుత్వ ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ (ఇసిఎల్‌జిఎస్) తీసుకోనున్నట్లు తెలిపారు. త్వరలోనే గాల్లోకి తమ గ్రౌండెడ్ విమానాలు తిరిగి సేవల్లోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు అజయ్‌సింగ్ తెలిపారు. ఇసిఎల్‌జిఎస్ నిధుల్లో ఎక్కువ భాగం వినియోగించి, రాబోయే పీక్ ట్రావెల్ సీజన్‌ను కేపిటలైజ్ చేయడంలో, సద్వినియోగం చేసుకోవాలని కంపెనీ ప్రయత్నిస్తోంది. ఇంజిన్ తయారీదారు ప్రాట్ అండ్ విట్నీ సరఫరాను నిలిపివేయడంతో చాలా విమానాలు ఎగరగలేని పరిస్థితిలో ఉన్నాయని వాడియా గ్రూప్ ఎయిర్‌లైన్ గోఫస్ట్ సిఇఒ కౌశిక్ ఖోనా తెలిపారు. దీనివల్ల కంపెనీకినిధుల కొరత ఏర్పడి చమురుకంపెనీలకు బకాయిలను చెల్లించలేనిపరిస్థితులు ఏర్పాడ్డాయి. దీంతో కంపెనీలు చమురు సరఫరాను నిలిపివేయగా, రెండు రోజులు పాటు విమాన సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది.



## గుజరాత్‌లో అంబానీ వర్సెస్ అదానీ..

**అహ్మదాబాద్, మే 3:** కొంత గ్యాస్ తీసుకున్న తర్వాత గౌతమ్ అదానీ మళ్లీ పత స్పీడ్ అందుకున్నారు. అయితే ఈ సారి పోరుకు గుజరాత్ క్షేత్రంగా మారబోతోంది. దేశంలోని దిగ్గజ వ్యాపారవేత్తలు అంబానీ, అదానీ ఒక కంపెనీ కోసం సొంత రాష్ట్రంలో పోటీకి దిగడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. దివాలా తీసిన కంపెనీని కొనుగోలు చేసేందుకు దిగ్గజాల మధ్య గట్టి పోటీ మొదలైంది. ఈ క్రమంలో గుజరాతకు చెందిన భద్రేశ్వర్ విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీపవర్, టొరెంట్ పవర్, వేదాంత, జిందాల్ పవర్ సహా 14 కంపెనీలు రేసులో నిలిచాయి. దివాలా ప్రక్రియలో ఉన్న భద్రేశ్వర్ విద్యుత్‌ను సొంతం చేసుకునేందుకు వీటి మధ్య గట్టి పోటీ జరగనుందని తెలుస్తోంది. విద్యుత్ ప్లాంట్‌కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూప్ మధ్య పోటీ ఎలా ఉండనుందనే దానిపై మార్కెట్లో ఆసక్తి నెలకొంది.



గతంలో కూడా రెండు సంస్థలు అనేక ప్రాజెక్టుల్లో ముఖాముఖి పోటీలో నిలిచాయి. ఈ రెండు హెవీవెయిట్ కార్పొరేట్ హౌస్‌లు గతంలో ఎస్‌కెఎస్‌పవర్, ల్యాంకో అమర్‌కంటక్ పవర్ కోసం రిజల్యూషన్ ప్లాన్‌లను అందించిన విషయం విదితమే. అయితే అప్పటిలో రెండు దూకుడుగా వేలం వేయలేదని అంతర్గత వర్గాల ద్వారా సమాచారం. ఇప్పటికే రెండు గ్రూప్స్ తమ బిడ్లను దాఖలు చేశాయి. అలాగే పెద్ద కార్పొరేట్ సంస్థలైన రిలయన్స్, అదానీ గ్రూప్స్ ఫ్యూచర్ రిటైల్ వ్యాపారాన్ని చేజిక్కించుకోవడం కోసం తమఆసక్తిని సమర్పించాయి. భద్రేశ్వర్‌విద్యుత్‌పై ఆసక్తి చూపిన ఇతర కంపెనీలు షెరీషా టెక్నాలజీస్, అనిల్ జైన్‌కు చెందిన రిఫెక్స్ ఇండస్ట్రీస్‌లో కంపెనీ ఇటీవల 22.7శాతం వాటాలను కొనుగోలుచేసింది. జెపి ఇస్కాన్, కాండ్లా ఆగ్రో అండ్ కెమికల్స్, కచ్ కెమికల్స్ ఇండస్ట్రీస్ కూడా ప్రారంభ బిడ్‌లను సమర్పించినట్లు సమాచారం. భద్రేశ్వర్ విద్యుత్‌కు గుజరాత్‌లోని కచ్‌లో ఒక్కొక్కటి 150 ఎండబ్ల్యూ సామర్థ్యంతో రెండు బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు ఉన్నాయి. మొదటి యూనిట్ 2015 ఫిబ్రవరిలో పూర్తికాగా, రెండో యూనిట్ ఫిబ్రవరి 2016లో పూర్తయింది.

# వాణిజ్యం

## తగ్గనున్న వంట నూనె ధరలు!

**ముంబై, మే 3:** ఆర్థిక సంవత్సరం మొదలైందంటే చాలా ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తుంటారు. నిత్యావసర వస్తువుల ధరల్లో మార్పులు జరుగుతాయని ఆశతో ఉంటారు. నిత్యావసర వస్తువుల్లో ఒకటైన వంట నూనె ధరలు కొద్ది రోజుల నుంచి స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో కేంద్రం గుడ్ న్యూస్ అందించింది. వంట నూనె ధరలను తగ్గిస్తూ ఊరటనిచ్చారు. గ్లోబల్ మార్కెట్‌ల రేట్ల తగ్గుదలకు అనుగుణంగా దేశీయ మార్కెట్లో కూడా వంట నూనె ధరలను తగ్గించాలని ఆయిల్ కంపెనీలకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. కుకింగ్ ఆయిల్ ధరలను ఏకంగా 6శాతం తగ్గించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ఇంటర్నేషనల్ మార్కెట్‌లో కమొడిటీ రేట్లకు అనుగుణంగా వంట నూనె ధరలు కూడా తగ్గించాలని తెలిపింది. ఫార్చ్యూన్ బ్రాండ్ ఆయిల్, జెమిని ఎడిబుల్ అండ్ ఫ్యాట్స్ వంటి కంపెనీలు వంట నూనె ధర లీటరుకు రూ.5 నుంచి రూ.10 చొప్పున తగ్గించనున్నట్లు తెలిసింది. ఈ రేట్లు త్వరలో అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది.



## 13యేళ్ల గరిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, మే 3:** కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి అత్యంత వేగంగా వృద్ధి చెందడంతో భారత సేవల రంగ కార్యకలాపాలు ఏప్రిల్‌లో దాదాపు 13యేళ్ల గరిష్టానికి చేరాయి. బుధవారం విడుదలైన డేటా ప్రకారం, ఎస్అండ్ పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ సూచి ఏప్రిల్‌లో 62 పాయింట్లకు పెరిగింది. 2010జూన్ తర్వాత ఇదే అత్యధికం కావడంవిశేషం. అంతకుముందు మార్చిలో పిఎంఐ సూచి 57.8 పాయింట్లుగా నమోదైంది. ధరల ఒత్తిడి ఉన్నప్పటికీ సేవల రంగ కార్యకలాపాలకు డిమాండ్ ఊపందుకుంది. ముఖ్యంగా ఆర్థిక, బీమా రంగాల్లో కొత్త ఆర్డర్లతోపాటు అంతర్జాతీయఆర్డర్లు కూడా భారీగా పుంజుకున్నాయి. వరుసగా మూడోనెలా కొత్త ఎగుమతి వ్యాపారాలు పెరిగాయి. అందుకు సేవల పిఎంఐ రికార్డు దశాబ్దానికి పైగా గరిష్టంగా నమోదయ్యాయి. ఇదే సమయంలో ఇన్‌పుట్ ఖర్చులు గడచిన మూడు నెలల్లో అత్యధికంగా పెరిగాయి. గిరాకీతో పాటు ఖర్చులు పెరగడంతో ఈ రంగంలోని కంపెనీలు సేవల ధరలను పెంచాయి. అయితే కొత్త ఉద్యోగాలు మాత్రం స్థిరంగానే ఉన్నాయని ఎస్అండ్‌పి నివేదిక తెలిపింది. కాగా పిఎంఐ సూచి సాధారణంగా 50పాయింట్లకుపైన నమోదైతే వృద్ధిగానూ, 50కంటే తక్కువ ఉంటే క్షీణతగాను పరిగణిస్తారు.



## అదానీ విల్మార్ లాభాలు 60% డౌన్

**ముంబై, మే 3:** మార్చి 2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలోని చివరి నాలుగో త్రైమాసికంలో అదానీ విల్మార్ లాభం యేడాది ప్రాతిపదికన ఏకంగా 60శాతం తగ్గి రూ.94 కోట్లకు పరిమితమైంది. ఆదాయం కూడా 7శాతం క్షీణించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో నికర లాభం రూ.234 కోట్లుగా నమోదయింది. ఆపరేషన్స్ ద్వారా వచ్చిన ఆదాయం రూ.13,872.6గా నమోదయింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఆపరేషన్స్ ద్వారా వచ్చిన ఆదాయం రూ.14,917.2 కోట్లుగా నమోదయింది. అంటే ఏడు శాతం క్షీణించింది. 2022-23 పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను ఆదాయం రూ.58,185 కోట్లు కాగా, లాభం రూ.582 కోట్లుగా నమోదైంది. 2023లో ఈ కంపెనీ సేల్స్ 5 మిలియన్ మెట్రిక్ టన్నులను క్రాస్ చేసింది. వీట్, రైస్ ఈ రెండింటి వ్యాపారం గత ఆర్థిక సంవత్సరంలో రూ.1000 కోట్లు దాటింది. ఎడిబుల్ ఆయిల్ రంగంలో 8శాతం వృద్ధి నమోదయింది. అదానీ విల్మార్ అన్ని కేటగిరీల వ్యాల్యూమ్ పెరుగుదల 3శాతంగా నమోదైంది. 2023లో ఫుడ్ అండ్ ఎఫ్ఎంసిజి సెగ్మెంట్ రెవెన్యూ రూ.4000 కోట్లుగా నమోదయిందని, యేడాది ప్రాతిపదికన 39శాతం వృద్ధిని నమోదు చేసిందని, వ్యాల్యూమ్ పరంగా 55శాతం పెరిగిందని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ఎడిబుల్ ఆయిల్స్ బ్రాండెడ్ సేల్స్ వ్యాల్యూమ్ 4 శాతం పెరిగినట్లు వెల్లడించింది. కాగా హిండెన్ బర్గ్ రీసెర్చ్ నివేదిక అనంతరం గత కొన్ని నెలలుగా అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు నష్టాల్లో కూరుకుపోయిన విషయం విదితమే.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 3:** సెన్సెక్స్‌లో వరుస ఎనిమిది రోజుల లాభాలకు బుధవారం బ్రేక్ పడింది. ఉదయమే నష్టాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 61,274.96 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 61,024.44 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. సెన్సెక్స్ చివరికి 161.41 పాయింట్ల నష్టంతో 61,193.30 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 57.80 పాయింట్లు క్షీణించి 18,089.85 వద్ద ముగిసింది.



మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఆరు పైసలు పుంజుకొని 81.81 వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, నెస్లే ఇండియా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి షేర్లు పుంజుకున్నాయి. భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, యాక్సిస్‌బ్యాంకు, టిసిఎస్, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, రిలయన్స్, ఎస్‌బిఐ, విప్రో వంటి షేర్లు నష్టపోయాయి. హావెల్స్ ఇండియా షేరు బుధవారం 1.57 శాతం పెరిగి రూ.1,244 వద్ద నిలిచింది. రూ.1 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.4.50 తుది డివిడెండ్ ఇవ్వాలని కంపెనీ నిర్ణయించింది. మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాలను అదానీ విల్మార్ ప్రకటించింది. పన్నేతర లాభాలు 56శాతం, ఆదాయం 8శాతం క్షీణించడం విశేషం. దీంతో కంపెనీ షేరు ఈ రోజు 4.59 శాతం నష్టపోయి రూ.396.40 వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.